కాకినాడ బైపాస్‌రోడ్ ప్రక్కన గంగనాపల్లి వేద పాఠశాల వెనుక 50 గ॥, 100 గ॥, 150 గ॥, 300 గ॥ స్థలములు కలవు. ✆ 97031 72264, 73064 13466.

రాజమహేంద్రవరంలో అల్టూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్శిటీకి అనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అన్ని వసతులతో Independent & Duplex ఇల్లు (IT Returns లేకపోయినా Loan), ఫ్రీ విజిట్. సెల్: 84639 95599.

కాకినాడ, సినిమారోడ్‌లో ఆనంద భారతి - RTC బ్రిడ్జి ప్రధాన మార్గం మధ్యలో 30 అ॥లు తూర్పు ఫేసింగ్ గల 248 చ॥గజాలు (30x75) స్థలం అమ్మకమునకు/ లీజుకు కలదు. Cont: 92466 92299.

కాకినాడ, సర్పవరం, వలసపాకల గానుగచెట్టు సెంటర్ శుశ్రుత క్లినిక్ వద్ద 274 చ॥గ॥ W/F స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98662 82515, 97040 78928.

రాజమండ్రిలో వేమగిరి దగ్గర కొండపైన 600 చ॥గ॥ స్థలం (Plot) అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర॥ 9985225064.

రాజమండ్రి, మున్సిపల్‌కాలనీ నందు ఈస్ట్ ఫేసింగ్ 133 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్, Contact Cell: 96663 99944, 91105 58370.

మంగళగిరి – హాయ్‌ల్యాండ్ & ఎలక్ట్రానిక్స్ సిటీకి 1 KM, NRI & Int. స్టేడియంకు 5 KM, రాజధానికి 2 KMలలో 70% లోన్‌తో CRDA Plots. ✆ 93948 92988, 88856 63889

కాకినాడ స్మార్ట్‌సిటీకి అతిచేరువలో మెగా గేటెడ్ కమ్యూనిటీ DTCP లేఅవుట్‌లో అన్నివసతులతో ప్లాట్లు కలవు. Cont. Cell: 93931 41555, 93937 95555.

శ్రీకృష్ణా హౌసింగ్ వారి సంక్రాంతి కానుక. చ॥గ॥ 1,500/-, 3,000/-, 4,500/-లలో చక్కటి DTCP ఇండ్ల స్థలములు, ప్రగతి ఇంజినీరింగ్ కాలేజ్ దగ్గరలో, కాబోయే 4 లైన్ల ADB రోడ్‌కి చేరువలో. సెల్: 99483 27270.

RJY, లాలాచెరువు, సుబ్బారావుపేట, పాత RTO ఆఫీస్ ఎదురుగా 240 చ॥గ॥లు N/F (40x54), చ॥గ॥ 30,000/-రూ॥లు చొప్పున అమ్మకం. సం॥ 95330 96626, 82475 58999.

అమలాపురం, ఎర్రవంతెన హౌసింగ్ బోర్డ్ ఎంట్రన్స్‌లో 76 గజాల స్థలం (34 అ॥ ఫేసింగ్ x 20 అ॥ లోతు) అమ్మకం. కాంటాక్ట్: 92944 55777.

రాజమండ్రినందు 2 వెంచర్లు ముగించుకుని 3వ వెంచర్లో అడుగుపెడుతున్న శుభసందర్భంగా రాజమండ్రికి అతి చేరువులో రామ్‌రాజ్ డ్రీమ్‌సిటీ ఫేస్-2 DTCP లేఅవుట్‌నందు అతి తక్కువ ధరలో విలాసవంతంగా ఇంటిని నిర్మించుటకు 183 గజములలో స్థలంను సొంతం చేసుకోండి. 18-1-2018 లోపు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉచితం. 90% బ్యాంక్‌లోన్ వెంటనే సంప్ర: ✆ 91541 59555, 96032 57555.

రామ్‌రైజ్ – డ్రీమ్ సిటీ ఫేస్-2 రాజమండ్రికి అతి చేరువలో DTCP అప్రూవల్ లేఅవుట్‌నందు మీకు అనుకూలమైన రీతిలో అనుకూలమైన ధరతో 183 గ॥ల స్థలంను సొంతం చేసుకోండి. ఈ క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి సందర్భంగా ప్లాట్ బుక్ చేసుకొని 18-1-2018 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకొనే వారికి రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉచితం. 90% బ్యాంక్ లోన్ వెంటనే సంప్ర: ✆ 95025 43869, 95023 75199.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దాటాకా బూరుగుపూడి వద్ద 100 చ॥గ॥లు 4 లక్షల 50 వేలకే. ఈ 5 రోజుల డిస్కౌంట్ ఆఫర్‌లో అడ్వాన్స్ ఇచ్చి బుక్ చేసుకొన్న ప్రతి ఒక్కరికి కాకినాడలో MSN ఛార్టీస్‌కి 3 1/2 Kmలో యానాం రోడ్‌ని ఆనుకొని 100 చ॥గ॥లు ఉచితంగా ఇవ్వబడును. Cont: శ్రీ ధరణి రియల్ ఎస్టేట్, ఆంధ్రా శబరిమలై ఛైర్మన్ డాక్టరేట్ K.శ్రీనివాసరావు, లాలాచెరువు, రాజమండ్రి. ✆ 93979 25007.

RJY, బీజాపూరి టౌన్‌షిప్ ఫేజ్-II DTCP లేఅవుట్‌లో 228 చ॥గ॥లు (36'x57'), E/F, అందమైన వాస్తు గల స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. ✆ 94903 48591.

దివాన్‌చెరువులో 4th బ్రిడ్జి రోడ్ దగ్గర బీజాపురి టౌన్‌షిప్‌లో 366 చ॥గ॥ E/F స్థలం అమ్మబడును. ✆ 96522 26386, 94901 67619.

రాజమండ్రి రూరల్, రాజవోలులో DTCP అప్రూవల్‌తో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్‌తో ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ నెం: 14 (67x33) 245 చ॥గ॥ల స్థలం అమ్మకం. ✆ 83091 53522, 98486 47458.

విశాఖజిల్లాలో ఫామ్‌హౌస్‌లు కేవలం చదరపు గజం 1000 నుంచి 2750/- వరకు స్థలాలు అమ్మకం కలవు. ✆ 81790 77564, 99857 11158.

హైద్రాబాద్ హయత్‌నగర్ కొహెడ తుర్కాన్‌పేట మునుగనూరు, కుంట్లూరు, పసుమాముల, తారమతిపేట, గౌరెల్లి, అ॥మెట్ పెద్ద అంబర్‌పేటల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9396248619

దివాన్‌చెర్వు, టైర్వే శివానంద ఫామ్‌వాళి గేటెడ్ టౌన్‌షిప్‌లో 284 N/F, 284 N/E/F 2 స్థలములు అమ్మబడును. Contact: 94901 67619, 96522 26386.

రాజమండ్రి, హుకుంపేట, వెంకటగిరి మొదటి వీధి నందు స్థలము 278 చ॥గ॥ నార్త్ ఫేసింగ్ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 94411 12655.

రాజమండ్రి లాలాచెరువు సెంటర్‌కు చేరువగా 360 చ॥గ ఖాళీ స్థలము తూర్పు ఫేసింగ్, D.T.C.P అప్రూవల్‌తో అమ్మకమునకు కలదు. ✆ 98494 64294.

వైజాగ్ NH5కి 2వ సైట్ అక్కివరంనందు 240 గ॥ స్థలం గ॥ 8,500, కాకినాడ మెయిన్‌రోడ్ (పెద్ద మసీదు ఎదురువీధిలో) 135 గ॥ స్థలం నార్త్ 35 అడుగుల రోడ్‌లో గ॥ 33 వేలు/ 110 గ॥ స్థలం నార్త్ 60 అడుగుల రోడ్‌లో గ॥ 41 వేలు. సెల్: 95532 69334.

తుని స్టేట్ బ్యాంక్ కోలనీ ఆనుకొని 416 గజములు సౌత్ ఫేసింగ్‌లో స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 9010408294, 9985401594.

RJY, కొంతమూరు, జంగాల కాలనీలో 78 గజాల W/F, పాలచర్లలో 136 గజాల N/F, రాజానగరంలో 137 గజాల N/F స్థలములు అమ్మకానికి కలవు. ✆ 81258 33107.

RJY, NH-16 కి 1Km దూరంలో కవలగొయ్యి పాత సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదుట W/F 968 చ॥గ॥ తక్షణ నిర్మాణానికి అనుకూలమైన స్థలం అమ్మకం. సెల్: 89859 36555.

అమలాపురం, పేరూరు మేకల కాల్వ వంతెన దగ్గర NH-216 రోడ్‌కు 60 అడుగుల దూరంలో 4.17 సెంట్ల నార్త్ సైట్ అమ్మకమునకు కలదు. Cell: 98487 04144.

కాకినాడ, గుడారిగుంట, 3 గుళ్ళ సెంటర్, శాస్త్రినగర్ రోడ్ నెం.2లో 93వ నెంబర్ (DTCP Layout) 392 చ॥గ॥ (W/F), ఇంటి స్థలం అమ్మకం. సెల్: 98497 51812.

రాజమండ్రి, GSL ఎదురుగా వెలుగుబంద నందు DTCP లేఅవుట్ నందు 45 ప్లాట్‌లు అమ్మకానికి కలవు. ✆ 95059 29911, 95059 39911.

వైజాగ్‌లో నెం. 1 భూమాతవారి అమరావతి గ్రీన్‌సిటి, ఎమ్రాల్డ్ సిటి, శ్రీచక్ర, హైవేకి దగ్గరలో అన్ని సదుపాయాలతో L.P. No's తో 80% లోన్స్‌తో కలవు. ✆ 9000528729.

హైదరాబాద్‌లో బాటసింగారం పిగ్లిపూర్, కోహెడ, తొర్రూర్, మునగనూర్, తుర్కాన్‌పేట్, మల్కాపూర్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945/ 9393523941

కాకినాడ, సర్పవరం జంక్షన్ దగ్గర్లో 300 చ.గ. అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 99485 49433.

RJY, రాజానగరం లెనోరా డెంటల్ వెనుక E/F (24x50) 136 చ॥గ॥ ప్లాన్ అప్రూవ్డ్‌తో 4 స్థలాలు అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 96761 44027.

9 లక్షలకే 164 గ॥లు 25 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్ పిఠాపురం పాదగమక్షేత్రంకి 3 కి॥మీ దూరంలో అన్ని వసతులతో DTCP అప్రూవల్ లేఅవుట్ 85% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సం॥ 91548 46789

RJY/ GSL వెనుక GPR సాయినగర్‌లో E/F 201 చ॥గ॥లు (2) దివాన్‌చెర్వు 4వ బ్రిడ్జ్ జం॥లో NH-5కి చేర్చి S/F 313 చ॥గ॥లు అమ్మకం. ✆ 99089 90096.

KKD, తూరంగి, మారుతి షోరూం దగ్గరలో W/F 140 చ॥గ॥, E/F 135 గ॥లు, S/F 200 చ॥గ॥లు 20 అ॥లు రోడ్డు ఫేసింగ్, ఇళ్ల మధ్యలో స్థలములు అమ్మకం కలవు. ✆ 93986 24141.

KKD, అ॥జం॥గోసాలకు దగ్గరలో LP 75/94లో 564, 160 చ॥గ॥లు, 15/97లో 130 చ,॥గ॥, జనచైతన్యలో 22/2000లో 645 గ॥లు, 81/92లో 120 గ॥లు. ✆ 94903 65268.

కాకినాడ రూరల్, తిమ్మాపురంలో S/F, N/F 150, 200 చ॥గ॥ల బిల్డింగ్ స్థలములు అమ్మకమునకు కలవు. Contact Cell: 98483 79018.

కాకినాడ స్మార్ట్‌సిటీలో, చీడిగ S/F 200 గజాలు, W/F 150 గజాలు మరియు నడకుదురు రోడ్ పాయింట్‌లో N&S/F 200 గజాలు, ఇంద్రపాలెం, సర్పవరం, మాధవపట్నం సైట్స్ కలవు. ✆ 92481 69159.

రాజమండ్రి, లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీలో L.I.G.H-1, No: 290 గల 133 చ॥గజాల W/F స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94902 70206, 83416 61278.

భీమేశ్వర DTCP లే-అవుట్‌లో 220 గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. చొల్లంగి - యానాం రోడ్, కరెంట్ & రోడ్లు సదుపాయం కలదు. ఇల్లు నిర్మాణమునకు అనువైనవి. ✆ 94405 28408.

రాజమండ్రి, వెంకటేశ్వరనగర్‌లో MP మురళీమోహన్ గారి బిల్డింగ్ వెనుక 38x60 S/F DTCP ప్లాట్ స్పాట్ రిజిస్ట్రేషన్ అమ్మకమునకు కలదు. ✆ 77806 35235.

సాయి బృందావనం మెగా టౌన్‌షిప్

Gateway of Grand Living

నడకుదురు హైవే రోడ్డుకు చేర్చి సాయిబాబా గుడి వద్ద

DTCP Approval Layout

L.P.No.155/2016

FLASH.. FLASH.. FLASH..

ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తిగా **100% లోన్** సౌకర్యం కలదు

శ్రీ షిరిడి సాయి హౌసింగ్స్

సాయి బృందావనం టౌన్‌షిప్, నడకుదురు

95531 81181, 88867 58181

www.ssshousings.com

రాజమండ్రి AV అప్పారావు రోడ్ గెయిల్ ఆఫీసు దగ్గరలో బాబానగర్ మెయిన్‌రోడ్డు నుండి రెండవ సైటు పడమర ఫేసింగ్ 275 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. కాంటాక్ట్ సెల్: 94915 20187, 97040 62228.

RJY, CTRI ఎదురుగా భాస్కర్‌నగర్‌లో తక్షణ గృహ నిర్మాణమునకు అనువైన 240 చ॥గ॥ W/F, ఇళ్ళ మధ్యలో స్థలము అమ్మకం. ✆ 86390 92614.

ADB రోడ్ నందు 111 గజాలు 3 లక్షలు మాత్రమే మరియు 216 హైవే సమీపంలో పండూరు, VK రాయపురం, తూరంగి, నడకుదురు, కరపనందు DTCP Layout స్థలములు అమ్మకం. 98494 15677, 80990 05158.

కాకినాడ, అచ్చంపేట, సామర్లకోట ADB రోడ్‌లో లక్ష్య స్కూల్ వద్దగల GPR లేఅవుట్ మెయిన్‌గేట్ రోడ్ నుండి 2వ బిట్ N/E కార్నర్ 425 చ॥గ॥లు స్థలం అమ్మబడును. ✆ 99080 15135.

రాజవోలు (రాజమండ్రి రూరల్) మెయిన్‌రోడ్ ఆనుకొని, నక్కా రాజబాబు పెట్రోల్ బంక్ ఎదురుగా చ॥గ॥ 600 స్థలం మరియు కొంతమూరు - కోరుకొండ రోడ్డుకు ఆనుకొని చ॥గ॥ 500 స్థలం అమ్మకానికి కలవు. సెల్: 91603 78881, 96180 15266.

జగ్గంపేట మండలం, జగ్గంపేట SROలో చేరిన, జగ్గంపేట గ్రామం తాలూకు సర్వే నెం. 52/2, డో.నెం. 7-80 ఇంటి సమీప స్థలం, ప్లాట్ నెం.55, 161.28 చ॥మీ॥ గల ఖాళీస్థలం (192 చ॥గ॥) అమ్మబడును. సెల్: 89198 60587.

తుని మండలం, రేఖవానిపాలెం శివారు మరువాడ గ్రామంలో గల ప్లాట్ నెం.17, సర్వే నెం.103/2, 116.6 చ॥మీ॥ (138 చ॥గ॥) ఖాళీస్థలం అమ్మబడును. సెల్: 89198 60587.

తుని మండలం, రేఖవానిపాలెం శివారు మరువాడ గ్రామంలో గల ప్లాట్ నెం.10, 135.24 చ॥మీ॥ (161 చ॥గ॥) గల ఖాళీస్థలం అమ్మబడును. సెల్: 89198 60587.

తుని మండలం, రేఖవానిపాలెం శివారు మరువాడ గ్రామంలో గల 113.76 చ॥మీ॥ (135.44 చ॥గ॥), ప్లాట్ నెం.22, సర్వే నెం.103/1 నందుగల ఖాళీస్థలం అమ్మబడును. సెల్: 89198 60587.

కాకినాడ ADB రోడ్, రాజప్పగారి ఇంటి వెనుక, E/Fలో 200 చ॥గ॥, సుభానికేతన్ వెనుక సాయి వెంకట్ లే-అవుట్ N/Fలో 209 చ॥గ॥ స్థలాలు అమ్మకానికి కలవు. ✆ 99120 22189.

కాకినాడ, నడకుదురు వెంకటేశ్వర వెంచర్స్‌లో ప్లాట్ నెం.104, E/F 220 చ॥, ప్లాట్ నెం.11, E/F 201 చ॥ స్థలాలు అమ్మకం. గజం: 7000/-, (నో బ్రోకర్స్). ✆ 955 33 21860.

కాకినాడ, సామర్లకోట రోడ్, V.K.రాయపురంలో గజం 7,600/-లకే, తూరంగిలో ప్లాట్లు మరియు హైదరాబాద్‌లో రిసార్ట్ ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 8008 288418.

RJY, కొంతమూరులో ఎయిర్‌పోర్ట్‌కి 1 కిమీ దూరంలో 346 చ॥గ॥ల W/F స్థలం & GSL దగ్గర 79 చ॥గ॥ల E/F స్థలం ఇంటి నిర్మాణానికి అనువుగా ఉన్న స్థలాలు అమ్మకం. సం॥ ✆ 96767 23409.

RJY, కోలమూరులో ఎయిర్‌పోర్ట్‌కి 0.7 కిమీ దూరంలో E/F & N/F కార్నర్ 1000 చ॥గ॥లు, W/F & N/F కార్నర్ 1000 చ॥గ॥లు మరియు దివాన్‌చెరువులో E/F 155 చ॥గ॥ల స్థలం ఇంటి నిర్మాణానికి అనువుగా ఉన్న స్థలాలు అమ్మకం. సం॥ ✆ 91549 41849.

RJY, రాయుడుపాకలో 350 చ॥గ॥ల E/F పాత పెంకుటిల్లు అమ్మకం మరియు ఆర్యాపురంలో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. సం॥ ✆ 99484 27029.

RJY, దివాన్‌చెరువులో N.H.16కి 2nd బిట్ 332 చ॥గ॥ల E/F స్థలం & N.H.16కి 2 Km దూరంలో W/F 106 గ॥ల DTCP స్థలం అమ్మకం. సం॥ ✆ 83417 45955.

RJY, రాయుడుపాకలో చ॥గ॥ రూ.3,600, 150 చ॥గ॥లలో ఇండ్ల స్థలం మరియు బూరుగుపూడిలో లే-అవుట్‌నందు 150 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలవు. సం॥ ✆ 89190 69372.

RJY, ఆనందనగర్‌లో ఇంటి నిర్మాణానికి అనువుగా ఉన్న E/F 145 చ॥గ॥ల స్థలం & పోలీస్ క్వార్టర్స్ రోడ్‌లో 80 చ॥గ॥ల E/F స్థలం అమ్మకమునకు కలవు. సం॥ ✆ 96767 23308.

RJY, పల్లకడియంలో 30 ఎకరాలలో ఉన్న గోదావరి గార్డెన్స్‌లో 120 చ॥గ॥లలో స్థలాలు అమ్మకం. గజం రూ.3,800, ప్రతి ప్లాట్ బుకింగ్‌పై సంక్రాంతి కానుకగా 1/4 కె.జి. వెండి ఉచితం. సం॥ ✆ 70759 64499.

పెట్టుబడి కేవలం 5 లక్షల లోపు రాబడి రెండింతలు కాలపరిమితి 18 నెలల నుండి 2 సం॥లలోపు పొందేది అపార్ట్‌మెంట్ ల్యాండ్‌లో వాటా, నగదుకు రశీదు మరియు హామీ పొందేది ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ద్వారా 2 దశాబ్దాలుగా మన జిల్లాలో మన్ననలు పొందిన, స్వీయ నియంత్రణతో చట్టబద్ధంగా, ISO అక్రిడేషన్‌తో లావాదేవీలు జరుపుచున్న సంస్థ. సం॥ ✆ 79817 46921.

RJY to కాకినాడ ADB రోడ్డు(తారు రోడ్డు)కి చేర్చి వడిశలేరు దగ్గరలో 2,500 చ॥గ॥లు 2 రోడ్ల కార్నర్ స్థలము అమ్మకం. ✆ 92931 07575.

RJY, రాజానగరం to ఎయిర్‌పోర్ట్ రోడ్డు లెనోరా డెంటల్ కాలేజ్ దగ్గర 2,500/-, GSL వెనుక DTCP 4,500/-, పాలచర్ల 1,500/- అమ్మకం. ✆ 96669 77581.


కాకినాడ, కలెక్టర్ ఆఫీస్ నుండి 5 Km దూరంలో రామేశ్వరం వయా A.P.త్రయం, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా 14 ఎ॥ DTCP అప్రూవ్డ్ లే-అవుట్‌లో ఇంటి స్థలాలు మరియు గృహప్రవేశానికి రెడీగా ఉన్న 2 బెడ్‌రూమ్ ఇండ్ల కొరకు 1 Lakhతో బుకింగ్, బ్యాంక్ లోన్. ✆ స్వర్ణభూమి రియల్ ఎస్టేట్స్, 70136 94484.

WANTED

ఇంటి నిర్మాణానికి అనుకూలమైన సుమారు 300-500 చ॥గ॥ స్థలం రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో దక్షిణ ఫేసింగ్ లేదా దక్షిణ, పడమర కార్నర్ (నైరుతి కార్నర్) కొనుగోలుకు కావలెను. ✆ 91334 00031.

LEASE/SALE

ప॥గో॥ జిల్లా, గౌరీపట్నం, ఆరాలమ్మ క్వారీలో రన్నింగ్‌లో ఉన్న 40 ఎకరాల క్వారీ భూమి లీజుకు లేదా అమ్మకమునకు కలదు. ✆ 94405 97308, 97015 55838.



RJY VL Puram All Bank Colony Independent House EAST GF 1100sft 2BHK FF 900sft 1BHK, Single Room Bath Attached Car Parking 9445005432, 9940473232.

2 BHK+ Pooja Room Individual House at Adarsanagar, Second Lane, 115-936, Konthamur, Rajahmundry. ✆ 94401 59366.

RJY, హైవే ప్రక్కన, బెస్ట్‌ప్రైస్ ఎదురుగా రెనాల్ట్ కార్ షోరూమ్ పైన 3 BHK, E/F, W/F, 2 Flats అన్నివసతులతో అద్దెకు కలదు. ✆ 99856 78969, 81060 74265.

రాజమండ్రి – AVA రోడ్, GAIL ఆఫీస్ ఎదురుగా, GEV గ్రేండ్, 3 BHK, E/F, 3వ ఫ్లోర్ (307), కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ అద్దెకు. సంప్ర: 90963 20099.

కాకినాడ, APSP ప్రక్కన గల అనన్య రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో 3rd Floorలో ఇల్లు అద్దెకు కలదు. సెల్: 98660 12909.

రాజమండ్రి, మోరంపూడి జం॥, ఆదిత్యనగర్‌కాలనీలో 3 BHK హౌస్ North/ East Corner కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 94404 68871, 76608 84770.

కొవ్వూరు సత్యవతినగర్ సూర్యా ఎన్‌క్లేవ్ అపార్టుమెంటు నందు 2BHK ఫ్లాట్ అద్దెకు కలదు. రడీటు ఆక్యుపే. Contact: 99082 98396.

రాజమండ్రి, దానవాయిపేట రాజు న్యూరో హాస్పిటల్ దగ్గరలో ఇండిపెండెంట్ హౌస్‌లో మేడ 2B/R, H, K. విశాలమైనది అద్దెకు. సంప్ర: 94401 28305.

రాజమండ్రి, తిలక్‌రోడ్, శ్రీదేవి శిల్క్స్ వెనుక E/F ఇండివిడ్యువల్ బిల్డింగ్‌లో ఫస్ట్ ఫ్లోర్ 3 బెడ్‌రూమ్ పోర్షన్, కబోర్డ్స్, కార్ పార్కింగ్ సౌకర్యాలతో అద్దెకు (శాఖాహారులకు మాత్రమే). సెల్: 98487 23409.

COMMERCIAL

Multiple Vacant Lands Available for Rent/ Lease in Kakinada. Direct Parties Contact 8639473113, 8712211222.

కమర్షియల్‌గా బిల్డింగ్ కట్టించి గ్రౌండ్ ఫ్లోర్ లాంగ్‌లీజుకు ఇవ్వబడును

RJY లాలాచెరువు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో 2వ మెయిన్‌రోడ్, పోలీస్‌స్టేషన్ వెనుక, SBI ATM ఎదురుగా 1800 SFT, 4200 SFT, N/E కార్నర్ స్థలం కమర్షియల్‌గా బ్యాంక్‌లకు, ఆఫీస్‌లకు గ్రౌండ్ ఫ్లోర్ కట్టి లాంగ్‌లీజుకు అద్దెకు ఇవ్వబడును.

99894 76733

MORE CLASSIFIEDS ON PAGE NO. 15

కాకినాడ నగరం

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో ।కి ధర రూ.లలో)

టమోటా-12, వంకాయలు-14, బెండకాయలు-30, బీరకాయలు-32, దొండకాయలు-30, కాకరకాయలు-32, పచ్చిమిరప-26, క్యాబేజీ-24, క్యారెట్-40, కాలీఫ్లవర్-15, బీట్‌రూట్-40, చిక్కుడు-24, గోరుచిక్కుడు-20, దోసకాయ-14, ఆనపకాయ-14, ఉల్లి-42, బంగాళాదుంపలు-12, అల్లం-48.

చలనచిత్రాలు

తిరుమల - జుమాంజీ, **వీర్‌కమల్**- జవాన్, **ఆనంద్**- 2 కంట్రీస్, **అంజని** - చిలుకూరి బాలాజీ, **సంగీత్**- ఒక్కక్షణం, **గీత్**- అమెజాన్ అడ్వెంచర్, **దేవీస్క్రీన్ 1**- ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 2**- ఇన్సిడియస్, **దేవీస్క్రీన్ 3**- 2 కంట్రీస్, **శ్రీప్రియ**- ఎంసీఏ, **పద్మప్రియ** - హలో, **సిఅండ్‌సి 1**- మరణశాసనం, **సిఅండ్‌సి 2**- ఖాకీ, **లక్ష్మి** - ఇన్సిడియస్, **సత్యగౌరి** - ఇంద్రసేన.



కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తున్న మంత్రి లోకేష్, తదితరులు

తెదేపా కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్

కాకినాడ నగరం: కాకినాడ కచ్చేరిపేటలో నూతనంగా నిర్మించిన జిల్లా తెదేపా కార్యాలయాన్ని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ సందర్శించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన తెదేపా కార్యాలయానికి వచ్చి పరిశీలించారు. లోకేష్‌కు జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పార్టీ కార్యాలయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ తదితరులు స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు కార్యాలయంలో అన్ని గదులు, ఛాంబర్లను లోకేష్‌కు చూపించారు. భవనాన్ని ఈనెల 10న సీఎం చంద్రబాబుతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చినరాజప్ప, రాంబాబులు వివరించారు. కార్యక్రమంలో జడ్పీఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, కాకినాడ ఎంపీ తోట నరసింహం, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ ర.భ.శాఖకు శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వచ్చిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్‌గున్ని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చినరాజప్ప, తెదేపా జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు తదితరులు స్వాగతం పలికారు.



ఎస్టీయూ భవన్‌లో సమావేశ హాలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీలు నరసింహారెడ్డి, రవికిరణ్‌వర్మ

ఎస్టీయూ పోరాట పటిమ అభినందనీయం

కాకినాడ నగరం: ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) పోరాట పటిమతో కృషిచేస్తోందని ఎమ్మెల్సీలు కత్తి నరసింహారెడ్డి, రవికిరణ్‌వర్మలు ప్రశంసించారు. కాకినాడ రామారావుపేటలో గల ఎస్టీయూ భవన్‌లో నూతనంగా నిర్మించిన సమావేశపు హాలును శనివారం ఎమ్మెల్సీలు ప్రారంభించారు. ఎస్టీయూ చేపట్టిన ఉద్యమాల కారణంగానే పలు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఉద్యమాలతోపాటు ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకూ సంఘాలు నడుంకట్టాలని సూచించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుబ్బరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కేవీ శేఖర్ మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతోనే పలు పోరాటాలు చేసి విజయాలు సాధిస్తున్నామన్నారు.

ఉద్యోగాలకు విద్యార్థినుల ఎంపిక

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతిదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 31మంది విద్యార్థినులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ రత్నగిరి ఉష తెలిపారు. ఎంపికైన విద్యార్థినులకు నెలకు రూ.10 వేలు నుంచి రూ.15 వేలు వరకు వేతనం ఉంటుందని జేకేసీ మెంటర్ వి.రమణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపల్‌తోపాటు జేకేసీ కోఆర్డినేటర్ వెం.సువర్చల అభినందించారు.

పూడ్చిన మృతదేహాన్ని వెలికితీసి పరీక్ష

ఎ.విజయనగరం(గొల్లప్రోలు), న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం ఎ.విజయనగరం గ్రామానికి చెందిన శివకోటి చందు మృతదేహాన్ని శనివారం వెలికితీసి కాకినాడకు చెందిన వైద్యులు డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ రాజేష్ శవపరీక్ష నిర్వహించారు. శివకోటి చందు గత నెల 26వ తేదీ తెల్లవారుజామున విశాఖపట్నంలో మృతిచెందగా అదే రోజు మృతదేహాన్ని ఎ.విజయనగరంలో ఖననం చేశారు. చందు విశాఖపట్నం పాతగాజువాక ప్రాంతంలో నివసిస్తూ డాన్స్ ప్రోగ్రాం మేనేజరు ఫినాయిల్‌రాజు ఆధ్వర్యంలో పనిచేసేవాడని, ఎ.విజయనగరంలోని తన ఇంటికి వచ్చేస్తున్నానని, యజమానితో డబ్బు విషయంలో మనస్పర్థలు వచ్చాయని గతనెల 25న చందు ఫోన్ చేసి చెప్పినట్లు అతని సోదరి కాటూరి దుర్గ పోలీసులకు తెలిపారు. అదేరోజు చందు మృతి చెందినట్లు ఫినాయిల్ రాజు ఫోన్‌చేసి చెప్పారని దుర్గ పేర్కొన్నారు. మృతదేహాన్ని గ్రామానికి కారులో తీసుకొచ్చి ఉన్నపళంగా అంత్యక్రియలు జరిపించాలని, అందుకు అయ్యే ఖర్చు కూడా రాజు భరించి కార్యక్రమం చేయించారన్నారు. తరువాత అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిందని, తన సోదరుడిని అతనే హత్యచేశారని గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై గొల్లప్రోలు ఎస్సై బి.శివకృష్ణ 2న అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. శనివారం మృతదేహాన్ని వెలికితీయగా కాకినాడకు చెందిన వైద్యుల బృందం నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వై.జయ, ఎస్సై బి.శివకృష్ణ, వైద్యసిబ్బంది, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

రాజమహేంద్రవరం నేరవార్తలు: తనను వేధిస్తున్నారన్న మనస్తాపంతో యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మేరకు పోలీసుల వివరాల ప్రకారం.. స్థానిక పీఅండ్‌టీ కాలనీ ఇందిరా సత్యనగర్‌కు చెందిన చెందిన పల్లెపు శివపార్వతి(26) గతంలో రాజీవ్‌నగర్‌లో తన కుటుంబంతో నివసించేంది. ఆ సమయంలో వి.రామకృష్ణ అనే యువకుడుతో ప్రేమలోపడటం, వారి వివాహానికి కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. తన తమ్ముడు మరణానికి కారణం నీవే అంటూ రామకృష్ణ సోదరులు ఆమెను వేధిస్తుండటంతో మనస్తాపం చెంది శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారంతో మూడవ పట్టణ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు: హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కెశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO: **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

SONY PIX: **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

మల్లెలో అధిక దిగుబడికి చర్యలు



మల్లె పూలలో నాణ్యమైన దిగుబడి రావాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు వేంపల్లి లక్షిరెడ్డి సూచించారు.

కొమ్మ కత్తిరింపులు: పూలు పూసే రెమ్మల (కొమ్మలు)ను ఎక్కువ సంఖ్యలో పొందేందుకు, తద్వారా అధిక పూల దిగుబడి పొందేందుకు కొమ్మల కత్తిరింపులు తప్పక చేయాలి. కత్తిరింపులు చేసే ముందు మల్లె తోటలకు నవంబరు నుంచి నీరు పారించకుండా మొక్కలను నీటిఎద్దడికి గురి చేసి, వాడబెట్టి ఆకులు రాలే విధంగా చేయాలి. లీటరు నీటికి 3 గ్రాముల పెంటాక్లోరిఫినాల్ లేదా 3 గ్రాముల పొటాషియం అయొడైడ్ మొక్కలపై పిచికారి చేస్తే ఆకులు రాలతాయి. జనవరి మొదటి పక్షం నుంచి ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న మల్లె తోటల్లో కొమ్మలను భూమి నుంచి రెండు అడుగులు ఉంచి మిగిలిన భాగాన్ని కత్తిరించాలి.

తవ్వకాలు: కొమ్మల కత్తిరింపులు చేసిన తరువాత తేలికపాటి తడినిచ్చి నేల మెత్తబడేలా చేయాలి. భూమి ఆరిన తరువాత మొక్కల చుట్టూ 30 సెం.మీ. వదిలి నేలను 15 సెం.మీ. లోతుకు తవ్వి వారం రోజులు ఎండనివ్వాలి. తేలిక తడి ఇచ్చి తేమ ఆరిన వెంటనే చెట్ల వరుసల మధ్యలో దున్ని కూడా కలుపు పోయేటట్లు చేయవచ్చు. పూలు పూసినప్పటి నుంచి పూల కోతలు ముగింపు వరకు కనీసం నాలుగైదుసార్లు తవ్వకాలు చేయాలి.

ఎరువులు: అవసరాన్ని మించి ఎరువులు ముఖ్యంగా నత్రజని ఎరువులు వేస్తే శాఖీయ పెరుగుదల ఎక్కువై పూల దిగుబడి తగ్గుతుంది. కత్తిరింపులు చేసిన తరువాత చేసే మొదటి తవ్వకం అయ్యాక వారం రోజులకు ఒక్కో చెట్టుకు 10కిలోల పశువులఎరువు, 500 గ్రాములు వేప లేదా ఆముదం పిండి, 200 గ్రాములు అమ్మోనియంసల్ఫేట్, 200 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 75 గ్రాములు మ్యూరేట్‌ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో మూసి వెంటనే నీటి తడివ్వాలి. ఒక దఫా పూసిన పూలను 10 రోజుల వరకు కోయాల్సి ఉంటుంది. ఇలా కోయడం పూర్తయిన తరువాత 10 రోజులు నీరు పారించకుండా కొద్దిగా వాడబెట్టి, తవ్వి చెట్టుకు 100 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 100గ్రా. అమ్మోనియంసల్ఫేట్, 50 గ్రాములు మ్యూరేట్ ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో కప్పి నీరు పారించాలి. ఈ విధంగా పూత దిగుబడి ఆగిపోయే లోపల నాలుగు సార్లు రసాయన ఎరువులు వేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
   ఎ) అల్లూవియల్ సమూహం
   బి) లాటరైట్ సమూహం
   సి) చెర్నోజెమ్ సమూహం
   డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి
2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
   ఎ) అరటి బి) కనకాంబరం
   సి) ద్రాక్ష - కార్నేషన్
   డి) మామిడి, పనస, సపోట
3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
   ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు
4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
   ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
   సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
   డి) ఏప్రిల్ మాసం
5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
   ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు
   బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి
6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
   ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
   సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
   డి) ఆకులు తెల్లగా మారిపోతాయి
7. ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?
   ఎ) మే-జూన్ మొదటి వారము
   బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
   సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు
8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి –4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ –632) అనునవి ఏ పంట రకాలు?
   ఎ) సంకర వరి బి) సంకర పత్తి
   సి) గోగు డి) జనుము

సమాధానాలు:
1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి

–కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

విద్యుదాఘాతంతో మహిళ దుర్మరణం

రాజమహేంద్రవరం నేరవార్తలు: పప్పు రుబ్బేందుకు గ్రైండరు ఆన్ చేసిన మహిళ విద్యుదాఘాతానికి గురై దుర్మరణం పాలైన ఘటన అన్నపూర్ణమ్మపేటలో చోటుచేసుకుంది. ఒకటో పట్టణ పోలీసుల వివరాల ప్రకారం.. బైపాస్ రోడ్డు బ్రాడీపేటకు చెందిన వెంగల సునీత(34) తన భర్త ఆరేళ్లక్రితం మృతి చెందటంతో అన్నపూర్ణమ్మపేట రైల్వే గేటు వద్ద హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ఆమె హోటల్ వద్ద పప్పు రుబ్బేందుకు గ్రైండరు ఆన్ చేసింది. పప్పును ముట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై ఘటనా స్థలంలోనే మృతిచెందింది.

వాడపల్లికి భక్తజన ప్రవాహం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: భక్తజన వరదుడు వేంకటేశ్వరుని కృపాకటాక్షాల కోసం రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు కోనసీమ తిరుపతి వాడపల్లి తరలి వచ్చారు. 50 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించి మొక్కుబడులు చెల్లించుకున్నారని అంచనా. పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. తిరుప్పావై సేవాకాలం అనంతరం తెల్లవారుజామున 4 గంటలకు ప్రారంభమైన దర్శనాలు రాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. భక్తులకు శ్రీవారి అన్నదాన సదనంలో అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. రావులపాలెం, గోకవరం, ఏలేశ్వరం, తాడేపల్లిగూడెం తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సి.ఐ బి.పెద్దిరాజు నేతృత్వంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయం కూడా భక్తజనంతో శోభిల్లాయి. దేవస్థాన ఈవో ముదునూరి సత్యనారాయణరాజు, పర్యవేక్షకురాలు శ్రీదేవి, వాడపల్లి దేవస్థాన పాలకమండలి సభ్యులు ఏపుగంటి వెంకన్న, పడాల పద్మావతి, రాజగోపాల్, శేషావతారం తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



వాడపల్లి ఆలయంలో ప్రదక్షిణ చేస్తున్న భక్తజనం



నన్నయ విశ్వవిద్యాలయ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా తదితరులు

'నన్నయ' డైరీ ఆవిష్కరణ

రాజానగరం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డైరీని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు శనివారం విశాఖపట్నంలోని మంత్రి గంటా శ్రీనివాసరావును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా 2018 నన్నయ విశ్వవిద్యాలయ డైరీని మంత్రి గంటా చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. సమాచారాన్ని వీసీ ముత్యాలునాయుడు చరవాణి ద్వారా స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ డైరీలో 2017లో విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అతిథుల చిత్రాలను పొందుపరిచినట్లు వీసీ ముత్యాలునాయుడు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ గత ఏడాది విశ్వవిద్యాలయం అనేక విజయాలను సాధించిందన్నారు. అతి తక్కువ సమయంలోనే 12బీ గుర్తింపును సంపాదించుకుందన్నారు. ఈ ఏడాది కూడా మరెన్నో విజయాలు సాధించి ప్రగతి పథంలో సాగాలని ఆకాంక్షించారు.

మందేశ్వరుని సన్నిధిలో రాజేంద్రప్రసాద్

మందపల్లి(కొత్తపేట), న్యూస్‌టుడే: మందపల్లి మందేశ్వర(శనీశ్వర)ఆలయానికి శనివారం సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులతో వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బండారు సూర్యనారాయణమూర్తి, ధర్మకర్తలు, ఈవో వి.వి.వి.ఎస్.ఎన్.మూర్తిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు, హోమం, తైలాభిషేకాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయానికి పలుమార్లు వచ్చానని, స్వామివారిని దర్శించుకుంటే అంతా మంచే జరుగుతుందన్నారు.



సినీనటుడు రాజేంద్రప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న ధర్మకర్తల మండలి సభ్యులు

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం నేరవార్తలు: గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన నామవరం రోడ్డు సాయినగర్‌లో చోటు చేసుకుంది. సాయినగర్ వాటర్ ట్యాంకుల వద్ద నివసించే వాసిరెడ్డి ఫణీధర్ (44) స్థానికంగా అరుణా హోంనీడ్స్ పేరుతో దుకాణం నిర్వహిస్తుంటాడు. శుక్రవారం రాత్రి దుకాణం మూసి 12 గంటల సమయంలో ఇంటికి నడిచి వెళుతుండగా సాయినగర్ దుర్గగుడి సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైన ఫణీధర్ ఘటనా స్థలంలోనే దుర్మరణం పాలయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు బొమ్మూరు పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విమానాశ్రయ సమాచారం

జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 12.00 రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: మధ్యాహ్నం 3.25 స్పైస్ జెట్ సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 11.00 ట్రూజెట్ సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 9.20 (శుక్ర, శని, సోమ, మంగళ వారాలు మాత్రమే).

-న్యూస్‌టుడే, కోరుకొండ

(మొదటి పేజీ తరువాయి)

అన్నపూర్ణకు ఎక్కిళ్లు

నెలకొంది. శివారు ప్రాంతాలకు సాగునీరు సరఫరా కాక పోవడంతో వేల హెక్టార్లలో ఇప్పటికీ నాట్లు పడని దయనీయ స్థితి ఏర్పడింది. మధ్య డెల్టాలో రబీలో 45,150 హెక్టార్లలో వరినాట్లు వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 21 వేల హెక్టార్లలో మాత్రమే వేశారు. ఇక్కడ సుమారు 4,000 హెక్టార్లలో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని వ్యవసాయ శాఖ గుర్తించింది. ఈ మేరకు సంబంధిత అధికారులు నివేదికను కలెక్టర్‌కు పంపారు. వాస్తవంగా డిసెంబరు 31 నాటికి నాట్లు పూర్తి కావాల్సి ఉంది. జిల్లాలో రబీలో 1.64 లక్షల హెక్టార్లలో సాగుకు నిర్ణయించగా ఇప్పటి వరకు 80 శాతం మాత్రమే నాట్లు పడ్డాయి. ఈనెల 15వ తేదీ లోగా వరినాట్లు పూర్తి చేయాలని వ్యవసాయాధికారులు రైతులకు సూచిస్తున్నా వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సాగునీటి సరఫరాలో ఇప్పటికీ మెరుగైన పరిస్థితులు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మధ్య డెల్టాలో వరినాట్లు పూర్తి చేసేందుకు సాగునీటిని అందించాలని కోరుతూ వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టరేట్‌కు నివేదిక పంపారు. సాగునీటి సరఫరా లేక 15 మండలాల్లో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని వారు వివరించారు. కోనసీమలో అమలాపురం, అల్లవరం, అయినవిల్లి, ఉప్పలగుప్తం, పి.గన్నవరం, అంబాజీపేట, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, కొత్తపేట మండలాల్లోని కొన్ని గ్రామాల్లో వరినాట్లు పడే పరిస్థితి లేదని తెలిపారు. కాకినాడ గ్రామీణ మండలంలోని 9 గ్రామాల పరిధిలో కూడా సాగునీటిని అందించే ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ అధికారులు ఆ నివేదికలో కోరారు. రబీలో శివారు ప్రాంతాలకు సాగునీటి సరఫరాలో ఏర్పడిన సమస్యకు జలవనరులు, వ్యవసాయ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం కూడా కారణంగా మారింది. రెండు శాఖల మధ్య సరైనా అవగాహన లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సాగునీటి లోటు పరిస్థితుల్లో పాటించాల్సిన విధానాలపై రైతులను వీరు అప్రమత్తం చేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. దీనికితోడు జలవనరుల శాఖలో పదోన్నతులతో ప్రస్తుతం పలువురు ఇంజినీర్లు బదిలీ అయ్యారు. చాలా డివిజన్లకు కొత్త ఇంజినీర్లు రావడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారింది. వీరందరిని సమన్వయం చేసి రైతులు ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా ఉన్నతాధికారులపై ఉంది. కోనసీమలో శివారు ప్రాంతాలకు సాగునీటి సరఫరాలో నెలకొన్న ఇబ్బందుల విషయాన్ని జలవనరుల శాఖ సీఈ విజయకుమార్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా సాగునీటి సరఫరాలో ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కడ నీరు అవసరంలేదో, ఎక్కడ అవసరమో ఇప్పటికే అధికారులు గుర్తించారని, అవసరమైన ప్రాంతాలకు నీటిని మళ్లిస్తున్నారని తెలిపారు. సీలేరు నుంచి 6,804 క్యూసెక్కులు, వాగులు, వంకలు ఇలా అనేక వనరుల నుంచి గోదావరికి 1,424 క్యూసెక్కుల నీరు లభ్యం అవుతోందని చెప్పారు. దీంతో 8,808 క్యూసెక్కుల నీటిని అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అదనంగా సీలేరు నుంచి 500 క్యూసెక్కుల నీరు ఇవ్వాలని కోరామని, ఇది కూడా సాకారం అయిందని చెప్పారు. మధ్య డెల్టాలో పూర్తి స్థాయిలో నాట్లు పడేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని సీఈ తెలిపారు.




ఐ.పోలవరం మండలం కేశనకుర్రులో సాగునీరు అందక మురుగుదమ్ములు చేపట్టని వరిచేలు

ఖాళీగా పంట భూములు

కోనసీమలో శివారు ఆయకట్టులో పంట భూములు నేటికీ ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. కొందరు రైతులు అనేక వ్యయప్రయాసలకు ఓర్చి ఇంజిన్ల సాయంతో పంటబోదెల్లోకి నీటిని మళ్లించుకుంటున్నారు. అక్కడి నుంచి మడుల్లోకి నీటిని నింపుకొనేందుకు గుల్లలతో కుస్తీపడుతున్నారు. కాలువల నుంచి నీటిని కొందరు స్వార్థపరులు ఆక్వా సాగుకు మళ్లించుకుంటుండడం కూడా సాగునీటి సమస్యకు కారణంగా నిలుస్తోంది. అమలాపురం నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. అల్లవరం మండలంలోని తాడికోన, గూడాల, ఎంట్రుకోన, దేవగుప్తం, డి.రావులపాలెం, బెండమూర్లంక శివారు ఆయకట్టు ప్రాంతాల్లో సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని ఫలితంగా ఆయా ప్రాంతాల్లో ఇప్పటికీ 50 శాతం కూడా నాట్లుపడని దుస్థితి నెలకొంది. ఉప్పలగుప్తం, అమలాపురం గ్రామీణ మండలాల్లోనూ శివారు ఆయకట్టు భూముల్లో ఇదే పరిస్థితి దర్శనమిస్తోంది.

చేప చిక్కేలా... భవిత మెరిసేలా..



'ఎస్ఐఎఫ్‌టీ'లో యువత, రైతులు, మహిళలకు ఉచిత శిక్షణ

అనగనగా ఓ రాజు... అతని ఏడుగురు కుమారులు... ఏటి కెళ్లి ఏడు చేపలు తెచ్చారు... ఇదీ మన చిన్నప్పటి కథ. ఇక్కడ శిక్షణ మాత్రం అలా కాదండోయ్... ఎగిరిపడే చేపను ఎలా పట్టుకోవాలో... మీసం మెలేసే రొయ్యను ఎలా దారికి తెచ్చుకోవాలో అక్కడ చక్కగా చెబుతారు. అంతేనా... వాటిని ఎలా శుభ్రం చేయాలి.. సంరక్షణకు ఏఏ చర్యలు చేపట్టాలి... వాటి నుంచి ఏఏ ఉత్పత్తులు తయారీ ఎలా? మార్కెటింగ్ మాటేమిటి? ఇలా సముద్ర రాశులకు సంబంధించిన ప్రతి అంశాన్నీ చక్కగా చెబుతారు. యువత, రైతులు, మహిళలు ఇలా ఎవరైనాసరే ఆసక్తి ఉంటే చాలు... ఆ సంస్థ వైపు అడుగువేస్తే శిక్షణ ఇస్తారు. స్వయం ఉపాధికి బాటలు వేస్తారు.



శిక్షణ ఇస్తున్న కేంద్రం నిర్వాహకులు

న్యూస్‌టుడే, కాకినాడ, జగన్నాథపురం

చేపలు, రొయ్యల పెంపకం ప్రభుత్వ శిక్షణ కేంద్రం ఎస్ఐఎఫ్‌టీ(స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ) కాకినాడలో ఉంది. వివిధ వర్గాల్లో స్వయం ఉపాధిని పెంపొందించేందుకు ఏటా వేల మందికి ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. చేపలు, రొయ్యల పెంపకం గురించి తెలుసుకునేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి రైతులు, విద్యార్థులు ఇక్కడకు వస్తారు. పెంపకం, రంగు చేపల ఉత్పత్తి, ఆక్వేరియం [illegible] అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలు ఇక్కడ ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రం ద్వారా 2016-17లో 10,662, 2017 నవంబరు వరకు 6000 మందికి శిక్షణ ఇచ్చారు.

రుణాలూ పొందొచ్చు

శిక్షణ పొందినవారికి మత్స్యశాఖ రుణాలు ఇచ్చి స్వయం ఉపాధికి బాటలు వేస్తుంది. ఆసక్తి ఉండి శిక్షణ తీసుకోవాలంటే జిల్లా మత్స్యశాఖ అధికారులను సంప్రదిస్తే వారు ఇక్కడ శిక్షణ కార్యక్రమాల్ని నిర్వహిస్తారు.



ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న దృశ్యం



చేపల అవశేషాలు భద్రంగా...

శిక్షణ ఇచ్చేది వీటి పైనే...

✦ చేపలను ఎలా పట్టుకోవాలి... [illegible]

✦ రైతులకు సాగుకు కావాల్సిన చేపల్లో ఏవి మంచివి, ఏ రకమైన నేలలు అనుకూలం [illegible] పరీక్షలు నిర్వహిస్తారు.

✦ పీసీఆర్ ల్యాబ్ ద్వారా సీడ్ నాణ్యతను పరీక్షిస్తారు. [illegible]

✦ మత్స్యశాఖలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది, [illegible]

✦ రాష్ట్రీయ కృషి విజ్ఞాన యోజన పథకం ద్వారా [illegible]

✦ మత్స్యకారులకు [illegible]

✦ 7వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి [illegible]

✦ మత్స్యకారులు [illegible]

ఆసక్తి ఉన్న అందరికీ శిక్షణ

చేపలు, రొయ్యలు పెంపకంపై ఆసక్తి ఉన్న వారందరికీ ఎస్ఐఎఫ్‌టీ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. [illegible]

-కోటేశ్వరరావు, ప్రిన్సిపల్, ఎస్ఐఎఫ్‌టీ కాకినాడ

ఆన్‌లైన్‌పై అపోహలొద్దు

టెట్ అభ్యర్థులకు నిపుణుల సూచన

ఎంతో కాలంగా ఎదురుచూసిన ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి పచ్చజెండా ఊపిన ప్రభుత్వం అంతకు ముందే టెట్‌ను తొలిసారిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఆ తరువాత డీఎస్సీకి కూడా ఈ విధానమే అనుసరిస్తామని చెబుతోంది. టెట్‌లో ఉత్తీర్ణులు మాత్రమే ఉపాధ్యాయ పరీక్షకు అర్హులు. ఇప్పటికే అభ్యర్థుల వినతులను స్వీకరించిన ప్రభుత్వం ముందుగా ప్రకటించిన తేదీలను సవరించి ఫిబ్రవరి 5 నుంచి 15వ తేదీ వరకు టెట్‌ను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ పరీక్ష విధానంపై అపోహలు అవసరం లేదని, కంప్యూటర్ పరిజ్ఞానం ఏమీ దీనికి అవసరం లేదని సంబంధిత నిపుణులు, ఇప్పటికే పరీక్ష రాసినవారు చెబుతున్నారు.






నమూనా ఆన్‌లైన్ పరీక్ష రాస్తున్న అభ్యర్థులు (దాచిన చిత్రం)

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరం

టెట్ ఉత్తీర్ణతకు ఇప్పటికే కోచింగ్ సెంటర్లను ఆశ్రయించిన అభ్యర్థుల్లో ఆన్‌లైన్ పరీక్షపై అనేక అపోహలు ఉన్నాయి. గతంలో ఒకే సమయంలో పరీక్ష నిర్వహించడం వల్ల ప్రశ్నపత్రానికి కోడ్‌లను కేటాయించి అవే ప్రశ్నలను విడివిడిగా ఇచ్చేవారు. ప్రస్తుత విధానంలో పదిరోజుల పాటు పరీక్ష నిర్వహించనున్నారు. రోజులు గడిచే కొద్ది ప్రశ్నపత్రం బహిర్గతం అవుతుందనే అపోహలో అభ్యర్థులు ఉన్నారు. ఇది ఎట్టి పరిస్థితుల్లో జరగదని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఉద్యోగాలకు, తొలిసారి నిర్వహించిన ఎంసెట్ రోజుల తరబడి ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించినా ఇబ్బందులు రాలేదన్నారు. కారణం ఒక స్లాట్‌లో ఇచ్చిన ప్రశ్నను మళ్లీ ఆ పరీక్షల్లో ఎక్కడా అడగరు. కఠినస్థాయి ఇంచుమించు సమానంగానే ఉంటుంది. ఈ విషయంలో అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. గతంలో ఓఎంఆర్ విధానంలో అభ్యర్థి పొరపాటుగా పెట్టిన సమాధానాన్ని మార్చుకునే విధానం లేదు. ఆన్‌లైన్ విధానంలో కేటాయించిన సమయంలో ఎన్ని సార్లయినా మార్చుకోవచ్చు. మార్కు చేసిన ప్రశ్నల సమాధానాలను చూసుకోవచ్చు. ఒక వేళ సమాధానం రాయని, ఒకే ప్రశ్నకు జవాబుగా రెండు ఆప్షన్లు ఇస్తే వెంటనే తెలిసిపోతోంది. మనం ఇంకా జవాబు ఇవ్వని ప్రశ్నలు ఎన్ని ఉన్నాయో వెంటనే తెలిసిపోతోంది. సబ్‌మిట్ బటన్ నొక్కిన తరువాత మాత్రమే సమాధానాలను మార్చుకోలేం. సమయం పూర్తి కాగానే అభ్యర్థి సమాధానం ఇచ్చినా స్వీకరించరు. అభ్యర్థి సబ్‌మిట్ చేయకపోయినా కలత చెందాల్సిన అవసరం లేదు. ఆటో పద్ధతిలో స్వీకరణ జరిగిపోతుంది.



నమూనా ఆన్‌లైన్ ప్రశ్నపత్రం

కళాశాలలు ఇప్పటికైనా దృష్టి సారించాలి

ఉపాధ్యాయ శిక్షణ సమయంలోనే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలనే నిబంధనతో గతంలోనే జాతీయ ఉపాధ్యాయశిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్‌టీ) కంప్యూటర్ పాఠ్యాంశాన్ని బోధనాంశాల్లో భాగంగా చేర్చింది. అయితే ఇవి ఎంత వరకు అమలు చేస్తున్నారనే విషయాన్ని అధ్యయనం చేస్తే కేవలం పాఠాన్ని మాత్రమే బోధిస్తూ, ప్రయోగాలకు అభ్యర్థులను దూరం చేశారు. పలు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లే లేవనేది జగమెరిగిన సత్యం. అందువల్ల ఇప్పటికైనా ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు ఛాత్రోపాధ్యాయులకు ప్రాథమిక స్థాయి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందజేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

తొందరపాటులో తప్పుచేసినా..



నేను గ్రూప్-2 ప్రిలిమ్స్, మెయిన్స్ కూడా తొలిసారి ఆన్‌లైన్ విధానంలో రాశాను. ఈ విధానం చాలా సంతృప్తినిచ్చింది. గతంలో పెన్ను ఉపయోగించడం వల్ల చేసిన పొరపాటును సరిదిద్దుకునే అవకాశం ఉండేదికాదు. దీనివల్ల మార్కులను కోల్పోయేవారు. ఆన్‌లైన్ విధానం వల్ల మనం తొందరపాటులో చేసిన చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దుకొనే అవకాశం ఉంది. మంచి మార్కులను సాధించవచ్చు. మనం రాసే ప్రశ్నలను, జవాబులను సమయంలోపు ఎప్పుడైనా సరిచూసుకుంటూ ముందుకు సాగవచ్చు.

-జి.మణికృష్ణ, రావులపాలెం

సమయపాలన ముఖ్యం



తొలిసారి నేను గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో రాసినప్పుడు సమయపాలన విషయంలో తడబడ్డా. వెంటనే అప్రమత్తమై మంచి మార్కులు సాధించాను. పరీక్షలో విషయానికి ఎంత ప్రాధాన్యం ఇస్తామో అంతే సమయపాలనకు ఇవ్వాలి. ఈ సూత్రంతో నేను మెయిన్స్ పరీక్ష రాశా. పొరపాట్లు సరిదిద్దుకుంటూ రాయగలిగా. ఈ విధానంలో పరీక్షకు హాజరు అయ్యేవారు కంగారు పడాల్సిన అవసరం లేదు.

-పి.సాయిప్రశాంత్, రాజమహేంద్రవరం

అభ్యర్థులకు చక్కని అవకాశం



ఆన్‌లైన్ విధానంలో అభ్యర్థి సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23న దీనిపై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు ప్రకటించింది. స్లాట్ విధానం వల్ల అభ్యర్థి లాభపడే అవకాశాలు ఉన్నాయి. చక్కని ప్రణాళికతో సమాధానాలు గుర్తించ గలిగితే చాలు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పరీక్షలు ఈ విషయాలనే చెబుతున్నాయి. మనం సరైన సమాధానాన్ని గుర్తించలేక పోతే వేరే ప్రశ్నను ఎంచుకోవచ్చు. ఈ విధానంపై కలత చెందాల్సిన అవసరం లేదు. పరీక్షకు ముందు అభ్యర్థులకు సూచనలు ఇచ్చేందుకు కంప్యూటర్‌కు సంబంధించిన నిపుణులు పరీక్ష గదిలో ఉంటారు.

-టి.ఇందుపూర్ణారావు, ఆన్‌లైన్ పరీక్షల నిపుణులు, రాజమహేంద్రవరం

స్వచ్ఛత.. సన్నద్ధత ఎంత..?



- మీ పట్టణం/నగరం స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పోటీలో పాల్గొంటున్న విషయం మీకు తెలుసా..
- మీ పరిసరాలు గత ఏడాది కంటే శుభ్రంగా ఉన్నాయా..
- ముఖ్య కూడళ్లు, మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెత్త కుండీలను మీరు ఉపయోగిస్తున్నారా..
- సామూహిక, ప్రజా మరుగుదొడ్లు, గతంలో కంటే శుభ్రంగా, అందరూ ఉపయోగించేందుకు అనువుగా ఉన్నాయా..
- మీ ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరుచేసి సేకరించే విధానం మీకు సంతృప్తిగా ఉందా..
- ఏడాది కాలంలో మరుగుదొడ్లు, మూత్ర శాలలు ఎక్కువగా నిర్మించడం ద్వారా మలమూత్ర విసర్జనను అరికట్టేందుకు చర్యలు చేపట్టారని మీరు భావిస్తున్నారా..

▸ దేశవ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్-18 పోటీ ప్రక్రియ ప్రారంభం
▸ త్వరలో జిల్లాలో బృందాల పర్యటన ▸ ప్రజాభిప్రాయమే కీలకం

న్యూస్‌టుడే, మండపేట, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

స్వచ్ఛభారత్ ప్రతినిధులు ఏక్షణాన్నైనా నిర్దేశిత ప్రశ్నలను స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పోటీలో ఉన్న పట్టణ/నగర వాసులను నేరుగా అడిగి తెలుసుకునే అవకాశాలున్నాయి. ప్రజాభిప్రాయమే ముఖ్య భూమికగా దేశ వ్యాప్తంగా 4,041 పట్టణాల మధ్య స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీ ప్రక్రియను ప్రారంభించారు. మొత్తం 4,000 మార్కులకు గాను ఈ ప్రక్రియలో ప్రజాభిప్రాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. అవార్డు అందుకునేందుకు పోటీ పడుతూ ఇప్పటికే జిల్లాలోని 7 పురపాలక సంఘాలు, 3 నగర పంచాయితీలు, 2 నగర పాలక సంస్థల్లో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

ర్యాంకింగ్ ప్రక్రియ ఇలా..

పట్టణ, నగర ప్రజలు తమ అభిప్రాయం చెప్పేందుకు నేరుగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 వెబ్ సైట్‌లో ప్రవేశించి తమ పేరు నమోదు చేసుకోవచ్చు. అందులో ఈ మెయిల్ చిరునామా, ఫోన్ నెంబరు పొందుపరచాలి. ఆ వివరాలను బట్టి సైతం దేశ రాజధాని నుంచి స్వచ్ఛభారత్ ప్రతినిధులు నేరుగా ఫోన్ ద్వారా సంబంధిత వ్యక్తుల అభిప్రాయం తెలుసుకుంటారు. వీరితోపాటు రీసోర్స్ పర్సన్లు, సమావేశాల ద్వారా సేకరించిన ఫోన్ నెంబర్ల ఆధారంగా ఎవరికైనా ఫోన్ చేయవచ్చు. స్థానిక భాషలోనే మాట్లాడి అభిప్రాయాలు సేకరిస్తారు. తదుపరి ప్రక్రియలో కొన్ని బృందాలు వచ్చి నేరుగా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తాయి. బృందాలు నేరుగా పరిశీలన చేసి ప్రస్తుతం పట్టణాల్లో అమలు చేస్తున్న విధానాలను పరిశీలిస్తాయి.



ప్రజల అభిప్రాయం నమోదు చేసే స్వచ్ఛ సర్వేక్షణ్ వెబ్‌సైట్

ప్రజల అభిప్రాయమే కీలకం

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించి సక్రమంగా చర్యలు చేపట్టినా.. స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యాల గురించి పట్టణం/నగరంలో శుభ్రత తదితర అంశాలపై ప్రజాభిప్రాయానికి ప్రాముఖ్యం ఉంటుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రతినిధులు ఇటువంటి విషయాలపై ప్రజలకు ఎంత వరకు అవగాహన ఉందో నేరుగా ఫోను ద్వారా తెలుసుకుంటారు. మిగిలిన అంశాలతోపాటు ప్రజల వ్యక్తిగత అభిప్రాయానికి ర్యాంకింగ్ ఉంటుంది.

-చాగంటి శ్రీనివాస్, క్లీన్‌సిటీ ఫౌండేషన్ ప్రతినిధి, స్వచ్ఛసర్వేక్షణ్ సమన్వయకర్త

ప్లాస్టిక్ నిషేధం, పారిశుద్ధ్యం: చెత్తను తగ్గించుకునేందుకు ప్రజలు మార్కెట్‌కు వెళ్లే సమయాల్లో చేతి సంచి తీసుకెళ్లాలి. ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు, గ్లాసులు వంటివి కొనుగోలు చేయవద్దు. వాటికి ప్రత్యామ్నాయంగా గన్నీబ్యాగులు, గుడ్డ సంచులు, మట్టిలో కలిసిపోయే వస్తువులు వినియోగించాలి. పెంపుడు జీవాలు మృతి చెందితే మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి తెలియజేయాలి. పారిశుద్ధ్య సిబ్బంది నేరుగా ఇళ్లకు వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి. డంపింగ్ యార్డుకు చేర్చాలి. తడి చెత్తను వర్మీ కంపోస్టుగా మార్చాలి. మరుగుదొడ్ల ట్యాంకుల నుంచి సేకరించిన మరుగును ఎక్కడపడితే అక్కడ పోయకూడదు. వ్యాపార సంస్థలు, కూడళ్ల వద్ద, బస్టాండుల వద్ద, పార్కుల్లో పరిశుభ్రత ఉండేలా చూడాలి. రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌ల వద్ద మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలి. రైల్వే పట్టాల పక్కన మల మూత్ర విసర్జన లేకుండా చూడాలి. పారిశుద్ధ్య సిబ్బందికి ఉపకరణాలివ్వాలి.



మండపేటలో ఏర్పాటు చేసిన డస్టుబిన్నులు

బహిరంగ మలమూత్ర విసర్జన రహితం: చిన్నా పెద్దా అందరూ మరుగుదొడ్లనే విధిగా వినియోగించాలి. బహిరంగ మల, మూత్ర విసర్జన పూర్తిగా నిషేధం. ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రజా మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలి. మరుగుదొడ్లకు నీరు, విద్యుత్తు సౌకర్యం ఉండాలి. ఆ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి స్వచ్ఛభారత్ నినాదాలు రాసిన బోర్డులు ప్రదర్శించాలి.



పట్టణంలోని ప్రజా మరుగుదొడ్లు

ప్రజా సేవల్లో మార్పు: ప్రజలు చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ తిరగకుండా పుర సేవ యాప్ వినియోగించాలి. తక్కువ సమయంలో సమస్యలు పరిష్కారమయ్యే ఈ విధానాన్ని అందరూ అవలంబించేలా చర్యలు చేపట్టాలి.

ఆలోచనే.. అలంకరణ

▮ మహిళలు వినియోగించే వస్తువుల తయారీలో సృజనాత్మకత
▮ ప్రతిభ చాటుతున్న బాలయోగి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

ఏ అలంకరణ వస్తువుకు గిరాకీ ఉంటుందో.. దానిని నేర్చుకుని తయారు చేయడంతోనే సృజనాత్మకతకు 'అర్థం' ఉంటుంది. అందునా నేర్చుకుని ఆయా కళలకు రూపమిచ్చేది విద్యార్థినులైతే.. భవిష్యత్తులో ఎన్నో ఆవిష్కరణలు వారినుంచి రావాలంటే.. ఆధునికతను, రానున్నరోజుల్లో మహిళల అభిరుచుల గురించి వారికి తెలియజెప్పాలి. సరిగ్గా అదే జరుగుతోంది. నిరుపయోగ వస్తువులను ఉపయోగించి తుని మండలం వి.కొత్తూరులోని బాలయోగి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు తయారు చేస్తున్న కళాకృతులు ఆకట్టుకుంటున్నాయి. వాడి వదిలేసిన చీరల నుంచి కుందన్లు, లేసులు సేకరించి దారాలు, వస్త్రం, కాగితాలను ఉపయోగించిన ఆధునిక ఆకృతుల్లో చెవిదిద్దులు, పూల జడలు, రంగురంగుల పూసల దండలు, అందమైన గాజులు తయారు చేస్తున్నారు. చదువు.. సంపాదనతో ఇతర విద్యార్థినులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



అలంకార వస్తువుల తయారీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు



రూపుదిద్దుకున్న అలంకరణ వస్తువులు

ఒత్తిడి నుంచి ఉపశమనం



చదువు వల్ల కలిగే ఒత్తిడి నుంచి కళాకృతులు తయారు చేయడం ద్వారా ఉపశమనం లభిస్తోంది. నిరుపయోగ వస్తువులతో అలంకార వస్తువులను తయారు చేయడం, వాటిని కొనుగోలు చేసేందుకు పలువురు ముందుకు రావడంతో సంపాదనతోపాటు మాలో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది.

-టి.చిన్నారి, తొమ్మిదో తరగతి

వాడి వదిలేసిన వాటితోనే...



వాడి వదిలేసిన చీరలు, గాజులు, ఇతర అలంకరణ వస్తువుల్లోని కొన్నింటిని తీసుకొని వాటికి రంగురంగుల దారాలు, కాగితాలను, వస్త్రం, ప్యాకింగ్‌లో ఉపయోగించే ప్లాస్టిక్ రిబ్బన్లు ఉపయోగించి కొత్తగా తయారు చేస్తున్నాం. ఉపాధ్యాయులు మాకు ఎంతో సహకరిస్తున్నారు.

-ఎం.అనిత, తొమ్మిదో తరగతి

అన్నిరంగాల్లో రాణించాలి..

బాలికలు అన్నిరంగాల్లో రాణించాలనేదే లక్ష్యంగా విద్యార్థినులకు చదువుతోపాటు క్రీడల్లో, క్రాఫ్టులో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. దాంతో జాతీయ స్థాయిలో బాక్సింగ్, రోప్ స్కిప్పింగ్ తదితర క్రీడల్లో పతకాలు సాధిస్తున్నారు. వివిధ అలంకార వస్తువుల తయారీలోనూ శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకించి ఉపాధ్యాయులను నియమించాం.


-ప్రసన్నరాణి, ప్రిన్సిపల్



డేనియల్ నెజర్స్.. తెలుగు సాహిత్య వేత్తలకు సుపరిచితమైన వ్యక్తి. తెలుగువారే ఆంగ్ల పదాలు లేకుండా మాతృభాషను మాట్లాడడానికి ప్రయాస పడుతున్న ఈ రోజుల్లో సరళమైన తెలుగులో మాట్లాడుతూ అందరినీ మైమరిపింపజేస్తున్నారు. గడిచిన 32 సంవత్సరాలుగా తెలుగుభాషపై అధ్యయనం చేస్తున్న ఈ విదేశీయుడికి మన మాతృభాష అంటే ఎంతో ప్రాణం.

తెలుగు.. సులువైతే వెలుగు

- భాషా అధ్యయనవేత్త డేనియల్ నెజర్స్
- రెండు నెలల్లో చింతామణి నాటకంపై పుస్తకం...



ఫ్రాన్స్ రాజధాని పారిస్ శివారులోని విన్సెస్‌లో నివసిస్తున్న ఈ విద్యావేత్త సోషల్ అండ్ కల్చరల్ ఆంత్రోపాలజీలో డాక్టరేట్ చేసి, ఫ్రెంచ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజెస్ అండ్ సివిలైజేషన్ (ప్రాశ్చ్య భాషా నాగరికతల జాతీయ సంస్థ- ఇనాల్కో)లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న నెజర్స్ పది రోజులుగా యానాంలో ఉన్నారు. తాళ్లరేవు మండలం నీలపల్లికి చెందిన తెలుగు భాషా పండితుడు సాలగ్రామం రాధాకృష్ణ వద్ద తాను తర్జుమా చేస్తున్న చింతామణి నాటకం గురించి సందేహాలు నివృత్తి చేసుకుంటున్నారు. ఆ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో తెలుగు భాష భవిష్యత్తు గురించి తన గురువుతో కలిసి ఆయన మాట్లాడారు.

తెలుగుకు ప్రాచుర్యం పెరగాలి...

ఫ్రాన్స్‌లో చాలామంది భారతదేశంలో హిందీ, ఆంగ్లం, బెంగాలీ, తమిళం భాషలు మాత్రమే ఉన్నాయనుకుంటున్నారు. మహాకవి రవీంద్రనాథ్ టాగూర్ రాసిన గీతాంజలి వల్ల బెంగాలీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. తెలుగువారే తెలుగు మాట్లాడకపోవడం, భాషకు తగిన ప్రాచుర్యం లేక మాత్రమే ఈ పరిస్థితి. ప్రపంచ దేశాల్లో తమిళం గురించి పరిశోధించే ఇతర దేశీయులు 200 మంది వరకు ఉండొచ్చు, కానీ తెలుగు గురించి పరిశోధించేవారి సంఖ్య 12 - 15 మంది మాత్రమే. 1963లో అమెరికాకు చెందిన లెగిస్కెర్ అనే భాషా పరిశోధకుడు భద్రిరాజు కృష్ణమూర్తి కలిసి తెలుగు భాషను సులువుగా నేర్చుకోవడం గురించి ఆడియో క్యాసెట్లను తయారు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సరళంగా తెలుగు నేర్చుకునేలా సీడీలు ఇతరత్రా తయారు చేయాలి. మారిషస్‌లోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తున్న జంధ్యాల ప్రభాకరరావుతో కలిసి దీనిగురించి ఇపుడు సమాలోచనలు చేస్తున్నాను.

చింతామణి నాటకంలో అద్భుతమైన భాష ఉంది...

తెలుగు పండితులు సాలగ్రామ రాధాకృష్ణ, కిరొట్ల శివరామకృష్ణలతో కలిసి 2012 నుంచి 'చింతామణి' నాటకాన్ని ఫ్రెంచ్ భాషలోకి తర్జుమా చేస్తున్నా. 'చింతామణి' నాటకం అంటే హాస్యం, శృంగారం మాత్రమే అనుకుంటారు. కానీ ఈ నాటకంలోని కొన్ని పాత్రలతో చక్కటి భాషామాధుర్యాన్ని అందించడానికి రచయిత కాళ్లకూర నారాయణరావు ప్రయత్నించారు.

అనువాదంతో భాషా వృద్ధి...

ఆధునిక సాహిత్య ప్రక్రియకు దోహదపడిన తొలి రచనల్లో కన్యాశుల్కం వచన రచనకు ఎక్కువ విలువ ఇస్తారు. అప్పటి నుంచే సాహిత్యంలో మార్పు వేగవంతమైంది. 'తాటాకులు కట్టడం' వంటి కొన్ని వ్యవహారిక పదాలకు ఫ్రెంచ్‌లో సమానార్థకాలు లేవు. సందర్భాన్ని బట్టి రచయిత భావనకు తగిన స్థానిక సారూప్యాలను వాడాల్సిందే. ఫ్రెంచ్ భాషలో పద్యపరమైన అనుసృజన లేదు.



సాలగ్రామ రాధాకృష్ణతో కలిసి తయారుచేసిన చింతామణి నాటకం పుస్తకం చూపిస్తున్న నెజర్స్

✦ ఇండో ఫ్రెంచ్ కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ద్వారా 1986లో నా భార్యతో కలిసి భారత్‌కు వచ్చా. ఆంధ్రా యూనివర్శిటీలో ప్రొఫెసర్ అబ్బూరి గోపాలకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ తిమ్మారెడ్డిలను కలిశాను. సామాజిక వ్యవస్థ పరిశోధన నిమిత్తం పెద్దాపురం వచ్చాను. బుర్రకథ, హరికథల గురించి తెలుసుకుని పరిశోధన చేశాను. తెలుగుభాషపై ఆసక్తి పెరగడంతో దీనిని ఇప్పటికీ కొనసాగిస్తున్నా. భారతదేశం నా రెండో మాతృభూమిగా భావిస్తా. నేను భారత్‌కు విదేశీయుడిని కాదు, దూర దేశీయుడిని మాత్రమే.

-న్యూస్‌టుడే, యానాం



హాయ్! బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే
క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని
దూరం చేసుకోవాల్సిందే
– సిసిరో

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

– **పి.గోవిందరెడ్డి,** ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, దృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

– **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబు: సుడోకు


3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి


పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!

చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!





కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

అన్నమో.. మహాత్మా

ఆకలితో అలమటిస్తున్న కస్తూర్బా ఆశ్రమ యువతులు ● దాతలొస్తేనే కడుపునిండేది



దాతల వితరణతో భోజనం చేస్తున్న యువతులు

స్వాతంత్ర్య పోరాట చరితకు సాక్ష్యంగా నిలిచి ఎంతో మంది యువతులకు ఆశ్రయమిస్తూ విద్యాబుద్ధులతోపాటు స్వయం వృత్తి ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేలా ఏర్పడిన కస్తూర్బా గాంధీ ఆశ్రమం నిధుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ నుంచి రావాల్సిన నిధులు ఆకస్మికంగా నిలిపివేయడంతో దిక్కుతోచని పరిస్థితిలో యువతులంతా తల్లడిల్లుతున్నారు. రోజులు, నెలలు అయితే ఎలాగోలా నెట్టుకురావచ్చు. రెండేళ్ల నుంచి ట్రస్టుకు అందించాల్సిన నిధులు రావడం లేదు. దీంతో దాతలు ఇచ్చిన వితరణతో ఒక పూట ఆకలిని తీర్చేందుకు ఆశ్రమం నిర్వాహకులు పడుతున్న పాట్లు వర్ణనాతీతం.

-న్యూస్‌టుడే, సీతానగరం

ఆశ్రమంలోని బాధిత యువతులకు పోషకాహారం, అద్దె, మందులు, చదువు, ఎన్జీవోల వేతనాలతో కలుపుకుని నెలకు సుమారు రూ.87 వేలకు పైగా నిధులను కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ ఇస్తోంది. ఏడాదికి సుమారు రూ.10 లక్షల వంతున రావడంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా యువతులంతా ఆశ్రమంలో ఆశ్రయం పొందేవారు. గతేడాది రావాల్సిన రూ.10 లక్షల నిధులు నిలిచిపోవడంతో పాటు ఈ ఏడాది మొదటివిడతగా అందాల్సిన రూ.5 లక్షల నిధులు ఆగిపోయాయి. దాంతో ఆశ్రమం నిర్వాహకులు బయట అప్పులు తీసుకొచ్చి బాధిత యువతుల కడుపునింపే ప్రయత్నం చేసినా అది ఎంతో కాలం కొనసాగలేదు. అప్పులు ఇచ్చేవారికి రూ.లక్షల్లో బాకీ పడడంతో నిత్యావసర సరకులతోపాటు, పాలు, మందుల సరఫరా వంటి కార్యక్రమాలు నిలిచిపోయాయి. దాంతో దిక్కుతోచని స్థితిలో బాధిత యువతులంతా ఆశ్రమంలోనే కొట్టుమిట్టాడుతున్నారు. దాతలు వచ్చిన రోజునే పట్టెడన్నం అన్నట్లు తయారైంది వారి పరిస్థితి. నెలకు మందుల ఖర్చుగా రూ.10 వేలను సాంఘిక సంక్షేమ శాఖ అందించడంతో వారికి అవసరమైన మందులు కొనుగోలు చేసుకునేందుకు వీలుండేది. ప్రస్తుతం ఉచిత వైద్యశిబిరాల్లో పంపిణీ చేసే మందులనే బాధిత యువతులకు అందిస్తున్నారు. ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా చేతిలో చిల్లిగవ్వలేక కస్తూర్బా ఆశ్రమం దయనీయమైన పరిస్థితుల్లో ఉంది.

'వారాలబ్బాయి' కాస్త ఇటుచూడు

'వారాలబ్బాయి' సినిమాలో హీరో ఇంటింటా వారం పాటు భోజనం చేస్తూ చదువుకుని పెద్దస్థాయికు వెళ్తాడు. అటువంటి హీరో మాదిరిగానే ప్రస్తుత పరిస్థితుల్లో కస్తూర్బా పిల్లలంతా ఇంటింటా భోజనం వెదుక్కుంటున్నారు. సమాజంలో మోసానికి గురై గుట్టుగా ఉంటున్న యువతులంతా ఆశ్రమం నుంచి బయటకు వచ్చి ఆకలిని తీర్చుకునే పరిస్థితులు తప్పడం లేదంటున్నారు. యువతులంతా పరిసర ప్రాంతాల్లో జరిగే దేవాలయ ఉత్సవాలు, సంబరాల్లో జరిగే అన్నదానం కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంపీ మురళీమోహన్, కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఇక్కడి యువతులు కోరుతున్నారు.

గతేడాది రూ.3 లక్షల వితరణతో ఊరట

గతేడాది ఏప్రిల్ 30వ తేదీన 'ఎవరికి చెప్పాలి మా వేదన' అనే శీర్షికన కథనం 'ఈనాడు'లో వచ్చిన తరువాత దాతల నుంచి సుమారు రూ.3 లక్షల వితరణతోపాటు రూ. లక్షలు విలువ చేసే సరకులు వచ్చాయి. కొద్దినెలలు కష్టాలు తప్పాయి. ఆ నిధులు కూడా అయిపోయిన అనంతరం ఇలా బయటకు పంపి ఆకలిని తీర్చేలా ఆశ్రమ ప్రతినిధి నిర్ణయం తీసుకోకతప్పలేదు. యువతులందరికీ కడుపునిండా అన్నం పెట్టాలనే కోర్కె ఆశ్రమ ప్రతినిధికి ఉన్నా పైసలు అప్పుపుట్టని పరిస్థితి.

ఇక అరువు మా వల్ల కాదు

దశాబ్దాల నుంచి గాంధీ ఆశ్రమానికి అవసరమైన నిత్యావసర సరకులు సరఫరా చేస్తున్నామని, నెలకు రూ.50 వేల సరకులు తీసుకెళ్లి మరుసటి నెలలోనే సొమ్ము ఇచ్చేసేవారని, దాంతో తమకు కూడా ఇబ్బందులు ఉండేవికావని లంకూరుకు చెందిన కిరాణా వ్యాపారి పువ్వాడ ప్రకాశరావు తెలిపారు. సుమారు రూ.3.50 లక్షలకు పైబడి ఆశ్రమం నుంచి రావాల్సిన సొమ్ము నిలిచిపోయింది. దీంతో సరకులు ఇవ్వలేకపోతున్నాం. నెలకు రూ.13 వేలకు పైగా పాల బిల్లు ఇచ్చేవారని రెండు లేదా మూడు నెలలకు ఒకసారి బిల్లులు ఇచ్చేయడంతో పాలు పోసేందుకు ఇబ్బందులు ఉండేవి కావని చినకొండేపూడికి చెందిన పాల వ్యాపారి కరుటూరి సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.1.50 లక్షలకు పైగా బిల్లులు నిలిచిపోవడంతో పాలు పోయడం నిలిపివేయక తప్పలేదంటున్నారు. ఇలా కూరగాయలు, మందులు, ఇతర వస్తువులు సరఫరా చేసే వారంతా చేతులెత్తేశారు.



సీతానగరం ఆశ్రమంలో కస్తూర్బా, మహాత్మా గాంధీకి పూజలు

దాతలు లేకుంటే పస్తులే

రెండేళ్లుగా నిధులు రావడం లేదు. గతేడాది రూ.10 లక్షలు రావాల్సి ఉంది. ఈ ఏడాది మొదటి విడతగా రూ.5 లక్షలు రాలేదు. నెలకు 30 మంది యువతులకు సుమారు రూ.89,750 అవుతోంది. 2015-16 సంవత్సరంలో ఖర్చు చేసిన వివరాలతో సహా కేంద్రప్రభుత్వానికి లేఖ పంపించాం. స్పందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం సీతానగరం కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో ఉన్న షార్ట్ స్టే హోంను సౌదార్‌గృహ్‌గా మార్చుకోవాలని కేంద్రం నుంచి లేఖ పంపించారు. సౌదార్‌గృహ్‌గా మారిస్తే సామాజిక సేవా కార్యక్రమాలు ఆగిపోతాయి. వ్యభిచార వృత్తిలో ఉన్నవారిని తీసుకొచ్చి, ఇక్కడ అప్పగించి మార్పు తీసుకురావాలని సూచిస్తారు. దాంతో పోలీసులు, రాజకీయ నాయకుల ఒత్తిడి పెరగడంతోపాటు ఉన్నవారికి రక్షణ కూడా కష్టంగా మారుతుంది. ఆశ్రమం చారిత్రక ఆశయం దెబ్బతింటుంది. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటేనే సమస్య పరిష్కారం అవుతుంది.

-జి.సుశీల, కస్తూర్బాగాంధీ ఆశ్రమం ప్రతినిధి, సీతానగరం

మానవహక్కుల సంఘం సందర్శన

కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో బాధిత యువతులంతా పస్తులుండడంపై ఇప్పటికే మానవహక్కుల సంఘం ప్రతినిధులు, ఛైల్డ్ వెల్‌ఫేర్ బృందాలు ఆశ్రమంలో వరుస పర్యటనలు చేశాయి. దిల్లీకి నివేదికలు పంపడానికి సిద్ధమవుతున్నాయి. నెలకు సుమారు రూ.90 వేలకు పైగా ఖర్చు ఉండడంతో దాతల సహాయంతోనే అరకొర అవసరాలు తీరుస్తూ నెట్టుకొస్తున్నామని ఆశ్రమం నిర్వాహకుల నుంచి రాతపూర్వకంగా వినతి తీసుకున్నారు.

రండి.. శిక్షణ పొందండి

● ఎగుమతి-దిగుమతి వ్యాపారావకాశాలపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వర్క్‌షాప్
● ఈనాడు-ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

హైదరాబాద్: అంకుర సంస్థలు ఏర్పాటు చేసి, ఎగుమతి, దిగుమతి వ్యాపారం చేయాలనుకునే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో బిజినెస్ వర్క్‌షాప్ (వ్యాపార కార్యశాల) నిర్వహించనున్నారు. జనవరి 26 నుంచి 28వ తేదీ వరకు ఈ వర్క్‌షాప్ విశాఖపట్నం డాబా గార్డెన్స్‌లోని డాల్ఫిన్ హోటల్‌లో జరగనుంది. మూడు రోజుల పాటు, రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలతో పాటు అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులు ఏ వ్యాపారాలకు అనుకూలంగా ఉన్నాయో తెలుపుతారు. కొత్త సంస్థ ఏర్పాటుకు అనుసరించాల్సిన విధానాలు, లైసెన్సులు పొందడం ఎలానో విశదీకరిస్తారు. ఏ ఉత్పత్తికి సంబంధించి వ్యాపారం చేస్తామో, దాని విశ్వసనీయ ఖాతాదారులు, సమాచారం పొందడం ఎలానో నేర్పుతారు. ఎగుమతులు/ దిగుమతుల ధరలు, కాంట్రాక్టులు ఎలా చేసుకోవాలి, అంతర్జాతీయ చెల్లింపులు- లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌సీ), రుణం పొందడం ఎలా, సురక్షితంగా చెల్లింపులు ఏ విధంగా పొందొచ్చు, కస్టమ్ అనుమతులు పొందడం, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను తమ వ్యాపారాలకు ఎలా వేదికగా చేసుకోవచ్చో వివరిస్తారు. ఈ శిక్షణకు రుసుము రూ. 9500. మరిన్ని వివరాలకు 8008551049, 9100024089 నెంబర్లలో సంప్రదించవచ్చు.

గమనిక: ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 56263579 కు SMS చేయండి. ఉదా: VSP2 EXIM B.SRINIVAS

Online payments: http://crm.eenadu.net/vk

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష



మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష

ముమ్మిడివరం: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం మండలం సి.హెచ్.గున్నేపల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించి జేసీ-2 రాధాకృష్ణమూర్తి అధికారులు, ప్రజా ప్రతినిధులతో మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. హెలీప్యాడ్ నుంచి డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే స్టాల్స్ పరిశీలన చేసిన తరువాత సామూహిక సీమంతాలు, సంక్రాంతి ముగ్గులు, క్రీడలను ముఖ్యమంత్రి తిలకిస్తారన్నారు. సి.హెచ్.గున్నేపల్లిలో శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి దర్శనం అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు సంబంధించి శిలాఫలకాలను ఆవిష్కరిస్తారని చెప్పారు. అంతకుముందు సి.హెచ్.గున్నేపల్లిలోని ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంతాన్ని ఏజేసీ రాధాకృష్ణమూర్తి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మత్స్యశాఖ జేడీ పి.కోటేశ్వరరావు, ఆర్డీఓ బి.వి.రమణ, యజ్ఞ నారాయణలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏఎంసీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, అర్థాని శ్రీనివాసరావు, పొత్తూరి విజయభాస్కరవర్మ, చిక్కాల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవునికి ప్రత్యేక పూజలు

అన్నవరం, న్యూస్‌టుడే: సత్యదేవుని జన్మనక్షత్రం మఖ నక్షత్రం పర్వదినం సందర్భంగా శనివారం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే వైదికబృందం ఆధ్వర్యంలో ప్రధానాలయంలోని సత్యదేవుడు, అనంతలక్ష్మీ అమ్మవారు, పరమేశ్వరుడుల మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం దర్బారు మండపంలో ఆయుష్యహోమం ఘనంగా జరిగింది. తర్వాత స్వామి, అమ్మవార్లకు ప్రాకారసేవ నిర్వహించారు. ప్రతివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా వెండితిరుచ్చీపై ఉత్సవమూర్తులను ఉంచి ప్రధానాలయం చుట్టూ మూడుసార్లు ఊరేగించారు. ఈవో జితేంద్ర దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ● నేడు దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం జరగనుంది. అదేవిధంగా ఉదయం కళావేదిక వద్ద సూర్యనమస్కారాలు కార్యక్రమం ఉంటుంది. ● దేవస్థానంలో శనివారం పెద్దగా రద్దీ లేదు. కేవలం 570 వ్రతాలు మాత్రమే జరిగాయి.

విరులు... పచ్చని సిరులు


కాకరకాయలతో తీర్చిదిద్దిన రాక్షసబల్లి



ఘనంగా యానాం ప్రజా ఉత్సవాలు ప్రారంభం


యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రజలకు సంక్రాంతి పండుగ ముందు ఉత్సవ జోష్ అందించడానికి ఏటా జనవరి ఆరు నుంచి ఎనిమిది వరకు నిర్వహించే యానాం ప్రజాఉత్సవాలు శనివారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పద్మభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సినీ దర్శకుడు బి.సుకుమార్‌లకు జరిగిన సన్మానాలు ప్రత్యేక ఆకర్షణగా మొదలైన ప్రారంభ వేడుకలు నల్లా హైమవతి శిష్యబృందం స్వాగతగీతంతో వైభవంగా సాగాయి. సభకు అధ్యక్షత వహించిన ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ప్రజల సంతోషంకోసం ప్రజాఉత్సవాలు చేస్తున్నామన్నారు. యానాం అభివృద్ధికి సంబంధించిన 16 డిమాండ్లు పరిష్కరించాలని సీఎంను సభాముఖంగా కోరారు. యానాం విశిష్టతను తెలియజేస్తూ కామవరపు విజయలక్ష్మి రాసిన పాటను అక్కడికక్కడే ఎంతో భావయుక్తంగా ఆలపించిన గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గీతం ఒక ఎత్తయితే.. పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించి సర్జికల్ స్ట్రైక్ చేసిన ఓలేటి లక్ష్మీవీరనరేష్ తనకు చేసిన సన్మానాన్ని భారత సైన్యానికి అంకితం చేస్తున్నానంటూ చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. దేశంలోని మూడు అత్యుత్తమ వైద్యసేవల సంస్థల్లో ఒకటైన జిప్‌మెర్ వైద్యసేవలు యానాంకు విస్తరించడం అసాధ్యమని అలాంటి అద్భుతఘట్టాన్ని వాస్తవం చేసిన ఘనత యానాం ప్రజాప్రతినిధి, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావుకు దక్కుతుందని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామి, ఇది యానాం ప్రజల అదృష్టమని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో 16వ యానాం ప్రజాఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి వి.నారాయణసామి, మంత్రులు కందసామి, మల్లాడి కృష్ణారావు, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం బృందం ప్రారంభించారు. సభలో పాల్గొన్న జిప్‌మెర్ డైరెక్టర్ ఒక ఏడాదిలో యానాం ప్రాంత ప్రజలకు వైద్యసేవలు ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఈలోగా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ సదుపాయాలైన్ కార్డియాక్ విభాగం, డయాలసిస్ సెంటర్ వంటివి రూ.50కోట్లతో చేపడతామన్నారు. ప్రజాఉత్సవాలలో భాగంగా పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, భరతనాట్యం కళాకారిణి ఘంటశాల పార్వతిరవి, ప్రముఖ దర్శకుడు బి.సుకుమార్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ డాక్టర్ కె.శ్రీనివాస్, యానాం కవి డాక్టర్ కర్రి సంజీవరావు(శిఖామణి), యానాం ఓల్డేజ్‌హోం కోఆర్డినేటర్ పెసల గంగయ్య, వికలాంగుల సేవలో రాష్ట్ర అవార్డు గ్రహీత నున్నా రామకృష్ణారావు, ఐఆర్‌ఎస్‌కు ఎంపికైన మల్లిపూడి ఉదయ శ్రీరామవినయ్ లను ముఖ్యమంత్రి వి.నారాయణసామి సత్కరించారు. కార్యక్రమంలో సంక్షేమ మంత్రి ఎం.కందసామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్వినికుమార్, డెవలప్‌మెంట్ కమిషనర్ అన్బరుసు, టూరిజం డైరెక్టర్ మునిసామి, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరావు, మున్సిపల్ కమిషనర్ జి.గౌరీసరోజ పాల్గొన్నారు. ఘంటశాల గీతాలకు ఆయన కోడలు పార్వతిరవి శిష్యబృందం చేసిన భరతనాట్యం ఆహుతులను అలరించింది. ఒడిశా కళాకారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన, ఏసియన్ విన్నర్ అక్తర్ మ్యాజిక్‌షో, ఇతర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.


ద్రాక్షపండ్లతో అలంకరించిన కాడెడ్లతో రైతన్న




కనువిందు చేస్తున్న పూల అందాలు


వేదిక వద్దకు వస్తున్న పుదుచ్చేరి సీఎం నారాయణసామి


కొలువుదీరిన విదేశీ పుష్పాలు


ప్రజా ఉత్సవాల్లో పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణసామి, దర్శకుడు సుకుమార్, ఘంటశాల పార్వతిరవి, ఓలేటి వీరనరేష్, శిఖామణి, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్‌లను సత్కరిస్తున్న మల్లాడి


ఉత్సవాల్లో సాంస్కృతిక హేల

ఉద్యోగ సాధనకు

ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లండి..

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: దళిత యువత తమ ప్రతిభ తగ్గట్టుగా ఉద్యోగ సాధనకు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్, కౌసల్ గోదావరి వికాస ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలం అనాతవరంలోని ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాల వద్ద శనివారం మెగా ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో కారెం శివాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగాలకు బాటలు చూపితే ఎస్సీ, ఎస్టీ యువత తమ సామర్థ్యాన్ని, నైపుణ్యతను చూపుతారని ముఖ్యమంత్రి ఆశీస్సులతో వివిధ కంపెనీలతో మాట్లాడి మెగా ఉద్యోగ మేళాకు ఏర్పాట్లు చేసినట్లు శివాజీ వెల్లడించారు. మేళాలో 536 మంది అభ్యర్థులు ఉద్యోగాలు కల్పించినట్లు శివాజీ వెల్లడించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పదో తరగతి నుంచి పీజీ వరకూ చదువుకున్న 1321 మంది ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి 34 కంపెనీలకు చెందిన ప్రతినిధులు వివిధ పరీక్షలు నిర్వహించి 611 మంది అభ్యర్థులను ఎంపిక చేసి నియామకపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ నాన్‌రాజు, వికాస ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఎన్.రావు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏఎంసీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, డి.బి.లోక్, దాసరి నాగేశ్వరరావు, చెల్లి అశోక్, మిండగుదటి మోహన్, మేడిద వీరభద్రరావు, కల్వకొలను తాతాజీ, తాడి నరసింహారావు, గుబ్బల తాతబ్బాయి, దంగేటి పండు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.




సభలో మాట్లాడుతున్న కారెం శివాజీ

సంప్రదాయ కళలు నిత్యనూతనం

అలరించిన తాన్‌సేన్-త్యాగరాజ నృత్య ఉత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: భారతీయ సంప్రదాయ కళలు నిత్యనూతనమని రాజమహేంద్రవరం ఎంపీ మురళీమోహన్ అన్నారు. శనివారం సాయంత్రం ఆనం కళాకేంద్రంలో జరిగిన తాన్‌సేన్-త్యాగరాజ మ్యూజిక్, డ్యాన్స్ ఫెస్టివల్-2018 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ అమెరికాలో నివసిస్తూ భారతీయ కళల పట్ల మమకారంతో వాటిని అభ్యసించి కళల ప్రచారానికి కృషి చేస్తున్న గ్లోబల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు సీత మాడభూషి కృషి అభినందనీయమని ప్రశంసించారు. రాజమహేంద్రవరాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటకంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని, ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. మరో అతిథి నగర మేయర్ పంతం రజనీ శేషసాయి మాట్లాడుతూ రాజమహేంద్రవరం కళలకు నిలయమని, ప్రదర్శన అపురూపమన్నారు. నగర పాలకసంస్థ పాఠశాలలో ఒక గంట నృత్యానికి కేటాయించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎం.ముత్యాలునాయుడు మాట్లాడుతూ విద్యతోపాటు యువత కళలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ శిష్యుడు డి.వి.మోహనకృష్ణ, సినీ దర్శకుడు జగదీష్ దనేటి తదితరులు ప్రసంగించారు. అనంతరం ప్రముఖ మృదంగ విద్వాంసుడు కమలాకరరావును సత్కరించారు. అలయన్స్ క్లబ్ సహకారంతో జరిగిన కార్యక్రమంలో ముందుగా జ్యోతి వెలిగించి ప్రారంభించిన కార్యక్రమంలో తర్వాత సీతా మాడభూషి, సంజయ్‌కుమార్ జోషిలు కూచిపూడి, కథక్ నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో అలయన్స్‌క్లబ్ సభ్యులు, పలువురు కళాభిమానులు పాల్గొన్నారు.


కమలాకరరావును సన్మానిస్తున్న ఎంపీ, మేయర్ తదితరులు



COMMERCIAL

RJY, కంబాలచెరువు, రామచంద్రపేట, చెరుకూరి స్వర్ణాంజలి రోడ్, బాలాజీ రైస్ డిపో పైన 1st ఫ్లోర్, 900 sft, N/F, న్యూ బిల్డింగ్ కమర్షియల్‌గా అద్దెకు కలదు. ✆ 988503 4455.

RJY, జాంపేట గాంధీబొమ్మ వద్ద గ్రౌండ్ ఫ్లోర్, 2nd ఫ్లోర్ Each 1,000 Sft కమర్షియల్ బిల్డింగ్ & దేవీచౌక్ దగ్గరలో గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ / ఆఫీస్‌లకు అద్దెకు కలదు. సెల్: 98481 81155.

కాకినాడ, జగన్నాథపురం, సామా స్కూల్ సెంటర్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న బేకరి & గిఫ్ట్ ఆర్టికల్స్‌తో అద్దెకు కలదు. Cont. Cell: 91337 59072, 79899 79945.

కాకినాడ, గొడారిగుంట, 80 Sft. మెయిన్‌రోడ్‌కి చేర్చి, లక్ష్మి హాస్పిటల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 500 Sft & 1st ఫ్లోర్ 1600 Sftతో ఆఫీసులకు, కమర్షియల్స్‌కు, షాపులకు అద్దెకు కలదు. ✆ 99859 35830.


RJY, బొల్లినేని హాస్పిటల్ దగ్గర, శ్రీరాం నూకరాజు కాంప్లెక్స్ నందు F/F, 1st ఫ్లోర్ స్కూల్స్/ ఆఫీస్/ బ్యాంక్స్‌కు అన్నివసతులతో అద్దెకు కలదు. ✆ 87123 81939.



పాత ఫర్నిచర్, T.V., ఫ్రిజ్, బీరువాలు, మంచాలు, సోఫాసెట్స్, ఐరన్ గ్రిల్స్, కొన/అమ్ముదలచిన సంప్ర: రవితేజ, Rjy. 94403 72892, కోరుకొండ: 94910 75404, వాట్సప్ 94940 43556.

ప్రవళ్లిక పాతఫర్నీచర్ అన్నిరకాల మంచాలు, దివాన్‌కాట్స్, డ్రెస్సింగ్, డైనింగ్ టేబుల్స్, చెక్కబీరువాలు, AC, వాషింగ్‌మెషిన్స్ అమ్ము/ కొనబడును. రాజమండ్రి. 94905 33983.

లేడీస్ టైలరింగ్ & బ్యూటీపార్లర్ షాపు 4 సంllలు నుండి రన్నింగ్‌లో అన్ని మెటీరియల్స్‌తో ఉన్నది అమ్మబడును. A.V.A.Road, Rjy. ✆ 96420 33132.



Wanted Hardworking Civil Engineers Freshers/ Experienced for Ground Engineering Works, Fluent in English, Ready to work anywhere in India. Send resume to hrpradeep09@gmail.com / bgpladmn@gmail.com Cont: Whatsapp No: 99495 62333.

Wanted Male Marketing Incharge Salary 15000/- pm Two Wheeler Must and Male Class Incharge and Female Telecallers. Cont. Cell. 92487 33370.

Job Oriented Courses & Placement Assistance. JSM Marine & Oil Field Services, Rjy, Contact: 62819 47383, 70755 43558, 90324 32224.

URGENT PLACEMENT in B.P.O at Samalkota, Total Day Shift, Need 15 Employes. Contact Cell: 90597 09689.

Arogya Mitra Foundation require (1) Office Incharge (M/F) Graduate Prefered to Rtd./VRS. Govt. Empls: 17K (2) Office Asst. (F) Graduate & System knowl. S: 12K (3) Reception (F) Inter, S: 9K (4) Personal Secretary (M/F) Degree & System knowl, willing to Travel to AP for all Dist. S: 18K Age: 22 to 35 Yrs. Send CV hrarogyamitra@gmail.com ✆ 9493864099.

Walk-in-on 7, 8, 9 for ITI, Diploma, 12K Str. & Lady CRM Post-Eng or Hindi must 20K Str. for JB Your Start. ✆ 8179071369.

Srinivasa Farms Private Limited Requires Micro Biologist to work in Anaparthi, Tanuku and Visakhapatanm. Candidates must be Graduate/Post Graduate with Specialization in Micro Biology in the age group of 25 to 35 years and having 1 or 2 years experience. Fresh candidates may also attend for the Interview. Interested candidates may please contact: ✆ 95151 50267 and send the resume to the email: hrvijayawada@shgroup.in

Require Supervisors in Tansport & Cranes Field with Prior Exp. At Rajhmundry & Visakhapatnam Contact Cell: 90523 82066.

CONSTRUCTION SUPERVISOR Job. Qualification: Polytechnic or Diploma in Civil Engineering. Experience: Minimum 5 yrs work Experience. Communication Skills. Basic knowledge of speaking and writing in English. Salary: 10,000/- to 15,000/-. Contact: 79892 86277.

FREE LANCERS For Leading Insurance Company MLM Leaders, Chit Agents, Sahara/ Agri Leaders, Tax Consultants, Business Leaders. ✆ 99599 23777.

WANTED LAB Technician Contact Immediately. Rahul Laproscopic Hospital, Tuni. Cell: 94922 52060.

NEW YEAR, New Job Wanted Female Staff & BDS Doctors Yashoda Dental Clinic, Devichowk, Rjy. ✆ 92466 41449, 79818 56700.

Third i Imaging we wanted Receptionist (F), X-Ray & Lab Technicians (M/F), Work at Bhanugudi Jn., Kakinada. ✆ 87907 58866.

Process Executives (Night Shift) Fresher/Experience. Age: 18-35 Yrs. Good Communication Skills. Q: Any Graduate/ Any Specialization. Salary as Per Industry Standards, Join Invensis for an exciting Career growth. #36-28-9, Beside Saibaba Temple, salumuri vari st, Innespeta, Rajahmundry. ✆ 93913 19621, 0883 2446584. www.invensis.net

Req Sales Exec Poultry based in Krishna, Tanuku, Anaparti, Vizag. S. 12000, Q. Degree (B.Sc). Glyco Pharma Pvt Ltd, Gnt. ✆ 91333 31167.

సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: రూ.6,000/- + ఇన్సెంటివ్. ప్రతి వాహనముపై కమీషన్. కాకినాడ లోకల్ వారికి ప్రాధాన్యత. Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ.

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పుll 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పుll 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు B.Tech/ డిగ్రీ/ ఇంటర్/ 10th పాస్ (or) ఫెయిల్ చదివిన అభ్యర్థులు కావలెను. Contact: 87123 25446, 90522 83847.

రామకృష్ణ హోం హెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సంllలు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

KKD/RJY, కిడ్స్ రెడీమేడ్స్ నందు 2+ ఎక్స్‌పీరియన్స్ సేల్స్ బోయ్స్/ గర్ల్స్ & టోయ్స్ సేల్స్ కొరకు ఫ్రెషర్స్ పార్ట్/ ఫుల్‌టైమ్ కావలెను. ✆ 91820 02048, 70135 46983.

రాజమండ్రి, దేవిచౌక్ మా లాడ్జిలో పనిచేయుటకు రూమ్ సర్వీస్ బాయ్స్ కావలెను. Contact Cell: 73821 23711, 98482 94350.

RJYలో ప్రముఖ స్వచ్ఛంద సంస్థనందు అకౌంటెంట్‌గా పనిచేయుటకు B.Com., M.Com., MBA మరియు Tally/M.S. Office నందు అనుభవం కలిగిన మహిళా అభ్యర్థులు కావలెను. సెల్: 76600 09222.

హైదరాబాద్, శ్రీకాకుళం, భీమవరం, రాజమండ్రిలో లేడీ మేనేజర్లుగా పనిచేయుటకు కావలెను. లేడీ స్టాఫ్ కావలెను. Age: 30 సంllలోపు. ప్రాణ జ్ఞాన, Rjy, ✆ 94945 53030.

నరేంద్రపురంలో గేదెల ఫారంలో పనిచేయుటకు ప్యామిలీ సభ్యులుగా ఉంటూ పనిచేయుటకు కావలెను. వసతి, అన్ని రకాల సౌకర్యాలు. ✆ 98481 63236.

DTP ఆపరేటర్, టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు (అనుభవం ఉన్నవారు) కావలెను. రాజమండ్రి, కోటిపల్లి బస్టాండ్‌నందుగల ప్రముఖ విద్యా సంస్థకు. ✆ 73968 15883, 86391 55740.

సరైన ఉద్యోగం కోసం సమయం మరియు డబ్బు వృధా చేస్తూ అలసిపోయారా? కేవలం మూడు నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఖచ్చితంగా ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి. లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి. Rjy: 91777 54681, 84999 03308.

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, టెల్లర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్షన్ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

జాబ్ For Male in MNC, Age: 18 to 26 సంll (No Fees), Direct జాబ్, సంపాదన 10,000/- with ఫ్రీ హాస్టల్. ✆ 90104 42100.

PROలు కావలెను. రాజమండ్రి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. విఘ్నేష్ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్, Govt. హాస్పటల్ ఎదురుగా, తణుకు. ✆ 99480 47777.

డేటా ఎంట్రీ ఆపరేటర్స్ అర్జంట్‌గా కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఉచిత వసతి కల్పించబడును. కాకినాడ, Ph: 0884-2388877, Cont. Cell: 98850 38504.

రాజమండ్రి, హాస్పిటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (Male), 12 Hrs మరియు హౌస్‌కీపింగ్ లేడీస్ 6 Hrs డ్యూటీ కావలెను. ✆ 89777 74118, 77028 01786.

కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య గ్లోబల్ హాస్పిటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్ నందు పనిచేయుటకు ఫార్మాసిస్ట్ కమ్ సేల్స్‌మెన్ మరియు సీనియర్ సేల్స్‌మెన్స్ కావలెను. ✆ 0884-2346677.

బిందు ఏరియోటర్స్ నందు ఏరియోటర్స్ మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 95507 51166, 96182 34566.

AP ప్రభుత్వ సంస్థ APSSDC ద్వారా ఉచితముగా బ్యూటీషియన్, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ శిక్షణ ఇవ్వబడును. (SC వారికి మాత్రమే). రాజమండ్రి, ✆ 94915 99748, 94912 24536.

ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు (1) ఎగ్జిక్యూటివ్స్ - 7500/- + ఇన్సెంటివ్, (2) టీమ్ మేనేజర్స్ - 15,000/- + ఇన్సెంటివ్. మార్కెటింగ్‌లో అనుభవం వారికి ప్రాధాన్యత. ✆ 70138 23747.

RJYలో హాస్టల్‌లో పనిచేయుటకు ఏ బాదరాబందీ లేని స్త్రీ వార్డెన్లు, వంట మనుషులు కావలెను. జీతం + వసతి + భోజనం. వర్డ్ ఇన్ యాక్షన్, H.No. 107, మున్సిపల్ కాలనీ, ✆ 73860 96289.

ప్రముఖ రియల్‌ఎస్టేట్, కాకినాడ బ్రాంచ్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Age: below 26 yrs, జీతం + Incent. ✆ 83410 71242, 95058 31155.

Online ఎగ్జామినేషన్స్ సెంటర్‌లో పనిచేయుటకు Network, Admin., ఎలక్ట్రీషియన్ కావలెను. సంప్ర: 0883-2466333 & 95730 20514.

ఢిల్లీలో నివాసము ఉంటున్న బ్రాహ్మణ కుటుంబం కోసం బ్రాహ్మణ వంట మనిషి కావలెను. వివరాలు కోసం 8008391536 ని సంప్రదించండి.

అమలాపురం NJU మల్టీ టెక్నో సొల్యూషన్స్ సేల్స్ & సర్వీసెస్‌నందు పనిచేయుటకు CC TV సర్వీసింగ్ (ఫీల్డ్ వర్క్)నందు అనుభవం కలిగిన యువకులు కావలెను. వయస్సు: 22 to 36. కాం: 96662 46792.

శ్రీకృష్ణా హౌసింగ్ కాకినాడ బ్రాంచినందు పనిచేయుటకు బ్రాంచి ఇన్‌ఛార్జి కావలెను. రియల్‌ఎస్టేట్ రంగంనందు మంచి అనుభవం కలిగిన లోకల్ అభ్యర్థులు కావలెను. జీతం + ఇతర అలవెన్సులు. Cont. Cell: 99483 27270.

అనుభవముగల రిసెప్షనిస్ట్, క్వాలిఫైడ్ ల్యాబ్ టెక్నిషియన్ & ఫార్మాసిస్టు కావలెను. ఇంటర్వ్యూ: 9-01-2018 మంగళవారం 10 am to 2 pm. Diet Hormone Hospital, నయన కంటి హాస్పిటల్ ప్రక్కన, శ్రీనగర్, కాకినాడ-3.

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి & మండలాల వారిగా డెలివరీ బాయ్స్ కావలెను. బైక్ తప్పనిసరి. అ: 10th - డిగ్రీ. వయస్సు : 40 సంllలోపు. ✆ 8142369719/ 9966270136

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

నర్సులు కావలెను. హైదరాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

శ్రీ సౌత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సంll అనుభవం, 20-40 సంll వయస్సు స్త్రీ/పు కావలెను. వసతి + భోజనం, జీ: 10 వేలు. రాజమండ్రి. ✆ 77308 88377.

★★ ప్రసాద్ ఎంటర్‌ప్రైజెస్, Regd. No. 789/2010, ఇంటిదగ్గర ఉండే బిజినెస్ ★ 9% కమీషన్, కిరాణా/ ఫ్యాన్సీ, రియల్ ఎస్టేట్/ మ్యారేజ్ బ్యూరో ప్రసాద్, ✆ 73823 72672 ★★

ఇంటిలో ఉండి ఇంటి, వంటపని చేయుటకు ఏబాదరబందీలేని సుమారు 40 సంllలు వయస్సు ఆడపనిమనిషి కావలెను. జీతం+ఉచిత వసతి కల్పించబడును. Cont: 9848164188.

హైద్రాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలో ముగ్గురు గల కుటుంబానికి ఇంట్లోనే ఉండగలిగే ఆడ వంటమనిషి (వెజిటేరియన్) కావలెను. బ్రాహ్మణులకు ప్రాధాన్యత. సెల్: 93966 48880/93966 38880.

కరీంనగర్ జిల్లా వేములవాడలోని కాలేజీకి అటెండర్‌గా పని చేయుటకు యువకుడు కావలెను. భార్యకు ఉద్యోగం, ఉచిత వసతి, పిల్లలకు ఉచిత విద్య. ఇరువురికి కలిపి రూ. 10 వేల నుండి 12 వేల వరకు వేతనం. సెల్: 92469 32088.

కాకినాడ, ఆటోనగర్, జయలక్ష్మి మోటార్స్ నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు హెవీ మెకానిక్స్‌గా పని చేయుటకు కావలెను. Q: 10th to డిగ్రీ, ✆ 95509 96031, 99513 32699.

మాషాపునందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: అభిరామి ఏజెన్సీస్, దేవిచౌక్, Rjy. ✆ 94942 43654.

RJY, దానవాయిపేటలో ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు ఏ బాదరబందీ లేని ఆడ వంటవారు, హెల్పర్స్ కావలెను. ✆ 96525 79463, 88865 85504.

చేపలు, రొయ్యలు మెడిసిన్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ మేనేజర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం. T.A.+D.A. ఇవ్వబడును. ✆ 99080 58933.

గిటారు, కీబోర్డు, ప్యాడ్స్, వయోలిన్, క్లాసికల్ డాన్స్ & వెస్ట్రన్, స్పోకెన్ ఇంగ్లీషు & హిందీ టీచర్సు కావలెను. ✆ 88862 78811.

గాదం డెంటల్ హాస్పటల్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, కంప్యూటర్ ఆపరేటర్, రిసెప్షనిస్ట్ డెంటల్ అసిస్టెంట్స్ కావలెను. ✆ 9490399902.

కాకినాడ, అమలాపురం నందు ఫర్నీచర్ షోరూమ్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్‌మేన్స్, హెల్పర్స్, సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం: రూ.10,000/- నుండి 20,000/-. ✆ 99594 45786.

ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన లేడి మార్కెటింగ్ టీమ్ కావలెను. వయసు 18 to 25 సంllలోపు ఉండాలి. జీతం & కమీషన్, ఇన్‌సెంటివ్. 84999 69606.

RJYలో మా సంస్థనందు పనిచేయుటకు ITI ఫిట్టర్స్ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ must, అనుభవం అవసరం లేదు. ✆ 94912 31275.

మా సంస్థనందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10th Class ఆపై. Contact Cell: 92480 63535, 72077 75590.

సెక్యూరిటీ సంస్థలో విజయవాడలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్ సౌకర్యం. ✆ 95422 37666, 81435 40589.

VKT సంస్థలో పనిచేయుటకు సేల్స్ ఆఫీసర్స్ కావలెను. Qul: డిగ్రీ, ఎం.బి.ఎ., ఇంటర్, Exp: 1 to 2 years, Sal: 8K to 15K. Kkd, Rjy, ✆ 90593 77776, 91336 63664.

కాకినాడ, వైజాగ్ హాస్టల్‌లో ఉండి పనిచేయుటకు వంట మాస్టర్లు, ఆటో డ్రైవర్లు, ఆయాలు, హెల్పర్లు మరియు లేడీ వార్డెన్‌లు కావలెను. ✆ 90000 67145, 70950 97779.

ఇంటి, వంటపని, పిల్లల మరియు వృద్ధుల సంరక్షణకు బాదరబందీలేని స్త్రీలు కావలెను. మంచి జీతం + వసతి + భోజనము. ✆ 7995466159, 7386477869

విశాఖపట్నంలో డ్రైవర్స్ కావలెను- 2 సొంత కారు నడుపుటకు (XUV 500) జీతం: 9 వేలు, ఉచిత వసతి + భోజనం, అనుభవం 5 సంవత్సరాలు డ్యూటీ టైమింగ్స్ ఉll 6 గంllల నుండి సాయంత్రం 6 గంllల వరకు 1st డ్యూటీ, సాయంత్రం 6 గంllల నుండి ఉదయం 6 గంllల వరకు 2nd డ్యూటీ. గమనిక: క్రమశిక్షణతో పనిచేసే ఎలాంటి దురలవాట్లు లేనివారు మాత్రమే పూర్తి బయోడేటాతో సంప్రదించండి. Hotel Golden Alfa, NAD Junction, Visakhapatnam. Ph: 9705732999.

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.webplus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

RJY, KANVA MART నందు టెలికాలర్, ప్రమోటర్స్‌గా పనిచేయుటకు 5th నుండి డిగ్రీ, ఆపైన చదివినవారు కావలెను. No Age Limit. జీతం: రూ.15,000/- వరకు. ✆ 95154 87887.

మా రాజమండ్రి బ్రాంచినందు వెంటనే కావలెను. ★ వర్కర్స్ (పురుషులు) ఏ విద్యార్హత అవసరం లేదు. ఉll 10 గంll నుండి 1 గంll, సాll 5 గంll నుండి 6 గంll వరకు. సంప్ర: Indian Pest Control, 1st ఫ్లోర్, తాడితోట బైపాస్, Rjy, ✆ 83675 00999.

రాజమండ్రి ఆఫీస్‌లో వర్క్ చేయుటకు రిసెప్షనిస్ట్ & హెల్పర్స్ (గర్ల్స్) కావలెను. Contact Cell: 94930 46122.

మన్నార్ ఇండస్ట్రీస్, పిట్లవానిచెర్వు, మోరంపూడి, రాజమండ్రి నందు పనిచేయుటకు అనుభవంగల వెల్డర్స్ & వెల్డింగ్ హెల్పర్స్ కావలెను. Contact Cell: 99492 26269.

శ్రీనివాస మార్కెటింగ్, రాజమండ్రి నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ ఇంజినీర్ (ITI/ ఎలక్ట్రానిక్స్) కావలెను. Contact Cell: 92488 82727.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడివార్డెన్, లేడికుక్, వాచ్‌మెన్ ఫ్యామిలి కావాలి. ఏజ్: 35సంllలోపు. భోజనం + వసతి సౌకర్యం. ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: ✆ 7893218380

విజన్ వ్యాలి స్కూల్, కోలమూరు, Rjy నందు LKG, కంప్యూటర్స్ బోధించుటకు 2 లేడీ టీచర్స్ కావలెను. జీతం: 5,000. Contact Cell: 9885 787140.

ఆరోగ్యరంగానికి సంబంధించి Fieldలో పనిచేయుటకు స్త్రీ/ పురుష అభ్యర్థులు కావలెను. Part/ Full time జీతం 25,000/- మరియు 15,000/- సంప్రదించండి. ప్రాణ-జ్ఞాన ✆ 9494773030, 9494553030.

రాజమండ్రి హోమ్‌కేర్ సర్వీస్. వృద్ధులకు, మంచాన ఉన్నవారికి సేవలు చేయుటకు 45 సంllలోపు వర్కర్స్ (M/F) కావలెను. జీతం: 10,000 + వసతి + భోజనం. ✆ 90002 30525.

ఒకావిడకి ఇంటిపని, వంటపని చేయుటకు తెలిసిన ఆడమనిషి కావలెను. ఉండుటకు రూంllలు ఇవ్వబడును. జీతం: 10,000. సికింద్రాబాద్, యాప్రాల్. ✆ 040-27864315.

RJYలో మా లోన్స్ ఆఫీస్‌నందు టెలికాలర్స్ & ఆఫీస్ అసిస్టెంట్స్ (Female) స్టాఫ్ కావలెను. Quf: డిగ్రీ. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డాక్యుమెంట్, కలెక్షన్ బాయ్స్ కావలెను. టూవీలర్ గల వారికి ప్రాధాన్యత. ✆ 99493 73676.

రాజమండ్రి మొగల్ బిర్యాని ప్యాలెస్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల స్టీవార్డ్ M/F & సూపర్‌వైజర్, వెయిటర్స్ 2 వీలర్స్‌గల డెలివరీ బాయ్స్ కావలెను. Cont: 94901 86188.

రాజమండ్రి, V.L.పురంలో CS ఇనిస్టిట్యూట్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F) మరియు ఆఫీస్ బాయ్ కావలెను. ✆ 93939 86363.

రాజమండ్రి ప్రముఖ దంత వైద్యశాలలో పనిచేయుటకు Female Staff కావలెను. వయస్సు: 25 సంll లోపు. అవివాహితులకు స్థానికులకు అనుభవమున్న వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. కొత్తవారికి శిక్షణ ఇవ్వబడను. Contact Cell: 91770 77237.

కాకినాడ, భానుగుడి సెంటర్‌లో పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ నందు జాబ్ చేయుటకు యువతీయువకులు కావలెను. Friends Animal Caretest. Cell: 94407 44970.

మైహోండా 2వీలర్ షోరూంలో పనిచేయుటకు అనుభవం ఉన్న ★ సూపర్‌వైజర్స్ ★ సర్వీసు అడ్వైజర్లు ★ మెకానిక్‌లు ★ టెలికాలర్స్ ★ హెల్పర్స్ కావలెను. RTC కాంప్లెక్స్ వద్ద, Rjy. ✆ 99890 71557.

RJY మెయిన్‌రోడ్, రెడీమేడ్ షాపులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ లేడీస్ & జెంట్స్ కావలెను. జీతం: 7-15 వేలు + కమీషన్ + బోనస్. ✆ 70136 40745.

కాకినాడలో ప్రముఖ ద్విచక్ర వాహన ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు కలెక్షన్ రిప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ, P/F. ✆ 95817 74501, 95817 74502.

రాజమండ్రి కేంద్రంగా వెలువడుతున్న గోదావరి తీరమ్ దినపత్రికకు జిల్లావ్యాప్తంగా మండలాలవారీగా విలేకరులు కావలెను. సంప్రll సెల్: 77027 24507, 94949 04823.

RJY, ప్రకాష్‌నగర్ మానస హాస్పిటల్ ఎదురుగా గల శ్రీరామ మెడికల్ షాపునందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, సేల్స్ స్టాఫ్ M/F కావలెను. 0883 2467053.

కాకినాడ, పిఠాపురంలో గల ప్రముఖ రెస్టారెంట్‌లో వర్క్ చేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. Qly: Any డిగ్రీ, Salary: Negotiable, అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత. ✆ 81431 17177, 91773 04777.

మండపేట, ఒక ప్రముఖ పబ్లిక్ రంగ సంస్థలో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ కావలెను. అ: 10th పాసై, వ: 30లోపు. ★ ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 91214 64356, 79957 38873.

బండారు హోండా, మలికిపురం బ్రాంచ్‌నందు పనిచేయుటకు అనుభవం కలిగిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ అడ్వైజర్ మరియు కంప్యూటర్ నందు అనుభవం కలిగిన అమ్మాయి కావలెను. Ph: 76800 00842, 08862-225354.

జాన్స్ గ్రామర్ స్కూల్, కడియంనందు Teachers కావలెను. Qualified, Experienced/ Freshers to teach All Subjects for Primary & High School. Contact No.98856 54609.

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ప్రముఖ ఆక్వా ల్యాబ్‌లో పనిచేయుటకు B.Sc., M.Sc. బయోలాజికల్ బేస్ & ఆక్వా ల్యాబ్ అనుభవం కల్గినవారు కావలెను. ✆ 99631 88444.

అమలాపురంలో ఆక్వా ఫీడ్ షాపునందు పనిచేయుటకు 10th లేదా Inter చదువుకున్న M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 89788 63338.

రాజమండ్రి, Y.జంక్షన్ వద్దగల ప్రముఖ రెస్టారెంట్‌నందు పనిచేయుటకు కెప్టెన్స్, వెయిటర్స్, క్లీనింగ్ బాయ్స్ కావలెను. ✆ 93943 37794, 86888 60420.

హర్ష హాస్పిటల్స్, ప్రకాష్‌నగర్, Rjyలో పనిచేయుటకు ల్యాబ్ టెక్నిషియన్, అకౌంటెంట్, నర్సులు, ANM/ GNM, వాచ్‌మెన్‌లు కావలెను. ✆ 0883 2469403, 2422864.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

WANTED TEACHERS Higher P.S. & Social Studies. Work at School in Kakinada. ✆ 98857 76555.

WANTED ENGLISH, Mathematics Teachers for Higher Classes, Mathematics, Science, Computer Teachers for Primary Classes. Kadiyam, Cont: 94922 56006.



గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షేll ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

చార్‌ధామ్ యాత్ర (1) 5.5.18 (2) 18.5.18 కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి, ఢిల్లీ సిటీ టూరు - 16 రోll 1 కి 18,995. అమర్‌నాథ్ యాత్ర 3.7.18 17 రోll 1కి 20,495. ✆ 98111 96863/ 64

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారాll 20/2 & 6/3 దివ్యదేశll 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

15రోll నవజ్యోతిర్లింగాల యాత్ర:- బైద్యనాధ్‌ధామ్, కాశీ, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, సోమేశ్వర్, భీమశంకర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, ద్వారక, ముంబై, నాశిక్, పంచవటి, షిరిడి, శనిశింగనాపూర్, ఔరంగాబాద్, రైల్లో యాత్ర తేది: 25-2-18, మనిషి ఒక్కరికి 19,999, Shree Rajesh Travels, VSP. ✆ 9347559136, 9963186928.

9రోll రామేశ్వరం– కేరళయాత్ర:- తంజావూర్, జంబుకేశ్వరం, మధురై, కన్యాకుమారి, గురువాయూర్, త్రివేండ్రం (పువ్వర్ బ్యాక్ వాటర్స్), కాలడి, అదిరిపల్లె వాటర్ ఫాల్స్ రైల్లో యాత్ర:- తేది 16-2-2018. మనిషి ఒక్కరికి 11999/- Shree Rajesh Travels, VSP. ✆ 9347559136, 9963186928.

22-3-18, 18 రోll కాశి, నేపాల్. 12-5-18 చార్‌ధామ్ 18 రోll. 5-6-18 వైష్ణో 16 రోll. 26-6-18 అమర్‌నాద్ 16 రోll యాత్రలు రైలులో భో+వllతో. మల్లాది శ్రీనివాస్, కొవ్వూరు, ✆ 98488 28175.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. **3-96** పైll

★ గోదావరి జోన్
రైతు ధర రూ. **3-96** పైll

అనుమానాస్పదస్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి


మృతుడు

దేవవరం(నక్కపల్లి), న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం దేవవరం వద్ద జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఓ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. నక్కపల్లి ఎస్సై పైల సింహాచలం, స్థానికుల కథనం ప్రకారం.. చిన రామభద్రపురం గ్రామానికి వెళ్లే జాతీయ రహదారి కూడలికి దూరంగా ఊర చెరువు ఉంది. ఇందులో ఓ మృతదేహం కనిపించడంతో వీఆర్వో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సుమారు 40 సంవత్సరాలకు పైబడి వయసు, శరీరంపై నలుపు రంగు ప్యాంటు, బూడిదరంగు నిలువు చారల చొక్కా ఉంది. ఇతడు చనిపోయి 24 గంటలు దాటి ఉంటుందని భావిస్తున్నారు. ఇతని ఆచూకీ కోసం నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరంతోపాటు తుని పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. మృతదేహాన్ని నక్కపల్లి ఆసుపత్రి శవాగారంలో మూడు రోజుల పాటు ఉంచుతామని ఎస్.ఐ. వివరించారు. స్థానికులు మాత్రం ఈ మృతిపై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ చెరువు ఉందన్న విషయం పరిసర ప్రాంత గ్రామాల వారికి తప్పితే ఇతరులకు తెలియదని, చనిపోయిన వ్యక్తి స్థానికుడు కాదని తెలిసినప్పుడు మరేదైనా కారణాలుండొచ్చునని పేర్కొంటున్నారు. పోలీసులు లోతుగా విచారణ చేయాలని కోరుతున్నారు.

నేడు పాఠశాలలకు సెలవు లేదు: డీఈవో

పామర్రు, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఈ ఆదివారం సెలవు లేదని డీఈవో కె.అబ్రహాం తెలిపారు. ఈ మేరకు అన్ని పాఠశాలలకు, ఎంఈవోలకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని యాజమాన్య పాఠశాలలు పనిచేయాలన్నారు. ఇది పనిదినంగానే పరిగణిస్తామని, అందుకే మధ్యాహ్న భోజనం కూడా యథావిధిగా పిల్లలకు పెట్టాలని సూచించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారని అదేవిధంగా పాఠశాలలు కూడా పనిచేయాలని అన్నారు. ప్రస్తుతం పని చేసినందుకుగానూ నష్టపరిహార సెలవును మరో రోజు ప్రకటిస్తామని డీఈవో తెలిపారు.

చిన్న వర్తకులకు ఇబ్బందిగా జీఎస్టీ

సమస్యలపై చర్చించేందుకు ఫిబ్రవరి 18న రాజమహేంద్రవరంలో సదస్సు

ఆనందనగర్, న్యూస్‌టుడే: చిన్న వర్తకుల పాలిట ఇబ్బందికరంగా ఉన్న జీఎస్టీకి వ్యాపారులు బలికాకుండా తమను తాము రక్షించుకోవాలని, రూ.200 అమ్మకానికి బిల్లు ఇవ్వకపోతే రూ.20,000 జరిమానా విధిస్తూ వర్తకులతో ఆడుకుంటున్న అధికారుల నుంచి అప్రమత్తంగా ఉండాలని తూర్పుగోదావరి జిల్లా ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఛైర్మన్ నందెపు శ్రీనివాసు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక యస్.వి.జి.మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీతో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు ఫిబ్రవరి 18న చిన్న వర్తకులతో రాజమహేంద్రవరంలో జిల్లా సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నోట్లు రద్దు ఆర్థిక లావాదేవీలపై ఆంక్షలతో చిన్న వర్తకులు, చిల్లర వ్యాపారం దెబ్బతిందని, ఆర్థిక లావాదేవీల వ్యవస్థ అతలాకుతలం అయ్యిందన్నారు. జీఎస్టీ చట్టంలో జరిమానా నిబంధనలను ఆయుధంగా వాడుతూ వర్తకులను అధికారులు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న గ్రామాల్లోనైతం చిల్లర వర్తకులను తీవ్ర కష్టనష్టాలకు గురిచేస్తున్నారని, ఇది దారుణమన్నారు. సమావేశంలో జిల్లా ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ కామర్స్ ఇండస్ట్రీ సభ్యులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొన్నారు.

మౌజన్ హత్యకేసులో
సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చు

• జాంపేటలో మరో ఘటన మతి స్థిమితంలేని మహిళ పనే • అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ బి.రాజకుమారి

ఆనందనగర్, న్యూస్‌టుడే: లాలాచెరువు బత్తిన నగర్‌లోని ప్రార్థనా మందిరంలో మౌజన్ హత్య కేసు దర్యాప్తులో శాస్త్రీయమైన ఆధారాలు సేకరించిన తరువాతే నిందితుడు ఆర్యుగం మణిని అరెస్టు చేసామని, నేరస్థుడు అతడా, కాదా అన్న అపోహలు వద్దని అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు. శనివారం స్థానిక ర.భ.శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మౌజన్ హత్య కేసు దర్యాప్తు వివరాలు వెల్లడించారు. ముఖ్యంగా నిందితుడి వేలిముద్రలే అతడ్ని పట్టించాయని, హత్యచేసి వెళ్లిపోయిన తరువాత ఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలు శాస్త్రీయంగా ధ్రువీకరించుకునే మణిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామన్నారు. అవగాహన లేమి వల్ల దర్యాప్తుపై కొందరు అపోహలు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో దీనిపై ఆందోళనలు జరిగిన నేపథ్యంలో బాధ్యతగా తాము వివరణ ఇస్తున్నామన్నారు. హత్య దర్యాప్తుపై అపోహలుంటే నేరుగా అర్బన్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో తననుకానీ, అదనపు ఎస్పీని, లేదంటే తూర్పు మండల డీఎస్పీ, బొమ్మూరు ఇన్‌స్పెక్టరును నేరుగాకానీ, ఫోన్‌లో కానీ సంప్రదించి సందేహ నివృత్తి చేసుకోవచ్చన్నారు. నగరంలో సెక్షన్ 30 అమల్లో ఉందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు ఎవరు చేసినా కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామన్నారు.

జాంపేట ఘటనలో..: జాంపేట ప్రార్థనా మందిరం వెనుక మౌజన్ ఇంటి వద్ద గుమ్మం కర్టెన్ తదితరాల దగ్ధం ఘటనలపై మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తుచేయడం జరిగిందని, నిందితురాలిని మతిస్థిమితం లేని మహిళగా గుర్తించామని, ఆమె భర్త అదే ప్రార్థనా మందిరంలో మౌజన్‌గా సేవలందిస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఘటన జరిగిన తరువాత కొందరు స్థానిక పెద్దలు ఓ కారుపై అనుమానం వ్యక్తం చేస్తూ.. దాని నంబరు ఇచ్చారని, సమగ్ర దర్యాప్తు చేయగా ఆ కారు నిడదవోలుకు చెందిన వ్యక్తులదని తెలిసిందన్నారు. రెండో ఆట సినిమాకు రాజమహేంద్రవరం వచ్చి తిరిగి వెళుతూ కాలకృత్యాలకోసం జాంపేటలో ఆగి వెళ్లారని, ఘటనకు, వారికి ఎటువంటి సంబంధం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీసుల దర్యాప్తులో మతిస్థిమితం లేని మౌజన్ భార్యే ఘటనకు పాల్పడినట్లు తేలిందని, స్థానికులు కూడా ఈ విషయాన్ని గుర్తించారని పేర్కొన్నారు. ఆమె భర్త కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారన్నారు. ఇలాంటి చిన్నచిన్న ఘటనలను అవకాశం చేసుకుని శాంతిభద్రతలకు, మత సామరస్యానికి విఘాతం కలిగించేలా తప్పుదోవ పట్టించినా, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలతో పోస్టింగ్‌లు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రజనీకాంత్ రెడ్డి, డీఎస్పీ యు.నాగరాజు, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ బి.రామకృష్ణ, కులశేఖర్, బొమ్మూరు ఇన్‌స్పెక్టరు కె.ఎన్.మోహనరెడ్డి పాల్గొన్నారు.

రాజోలు చేరిన మతిస్థిమితం లేని మహిళ

▸ స్థానికుడి ఫిర్యాదుతో స్పందించిన స్త్రీశిశు సంక్షేమ శాఖ
▸ పొన్నూరులోని కరుణాలయానికి తరలింపునకు చర్యలు


రాజోలులో సంచరిస్తున్న మతిస్థిమితంలేని మహిళ

రాజోలు, న్యూస్‌టుడే: ఆమె ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు.. వయస్సు 28 ఏళ్ల వరకు ఉంటుంది. మతిస్థితి మితం లేదు. తన పేరు అరుణ అని చెబుతోంది. వెంట చిన్న పిల్లవాడు కూడా ఉన్నాడు. గత కొంతకాలంగా స్థానిక షిర్డీ సాయి ఆలయ సమీపంలో సంచరిస్తోంది. యాచిస్తూ పొట్టనింపుకొంటోంది. ఆమె దీనస్థితిని గమనించిన స్థానికుడొకరు 1100 నంబరుకు సమాచారం అందించాడు. దీంతో స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారులు స్పందించారు. చిన్నారితో సహా ఆమెను గుంటూరు జిల్లా పొన్నూరులోని సాన్‌థోమ్ కరుణాలయానికి తరలించేందుకు ఏర్పాట్లు చేశామని ఐసీడీఎస్ రాజోలు ప్రాజెక్టు సీడీపీవో ఎస్.వి.ఎస్.శైలజ తెలిపారు. తమ కార్యాలయం వద్ద ఆమె శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరైనా ఉంటే సోమవారం సాయంత్రంలోగా తమ కార్యాలయం లేదా 08862-222313 నంబరులో సంప్రదించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో అదనపు సీడీపీవో ఐ.విమల పాల్గొన్నారు.

మూగజీవాలను తరలిస్తున్న లారీలు సీజ్

నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

రావులపాలెం పట్టణం: మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలను రావులపాలెం పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం నుంచి తమిళనాడుకు రెండు లారీలపై మూగజీవాలను తరలిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న సి.ఐ బి.పెద్దిరాజు శుక్రవారం అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించగా రెండు లారీలు పట్టుబడ్డాయి. వాటిని సీజ్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. శనివారం ఆ రెండు లారీలను పరిశీలించగా ఒక లారీలో 36 దున్నపోతులు, మరో లారీలో 30 ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు. వీటిని అక్రమంగా తరలిస్తున్న రాము వెంకటేషన్, సురేష్ కర్పుస్వామి, బత్తుల దొంగబాబు, కొంకి భానుచంద్రన్‌ను అరెస్టుచేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సి.ఐ తెలిపారు. ఈ మూగజీవాలను రాజమహేంద్రవరంలోని గోశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్.ఐ విద్యాసాగర్, ఎ.ఎస్.ఐ ఆర్.వి.రెడ్డి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


సీజ్ చేసిన లారీ వద్ద వివరాలు నమోదు చేసుకుంటున్న సీఐ పెద్దిరాజు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	12,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	13,000
గటగట	9,000
కొత్తకాయ:	
గండేరా	12,000
గటగట	9,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	12000-13,000
కొత్త(పచ్చి)కాయ	12,000-13,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	3600
1 కిలోకు	260

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	250	100
చక్రకేళి (తెలుపు)	300	120
చక్రకేళి (ఎరుపు)	350	150
అమృతపాణి	300	150
భుసావళి	280	150
దేశవాళి (కూరఅరటి)	300	150

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	84-00
రిటైల్ లైవ్	106-00
డ్రెస్డ్	154-00
స్కిన్‌లెస్	175-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ - 660	46-47 కౌంట్ - 350	73-80 కౌంట్ - 270
22 కౌంట్ - 600/560	48-50 కౌంట్ - 340	82 కౌంట్ - 260
25 కౌంట్ - 500	52 కౌంట్ - 320	83-90 కౌంట్ - 250
26-30 కౌంట్ - 440	53-60 కౌంట్ - 310	92 కౌంట్ - 240
32 కౌంట్ - 420	62 కౌంట్ - 300	93-100 కౌంట్ - 230
33-40 కౌంట్ - 370	63-70 కౌంట్ - 290	
42-45 కౌంట్ - 360	72 కౌంట్ - 280	

మందపల్లి ఇసుక ర్యాంపులో విజిలెన్స్ దాడులు

మందపల్లి(కొత్తపేట), న్యూస్‌టుడే: కొత్తపేట మండలం మందపల్లి ఇసుక ర్యాంపులో శనివారం రాజమహేంద్రవరానికి చెందిన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు డీఎస్పీ ఎస్.వి.ఎస్.మూర్తి ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ బి.సాయిరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంపులో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు దస్త్రాలు పరిశీలించి, జట్టు కూలీలను, మేస్త్రీలను, రెవెన్యూ సిబ్బందిని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించిన 8 లారీలను, 18 ట్రాక్టర్లను సీజ్ చేశారు. గత నెల 17న ప్రారంభమైన ఈ ర్యాంపులో రోజూ ట్రాక్టర్లు, లారీల్లో ఇసుక ఎగుమతి అవుతోంది. దీంతో ఇసుక తవ్వుతున్న ర్యాంపు పరిధితో పాటు మైనింగ్, భూగర్భజలాల నిబంధనలు పాటిస్తున్నారా అన్న కోణంలో విజిలెన్స్ అధికారులు సర్వే చేయించారు. బాట నిర్వహణకు ఎంత తీసుకుంటున్నారని రెవెన్యూ సిబ్బందిని, ఎగుమతికి ఎంత తీసుకుంటున్నారని జట్టు మేస్త్రీలు, కూలీలను ప్రశ్నించారు. బాట నిర్వహణకు ట్రాక్టరుకు రూ.125, లారీకి రూ.250 నిబంధనల మేరకు తీసుకుంటున్నారని, జట్టుకూలీలు ఎగుమతులకు ట్రాక్టర్‌కు రూ.175 తీసుకోవాల్సి ఉండగా రూ.400, లారీకి రూ.800 తీసుకుంటున్నట్లు విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ర్యాంపు నిర్వహణ కమిటీ గురించి ఆరా తీశారు. విజిలెన్స్ అధికారులు మాత్రం ర్యాంపుల సాధారణ తనిఖీల్లో భాగంగా విచారణ చేస్తున్నామని చెబుతున్నారు. అధికారులు, సిబ్బంది, జట్టు కూలీలు, మేస్త్రీలను విచారణ చేసి విషయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో కొత్తపేట తహసీల్దారు ఎన్.శ్రీధర్, విజిలెన్స్ అధికారులు మైనింగ్ జియాలజిస్ట్ రంగకుమార్, అటవీశాఖాధికారి షేక్‌వలీ, సర్వేయరు, వీఆర్వోలు పాల్గొన్నారు.


జట్టు కూలీలను విచారిస్తున్న విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్

తెల్లరాయి తవ్వకాలకు ప్రయత్నం..?

పొక్లెయిన్ సీజ్

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అడవి వెంకన్నగూడెంలో తెల్లరాయి తవ్వకాల కోసం వినియోగిస్తున్నారనే అనుమానంతో ఓ పొక్లెయిన్‌ను శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత తహసీల్దార్ ప్రసాద్ సీజ్ చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆ ప్రాంతంలో తవ్వకాలు జరుగుతున్నట్లు శుక్రవారం రాత్రి ఒంటిగంట సమయంలో తనకు ఫోన్‌లో సమాచారం రావడంతో వెంటనే అక్కడి వెళ్లగా.. అదే సమాచారంతో అప్పటికే అక్కడి వైల్డ్‌లైఫ్ సెక్షన్ అధికారి భీక్షం తన బృందంతో చేరుకున్నారని చెప్పారు. ఉమ్మడిగా తనిఖీ చేయగా... సమాచారం వచ్చిన స్థలంలో ఎవరూ కనిపించ లేదన్నారు. అక్కడ ఉన్న యంత్రాన్ని ఆధీనంలోకి తీసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి ఖనిజశాఖ అధికారులకు సమాచారం అందించామన్నారు. పూర్తిగా స్థాయిలో దర్యాప్తు చేయవలసి ఉందన్నారు.

ఎప్పటి నుంచో..

మండల శివారు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, కొందరు నాయకులు, అధికారుల అండదండలతో తెల్లరాయిని రవాణా చేస్తున్నట్లు ఈ ప్రాంతంలో కొన్నాళ్లుగా ప్రచారం సాగుతోంది. అడవివెంకన్నగూడెం, చొప్పల్లి, రామవరం, చింతూరు మండలాల్లోని మల్లెతోట నుంచి భారీగా తెల్లరాయి ఎగుమతి అవుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. ఏపీగూడెం పరిసర ప్రాంతంలో భారీగా తెల్లరాయి నిక్షేపాలు ఉన్నట్లు అక్రమార్కులు గుర్తించి తవ్వకాలకు భారీ యంత్రాలను తీసుకు వచ్చినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

అమలాపురం

చలనచిత్రాలు అమలాపురం: **శ్రీ వెంకటరమణ (ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జుమాంజి, **వెంకట పద్మావతి సినీప్లెక్స్ (వి.పి.సి): స్క్రీన్: I** ఎంసీఏ, **స్క్రీన్:2** ఇన్సీడియస్, **శేఖర్ (ఏసీ) స్క్రీన్: I** హలో, **స్క్రీన్:2** అడ్వెంచర్, **రమా(ఏసీ):** ఒక్క క్షణం, **శ్రీ గణపతి:** మరణశాసనం.

నిన్నటి రైతుబజారు ధరలు (కిలో ఒక్కంటికి)

కె.అగ్రహారం: రైతుబజారు ఎస్టేట్ అధికారి సి. హెచ్.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రైతుబజారు ధరలిలా ఉన్నాయి. టమోటా 13, వంకాయలు 20, బెండకాయలు 36, పచ్చిమిర్చి 28, బీరకాయలు 40, దొండకాయలు 32 బంగాళదుంపలు 14, క్యారెట్ 50, ఉల్లిపాయలు 40, 45 కంద 30, క్యాబేజీ 20, అల్లం 50, ఆనబకాయ 18, దోసకాయ 28, చిలకడదుంపలు 35, బీట్‌రూట్ 35, క్యాలీఫ్లవర్ 15, చిక్కుడుకాయలు 28.

మద్దూరి మృతికి ప్రముఖుల సంతాపం

అమలాపురం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గణపతి గ్రూప్ ఆఫ్ కంపెనీల అధినేత మద్దూరి నాగేశ్వరరావు మృతికి శనివారం పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబికులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. మద్దూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. నాగేశ్వరరావు కుమారుడు మద్దూరి రాంబాబు, సోదరుడు మద్దూరి రాజులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్, చిల్లా జగదీశ్వరి, భైరాజు ప్రసాదరాజు, బీవీసీ సంస్థల అధినేత బోనం కనకయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి, పీసీసీ కార్యదర్శి కల్వకొలను తాతాజీ, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అయితాబత్తుల సుభాషిణి, జక్కంపూడి కిరణ్, ఆర్యాపురం బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావు, వర్తక సంఘ అధ్యక్షుడు సలాది నాగేశ్వరరావు, రేకపల్లి సూరిబాబు, బోనం సత్తిబాబు, వాసిరెడ్డి ఈసు, దూలం గంగా, పచ్చిగోళ్ల నరసబాబు, సుంకర స్వామినాయుడు, ఉండ్రు బుల్లియ్య, నల్లా మల్లిబాబు, దున్నాల దుర్గ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ప్రశాంతంగా దళిత ఐక్య వేదిక బంద్

అమలాపురం, న్యూస్‌టుడే: బీమా కొరేగావ్ సౌర్యదివస్ ర్యాలీపై ఆర్ఎస్ఎస్, శివసేన కార్యకర్తలు జరిపిన దాడిని నిరశిస్తూ కోనసీమ దళిత ఐక్యవేదిక పిలుపు మేరకు శనివారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఐకాస అధ్యక్షుడు బొంతు రమణ ఆధ్వర్యంలో అమలాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈదరపల్లి సర్పంచి నక్కా సంపత్ కుమార్, సాధనాల శ్రీను, పెయ్యల పావనప్రసాద్, మాకే భవానీప్రసాద్, మెండు డేవిడ్‌రాజు, బొంతు శ్రీను, రొక్కాల నాగేశ్వరరావు, కొంబత్తుల నాని, గెల్లా విజయ్, బడుగు అర్జున్, గిడ్ల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

స్నేహం.. సేవా సమూహం!

అంతా ఏకమై ఆదుకుంటున్న ఆపన్నహస్తాలు



అమలాపురం, న్యూస్‌టుడే: స్నేహం.. ఈ పదానికి చాలా ప్రాముఖ్యత ఉంది.. నిజమైన మిత్రుడు కష్టకాలంలోనూ అంతేస్థాయిలో స్పందిస్తాడు.. వారి మధ్య అల్లుకున్న బంధం సాధారణమేకాగా.. వారంతా కలసి బయట వారు ఏదైనా ఇబ్బందుల్లో ఉంటే స్పందించడం.. సమూహంగా ముందుకు రావడం.. తమ దాతృత్వాన్ని పంచడం మాత్రం ప్రత్యేకమే.. అమలాపురంలో కొన్ని స్నేహబృందాలు అలా స్పందిస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్నాయి.

అంతా ఒక్కటై... మానవీయతే లక్ష్యమై..

వారంతా అమలాపురంలో పుట్టిపెరిగి ఒక్కచోటే చదువుకున్నవారు.. కొందరు పట్టణంలోనే స్థిరపడి వ్యాపారాలు సాగిస్తుండగా మరికొందరు హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ మిత్రబృందంలో ఎవ్వరూ ఎవరికి సాయం చేద్దామని ప్రతిపాదించినా అంతా స్పందిస్తారు.. ఎక్కడ ఉన్నా తమ ఆమోదాన్ని తెలిపి ముందుకు వస్తారు.. తొలుత పత్రికల్లో వచ్చిన కథనాలకు చలించిన సందర్భాల్లో స్నేహితులంతా కలసి ఒక బృందంగా ఏర్పడ్డారు. దానికి 'హ్యూమానిటీ' పేరు పెట్టి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సభ్యుల్లో కొందరే పట్టణంలో అందుబాటులో ఉన్నా సాయం మాత్రం మిగతా ప్రాంతాల్లోని వారి నుంచి కూడా లభిస్తోంది. రెల్లుగడ్డలో పల్మనేరియా హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్న సుధీర్‌వర్మకు ఆర్థిక సాయం, పలువురు హెచ్ఐవీ బాధిత చిన్నారులకు పోషకాహారం అందివ్వడం, అగ్ని ప్రమాద బాధితులకు సాయం చేయడం వంటి పలు కార్యక్రమాలు వీరు చేశారు. ఈ బృందంలో రేకపల్లి వరప్రసాద్, రవణం బాలాజీ, పీఎన్‌కే మధన్, డీఎస్ఎన్ రాజు, ఆర్. శివ, ఏ. నాగబాబు తదితరులు ఈ మిత్ర బృందంలో ఉంటూ మరింత మంది స్నేహితులను భాగస్వాములను చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

క్షణాల్లో స్పందిస్తారు..


అమలాపురంలోని ఓ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేస్తున్న అంబేద్కర్ సేవా సమితి సభ్యులు

అమలాపురానికి చెందిన కొందరు యువకులు, అమలాపురం సమీప గ్రామాల్లోని మరికొందరు మిత్రులు కలిపి రక్తదానం, ఇతర సేవాకార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారు. వీరంతా ఎవ్వరికి రక్తం కావాల్సిన సందర్భంలోనైనా క్షణాల్లో స్పందిస్తారన్న పేరును సంపాదించుకున్నారు. రక్తదాన శిబిరాలు కాకుండా ఎవ్వరికి రక్తం కావాల్సినా అక్కడకు ఈ బృందంలో అందుబాటులో ఉన్న ఎవరో ఒకరు చేరుకుని రక్తదానం చేస్తారు. వీరంతా కలిసి కోనసీమ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవా సమితి(దళిత సేన) పేరున ఒక బృందంగా ఏర్పడి ఈకార్యక్రమాలు చేస్తున్నారు. అమలాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో అనేక ఆసుపత్రుల్లో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న వారికి రక్తదానం చేసిన గుర్తింపు పొందుతున్నారు. స్థానిక త్రిరత్న బుద్ధ విహార్ కేంద్రంగా పలు సందర్భాల్లో రక్తదాన శిబిరాలు కూడా నిర్వహించారు. వీరిలో బూలా విజయబాబు, పోతుల సుభాష్‌చంద్రబోస్, రొక్కాల నాగేశ్వరరావు, పెయ్యల దుర్గాప్రసాద్, గళ్లా వెంకటేష్, కోండ్రు రాజశేఖర్ తదితర మిత్రులు ఉన్నారు.


అమలాపురంలో హెచ్ఐవీ బాధిత చిన్నారులకు భోజనాలు వడ్డిస్తున్న హ్యూమనిటీ సభ్యులు

మహిళల ఆదాయ మార్గాలను పెంచేందుకు కృషి

జన్మభూమి-మాఊరులో ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : మహిళలకు ఆదాయ మార్గాలను పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం మండలంలోని ఇమ్మిడివరప్పాడు, తాండవపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప పథకాన్ని తీసుకువస్తున్నారన్నారు. ఇప్పటికే చంద్రన్న బీమా పథకంతో నిరుపేదల ఇళ్లల్లో వెలుగులు నింపిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. త్వరలో ఇంటింటికీ తాగునీరు అందించే కార్యక్రమాన్ని శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. మరో పదేళ్లు తెదేపాకు అవకాశం ఇస్తే.. మళ్లీ గెలిచి రెండు రెట్లు అభివృద్ధి చేస్తామని చెప్పారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు చంద్రన్నకానుకలు, రేషన్‌కార్డులను అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, మాజీ మంత్రి పరమట వీరరాఘవులు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆత్మ ఛైర్మన్ లింగోలు పెదకాపు, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ అడబాల విశ్వేశ్వరరావు, ఎంపీడీవో అంబటి శారారాణి, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, సర్పంచులు మంద గెద్దయ్య, పరమట శరత్‌బాబు, ఎంపీటీసీ సభ్యుడు గూడాల ధనలక్ష్మి, సమనస సర్పంచి నడింపల్లి ఉదయబాబు, ఏఎంసీ డైరెక్టర్ నంద్యాల రామారావు, నాయకులు శనగన మల్లేశ్వరరావు, నంద్యాల దొరబాబు, సోరపల్లి పద్మినీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం: పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అమలాపురం పురపాలక సంఘ పరిధిలో 11, 22, 23 వార్డుల్లో నిర్వహించిన సభలకు ఎమ్మెల్యే ఆనందరావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలాపురం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు శాశ్వతప్రాతిపదికన ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం ఇప్పటికే రూ.తొమ్మిది కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి పురపాలక శాఖ మంత్రి రూ. 8 కోట్లు విడుదల చేశారన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు, ఐఏఎస్ అధికారి జీఎస్ పండాదాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి సకాలంలో పన్నులు కట్టి ప్రజలంతా సహకరించాలని సూచించారు. తొలుత ప్రజలచే జన్మభూమి ప్రతిజ్ఞ ఎమ్మెల్యే చేయించారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, తెదేపా అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, మున్సిపల్ కమీషనర్ సీహెచ్‌వీవీ బాపిరాజు, తహసీల్దార్ బి.బేబిజ్ఞానాంబ, వార్డు కౌన్సిలర్లు దంతులూరి మోహనరాజు, జంగా స్వర్ణలత, దంగేటి విజయగౌరి, పార్టీ విప్ నల్లా స్వామి, వలవల శివరావు, పిండి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.


పట్టణంలో లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే, ఐఏఎస్ అధికారి పాండా

పారదర్శక పాలనకే...

. అల్లవరం మండలంలో శనివారం తూర్పులంక, గోడిలంక గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలు ఎంపీడీవో వి. శాంతామణి, తహసీల్దార్ వి.సత్యవతిల నేతృత్వంలో నిర్వహించారు.. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ఆనందరావు హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కొత్తపథకాన్ని తీసుకొస్తున్నారన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం స్థలాల్ని సేకరించి ఇస్తుందని చెప్పారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞను ప్రజలచే చేయించారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. సర్పంచులు వాసర్ల వెర్రియ్య, శెట్టిబత్తుల మంగాయమ్మ, వైస్ ఎంపీపీ అడపా బాల ఉమాసుందరి, అల్లూరి సత్తిబాబురాజు, కేవీ, మోకా బాలయోగి, చింతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి తెదేపా కృషి

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, వ్యవసాయ రంగం, పాడి పరిశ్రమ, ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే అయతాబత్తుల ఆనందరావు అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం ఇన్‌ఛార్జ్ సర్పంచి పినిశెట్టి నరసింహరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి ఫలితాలను సాధిస్తామన్నారు. అనంతరం పశు వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మీసేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఎస్. కొత్తపల్లిలో సర్పంచి లంకే రామకృష్ణవర్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ప్రత్యేకాధికారి సీహెచ్ శ్రీనివాసులు, నీటి సంఘం ఛైర్మన్ దంగేటి చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యుడు పలచోళ్ల వీరరాఘవులు నాయుడు, మాజీ ఎంపీటీసీలు ఉలిశెట్టి దొరబాబు, పలచోళ్ల కృష్ణారావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో జే. దీక్షితులు, తహసీల్దారు సలాది సుబ్బారావు, ఇన్‌చార్జ్ పశువైద్యాధికారులు ఎంవీవీ నారాయణరావు, జి. విజయదుర్గ, వి. పూర్ణిమ, కె. రామారావు,గ్రామకమిటీ నాయకులు అయితాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు.


ఎస్.యానాం గ్రామసభలో ఉచిత పశువైద్య శిబిరం

అమలాపురం

పేదల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వ కృషి

పేరూరు (అమలాపురం గ్రామీణం): పేద ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, పేరూరు సర్పంచి పెచ్చెట్టి చంద్రమౌళి అన్నారు. అమలాపురం మండలం పేరూరు గ్రామంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చింతపల్లి సరస్వతి వెంకన్న, తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు మొయిలి శివ, వార్డు సభ్యుడు కొత్తపల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు నగదు ప్రోత్సాహకాలు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు నగదు ప్రోత్సాహకాలను శనివారం గొల్లవిల్లి కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గొలకోటి సత్తిరాజు, సర్పంచి అరిగెల నానాజీ, ఎస్.రాము, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంపద.. ఒట్టిమాటేనా..

అరకొరగా అమలవుతున్న ఘన వ్యర్థాల పథకం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సంపూర్ణ పారిశుధ్య గ్రామాల సాధనే లక్ష్యంగా చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఓ పక్క కేంద్రాలు నిర్మించి సంపద తయారు చేసినా.. అవి ఎవరికీ కొరగాని పరిస్థితి కొన్ని గ్రామాల్లో నెలకొంది. మరోపక్క మంజూరైన కేంద్రాల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఈ పరిస్థితుల్లో ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందాన సంపద తయారీ కేంద్రాల పరిస్థితి కనిపిస్తోంది. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా ఈ కేంద్రాలపై ప్రత్యేకమైన దృష్టి సారించకపోవడంతో లక్ష్యం నీరుగారుతోంది.

కదలని సేంద్రియ ఎరువు...

అమలాపురం మండలంలో 2016లో పేరూరు, సాకుర్రు గ్రామాల్లో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ (ఘన వ్యర్థాల నిర్వాహణ పథకం) మంజూరైంది. అప్పటి నుంచి దశలవారీగా చెత్తను సేకరించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సాకుర్రు గ్రామంలో అప్పటి నుంచి ఇప్పటి వరకూ అయిదు టన్నుల ఎరువు తయారు చేశారు. ఐటీడీఏ, వెలుగు ద్వారా ఎరువును అమ్మి రూ. 40 వేల వరకూ ఆదాయం అందిపుచ్చుకున్నారు. ఇదే తరహాలో ప్రారంభించిన పేరూరు ఘన వ్యర్థాల పథకంలో మాత్రం తయారైన సేంద్రియ ఎరువు ఉన్నా.. ఎవరికీ విక్రయించలేదు. ఇక్కడ ఆరునెలల క్రితం ఎరువు తయారీ ప్రక్రియను చేపట్టారు. ఇప్పటికీ తయారు చేసిన దానికి మోక్షం కలగలేదు. స్థానిక రైతులు ఆసక్తి చూపకపోవడంతోపాటు వెలుగు, ఐటీడీఏ వంటి శాఖల నుంచి ఎరువును సేకరించకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇక రెడ్డిపల్లి గ్రామంలో ఘనవ్యర్థాల పథకం నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇక్కడి పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నా.. స్పందన శూన్యంగానే ఉన్నట్లు తెలుస్తోంది. గున్నేపల్లి అగ్రహారం గ్రామంలో కూడా ఇటీవలే ఘన వ్యర్థాల పథకానికి శంకుస్థాపన చేశారు. అక్కడ పనులు చేపట్టాల్సి ఉంది. ఏదిఏమైనా ఘన వ్యర్థాల పథకం ముందుకు నడిపేలా అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం అడుగులు వేస్తే.. ఆదాయాన్ని అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది.



పేరూరులో సంచుల్లో మూలుగుతున్న తయారైన సేంద్రియ ఎరువు



క్రీడల పోటీలను ప్రారంభిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

భట్లపాలెం (అమలాపురం గ్రామీణం): భట్లపాలెంలోని బోణం వెంకటచలమయ్య ఇంజినీరింగ్ కళాశాలలో బీవీసీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను శనివారం నిర్వహించారు. తొలుత క్రికెట్ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎం.వి.ప్రసాద్ ప్రారంభించారు. కళాశాలకు చెందిన ఎనిమిది జట్లు పోటీల్లో పాల్గొంటాయని ప్రస్తుతం లీగ్‌మ్యాచ్‌లు కొనసాగుతున్నాయని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.రవిసుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రీడలు మానసిన ఉల్లాసానికి తోడ్పాటు అందిస్తాయన్నారు. బీవీసీ కళాశాలల అధినేత బోణం కనకయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో బీవీసీ కళాశాలలో కూడా క్రీడలకు ప్రోత్సాహాన్ని అందించే దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కళాశాల స్పోర్ట్స్ కమిటీ సభ్యులు, కోఆర్డినేటర్ కె.రవిసుధీర్, జి.ఎ.ఎన్.మూర్తి, బి.హెచ్.రాయుడు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులపై అసహనం తగదు

అమలాపురం, న్యూస్‌టుడే: మత్స్యకారుల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, మత్స్యకార నాయకులపై సీఎం అసహనం వ్యక్తం చేయడం తగదని మత్స్యకార సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు అన్నారు. మత్స్యకారుల్లో 90 శాతం అంతా తెదేపాకే మద్దతు తెలుపుతారని, గతం మరిచిపోయి మత్స్యకారులను అవమానిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చుతామని, యాభై ఏళ్లకే పింఛను ఇస్తామని, కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పారని, ఓ అగ్రకులం వారికి భయపడి రిజర్వేషన్లు కల్పించారని విమర్శించారు. మల్లాడి హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేకాడి సత్యనారాయణవర్మ, చిప్పల సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొల్లు ధర్మరాజు, పెమ్మాడి స్వామి, చింతా హరికిరణ్‌వర్మ, ఓలేటి పరమేశ్వరరావు, కొపనాతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సుకుమార్

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రజాఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రముఖ చలనచిత్ర దర్శకుడు బి.సుకుమార్ పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామిని శనివారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ప్రజాఉత్సవాలలో సన్మానగ్రహీతలలో ఒకరైన సుకుమార్ మధ్యాహ్నమే యానాం చేరుకున్నారు. సీఎం బృందం రాజీవ్‌బీచ్‌లో ఉన్నట్లు తెలుసుకుని కలిసేందుకు వచ్చిన సుకుమార్ నారాయణసామికి పుష్పగుచ్ఛం ఇచ్చారు. సుకుమార్ చిత్రాల విజయాలగురించి మంత్రి మల్లాడి సీఎంకు వివరించారు.

ఓడలరేవు గ్రామస్థులతో ఓఎన్జీసీ అధికారుల చర్చలు

అల్లవరం, న్యూస్‌టుడే: ఓడలరేవు గ్రామాభివృద్ధికి లోగడ ఓఎన్జీసీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ కొన్ని రోజులుగా దీక్షలు చేస్తున్న ఆ గ్రామస్థులతో శనివారం అల్లవరం మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఓఎన్జీసీ అధికారులు చర్చలు జరిపారు. అమలాపురం ఆర్డీవో బి.వెంకటరమణ నేతృత్వంలో సాగిన ఈ చర్చల్లో పలు అంశాలు ప్రస్తావనకొచ్చాయి. గ్రామాభివృద్ధికి 18 రకాల హామీలను లోగడ ఓఎన్జీసీ ఇచ్చిందని, వాటిని నేటికీ నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందని గ్రామస్థులు ఆరోపించారు. వెంటనే తమ డిమాండ్లు నెరవేర్చాలని పట్టుబట్టారు. వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపిన ఓఎన్జీసీ అధికారుల మాటలకు సంతృప్తి పడని గ్రామస్థులు తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. తాము గ్రామాభివృద్ధికి కేటాయించిన నిధుల వివరాలు తెలపాలని వారు పట్టుబట్టడంతో ఆర్డీవో జోక్యం చేసుకుని తాను ఓడలరేవు గ్రామాన్ని ఈ నెల 12న సందర్శిస్తానని.. ఆసమయానికి ఇప్పటివరకు అక్కడ కేటాయించిన నిధుల వివరాలు తెలపాలని ఓఎన్జీసీ అధికారులను ఆర్డీవో కోరారు. ఈ క్రమంలో మళ్లీ చర్చలు నిర్వహిస్తామని ఆర్డీవో ప్రకటించడంతో ప్రశాంతంగా ముగిశాయి. ఈ చర్చల్లో ఓఎన్జీసీ అధికారులు కాల్‌రాయ్, ఆర్ముఖం, ప్రభు, గ్రామస్థులు ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొల్లు సత్యనారాయణమూర్తి, అవనిగడ్డ మీరా సాహేబ్, కొప్పాడి రామకృష్ణారావు, మల్లాడి ఉమామహేశ్వరరావు, కలిగితి సత్యనారాయణ, నాతి లెనిన్‌బాబు, కొల్లు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణం పరిష్కరించాలి: సీపీఎం

అమలాపురం: ఓడలరేవు గ్రామ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దడాల సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలాపురంలోని బుద్ధవిహార్‌లో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ ఓడలరేవులో ఓఎన్జీసీ వశిష్ట టెర్మినల్ నిర్మాణ పనుల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందని, ఈవిషయాన్ని స్వయంగా ఎంపీ ఆరోపించారని గుర్తుచేశారు. రూ. కోట్లాది విలువైన చమురు, సహజవాయు నిక్షేపాలను ఇక్కడినుంచి తరలించుకుపోతూ సీఎస్సార్ నిధులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఓడలరేవులో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే సీపీఎం ఉద్యమిస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకుడు సత్తిబాబు, జనవిజ్ఞానవేదిక అధ్యక్షుడు ఈఆర్ సుబ్రహ్మణ్యం, సీపీఎం డివిజన్ కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, కేఎస్ శ్రీనివాస్, కె.రాఘవమ్మ, టీఎన్ వరలక్ష్మి, వి.దొరబాబు, పి.వసంతకుమార్, డా.శ్రీను, బి.వెంకట్రావు, కొండా దుర్గారావు, గెడ్డం సంపదరావు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరంతో రైతులకు ఊరట

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరం పాడి రైతులకు ఉపయోగంగా ఉంది. ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరంలో వైద్యులు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన మందులను కూడా ఉచితంగా సరఫరా చేస్తున్నారు. దీంతో మొక్కుబడి తంతుగా కాకుండా పక్కాగా వైద్య శిబిరాలు నిర్వహించడంపై పాడి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అమలాపురం మండలంలో ఈ నెల 2 నుంచి 6వరకూ నిర్వహించిన పశు వైద్య శిబిరాల్లో గర్భకోశ వ్యాధులకు చికిత్స, చూడి పరీక్షలు, కృత్రిమ గర్భధారణ చేయడం, ఏలికపాముల నివారణ మందులు, వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేశారు. పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలైన సుఫలం, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, మనకోడి, పాతరగడ్డి, దాణామృతం పథకాలపై పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకూ అమలాపురం మండలంలో 654 పశువులకు పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు. 263 లేగదూడలకు ఏలికపాముల నివారణ మందులు అందించినట్లు పశు వైద్యులు చీకట్ల వెంకటనారాయణ, ఆకొండి శివరామకృష్ణలు తెలిపారు.

సెక్షన్-30 అతిక్రమిస్తే కఠిన చర్యలు

ఉప్పలగుప్తం(గడియారస్తంభం): మండలంలో మార్చి 31 వరకు సెక్షన్-30 అమలులో ఉన్నందున కార్యక్రమాల నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా పొందాలని ఉప్పలగుప్తం ఎస్సై రామకృష్ణ తెలిపారు. రానున్న సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందేలు, గుండాటలు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కోడి పందేలను నిర్వహిస్తున్న స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. కోడి పందేల నిర్వహణకు కత్తులు కట్టే వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. ఇప్పటివరకు మొత్తం ఏడుగురిపై బెండోవర్లు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మతోన్మాదంతోనే దళితులపై దాడులు: మాజీ ఎంపీ హర్షకుమార్

అమలాపురం, న్యూస్‌టుడే: భాజపా హిందూ మతోన్మాదంతోనే దళితులపై దాడులకు తెగబడుతోందని అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ ఆరోపించారు. భాజపా పాలనలోనే దాడులు పెరిగిపోతున్నాయన్నారు. మహారాష్ట్రలోని భీమా గొరేగావ్ విజయత్సోవ ర్యాలీ సందర్భంగా జనవరి ఒకటిన పూణేలో దళితులపై జరిగిన దాడిని నిరసిస్తూ అమలాపురం గడియారస్తంభం కూడలి వద్ద దళిత సంఘాల నాయకులతో కలిసి శనివారం హర్షకుమార్ నిరసన దీక్ష చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం దీక్షను ప్రారంభించిన హర్షకుమార్ మాట్లాడారు. భీమా గొరేగావ్ సంఘటనపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ స్మారక స్థూపాని నివాళులర్పించిన క్రమంలోనే ఆనాటి విజయోత్సవానికి గుర్తుగా శాంతియుతంగా ర్యాలీ చేపడుతుంటే ఈర్ష్య, ద్వేషాలతో రగిలిపోతున్నారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి డెబ్బై ఏళ్లు కావస్తున్నా దళితులపై దాడులు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. దళితులంతా ఐక్యంగా మతోన్మాద శక్తులను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనూ గరగపర్రు, పెందుర్తిలో ఇటీవల చోటుచేసుకున్న దాడులు నిదర్శనమన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి దళిత శ్రేణులను ఒకే తాటి పైకి తేవడంతోపాటు దళిత వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తానన్నారు. ఈ శిబిరాన్ని కాపు ఉద్యమ నాయకులు నల్లా విష్ణుమూర్తి, కల్వకొలను తాతాజీలు సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీబీ లోక్, ఇసుకపట్ల రఘుబాబు, జంగా బాబూరావు, పెయ్యల శ్రీనివాసరావు, రామనీడి మురళి, శ్రీరాజ్, పీతల జయబాబు, మోర్త వెంకటేశ్వరరావు, సాధనాల వెంకట్రావు, నూకపెయ్యి చిన్నా, ఉండ్రు బాబ్జి, నెల్లి ప్రసాద్, మోకా సత్యం, నక్కా సంపదరావు, రేవు తిరుపతిరావు, యార్లగడ్డ రవీంద్ర, ములపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం గడియారస్తంభం కూడలి వద్ద దళితసంఘాల నాయకులతో కలిసి దీక్ష చేస్తున్న హర్షకుమార్

అనపర్తి

స్వామి వివేకానంద యూత్ పురస్కారం ప్రదానం

జి.మామిడాడ (పెదపూడి): జి.మామిడాడకు చెందిన రావాడ నాగరు స్వామి వివేకానంద యూత్ పురస్కారం దక్కింది. కాకినాడలో జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్రాజ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో 2017-18 సంవత్సరానికి ఈ అవార్డు వచ్చిందన్నారు. తాను 30 సార్లు రక్తదానం చేసి, అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గుర్తింపుగా పురస్కారం ఇచ్చారన్నారు. శనివారం ఆయనను పలువురు అభినందించారు.

మహిళ అదృశ్యం


కొంకుదురు (బిక్కవోలు): కొంకుదురుకు చెందిన ఓ మహిళ గతనెల 31వ తేదీ నుంచి కనిపించటం లేదు. ఈ విషయమై శనివారం బిక్కవోలు పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎండుమిర్తి ఎండబెట్టలేదని అమలదాసు మంగ(32)పై ఆమె మావయ్య ఆ రోజు కోప్పడ్డాడు. అనంతరం ఆయన బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి కోడలు కనిపించలేదు. ఎంతకీ రాకపోవటంతో వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పారు. బంధువుల ఇళ్లలో వెతికినా కనిపించక పోవటంతో పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు.

పుస్తకాల పంపిణీ

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేటలోని వుండవిల్లి సత్యనారాయణమూర్తి మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 181 మందికి ఉపాధ్యాయురాలు వి.విజయలత, ఆమె కుమార్తె కావ్య ఉచితంగా పుస్తకాలను సమకూర్చారు. దివంగత వుండవల్లి లక్ష్మీపతిరావు, గంగాధరరాయుడు జ్ఞాపకార్థం పుస్తకాలను సమకూర్చగా వాటిని ఎంపీపీ వీరవేణి, పీహెచ్‌సీ ఛైర్మన్ తమూర్తులు, పాఠశాల ఛైర్మన్ వల్లూరి అపర్ణ పంపిణీ చేశారు.

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

సంపర (పెదపూడి), న్యూస్‌టుడే: పెదపూడి మండలం సంపర గ్రామంలో కొలువుదీరి వేంచేసియున్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధను ర్మాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి పంచామృతాభిషేకాలు, గోదాదేవికి కుంకుమ పూజలు చేశారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారని ఆయన తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

అనపర్తి: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అనపర్తి ఎస్సై రజనీకుమార్ తెలిపారు. గతంలో పందేలు నిర్వహించిన ప్రదేశాలను గుర్తించి స్థల యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. పోలీసు, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా కోడి పందేల నిర్వహణను అరికట్టడానికి కృషి చేస్తున్నాయన్నారు.

బిక్కవోలు: సంక్రాంతికి కోడి పందేలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్సై వినయ్‌ప్రతాప్ పాల్గొన్నారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు

తొస్సిపూడి (బిక్కవోలు): జాతీయ యువజన వారోత్సవాలను పురస్కరించుకుని తొస్సిపూడి అమ్మిరెడ్డి యువజన వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివేకానందుని జీవిత విశేషాలు, భావి జీవన నైపుణ్యాలు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును పెంపొందించే విషయాలు తదితర అంశాలపై పరీక్ష నిర్వహించినట్లు వ్యాయామ కళాశాల అధ్యక్షులు జి.సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈనెల 12న విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు.

ఆచరిస్తే... అందలమే

ప్రణాళికతో 'పది' పరీక్షల్లో విజయం

పెదపూడి, న్యూస్‌టుడే: పదో తరగతి... విద్యార్థులకు అత్యంత కీలకమైంది. ఉన్నత చదువులకు ఇదే తొలి మెట్టు. పదో తరగతిలో ప్రతి మార్కు విద్యార్థి దశదిశను మార్చుతుంది. ఈ పోటీ ప్రపంచంలో ఒక మార్కు తగ్గినా వివిధ అవకాశాలు చేజారిపోయే ప్రమాదం ఉంది. వేలాది మంది విద్యార్థులు భవితను నిర్ణయించే 'పది' పరీక్షలు దగ్గర పడుతున్నాయి. ఇప్పటి నుంచే విద్యార్థులు ప్రణాళికగా చదివితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు. ఆ దిశగా కసరత్తు జరగాలి. అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 37 జిల్లా పరిషత్తు పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 2,135 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. ఉపాధ్యాయులు వీరికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలల్లోనే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సమయపాలన పాటించాలని పెదపూడి మండలంలోని విద్యా నిపుణులు విద్యార్థులకు సూచనలిస్తున్నారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ట్రిపుల్ ఐటీలో సీటు కేటాయిస్తారు. దీనికి తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో జనరల్ కేటగిరిలో 10 పాయింట్లు, ఇతర కేటగిరీల్లో 8, 9, 10 పాయింట్లు సాధిస్తే సీటు వస్తుంది. పదోతరగతిలో ఉత్తమ పాయింట్లు సాధించిన విద్యార్థులను మండలాల వారీగా ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రతిభ పురస్కారాలు అందిస్తోంది. దీనికి ఎంపికైన వారికి రూ.20 వేల నగదు, ప్రశంసాపత్రాన్ని సీఎం చేతుల మీదుగా అందిస్తారు. పది పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి.. ఎలా రాయాలనే అంశాలపై పలువురు నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.



పెద్దాడ జడ్పీ పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు

చేతిరాత బాగుండాలి



పరీక్షల్లో పేజీల కొద్దీ రాస్తే మార్కులు వేస్తారనే భావన నుంచి విద్యార్థులు బయటపడాలి. బాగా వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు మొదట రాయాలి. ఎటువంటి తప్పులు లేకుండా అక్షరాలు అర్థమయ్యేలా రాయాలి. అప్పుడే పేపరును మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు మంచి అభిప్రాయం కలుగుతుంది. రాత బాగా లేకపోతే మార్కులు తగ్గే అవకాశం ఉంటుంది. విషయాన్ని సూటిగా, స్పష్టంగా రాయాలి. అక్షరాలు మరీ చిన్నవిగా కాకుండా, కొట్టివేతలు లేకుండా పాయింట్ల రూపంలో రాస్తే పదికి పది గ్రేడు వస్తుంది.

జి.వి.ఎస్.ఎన్.శర్మ, జడ్పీ ప్రధానోపాధ్యాయుడు, కుమారప్రియం

ముందు అర్థం చేసుకోవాలి



ముందు ప్రశ్నపత్రాన్ని బాగా చదివి అర్థం చేసుకున్న తర్వాతే సమాధానాలు రాయాలి. ప్రశ్న చదవగానే దానికి సమాధానం ఎలా ఉండాలనే అంశంపై ఒక స్పష్టత ఉండాలి. పరీక్ష గదిలోకి విద్యార్థులను ఇన్విజిలేటర్ చిరునవ్వుతో ఆహ్వానిస్తే సగం ఒత్తిడి తగ్గుతుంది. పక్కనున్న విద్యార్థి ఎక్కువ పేపర్లు రాస్తున్నాడని కంగారు పడకూడదు. ఎక్కువ పేపర్లు రాసినంత మాత్రాన మార్కులు రావాలని లేదు. అర్థమయ్యేలా సమాధానాలు ఉండాలి. గంటకోసారి మంచినీరు తప్పకుండా తీసుకోవాలి. తద్వారా నీరసం రాకుండా ఉంటుంది.

కె.ఎస్.అన్నపూర్ణ, జడ్పీ ప్రధానోపాధ్యాయురాలు, పెద్దాడ

మనసు పెట్టి చదవాలి



మెదడుకు విరామం ఇవ్వకుండా గంటల తరబడి చదివితే గుర్తుండవు. కచ్చితంగా ప్రతి అరగంట, ముప్పావు గంటకు కాస్త విరామం ఇవ్వాలి. నిరంతరంగా ఒక సబ్జెక్టు కాకుండా మారుస్తూ చదవాలి. అప్పుడే మెదడు సమర్థమంతంగా పనిచేస్తుంది. చదివిన అంశాలు గుర్తుంటాయి. తెల్లవారుజామున 4 గంటల నుంచి సూర్యోదయం వరకు మనసు ప్రశాంతంగా ఉంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఆ సమయంలో కఠినమైన సబ్జెక్టులు చదివితే బాగా గుర్తుంటాయి. సులభమైన సబ్జెక్టును నిద్రపోయే ముందు చదవాలి. కొత్త అంశం వైపు వెళ్లడం సరికాదు.

ఎ.సాయిమోహన్, జడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడు, కైకవోలు

సమయపాలన పాటించాలి



పదో తరగతిలో పరీక్ష రాసేటప్పుడు ఉన్న సమయాన్ని విభజించుకోవాలి. అప్పుడు ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వరుస క్రమంలో వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. అప్పటికీ సమయం మిగిలితే ఒకసారి ప్రశ్నల నంబర్లు సక్రమంగా వేశారో లేదో చూసుకోవాలి. ఇంకా సమయం మిగిలి ఉంటే ఛాయిస్ ప్రశ్నలకు సమాధానాలు రాయచ్చు. 1, 2, 4 మార్కుల ప్రశ్నలు ఉంటాయి. ఒక మార్కు ప్రశ్నలన్నీ నేర్చుకున్నానని ఎక్కువగా రాయాల్సిన అవసరం లేదు. ఇలా రాస్తే 4 మార్కుల ప్రశ్నలు రాసేందుకు సమయం ఉండకపోవచ్చు. అడిగిన మేరకు మాత్రమే రాయాలి. తద్వారా ఇచ్చిన సమయాన్ని పూర్తిగా వినియోగించుకోవచ్చు.

కె.సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు, పెదపూడి గాంధీస్మారకోన్నత పాఠశాల

పాడి రైతులకు బోనస్

రంగంపేట, న్యూస్‌టుడే: వడిశలేరులో విశాఖ డెయిరీకి పాలను సరఫరా చేసే రైతులకు బోనస్‌ను ఆ సంస్థ సమకూర్చింది. 2,614 మంది రైతులకు రూ.28 లక్షల వరకు సమకూర్చగా ఆ మొత్తాన్ని శనివారం జడ్పీ ఉపాధ్యక్షుడు పెండ్యాల నళినీకాంత్ పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారు. పశువుల దాణాలో మినరల్ మిక్చర్ ప్యాకెట్లను రైతులకు ఉపసర్పంచి చావ శ్రీనివాస్, స్థానిక నాయకుడు ఉప్పలపాటి బుల్లిదొర అందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ సంస్థ ప్రతినిధులు ఎస్.వి.వి.గణేష్, ఎస్.శ్రీనివాస్, రామచంద్రరావు పాల్గొన్నారు.

మహోన్నతుడు స్వామి వివేకానంద

అనపర్తి, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని అనపర్తి శాసనసభ్యుడు రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక జీబీఆర్ కళాశాల సెమినార్ హాల్లో శనివారం అనపర్తి శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. మరో అతిథి రామచంద్రపురం డీఎస్పీ సంతోష్ మాట్లాడుతూ వివేకానంద సాహిత్యంపై నిర్వహించిన ఈ పోటీ పరీక్షతో విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. యువతలో సృజనాత్మకత పెంపొందించడానికి వివేకానందుని భావజాలం ఎంతగానో ఉపకరిస్తుందని ఐఎల్‌టీడీ పర్సనల్ మేనేజర్ రవికిరణ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అనపర్తి మండల పరిధిలోని 29 విద్యాసంస్థలకు చెందిన 87 మంది విద్యార్థులు, 29 మంది ఉపాధ్యాయులకు అతిథుల చేతుల మీదుగా స్వామి వివేకానంద సాహిత్యం, ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సాహిత్య ప్రతిభ పురస్కారం పేరిట ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి, దుర్గాప్రసాద్, జీబీఆర్ అధినేత కొండబాబు, సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణారావు, అన్నవరం దేవస్థానం సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, అనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్నాయక్, ఉపాధ్యక్షుడు మేడపాటి చెల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ పురస్కారం అందుకున్న విద్యార్థులతో అతిథులు



గాత్ర కచేరి చేస్తున్న యనమండ్ర శ్రీనివాసశర్మ

అలరించిన గాత్ర కచేరి

అనపర్తి, న్యూస్‌టుడే: అనపర్తి టీటీడీ కల్యాణ మండపంలో జరుగుతున్న త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు శనివారం నృత్య ప్రదర్శన, గాత్ర కచేరీలు ఆకట్టుకున్నాయి. గ్రామానికి చెందిన శృతిలయ, సౌఖ్యతారెడ్డి, హాసిని నృత్యం ఆహూతులను అలరించింది. కొవ్వూరుకు చెందిన సంగీత పరిశోధకులు, విద్వాన్ డా.యనమండ్ర శ్రీనివాసశర్మ గాత్ర కచేరి భక్తులను రంజింపజేసింది. తొలుత ముఖ్యఅతిథి నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ ఆడిటర్ మారెళ్ల పురుషోత్తమశర్మ ఆర్థిక సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేశారు. అనంతరం మేడపాటి చెల్లారెడ్డి, మహాలక్ష్మి దంపతులు భక్తులకు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల గంగరాజుశర్మ, విశ్వనాథ్‌రెడ్డి, దుర్గాశ్రీరామమూర్తి, రాధాకృష్ణ, కొవ్వూరి రామారెడ్డి, కళా సమితి కార్యవర్గ సభ్యులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, మురళీమోహన్, బాలకృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, వీర్రాజు, రామారెడ్డి, రెడ్డి సతీష్ పాల్గొన్నారు.

అనపర్తి

తెదేపా కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్

కాకినాడ నగరం: కాకినాడ కచ్చేరిపేటలో నూతనంగా నిర్మించిన జిల్లా తెదేపా కార్యాలయాన్ని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సందర్శించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన తెదేపా కార్యాలయానికి వచ్చి పరిశీలించారు. లోకేష్‌కు జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పార్టీ కార్యాలయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ తదితరులు స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు కార్యాలయంలో అన్ని గదులు, ఛాంబర్లను లోకేష్‌కు చూపించారు. భవనాన్ని ఈనెల 10న సీఎం చంద్రబాబుతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చినరాజప్ప, రాంబాబులు వివరించారు. కార్యక్రమంలో జడ్పీఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, కాకినాడ ఎంపీ తోట నరసింహం, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ ర.భ.శాఖకు శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వచ్చిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్‌గున్ని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చినరాజప్ప, తెదేపా జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు తదితరులు స్వాగతం పలికారు.

క్వార్టరు కూల్చివేతపై నోటీసులు

బిక్కవోలు, న్యూస్‌టుడే: స్థానిక జలవనరుల కార్యాలయం పక్కనున్న ఆ శాఖ క్వార్టరును కూల్చివేయడంపై సంబంధిత వ్యక్తికి నోటీసులు ఇచ్చినట్టు ఏఈ భవానీ తెలిపారు. కొప్పుశెట్టి వాసు అనే వ్యక్తి సిబ్బంది క్వార్టరును ఎలాంటి అనుమతి లేకుండా పొక్లెయిన్‌తో కూల్చివేశారన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలంలో ఆదివారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పర్యటించనున్నారని మండల తెదేపా అధ్యక్షుడు జుత్తుక కృష్ణ తెలిపారు. వేండ్ర గ్రామంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.



పెదపూడిలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, యూటీఎఫ్ సభ్యులు

సమస్యలు చూడాలి... దారిలోకి తేవాలి

రాళ్లు తేలిన రోడ్డు

సమస్య: పెదపూడి మండలంలోని గండ్రేడు, కుమారప్రియం గ్రామాల మధ్య రోడ్డు రాళ్లు తేలి అధ్వానంగా మారింది. పెద్దపెద్ద గుంతలతో అధ్వానంగా ఉంది. ఇటుగా వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నాం. అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి.

-కె.వి.ఎస్.రమేశ్, కుమారప్రియం

సమాధానం: రోడ్డును పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

-సంపన్‌కుమార్, పంచాయతీరాజ్ శాఖ జేఈ

-న్యూస్‌టుడే, పెదపూడి





మురుగు పారేదెలా..?

సమస్య: రంగంపేటలోని ఆంధ్రాబ్యాంకు ఎదుట నాలుగు రోడ్ల కూడలిలో మురుగునీటి కాలువ గట్టు దెబ్బతింది. ఈ కాలువలో చెత్త పేరుకుపోవడంతో మురుగు ముందుకు పారడం లేదు. జనసంచారం అధికంగా ఉండే ఇక్కడ చెడు వాసన వస్తోంది.

-కె.ఆనంద్, రంగంపేట

సమాధానం: ఈ సమస్య నా దృష్టికి రాలేదు. వెంటనే పరిశీలించి మురుగునీటి కాలువ అభివృద్ధితోపాటు చెత్తను తొలగించేందుకు తక్షణం చర్యలు చేపడతాం.

-సురేష్‌బాబు, గ్రామ కార్యదర్శి, రంగంపేట

అధ్వానంగా కాలువ

సమస్య: ఊలపల్లిలోని ప్రధాన రహదారిలో మురుగు కాలువ అధ్వానంగా మారింది. పేరుకే ఈ కాలువ ఉంది. నీరు ఎటూ కదలడం లేదు. పంచాయతీ అధికారులు సమస్యను పరిష్కరించాలి.

-హరి, ఊలపల్లి

సమాధానం: ఈ సమస్య నా దృష్టికి రాలేదు. సోమవారం పరిశీలించి కాలువను శుభ్రం చేయిస్తా.

-అచ్చియ్యచౌదరి, పంచాయతీ కార్యదర్శి, ఊలపల్లి

-న్యూస్‌టుడే, బిక్కవోలు



మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సప్ నంబర్లు: 91000 20947

అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలి

పెదపూడి, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలని ఎంపీపీ జుత్తుక సూర్యకుమారి అన్నారు. శనివారం పెదపూడిలోని మండల వనరుల కేంద్రంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వి.సత్యనారాయణ, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు సమ్మంగి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి పంపన సత్యనారాయణ, కంచి శ్రీనివాసరావు, జి.నాగేంద్ర, త్రినాథ్, మండల యూటీఎఫ్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆదర్శం...

బిక్కవోలు: సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శనీయురాలని ఎంఈవో శివరామకృష్ణయ్య అన్నారు. బిక్కవోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించారు. స్త్రీ విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఆమె నమ్మి పోరాటం చేశారని ఎంఈవో అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీర్రాఘవరెడ్డి, యు.టి.ఎఫ్. నాయకులు వి.సోని, మంగారాణి, అంజనీ కుమార్, డీవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. బలభద్రపురం ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయురాలు రేలంగి లక్ష్మిని సన్మానించారు

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు: ఎమ్మెల్యే

రంగంపేట, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్టు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. మర్రిపూడిలో సర్పంచి కాదా నాగమణి అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభ జరిగింది. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మరో నెల రోజుల్లో జడ్పీ ఉన్నత పాఠశాలలకు ప్రహరీల నిర్మాణం, సామగ్రి ఏర్పాటు, పూర్తిస్థాయిలో అదనపు తరగతుల నిర్మాణం చేపట్టనున్నట్టు చెప్పారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, బీమా పథకం కింద చెక్కులను ఎమ్మెల్యేతోపాటు జడ్పీ ఉపాధ్యక్షుడు పెండ్యాల నళినీకాంత్, పీహెచ్‌సీ ఛైర్మన్ నీలపాల త్రిమూర్తులు, సర్పంచి నాగమణి, ఉపసర్పంచి రిమ్మలపూడి సత్యనారాయణ పంపిణీ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు ఎలుగుబంటి సత్తిబాబు, అధికారులు హాజరయ్యారు. దొడ్డిగుంటలో సర్పంచి మల్లెల వీర్రాఘవులు అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభ జరిగింది. ఇటీవల నిర్మించిన సామాజిక భవనానికి పసుపు రంగు వేయడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయగా... మరో రంగు కొంత వేయడంపై మండల తెదేపా మాజీ అధ్యక్షుడు కొండేపూడి అప్పలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పీ ఉపాధ్యక్షుడు పెండ్యాల నళినీకాంత్ కలుగజేసుకుని అధికారులు సరైన రీతిలో స్పందించే వరకు భవనాన్ని ప్రారంభించేది లేదని చెప్పారు.

క్రీడలతో రంగంపేటలో సందడి

జన్మభూమి- మాఊరును పురస్కరించుకుని రంగంపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. రంగంపేట, వడిశలేరు, దొడ్డిగుంట, సింగంపల్లి తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఇక్కడ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు యు.టి.ఎఫ్. ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో యు.టి.ఎఫ్. జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు విజయగౌరి, ప్రతినిధులు వాషింగ్టన్, రమేష్, గోవిందరావు పాల్గొన్నారు.

పొలమూరు (అనపర్తి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. పొలమూరులో శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యువకులు స్వయం ఉపాధి పొందడానికి రుణాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రామ్‌కుమార్, అన్నవరం దేవస్థానం సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, జన్మభూమి సభ్యుడు ఈశ్వరరెడ్డి, వీరాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహేంద్రవాడ గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎంపీపీ ఉమా మహేశ్వరి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. చంద్రన్న బీమా మంజూరు పత్రాలు, చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులను అందజేశారు. స్థానిక పాఠశాల విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అన్నపూర్ణ, ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో మాలతి, తహసీల్దార్ ఆదినారాయణ, ఉప సర్పంచి అబ్బూసిరెడ్డి, ఎంటీపీటీ సభ్యుడు నారాయణరెడ్డి, కార్యదర్శి చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊలపల్లి (బిక్కవోలు): పేదరిక నిర్మూలనే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ బేరా వేణమ్మ అన్నారు. ఊలపల్లిలో శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు కరుపోతు రాణి మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. సమావేశంలో సర్పంచి సత్యనారాయణ, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సురేష్ కుమార్‌రెడ్డి, నేతలు అశోక్, రామదుర్గం తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి దాదాపు 300 మందికి పరీక్షలు చేశారు. పశు వైద్య శిబిరంలో 124 పశువులకు చికిత్స అందించారు. వ్యవసాయ శాఖ రాయితీపై రెండు పవర్ టిల్లర్లను అందించింది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 26 మంది గర్భిణులకు సీమంతాలు చేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాపవరంలో ఈనెల 8న ఉదయం జరగాల్సిన జన్మభూమి కార్యక్రమాన్ని మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి ఎంపీడీవో అశోక్‌కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని గ్రామస్థులు గమనించాలన్నారు.

కైకవోలు (పెదపూడి): ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి- మాఊరును నిర్వహిస్తుందని ఎంపీపీ జుత్తుక సూర్యకుమారి అన్నారు. శనివారం పెదపూడి మండలం కైకవోలు, కుమారప్రియం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని వేదికగా చేసిందన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కుమారప్రియంలో చిన్నారులు ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మట్టపర్తి అలివేలు మంగాదేవి, సిద్ధాంతుల సూరిబాబు, నీటి సంఘం అధ్యక్షుడు నూని రామచంద్రరావు, తెదేపా నేత ఫణి, ఎంపీడీవో పి.చక్రధరరావు, తహసీల్దారు ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మర్రిపూడిలో చంద్రన్న కానుకలను అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



మహేంద్రవాడలో సామూహిక సీమంతాలు



ఊలపల్లిలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం

జగ్గంపేట

చలనచిత్రాలు జగ్గంపేట: **కృష్ణవేణి -** ఒక్క క్షణం, **జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ 1 -** ఎం.సి.ఎ., **జె.వి.ఆర్. సినిమాస్ స్క్రీన్ 2-** హలో, **నాగేశ్వర:** 2 కంట్రీస్, **గోకవరం: పద్మప్రియ -** ఎం.సి.ఎ., **శ్రీనివాస:** మళ్లీ రావా.

వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

తంటికొండ(గోకవరం), న్యూస్‌టుడే: మండలంలోని తంటికొండ వెంకటగిరి కొండపై వెలసిన శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం, అర్చన, శుద్ధి, శాత్తుమొర, ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి స్వామివారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేసినట్లు దేవస్థానం ఈవో బీడీపీ రామారావు తెలిపారు. ఆలయ ఛైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం'

జగ్గంపేట, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పింఛను విధానం రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని పింఛను సాధన సమితి నాయకులు స్పష్టంచేశారు. వారు శనివారమిక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు కోరుతూ ఈనెల 9న నిర్వహించే తాలుకా స్థాయిలో చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 9 గంటలకు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ధర్నా ప్రారంభమవుతుందని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏపీఎన్‌జీవో జగ్గంపేట తాలుకా అధ్యక్షుడు ఎం.సీతారామరాజు, కార్యదర్శి వి.వి.వి. కృష్ణ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.వి.సాయిరామ్, రాష్ట్ర కౌన్సిలర్ పి.వి.వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జి.వి. సింగరావు, సీహెచ్.సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అజొల్లా యూనిట్ల ఏర్పాటు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: పశువులకు బలవర్ధక ఆహారం అందించేందుకు అజోల్లా దోహదపడుతుందని రిలయన్స్ ఫౌండేషన్ అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ అధికారి బి.నాగేశ్వరరావు అన్నారు. రిలయన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ముక్కొల్లు, గెద్దనాపల్లి, రాజుపాలెం, కిర్లంపూడి గ్రామాల్లో శనివారం ఉచితంగా అజోల్లా తయారీ యూనిట్లు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన నీటి తొట్టెల్లో అజొల్లా విత్తనాలు వేశారు. ఆయన మాట్లాడుతూ.. పాడి పరిశ్రమ ప్రగతితోనే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోగలరని చెప్పారు. అజొల్లా తయారీ యూనిట్లతో పాల దిగుబడి పెరగడంతో పాటు దాణా ఖర్చు తగ్గించుకోవచ్చని వివరించారు. సిబ్బంది అనుకుల నరేష్, పాడి రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దాలి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ప్రత్తిపాడు జేఎఫ్‌సీఎం న్యాయస్థానం మేజిస్ట్రేట్ జె.శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని జగపతినగరంలో ఎస్వీఎస్ విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయవ్యవస్థపై అవగాహన కల్పించారు. మెరుగైన సమాజ స్థాపనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోని ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, వారిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరూ స్వేచ్ఛాయుత జీవనం సాగించాలని ఆకాంక్షించారు. న్యాయవ్యవస్థ గురించి విద్యార్థులకు క్షుణ్నంగా తెలుసుకోవాలన్నారు. చిన్నపాటి విషయాలకే గొడవలు పడి.. పోలీసుల కేసులు పెట్టుకొని.. న్యాయస్థానాల చుట్టూ తిరగవద్దన్నారు. ఎదుటి వ్యక్తులతో సఖ్యత మెలిగి.. ఆరోగ్యకర జీవన విధానం అలవర్చుకోవాలన్నారు. సర్పంచి పెంటకోట నాగబాబు, కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, వార్డు సభ్యుడు పాముల చంటి, నాగు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

✪ అన్నిరంగాల్లోనూ అగ్రగామిగా నిలుపుతాం
✪ జన్మభూమి సభలో మంత్రి నారా లోకేశ్



గండేపల్లి: తెదేపా సంక్షేమ పథకాలపై రూపొందించిన ప్రతులను ఆవిష్కరిస్తున్న మంత్రులు లోకేశ్, చినరాజప్ప తదితరులు

గండేపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా మారుస్తామని గ్రామీణాభివృద్ధి, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మండలంలోని కె. నాయకంపల్లిలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన శనివారం జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో అన్నిరంగాల్లోనూ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రూ.16 వేల కోట్ల రైతు రుణాలను రద్దుచేసిన ఘనత తెదేపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళా అభ్యున్నతిలో భాగంగా స్వయం సహాయకసంఘాల్లోని సభ్యుల ఖాతాలో రూ.6 వేలు జమ చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ప్రతి మహిళ ఖాతాకు రూ.4 వేలు వేస్తామన్నారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు అయిదు రెట్లు పింఛను సొమ్ము పెంచామన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 2 వేల కి.మీ., రాష్ట్రంలో 14 వేల కి.మీ. మేర సిమెంటు రోడ్లు నిర్మించామన్నారు. 2014కి ముందు రాష్ట్రంలో యాభై శాతం కూడా పంచాయతీ భవనాల్లేవని, తెదేపా అధికారంలోకి వచ్చాక ప్రతి పంచాయతీకి సొంతంగా కార్యాలయం నిర్మించినట్లు వెల్లడించారు. 4,200 అంగన్‌వాడీ భవనాలు నిర్మించి ప్రారంభించామన్నారు. రానున్న రోజుల్లో రూ.660 కోట్లు వ్యయంతో 157 గ్రామాలను నమూనాగా తీసుకొని.. 2,700 కి.మీ. మేర భూగర్భ మురుగు కాలువలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో 27 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించామని, ప్రతి గ్రామంలోనూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. పల్లెలకు తాగునీరు అందించేందుకు రూ.20 వేల కోట్ల వ్యయంతో వాటర్‌గ్రిడ్ ఏర్పాటు చేయనున్నామని, తూ.గో.జిల్లాకు రూ.800 కోట్లు కేటాయించనున్నట్లు ఉద్ఘాటించారు. జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధికి మూడున్నర ఏళ్లలో రూ.143 కోట్లు మంజురు చేశామన్నారు. తదుపరి లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, గృహనిర్మాణాల చెక్కులు పంపిణీ చేశారు. రూ.2.40 కోట్లతో నిర్మించనున్న కె.నాయకంపల్లి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. యువజన సంఘం ఏర్పాటు చేసిన ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా పాలనాధికారి కార్తికేయ మిశ్రా, ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, జడ్పీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కందు కొండయ్యదొర, జగ్గంపేట ఏఎంసీ ఛైర్మన్ అప్పలరాజు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యుడు కొత్తా కొండబాబు, తెదేపా నేతలు చందు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



జగ్గంపేట: గ్రామస్థుల సమస్యలు తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారి కుమార్



కిర్లంపూడి: తామరాడలో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేస్తున్న దృశ్యం

ప్రజల సంక్షేమానికి కృషి

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. మండలంలోని కె.నాయకంపల్లి జన్మభూమిలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గానికి అతిథి గృహం, కె.నాయకంపల్లికు విద్యుత్తు ఉపకేంద్రం, ఓహెచ్‌ఎస్‌ఆర్ నీటి ట్యాంకుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గానికి మరో 500 పింఛన్లు కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేయగా.. ఆయన సానుకూలంగా స్పందించారు.

పల్లెల చెంతకు అధికార యంత్రాంగం

కిర్లంపూడి: జన్మభూమి పుణ్యమా అంటూ అధికార యంత్రాంగం పల్లెల గడప తొక్కుతున్నాయని మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అనుకుల శ్రీకాంత్ అన్నారు. మండలంలోని రామచంద్రపురం, తామరాడ గ్రామాల్లో శనివారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారిణి రత్నప్రశాంతి, తహసీల్దారు మహబూబ్ ఆలీ, ఎంపీడీవో రామాచారి, గృహనిర్మాణశాఖ ఏఈ సత్యనారాయణ, ట్రాన్స్‌కో ఏఈఈ నాగేశ్వరరావు, వైద్యాధికారుణులు హేమ, రేణుక, పశువైద్యాధికారిణి హేమ, ఎంఈవో జోసఫ్, సర్పంచి తాతపూడి అప్పయ్యమ్మ, ఉపసర్పంచి కంచుమర్తి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

జగ్గంపేట: మండలంలోని కాండ్రేగుల, మర్రిపాక గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను మండల ప్రత్యేకాధికారి కుమార్ వివరించారు. తహసీల్దారు ఎల్.శివమ్మ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో జి.వాసుదేవరావు, ప్రజాప్రతినిధులు, తెదేపా నేతలు పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతం

గోకవరం: మండలంలోని వెదురుపాక, రంపయర్రంపాలెం గ్రామాల్లో సర్పంచులు కర్రి అరుణకుమారి, బొట్టా రామకృష్ణ అధ్యక్షతన జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఈది రత్నజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని స్థానికులు కోరారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. మండల ప్రత్యేక అధికారి చిట్టిబాబు, ఎంపీడీవో వెంకటరమణారావు, తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యలపై నిర్లక్ష్యం తగదు



వేలంకలో వృద్ధులకు కంటి అద్దాలు అందజేస్తున్న మాజీ సర్పంచి గండే చిన్నతమ్మన

కిర్లంపూడి, న్యూస్‌టుడే: అవయవాల్లోకెల్లా నేత్రం ప్రధానమని, కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని మాజీ సర్పంచి గండే చిన్నతమ్మన అన్నారు. మండలంలోని వేలంకలో శనివారం గండే కాశీవిశ్వనాథం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నేత్రాలు సున్నితమైనవని, ఏదైనా ఇబ్బంది వస్తే వెంటనే వైద్యం వేయించుకోవాలని కోరారు. తదుపరి దృష్టి లోపంతో బాధపడుతున్న 70 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గండే రాయుడు, బేతాళ నారాయణమూర్తి, ఇంటి తమ్మాజీ, రామలక్ష్మణమూర్తి, గండే గోపి, తాతీలు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు



ప్రదర్శనను తిలకిస్తున్న జీఎస్ఎల్ దంత వైద్య విద్యార్థులు

జగ్గంపేట, న్యూస్‌టుడే: ఆరోగ్య పరిరక్షణలో అశ్రద్ధ చేస్తే.. తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వాసుపత్రి వైద్యులు సత్యనారాయణ అన్నారు. స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో శనివారం ఆరోగ్యం- అవగాహన అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ.. పిల్లలు అనారోగ్యానికి గురైతే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.మంగేష్ మాట్లాడుతూ.. శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ బి.ఎస్.రావు ఆదేశానుసారం ఆరోగ్యంపై సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. పిల్లల్లో చిన్నతనం నుంచే సామాజిక స్పృహ, నైతిక విలువ పెంపొందించాలని కోరారు. తదుపరి రాజానగరం జీఎస్ఎల్ దంత కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల ఏవో సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ జోసఫ్, డీన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగ్గంపేట

మంత్రి సభకు తరలిన తెదేపా శ్రేణులు

గోకవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీశాఖ మాత్యులు నారా లోకేశ్ హాజరై గండేపల్లి మండలం కె.నాయకంపల్లి జన్మభూమి సభలో పాల్గొనేందుకు మండలంలోని తెదేపా శ్రేణులు తరలివెళ్లారు. వాహనాలకు పసుపు జెండాలు కట్టుకొని.. తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు ఆధ్వర్యంలో గండేపల్లికి బయల్దేరారు.

5కే రన్ జయప్రదానికి పిలుపు

గోకవరం, న్యూస్‌టుడే: మండల కేంద్రం గోవవరంలో ఆదివారం జరగనున్న 5కే రన్‌ను జయప్రదం చేయాలని తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. ఆయన శనివారమిక్కడ మాట్లాడుతూ.. స్థానిక రెవెన్యూ కార్యాలయం నుంచి ఉదయం 6 గంటలకు 5కే రన్ ప్రారంభమవుతుందని చెప్పారు. అక్కణ్నుంచి కొత్తపల్లి వెళ్లే దారిలో ఐదు కిలోమీటర్లు పరుగు సాగుతుందని, పెద్ద సంఖ్యలో మండల ప్రజలు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్పందించాలి.. పరిష్కరించాలి

చేతిపంపు.. నిర్లక్ష్యం ముప్పు



సమస్య: స్థానిక గోపాలనగర్‌కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులు, గ్రామస్థుల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన చేతిపంపు అధికారుల నిర్లక్ష్యం కారణంగా భూమిలో కూరుకుపోయింది. మరమ్మతుకు గురైన చేతిపంపును పట్టించుకునే నాథుడే కరవు కావడంతో.. క్రమేణా మూలకు చేరుకుంది. అధికారులు స్పందించి చేతిపంపునకు మరమ్మతులు చేయడంతో.. ఎత్తు పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

– సత్యనారాయణ, జగ్గంపేట

సమాధానం: సమస్య నా దృష్టికి రాలేదు. గోపాలనగర్‌కాలనీలో నిరుపయోగంగా మారిన చేతిపంపునకు వీలైన త్వరగా మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొస్తాం.

– సత్యరమేష్, గ్రామీణనీటి సరఫరా విభాగం అధికారి, జగ్గంపేట

పారిశుద్ధ్యం.. బహుదూరం



సమస్య: స్థానిక శివాజీ వీధిలో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. కాలువలు దెబ్బతినడంతో.. మురుగు నీరంతా ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దీనికితోడు చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో.. దుర్వాసన వస్తోంది. దోమల బెడద అధికంగా ఉంటోంది. సమస్యను పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.

– శ్రీనివాస్, జగ్గంపేట

సమాధానం: శివాజీ వీధిలోని మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం. అవసరాన్ని బట్టి కాలువలకు మరమ్మతులు చేపడతాం. కాలనీలో నిత్యం పారిశుద్ధ్య చర్యలు చేపట్టేలా సిబ్బందికి సూచనలు చేస్తాం.

– వై.గణేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, జగ్గంపేట

- న్యూస్‌టుడే, జగ్గంపేట

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:

జగ్గంపేట: 80085 74201

గోకవరం: 80086 22066

కిర్లంపూడి: 80085 74203

గండేపల్లి: 79950 67052

కొబ్బరికాయ కొట్టేదెప్పుడో!



సమస్య: మండల కేంద్రం గోకవరంలో పశువైద్యశాల పక్కనున్న ఖాళీ స్థలంలో కొత్తగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం ప్రారంభానికి ఎదురు చూస్తోంది. భవన నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా.. టెంకాయ కొట్టే నాథుడే కరవయ్యారు. ఫలితంగా అంగన్‌వాడీ ప్రాంగణంలో రాళ్లు, ఇతర వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. అధికారులు స్పందించి భవన నిర్మాణాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలి.

– సుబ్బయ్య, గోకవరం

సమాధానం: అంగన్‌వాడీ భవన నిర్మాణం పూర్తయిన మాట వాస్తవమే. త్వరలోనే భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

– వెంకటరమణారావు, ఎంపీడీవో, గోకవరం

- న్యూస్‌టుడే, గోకవరం

'శిరోముండనం కేసును నీరుగారిస్తే ఉద్యమం'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వెంకటాయపాలెం శిరోముండనం కేసును నీరుగార్చేందుకు జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నారని భారత రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్పీఐ(ఏ) రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు అయినాపురపు సూర్యనారాయణ ఆరోపించారు. కేసులో బాధితులైన కోటి చినరాజు, దడాల వెంకటరత్నంలను శనివారం కలెక్టరేట్‌లో హాజరుకావాలని జేసీ ఆదేశించటాన్ని సూర్యనారాయణ తప్పుపట్టారు. ఇలా ఆదేశించే అధికారం జేసీకి లేదన్నారు. ఈ చర్య కోర్టు ఆదేశాలను ధిక్కరించటమేనని అన్నారు. కేసును నీరుగార్చాలని చూస్తే ఆర్పీఐ తరపున ఉద్యమం చేపడతామన్నారు.

వైభవంగా త్యాగరాజ ఆరాధన

కాకినాడ: భగవంతుడిని ప్రసన్నం చేసుకునేందుకు కీర్తన ఒక విధానమని, కీర్తనలతోనే ఎందరో విద్వాంసులు భగవంతుడిని దర్శించుకున్నారని ప్రముఖ పండితుల మల్లంపల్లి అమరేశ్వర ప్రసాద్ అన్నారు. నాదసుధ, సద్గురు సంగీత విద్యాలయం, అభ్యుదయ ఫౌండేషన్, అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ ఆరాధన మహోత్సవాన్ని శనివారం భానుగుడి సెంటర్ రిజర్వు పోలీస్ లైన్ శ్రీకోదండ రామాలయం ప్రాంగణంలోని త్యాగరాజస్వామి విగ్రహం వద్ద పెద్దాడ సూర్యకుమారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 7.30 గంటలకు సద్గురు త్యాగరాజస్వామి కీర్తనల గానంతో అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణం వద్ద సంగీత కళాకారులు, విద్యార్థుల ఊరేగింపు జరిగింది. అనంతరం త్యాగరాజస్వామి విగ్రహానికి ఏకాదశ ద్రవ్యాభిషేకం, సహస్రనామార్చన, నీరాజనసేవలు జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లంపల్లి అమరేశ్వరప్రసాద్ త్యాగరాజుపై ప్రవచించారు. త్యాగరాజస్వామి తన సంకీర్తనలతో భగవంతుడిని సామాన్యుడికి సైతం దగ్గర చేశారన్నారు. విశిష్ట అతిథి అభ్యుదయ ఫౌండేషన్ ఛైర్మన్ బాదం మాధవరావు మాట్లాడుతూ సంగీత, సంకీర్తన మనిషికి భగవంతుడిచ్చిన వరమన్నారు. నగరంలోని సంగీత కళాకారులు, విద్యార్థులచే పంచరత్నసేవలో భాగంగా సంకీర్తనా గానం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగీత, కళాప్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు కామరాజుపేటలో జన్మభూమి

గోకవరం, న్యూస్‌టుడే: మండలంలోని కామరాజుపేటలో ఆదివారం జన్మభూమి- మాఊరు గ్రామసభ జరుగుతుందని సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడపా బంగారుబాబు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు భరత్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొంటారని, పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

వాకర్స్‌క్లబ్‌కు సేవా పురస్కారాలు

జగ్గంపేట, న్యూస్‌టుడే: వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ సేవలకు జగ్గంపేట మండల శాఖ క్లబ్ ఇంటర్నేషనల్ వాకర్స్‌క్లబ్ సేవా పురస్కారాలు ప్రదానం చేసినట్లు డిస్ట్రిక్ పాస్ట్ గవర్నర్ కొత్త కొండబాబు తెలిపారు. మండలంలో క్లబ్ సేవలకు సరైన గుర్తింపు లభించిందని చెప్పారు. జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కాయని వెల్లడించారు. మండలశాఖ అధ్యక్షుడు ఎస్.సాయిరామ్, చంద్రమౌళి వెంకటశాస్త్రి, వెత్సా నాగసత్య, కె.లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

నైతిక విలువలు పెంపొందించాలి



ఉపాధ్యాయిని చిరంజీవినికుమారిని సత్కరిస్తున్న సర్పంచి పెంటకోట నాగబాబు, ఉపాధ్యాయులు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సర్పంచి పెంటకోట నాగబాబు అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయినులు సృజన, ప్రతిభకు మారుపేరని కొనియాడారు. యూటీఎఫ్ మండలశాఖ మహిళా అధ్యక్షురాలు పి.భానుమతి మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. యూటీఎఫ్ మండలశాఖ గౌరవాధ్యక్షుడు మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. బాలికా విద్యాభివృద్ధి, సామాజిక రుగ్మతల నిర్మూలనకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తదుపరి చిల్లంగి ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయిని చిరంజీవినికూమారిని ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సూరిశెట్టి వీరబాబు, మండల శాఖాధ్యక్షుడు ఏ.వి.రమణ, పి.జి.గణపతి, అనంతలక్ష్మి, సావిత్రి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఇ.శ్రీమణి

పూలే ఆశయ సాధనకు కృషి

గోకవరం: సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఇ.శ్రీమణి అన్నారు. మండల కేంద్రం గోకవరంలో శనివారం పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇ.శ్రీమణి మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి అందరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. తదుపరి విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సావిత్రిబాయి పూలే వేషధారణలోని బాలికను దుశ్శాలువాతో సన్మానించారు. యూటీఎఫ్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు డి.లక్ష్మీబాయి, యూటీఎఫ్ మండలాధ్యక్షుడు ఎస్.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ.గాంధీ, కోశాధికారి కె.నాగభూషణం, జిల్లా ఆడిట్ సభ్యుడు ఆర్.హరినాథ్, పార్థ, చిమ్మరాజుదొర, ఎన్.ఉదాదేవి, పి.జగన్మోహిని, ఎం.ఎస్.సులోచన తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ గ్రామీణం

కరప ఎస్సై బదిలీ

కరప, న్యూస్‌టుడే: కరప ఎస్సై మెల్లం జానకీరామ్ శనివారం కాకినాడ పోర్టు పీఆర్వోగా బదిలీ అయ్యారు. కాకినాడ పోర్టు ఎస్సైగా చేసిన ఆయన 2016 జులైలో కరప ఎస్సైగా వచ్చారు. ఈ సందర్భంగా శనివారం కరప పోలీసుస్టేషన్‌లో రిలీవ్ అయ్యి ఏఎస్సై కేపీవీఎస్ ఆచార్యులకు బాధ్యతలు అప్పగించారు. ఆయనను స్టేషన్ రైటర్ ఎన్.వెంకటరమణ, హెచ్‌సీ భద్రరావు, జగదీష్, హరి, శ్రీనివాసరావు, సాయికృష్ణ, తదితరులు అభినందనలు తెలిపారు.

యువతను ప్రోత్సహించేందుకు పోటీలు

కరప, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల నుంచే మెరికల్లాంటి క్రీడాకారులు తయారవుతారని, వారిలోని ప్రతిభను వెలికితీసి అన్నివిధాలా ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా బాలురు, బాలికల క్రికెట్ సంఘం ఉపాధ్యక్షుడు దేవు మధువీరేష్ పేర్కొన్నారు. కరపలో ఏటా సంక్రాంతిని పురస్కరించుకుని నిర్వహించే క్రికెట్ పోటీల్లో భాగంగా స్థానిక క్రీడా మైదానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.20 లక్షలతో కరపలోని క్రీడా మైదానాన్ని జిల్లాలో అత్యుత్తమంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్ది, రాబోవు కాలంలో ఈ మైదానంలో రంజీ మ్యాచ్‌లు నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. ఈనెల 10 నుంచి 16 వరకు నిర్వహించే నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, బాలురు, బాలికల క్రికెట్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్మిరెడ్డి కామరాజు చేతులమీదుగా ప్రారంభమవుతుందన్నారు. ఆయన వెంట అడపా శ్రీనివాసు, పోలిశెట్టి వాసు, పడాల ఉన్నారు.







మహిళా శిశు సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే

కరప, న్యూస్‌టుడే: మహిళా శిశు సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారికోసం అనేక పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. కరప మండలం పాతర్లగడ్డ, కరప గ్రామాల్లో శని


రేపూరు గ్రామసభలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మండల ప్రత్యేకాధికారిణి భవానీ, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి

వారం సర్పంచులు బి.కామేశ్వరి, పోలిశెట్టి నారయ్యల అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సక్రమంగా అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పలువురికి కొత్తరేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, డ్వాక్రా మహిళల పిల్లలకు ఉపకార వేతన పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా సాంస్కృతిక విభాగం జిల్లా ప్రచార కార్యదర్శి డీహెచ్‌వీ.సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు, చిన్నారుల కూచిపూడి, జానపద తదితర నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, కోఆప్షన్ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, ఎంపీడీవో కామశాస్త్రి, ఇన్‌ఛార్జి తహసీల్దారు విజయశ్రీ, సహకార సంఘం అధ్యక్షుడు నక్కా వీరభద్రరావు, మండల తెదేపా అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, ఎం.అప్పలస్వామి, పంచాయతీ కార్యదర్శి జేవీ.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెనుమర్తి(సర్పవరంజంక్షన్): నియోజకవర్గంలోని ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను ఏర్పాటు చేసి వారి ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాధికార మిత్రలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కాకినాడ గ్రామీణం పెనుమర్తి పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జన్మభూమి- మాఊరు గ్రామసభకు సర్పంచి కాకరపల్లి కృష్ణ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సాధికార మిత్రలే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా నిలువలన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి- మాఊరు ఇన్‌ఛార్జి, ఇరిగేషన్ సీఈ జి.వి.సురేష్‌కుమార్, జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ జె.సింహాద్రి, ఏపీఎం విజయనిర్మల, పంచాయతీ


కరపలో గర్భిణులకు సామూహిక సీమంతాలు జరుపుతున్న ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

కార్యదర్శి కర్రి శ్రీనివాస్, మండల ఇంజినీర్ శ్రీనివాస్, వ్యవసాయాధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపూరులో..

ప్రజా సమస్యలను తెలుసుకుని తక్షణం పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని మండల ప్రత్యేకాధికారిణి భవానీ అన్నారు. శనివారం కాకినాడ గ్రామీణం రేపూరులో సర్పంచి తలాటం వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆమెతోపాటు ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిపత్రాన్ని కంప్యూటరీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెండెం కృష్ణ, తూరంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

'సాగునీటి సరఫరాలో ప్రభుత్వం విఫలం'

వాకాడ(కరప): జిల్లాలో సాగునీటి సరఫరా సక్రమంగా జరగక రైతులు ఇబ్బంది పడుతున్నారని, సాగునీరు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఆరోపించారు. కరప మండలం వాకాడలో శనివారం ఆయన పర్యటించి ఇటీవల మృతి చెందిన పి.సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు దూడల బాబూరావు, నున్న సత్యనారాయణ, జానకిరామయ్య తదితరులు కన్నబాబును కలిసి రబీ ప్రారంభంలోనే సాగునీటి ఎద్దడి వస్తుందని వాపోయారు. దీంతో కన్నబాబు ఏఈఈ రవికుమార్‌తో మాట్లాడారు. కూరాడ డ్యాం వద్ద కట్టు వేశారని ఆదివారం వాకాడ రైతులకు నీరందిస్తామని ఏఈఈ వివరించామన్నారు. ప్రస్తుతం వంతుల వారీగా రైతులకు నీరు ఇస్తుంటే సాగుకాలమంతా ఇబ్బందులు లేకుండా ఏవిధంగా నీరందిస్తారన్నారు. డెల్టా ప్రాంతం రైతుల అవసరాలు తీర్చకుండా పట్టిసీమ ద్వారా సాగునీటిని తరలించుకుపోవడం దారుణమన్నారు.

అనధికార ఆక్వా చెరువుల తవ్వకాలు నిలిపివేత

పెద్దాపురప్పాడు(కరప): పెద్దాపురప్పాడు-యండమూరు సమీపంలో అనధికారికంగా తవ్వుతున్న ఆక్వా చెరువు పనులను ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు నిలుపుదల చేశారు. పెద్దాపురప్పాడు, యండమూరు, విజయరాయుడుపాలెం గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్వా చెరువులు తవ్వుతుండడంపై శనివారం 'ఈనాడు'లో 'జోరుగా అనధికార ఆక్వా తవ్వకాలు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి తవ్వకాలను అడ్డుకున్నారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు సీహెచ్ విజయశ్రీ ఆర్ఐ అనిల్‌కుమార్, వీఆర్వో పి.సత్యనారాయణలను అక్కడికి పంపించడంతో అప్పటికే సమాచారం అందుకున్న సంబంధిత వ్యక్తులు పనులు ఆపేసి వెళ్లిపోయారు. అక్కడ ఉన్న అయిదు పొక్లెయిన్లను సీజ్ చేశామన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యం

రమణయ్యపేట (సర్పవరంజంక్షన్): ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు కాకినాడ దంత వైద్యుల సంఘంతో అక్షయపాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఐడీఏ కాకినాడ అధ్యక్షుడు డాక్టర్ రఘురాం అన్నారు. శనివారం రమణయ్యపేటలో కాకినాడ దంత వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శనివారం అక్షయపాత్ర కార్యక్రమాన్ని రఘురాం అధ్యక్షతన ప్రారంభించి ప్రాణాంతక వ్యాధిగ్రస్థులకు సుమారు రూ.12 వేల విలువైన వస్త్రాలు, పౌష్టికాహారాన్ని అందజేశారు. ఉపాధ్యక్షుడు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, కార్యదర్శి రవిచంద్, కృష్ణమోహన్, సువర్ణరాజు, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.







కొత్తపేట

చలనచిత్రాలు

కొత్తపేట: శ్రీలక్ష్మీనారాయణ: ఎంసీఏ, సత్యచంద్ర: మళ్లీ రావా.. **రావులపాలెం:** పద్మశ్రీ: ఎంసీఏ, అక్షర స్ర్కీన్1: 2 కంట్రీస్, అక్షర స్ర్కీన్2: ఒక్క క్షణం, **వెంకటేశ్వర:** ఇన్సిడియస్

కోళ్లకు కత్తులు కట్టే ఇద్దరి అరెస్టు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోడి పందేలను నివారించడంలో భాగంగా కోడి కత్తులు కలిగి ఉన్నారన్న కారణంగా శనివారం ర్యాలి గ్రామానికి చెందిన అయ్యల శ్రీను, మద్దూరి సుందర రావును ఆత్రేయపురం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్దనున్న 14 కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జేమ్స్‌రత్నప్రసాద్ తెలిపారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని ఊబలంక రోడ్డులో అర్ధరాత్రి సమయంలో పేకాటాడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు రావులపాలెం పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద వంతెన సమీపంలోని ఓ ఖాళీ స్థలంలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు పేకాటాడుతుండగా పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ విద్యాసాగర్ తెలిపారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న బాలికలు

బాలికలకు ముగ్గుల పోటీలు

ఆలమూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు జి.ఆర్.లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. 300 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలను ఎంపిక చేసి బహుమతులు పంపిణీ చేశారు.

10 నుంచి చదరంగం, షటిల్ పోటీలు

సంక్రాంతి సందర్భంగా ఈ నెల 10, 11వ తేదీల్లో ఆలమూరులో చదరంగం, షటిల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఫ్రెండ్స్ టోర్నమెంట్ కన్వీనర్ వి.వెంకటేశ్వరరావు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలతోపాటు కపిలేశ్వరపురం మండలానికి చెందినవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. విజేతలకు నగదు బహుమతులతోపాటు జ్ఞాపికలు అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనేవారు ఈ నెల 9వ తేదీ లోపు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ఇతర వివరాలకు 90141 61424, 80081 71996 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రైతుబజార్లలో ధరలు (ఒక కిలో రూ.లలో)



కొత్తపేట: టమోటాలు 33, వంకాయలు 14, పచ్చిమిర్చి 22, కాకరకాయలు 20, బీరకాయలు 20, దొండకాయలు 16, బెండకాయలు 20, చిక్కుళ్లు 27, గోరు చిక్కుళ్లు 26, క్యాబేజీ 37, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, చామదుంపలు 29, కంద 22, బంగాళా దుంపలు 12, ఉల్లిపాయలు 30, అల్లం 40, బొబ్బర్లు 22, పొట్లకాయ 10, ఆనపకాయ 7, అరటికాయ 3, ఆకాకర 60, దోసకాయ 12, కీరదోసకాయలు 24, క్యాప్సికం 64, చిలకడదుంప 20, బీన్స్ 46, బఠాణీగింజలు 50, మునక్కాయ 3 నుంచి 7, మామిడికాయలు 70, చింతకాయలు 18, కొత్తిమీర 50, ఆకుకూర 5.
రావులపాలెం గ్రామీణం: ఉల్లిపాయలు 30 నుంచి 42, బంగాళాదుంపలు 9, వంకాయలు 10, టమోటాలు 10, బెండకాయలు 26, కాకరకాయలు 22, మిర్చి 20, బీరకాయలు 26, క్యాలీఫ్లవర్ 6 నుంచి 10, క్యారెట్ 36, క్యాబేజీ, 18, దొండకాయలు 15 నుంచి 24, గోరుచిక్కుడు 25, దోసకాయలు 14, పొట్లకాయ 10, అరటికాయ 5, ఆనపకాయ 13, మునక్కాయ 4 నుంచి 8, బీట్‌రూట్ 28, కీర 24, క్యాప్సికం 38, చేమ 29, బీన్స్ కాయలు 45, గింజలు 55, మామిడికాయలు 70, చిలకడ దుంపలు 20 నుంచి 35, బఠాణీలు 50, ఆకుకూర కట్ట 5, ముల్లంగి 24, అల్లం 30, ఆకాకర 60, చిక్కుడుకాయలు 20, కొత్తిమీర 12. బొబ్బర్లు 22, చింతకాయలు 20.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మూలస్థానం, జొన్నాడ(ఆలమూరు): అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆలమూరు మండలం మూలస్థానంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో వారు పాల్గొన్నారు. దశలవారీగా సంక్షేమ పథకాలు కేటాయిస్తుండడంతో చాలా మంది లబ్ధిపొందారని మిగిలిన వారికి కచ్చితంగా పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ఇదే సభలో శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ వృద్ధుల వయసును, పేదరికాన్ని చూసి పింఛన్లు మంజూరు చేయాలని పార్టీలను చూసి కాదని అధికారులకు సూచించారు. కొంతమంది తాము ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా పింఛను మంజూరవడం లేదని చెప్పటంతో ఎమ్మెల్యే ఈ విధంగా స్పందించారు. మధ్యాహ్నం జొన్నాడలో గ్రామసభ ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎ.ఎం.సి. ఛైర్మన్ ఈదల నల్లబాబు, ఎంపీపీ ధనలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మమత, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బిళ్లకుర్రు(కొత్తపేట), న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని మండల పరిషత్తు అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు ధరణాల రామకృష్ణ అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం బిళ్లకుర్రు శివారు సత్తెమ్మకాలనీ మండల పరిషత్తు పాఠశాల ఆవరణలో సర్పంచి కందికట్ల సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అర్హులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి శీలం సామ్యూల్, మండల ప్రత్యేకాధికారి జె.సత్యనారాయణ, మండల అభివృద్ధి అధికారిణి పి.వీణాదేవి, తహసీల్దారు ఎన్.శ్రీధర్, మండల విద్యాశాఖాధికారి ఎం.హరిప్రసాద్, జన్మభూమి కమిటీ సభ్యులు యెలిశెట్టి రామకృష్ణ, కముజు గోపి, మోరంపూడి గంగాభవాని, గ్రామ పెద్దలు మోరంపూడి రాంబాబు, ఇళ్ల ఏడుకొండలు, దూనబోయిన సత్యనారాయణ, కార్యదర్శి పి.సత్తిబాబు, వీఆర్వో వాసంశెట్టి సూర్యనారాయణ, నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



వద్దిపర్రులో జనం మధ్య కూర్చున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

ఆత్రేయపురం: రాష్ట్రాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, కొత్తపేట నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బండారు సత్యానందరావు అన్నారు. పులిదిండిలో సర్పంచి కనుమూరి సీతారామచంద్రవరప్రసాదవర్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో బండారు పాల్గొని మాట్లాడారు. జన్మభూమి ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలిచినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి రెండో పింఛను ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు, సహకార సంఘ అధ్యక్షుడు కనుమూరి ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

వద్దిపర్రులో రసాభాస

జన్మభూమి కమిటీల పేరిట సంక్షేమ పథకాల అమలులో వివక్ష చూపుతున్నారంటూ కొత్తపేట శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి నిరసన వ్యక్తం చేశారు. శనివారం వద్దిపర్రు



రావులపాడులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గ్రామంలో సర్పంచి ఉప్పే కొండయ్య అధ్యక్షతన జరిగిన జన్మభూమి సభలో ఆయన పాల్గొని ఆందోళనకు దిగారు. వేదిక దిగిపోయి జనం మధ్యలో కూర్చుని పింఛన్లు ఎవరెవరికి మంజూరు చేశారో సభ ముందు వెల్లడించాలంటూ డిమాండ్ చేశారు. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. పోలీసులు వచ్చి వైకాపా కార్యకర్తలకు నచ్చజెప్పారు. ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ, ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్ ఎమ్మెల్యేకు నచ్చజెప్పారు. వివరాలు వెల్లడిస్తామని చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎంపీటీసీ సభ్యురాలు గన్నమని మాధవి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వేదికలా మార్చడం తగదు

జన్మభూమి సభలను రాజకీయ విమర్శలకు వేదికలుగా చేయడాన్ని ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, మండల తెదేపా అధ్యక్షుడు ముళ్లపూడి భాస్కరరావు, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు మద్దూరి సుబ్బారావు ఖండించారు. వారు శనివారం ఆత్రేయపురంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతి సభలో ఓటమి చెందిన వారికి రూ.3 కోట్ల



బిళ్లకుర్రులో కొత్త రేషన్‌కార్డుతో పాటు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న నాయకులు

నిధులు ఇస్తున్నారని, ఓటమి చెందిన వారు సభలో కూర్చుంటున్నారంటూ ఓర్వలేకపోతున్న వైకాపా నాయకుడికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అసత్యప్రచారాలతో ప్రజలను మోసగించడం ఆయనకే చెల్లిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఆయనకు చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలందాలి

రావులపాలెం గ్రామీణం: అర్హులైన పేదలకు పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ పథకాలను అందించాలని కొత్తపేట శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి కోరారు. రావులపాలెం మండలం రావులపాడు, లక్ష్మీపోలవరంలో శనివారం జన్మభూమి, మాఊరు గ్రామసభలను నిర్వహించారు. ముందుగా రావులపాడు పంచాయతీ వద్ద సర్పంచి నెక్కంటి వెంకన్న అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, అధికారులతో ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీటీసీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించి ఆదుకోవాలని కోరారు. పంచాయతీ వద్ద వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటుచేసి రైతులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాలి పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి ప్రజలకు మందులను అందించారు. లక్ష్మీపోలవరంలో సర్పంచి కడలి లచ్చన్న అధ్యక్షతన జరిగిన గ్రామసభకు జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అన్ని అర్హతలు ఉన్నా కొందరు ప్రతిపక్షానికి చెందిన వారు అనే కారణంగా వారికి పింఛన్లు, రేషన్ కార్డులు అందించడంలేదని విమర్శించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎం.శేషగిరిరావు, తహసీల్దారు ఉదయ్‌భాస్కర్, మద్దుల నాగమణి, సతీష్, మట్టా సత్యాదేవి, బాబ్జి, కుడుపూడి శ్రీనివాసరావు, పెచ్చేటి చిన్నారావు, వెలిచేటి శ్రీనివాసు, సాయిరామ్, నెక్కంటి సత్యనారాయణ, కోనాల వెంకట్రావు, ఏపీవో రాజమణి, వీరమాత, దేవాబత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

సావిత్రి బాయి పూలే ఆదర్శనీయులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: విద్యారంగానికి సావిత్రి బాయి పూలే అందించిన సేవలు ఆదర్శనీయమని యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.జ్యోతిబసు అన్నారు. శనివారం మండల యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో వద్దిపర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న జి.జయలతను సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమణ, రామలక్ష్మి, కె.డి.వి.ప్రసాదరాజు, ఎస్.వి.వి.ఎన్.ఎస్‌ప్రసాదు, ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి సూర్యనారాయణ, మట్టా స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు గునపాల పంపిణీ

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం ఊబలంక పంచాయతీ వద్ద సర్పంచి దేవర వెంకాయమ్మ ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు, గునపాలను అందించారు. శ్రమశక్తి సంఘాల్లో పనులకు హాజరవుతున్న కూలీలకు ప్రభుత్వం ఫొటోలతో ముద్రించిన జాబ్‌కార్డులను పంపిణీ చేసింది. అలాగే 50 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలకు అందించేందుకు గునపాలు సరఫరా చేసింది. వీటిని కూలీలకు అందించారు. కార్యక్రమంలో చిటికెన సత్యనారాయణ, గుత్తుల కృష్ణమూర్తి, క్షేత్రసహాయకుడు ఖండవిల్లి గోపాలకృష్ణ అందించారు.

గ్రామాల అభివృద్ధికి అందరూ పాటుపడాలి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు అందరూ ముందుకు రావాలని డీసీఎమ్మెస్ ఛైర్మన్ కె.వి.సత్యనారాయణరెడ్డి కోరారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని రావులపాలెం పంచాయతీ వద్ద టి.వి. ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కె.వి. తదితరులు కార్యక్రమాన్ని వీక్షించి అనంతరం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిపై చర్చించారు. గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి అభివృద్ధి ప్రణాళికను రూపొందించారు. కార్యక్రమంలో సర్పంచి పోతుమూడి విజయలక్ష్మి, ఉపసర్పంచి కొవ్వూరి జగన్నాథరెడ్డి, ఈవోపీఆర్డీ దుర్గాప్రసాదు, సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట

మందేశ్వరాలయానికి రూ.91,250 ఆదాయం

మందపల్లి(కొత్తపేట), న్యూస్‌టుడే: మందపల్లిలోని మందేశ్వరాలయంలో శనివారం ప్రాతఃకాల అర్చన అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట వరకు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకునేందుకు బారులు తీరారు. టిక్కెట్లు, ఇతరముల ద్వారా రూ. 91,250 ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వాహణాధికారి వి.వి.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు.

నేడు రావులపాలెంలో 5కే రన్

రావులపాలెం పట్టణం: జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో భాగంగా రావులపాలెంలో ఆదివారం ఉదయం 6 గంటలకు 5కే పరుగును నిర్వహిస్తున్నట్లు సర్పంచి పోతుమూడి విజయలక్ష్మి, కార్యదర్శి దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ఆనందం కార్యక్రమంలో భాగంగా ఈ పరుగును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరుగు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జరుగుతుందన్నారు. ఈ రెండు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నట్లు వారు తెలిపారు.



విజేతకు బహుమతి అందిస్తున్న ఆలయ ప్రతినిధులు

లక్కీడ్రా విజేతలకు బహుమతుల పంపిణీ

చింతలూరు(ఆలమూరు): మండలంలోని చింతలూరు వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు నిర్వహించిన లక్కీడ్రాలో విజేతలకు శనివారం బహుమతులు పంపిణీ చేశారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో లక్షతులసి పూజ, శాంతికల్యాణోత్సవాలు నిర్వహించుకున్న వారికి లక్కీడ్రా నిర్వహించారు. దీనిలో మొదటి బహుమతి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ద్వితీయ బహుమతి బళ్లెం పుల్లయ్య, తృతీయ బహుమతికి మోహనరావు ఎంపికయ్యారు. విజేతలకు వేంకటేశ్వరస్వామి చిత్రపటాలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డి నాగేశ్వరరావు, అల్లంరాజు రామకృష్ణ, ద్విభాష్యం కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

బస్సుల రాకపోకల సమయాలు



✦ **రాజమహేంద్రవరం బస్సుస్టాండు నుంచి ఆత్రేయపురం మీదుగా రావులపాలెం వైపు బయలుదేరు సమయం** ఉదయం 5.30, 6.05 (వద్దిపర్రు), 6.45, 7.25, 8.05, 8.45, 9.20 (వద్దిపర్రు), 9.55, 10.35, 11.15, 12.00, 12.40 (వద్దిపర్రు), మధ్యాహ్నం 1.20, 2.00, 2.40, 3.20, 4.00 (వద్దిపర్రు), 4.40, 5.20, సాయంత్రం 6.00, 6.40, రాత్రి 7.20 (వద్దిపర్రు), 8.00, 9.20

✦ **రావులపాలెం బస్సుస్టాండు నుంచి ఆత్రేయపురం మీదుగా రాజమహేంద్రవరం వైపు ఉదయం** 5.10, 5.50, 6.30, 7.10, 7.45(వద్దిపర్రు), 8.20, 9.00, 9.40, 10.20, 11.00(వద్దిపర్రు), 11.45, 12.25, మధ్యాహ్నం 1.05, 1.40, 2.20(వద్దిపర్రు), 3.00, 3.40, 4.20, 5.00, 5.40(వద్దిపర్రు), సాయంత్రం 6.20, రాత్రి 7.00, 7.40, 8.30, 10.00(వద్దిపర్రు).

✦ **ఆత్రేయపురం బస్సుస్టాండు నుంచి రాజమహేంద్రవరం వైపు ఉదయం** 5.30, 6.10, 6.50, 7.30, 8.05(వద్దిపర్రు), 8.40, 9.20, 10.00, 10.40, 11.20(వద్దిపర్రు), 12.05, మధ్యాహ్నం 12.45, 1.25, 2.00, 2.40(వద్దిపర్రు), 3.20, 4.00, 4.40, 5.20, సాయంత్రం 6.00(వద్దిపర్రు),. 6.40, రాత్రి 7.20, 8.00, 8.50, 10.20(రేవు మీదుగా వద్దిపర్రులో నైట్‌హాల్ట్)

✦ **ఆత్రేయపురం బస్సుస్టాండు నుంచి రావులపాలెం వైపు ఉదయం** 6.30, 7.05(వద్దిపర్రు), 7.45, 8.25, 9.05, 9.45, 10.20(వద్దిపర్రు), 10.55, 11.35, 12.15, మధ్యాహ్నం 1.00, 1.40(వద్దిపర్రు), 2.20, 3.00, 3.40, 4.20, సాయంత్రం 5.00, 5.40, 6.20, రాత్రి 7.40, 8.20(వద్దిపర్రు), 8.40, 9.00, 9.40, 10.20.

–న్యూస్‌టుడే, ఆత్రేయపురం



స్పందించండి... పరిష్కరించండి



మురుగుకాలువ దుస్థితి

సమస్య: కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం పాఠశాలకు వెళ్లే రహదారి వద్ద డ్రైనేజీలో మురుగుపారక ఎక్కడికక్కడే నిల్వ ఉంటోంది. దీంతో ఆ ప్రాంత ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దోమల ఉద్ధృతి పెరిగి నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

–వెంకటేశ్వరరావు, కొత్తపేట

సమాధానం: డ్రైనేజీ పరిస్థితిని పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి తక్షణమే శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. –వి.వెంకటరామన్న, కార్యదర్శి, కొత్తపేట

రక్షణ చర్యలు తీసుకోవాలి

సమస్య: వాడపల్లి వెళ్లే రహదారిలో బ్యాంక్ కెనాల్‌పై ఉన్న పురాతన వంతెన పూర్తిగా శిథిలస్థితికి చేరుకొంది. వంతెన మొగదలలో రక్షణ గోడలు విరిగిపోవడంతో ప్రమాదకరంగా తయారైంది. చెంతనే పాఠశాల కూడా ఉంది. నిత్యం విద్యార్థులు అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు. ముందు జాగ్రత్త చర్యగా రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

–ఎన్.సురేష్, లొల్ల

సమాధానం: వంతెన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తాం. నిధులు మంజూరు కాగానే రక్షణ చర్యలు తీసుకుంటాం.

–మణికుమార్, ర.భ, ఏఈ, ఆత్రేయపురం





కూడలి వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయాలి

సమస్య: రావులపాలెం మండలం రావులపాడుకు వెళ్లే ప్రధాన రహదారి వద్ద జాతీయ రహదారి వద్దకు వచ్చే సరికి నాలుగు వైపుల నుంచి వస్తున్న వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణిస్తుండడంతో రోడ్డు దాటడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాం. తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్రమ పార్కింగ్ సమస్య కూడా విపరీతంగా పెరిగిపోయింది. పోలీసులు స్పందించి ఇక్కడ సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనాలను క్రమబద్ధీకరించారలి.

–సుబ్రహ్మణ్యం, రావులపాడు

సమాధానం: ఎవరూ అక్రమ పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో సిబ్బందిని నియమించి వాహనాలను క్రమబద్ధీకరించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

–విద్యాసాగర్, ఎస్.ఐ రావులపాలెం

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు. –ఆత్రేయపురం, రావులపాలెం గ్రామీణం, కొత్తపేట

వాట్సాప్ నంబర్లు
80086 22300
80085 74181
80085 52698

వెంకన్నకు శ్రీపుష్పయాగం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని చెరువుపార్కు వద్ద ఉన్న శ్రీఅలమేలుమంగా పద్మావతి ఆండాళ్ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామికి పుష్పయాగం నిర్వహించారు. ధనుర్మాసం, గోదాదేవి జన్మ నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 16 రకాలకు చెందిన 500 కిలోల పుష్పాలతో స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఛైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి, అర్చకుడు వాడపల్లి కమలనాథ్, మేడపాటి సూర్యనారాయణరెడ్డి, పడాల బాపిరెడ్డి, అప్పన గంగాధర్, పడాల తాతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆండాళ్ సంకీర్తన

రావులపాలెం పట్టణం: రావులపాలెంలోని ముసలిరామాలయం ప్రాంగణంలో శనివారం సాయంత్రం నిర్వహించిన ఆండాళ్ సంకీర్తనా వైభవం సంగీత విభావరి ఎంతో ఆకట్టుకుంది. తి.తి.దే ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గోదాదేవి సంకీర్తనా వైభవానికి సంబంధించిన భక్తి గేయాలను ఆలపించారు. తిరుపతికి చెందిన శ్రీదేవి, హైదరాబాదుకు చెందిన శశికళాస్వామి ఆలపించిన భక్తి గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తిలకించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి తదితరులను బాలకృష్ణప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చిన్న, కేవీ, మల్లిడి కోటేశ్వరరెడ్డి, మణికంఠ, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవజనార్దనాలయాలకు భక్తుల తాకిడి

ఆలమూరు: ధనుర్మాసం, శనివారం కావటంతో జిల్లాలోని నవజనార్దనాలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాలలో వచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నుంచి రెండు బస్సులలో భక్తులు వచ్చారు. ఆలమూరు మండలం మడికి, జొన్నాడ, ఆలమూరు ఆలయాలను దర్శించుకున్న అనంతరం కపిలేశ్వరపురం వెళ్లారు. నవజనార్దనాలయాలతోపాటు ఆలమూరులో విక్రమభట్టీశ్వరస్వామి, సంతోషీమాత, అయ్యప్పస్వామి ఆలయాలను దర్శించుకున్నారు.



వెంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగం



ప్రభుత్వ విద్యాపథకాలపై వేసిన చిత్రలేఖనం (అంతరచిత్రంలో) ఇందు

ఆకట్టుకున్న చిత్రలేఖనం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: లొల్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని ఇందు ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న పథకాల గురించి వేసిన చిత్రలేఖనం పలువురిని ఆకట్టుకుంది. జన్మభూమి సందర్భంగా శనివారం నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ఈ చిత్రం ప్రథమ బహుమతి పొందింది. పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పి.సత్యనారాయణ తదితరులు అభినందించి బహుమతులు అందజేశారు.

ప్రశాంతంగా దళిత ఐక్యవేదిక బంద్

అమలాపురం: భీమా కొరేగావ్ సౌర్యదివస్ ర్యాలీపై ఆర్ఎస్ఎస్, శివసేన కార్యకర్తలు జరిపిన దాడిని నిరసిస్తూ కోనసీమ దళిత ఐక్యవేదిక పిలుపు మేరకు శనివారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఐకాస అధ్యక్షుడు బొంతు రమణ ఆధ్వర్యంలో అమలాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈదరపల్లి సర్పంచి నక్కా సంపత్‌కుమార్, సాధనాల శ్రీను, పెయ్యల పావనప్రసాద్, మాకె భవానీప్రసాద్, మెండు డేవిడ్‌రాజు, బొంతు శ్రీను, రొక్కాల నాగేశ్వరరావు, కొంబత్తుల నాని, గెల్లా విజయ్, బడుగు అర్జున్, గిడ్ల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులపై అసహనం తగదు

అమలాపురం, న్యూస్‌టుడే: మత్స్యకారుల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, మత్స్యకార నాయకులపై సీఎం అసహనం వ్యక్తం చేయడం తగదని మత్స్యకార సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు అన్నారు. మత్స్యకారుల్లో 90 శాతం తెదేపాకే మద్దతు తెలుపుతారని, గతం మరిచిపోయి మత్స్యకారులను అవమానిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చుతామని, యాభై ఏళ్లకే పింఛను ఇస్తామని, కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పారని, ఓ అగ్రకులం వారికి భయపడి రిజర్వేషన్లు కల్పించారని విమర్శించారు. మల్లాడి హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేకాడి సత్యనారాయణవర్మ, చిప్పల సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొల్లు ధర్మరాజు, పెమ్మాడి స్వామి, చింతా హరికిరణ్‌వర్మ, ఓలేటి పరమేశ్వరరావు, కొపనాతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మండపేట

మండపేట రైతుబజారులో నిన్నటి ధరలు

టమాటా రూ. 11, వంకాయ తెలుపు రూ. 14, నలుపు రూ. 14, దొమ్మేరు రూ. 16, బెండకాయ రూ. 34,పచ్చిమిర్చి రూ. 28 కాకరకాయ రూ. 28, బీరకాయ రూ. 38, కాలీఫ్లవర్ రూ. 15, క్యాబేజి రూ. 18, కేరెట్ 38,దొండకాయ రూ. 28, బంగాళదుంప రూ12, ఉల్లిపాయ రూ. 38, గోరుచిక్కుడు రూ. 22, దోసకాయ రూ. 18, ఆనపకాయ రూ. 15, పొట్లకాయ రూ. 13, అరటికాయ రూ.6, చిక్కుడు రూ. 24, చేమదుంప రూ. 34, ములక్కాడ రూ. 8, ఆకుకూర కట్ట రూ. 5, కంద రూ. 28, బీట్‌రూట్ రూ. 28, కీరదోసకాయ రూ. 20, బీన్స్ రూ. 30,అల్లం రూ. 36, కేప్సికం రూ. 42, బొబ్బర్లు రూ. 24, పెండలం రూ. 30, చిలకడ దుంప రూ. 22, చింతకాయలు రూ. 24, నిమ్మకాయ డజను రూ. 16, బీన్స్ గింజలు రూ. 64, బఠాణి రూ. 54. – న్యూస్‌టుడే, మండపేట



కల్వర్టు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ తదితరులు

కల్వర్టు నిర్మాణ పనుల పరిశీలన

మండపేట: స్థానిక గొల్లపుంత కాలనీలో నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ శనివారం పరిశీలించారు. కాలనీలో 33 కల్వర్టులు నిర్మాణం చేయవలసి ఉండగా.. వాటిని నిర్మించకుండా రహదారి నిర్మించడంతో 10 చోట్ల రోడ్డు వాలు తేడా వచ్చింది. దీంతో పరిశీలన చేసి తగిన విధంగా సరిచేసేందుకు ఇంజినీరింగ్ అధికారులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస ప్రసాద్, ఏఈ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తు ంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబర్లు
80085 74183
80085 74185
80085 65533

డ్రైయిన్లు బాగు చేయాలి



సమస్య: అంగరలోని 4, 5 వార్డుల్లో డ్రెయిన్‌ల్లో వ్యర్థాలు తొలగించి బాగు చేయాలి. నెల రోజుల నుంచి డ్రైయిన్‌లో పూడిక తీయడం లేదు. దీంతో దుర్వాసనతో పాటు దోమల తీవ్రత ఎక్కువగా ఉంది. పంచాయతీ అధికారులు స్పందించి డ్రెయిన్‌లు శుభ్రం చేయించాలి.

– డి.శరత్, అంగర

వివరణ: సమస్యను గుర్తించి, డ్రెయిన్లలో పూడిక తీయించి, శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం.

– నాగార్జున, ఇన్‌ఛార్జి కార్యదర్శి

– న్యూస్‌టుడే, అంగర

చలనచిత్రాలు

మండపేట: **సప్తగిరి:** ఒక్క క్షణం, **సప్తగిరి మినీ:** ఇదీ మీ ప్రేమకథ, **అంబిక:** ఎంసీఏ, **సత్యశ్రీ:** మరణశాసనం, **విజయ:** అమేజింగ్ అడ్వంచర్, **రాజరత్న:** హలో, **రాజరత్న మినీ:** ఇన్‌సీడియస్, అంగర: **శ్రీ భీమేశ్వర థియేటర్:** ఎంసీఏ, **వెంకట మాణిక్యాంబ:** ఒక్క క్షణం.

సంక్షేమ పథకాలు పేదలకు అందాలి

ఎమ్మెల్యే వేగుళ్ల

పడమరఖండ్రిక(అంగర), న్యూస్‌టుడే: ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం అంగర, పడమరఖండ్రిక గ్రామాల్లో సర్పంచులు బట్టా షణ్ముఖ శ్రీనివాసు, వంగా శ్రీనివాసు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగర, పడమరఖండ్రిక గ్రామాలాభివృద్ధికి కృషి చేశామన్నారు. అంగరలో అర్హులందరికీ జీప్లస్‌టు గృహాల నిర్మాణం త్వరలో చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం చంద్రన్న సంక్రాతి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, పంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన వంట పాత్రలను తొమ్మిది అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేశారు. ఎంపీపీ కాద వెంకట రాంబాబు, జడ్పీటీసీ సభ్యురాలు జుత్తుగ సూర్యావతి, ఎంపీటీసీ సభ్యులు కొండేటి నాగేశ్వరరావు, సూరంపూడి సత్యనారాయణ, తెదేపా అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాసు, గ్రామ తెదేపా అధ్యక్షుడు వంగా ఎర్ర శ్రీను, జన్మభూమి ప్రత్యేకాధికారి సునీత, మండల ప్రత్యేకాధికారి ఎన్. వి. బి. రెడ్డి, ఎంపీడీవో అబ్రహం లింకన్, తహసీల్దారు సాయి సత్యనారాయణ, వివిధశాఖల అధికారులు, జన్మభూమికమిటీ నేతలు, కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



అంగర జన్మభూమిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు వంటపాత్రలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

ప్రత్యేక ప్రణాళికతో గ్రామాల అభివృద్ధి

వాకతిప్ప, నాగులచెరువు(కపిలేశ్వరపురం): నియోజకవర్గంలోని గ్రామాలను ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. వాకతిప్ప, నాగులచెరువు పంచాయతీల వద్ద సర్పంచులు గుత్తుల ఆదిలక్ష్మి, మేడిశెట్టి నాగమణి అధ్యక్షతన శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులకు మైనర్ పంచాయతీ నాగులచెరువులో రూ. 3 కోట్లు వెచ్చిస్తే, వాకతిప్పలో రూ. 9 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేశామన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలను తిలకించిన ఎమ్మెల్యే వేగుళ్ల, ఇతర నేతలు వారిని అభినందించారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమం గురించి, జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు చెబుతున్న గురువులు గురించి మాట్లాడిన చిన్నారిని ఎమ్మెల్యే వేగుళ్ల ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమాలలో జడ్పీటీసీ సభ్యురాలు జుత్తుగ సూర్యావతి, ఎంపీటీసీ సభ్యులు కడలి గోవిందరాజులు, కోరుమిల్లి సర్పంచి సలాది వీరబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి డి. ఎస్ సునీత, మండల ప్రత్యేకాధికారి ఎన్. బి. వి రెడ్డి, ఎంపీడీవో వి. అబ్రహంలింకన్, తహసీల్దారు బి. సాయిసత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రాధాన్యక్రమంలో అభివృద్ధి పనులు

పసలపూడి, మాచవరం(రాయవరం): అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపాలన్నదే తన ధ్యేయమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శనివారం పసలపూడి, మాచవరం గ్రామాల్లో సర్పంచులు బంగారు రాజేశ్వరి, సబ్బెళ్ల సూర్యకుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు.

పాఠశాలకు విరాళం ఇచ్చేందుకు సుముఖత

ప్రధాన ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాలకు రూ. 15 లక్షలు, ఆరోగ్య ఉప కేంద్రం మరమ్మతులకు రూ. 5 లక్షలు ఇచ్చేందుకు మండపేటకు చెందిన పారిశ్రామికవేత్త చింతా రామకృష్ణారెడ్డి సముఖత వ్యక్తం చేశారు. దాతను ఎమ్మెల్యే వేగుళ్లతో పాటు తెదేపా మండల శాఖ అధ్యక్షులు కొవ్వూరి రాజగోపాలరెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ కర్రి రామారెడ్డి(ప్రగతి రామారెడ్డి) అభినందించారు. సహకార సంఘానికి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసేందుకు సహకరించాలని అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. సమావేశాల్లో ఎంపీపీ మాకన మీనాక్షి, జడ్పీటీసీ సభ్యురాలు చిన్నం అపర్ణాదేవి, తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లిడి సూర్రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు కర్రి రామకృష్ణారెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి, లోకేష్ యువసేన జిల్లా ఉపాధ్యక్షుడు కొవ్వూరి ఆదిరెడ్డి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సునీత, మండల ప్రత్యేకాధికారి డా. రామకోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, తెదేపా నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

నాగులచెరువు(కపిలేశ్వరపురం): నాగులచెరువు పంచాయతీ వద్ద నిర్వహించిన జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, సర్పంచి మేడిశెట్టి నాగమణితో కలిసి లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. వాకతిప్పలో ప్రధానకూడలిలోని వెంకటేశ్వరస్వామి ఆలయం అవరణలో నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీతోపాటు వెలుగు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల ఉపకారవేతనాలను మహిళా సమాఖ్య సభ్యులకు అందజేశారు. మహిళలు, యువతులు తీర్చిదిద్దిన రంగవల్లులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు జుత్తుగ సూర్యావతి, ఎంపీటీసీ సభ్యుడు కడలి గోవిందరాజులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి. ఎస్ సునీత, మండల ప్రత్యేకాధికారి ఎన్. బి. వి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

మండపేట, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా స్థానిక కలువపువ్వు సెంటరులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు.

రాయవరం: రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దశావతార ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అంగర రామకృష్ణ శోభన్‌బాబు, అంగర లక్ష్మీనారాయణాచార్యులు పర్యవేక్షణలో వేంకటేశ్వరస్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఉదయం పరశురామావతారం, సాయంత్రం రామావతారంలోనూ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు.

అంగర: అంగరలోని శ్రీఅలివేలు మంగ, గోదాదేవి సమేత వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన్మురాసంను పురస్కరించుకుని ఆలయ అర్చకులు కె. బాలబాలాజీ ఆచార్యులు స్వామికి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు జరిపారు.



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి



పరుశురామావతారంలో దర్శన మిస్తున్న వేంకటేశ్వరస్వామి



అంగరలో పుష్పాలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి

19న పీఠాధిపతి జన్మదిన వేడుకలు

వెదురుపాక(రాయవరం): వెదురుపాక విజయదుర్గాపీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం(గాడ్) జన్మదినోత్సవాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నట్లు పీఠం పర్యవేక్షకుడు వి. వి. బాపిరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ ఉదయం 11. 05 గంటలకు లక్ష్మీగణపతి హోమంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతామన్నారు. సాయంత్రం 6 గంటలకు సింహాచల దేవస్థాన పండితులతో శ్రీవరహ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం, 18న ఉదయం 9 గంటలకు తితిదే పర్యవేక్షణలో గోవిందుని దివ్యకల్యాణం, 19న ఉదయం పీఠాధిపతుల జన్మదిన వేడుకలను నిర్వహించనున్నామన్నారు. పీఠాధిపతి గాడ్ సమక్షంలో నిర్వహించిన పత్రికావిష్కరణ సమావేశంలో పీఆర్వో బాబీ, గాదె భాస్కరనారాయణ, వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

పడమరఖండ్రిక(అంగర), న్యూస్‌టుడే: అంగర, పడమరఖండ్రిక గ్రామాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో సీమంతాలు జరిపారు. ఈ సందర్భంగా సర్పంచులు బట్టా షణ్ముఖ శ్రీనివాసు, వంగా శ్రీనివాసు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు సద్వినియోగించుకోవాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు దుర్గామణి, నందీశ్వరి గర్భిణులకు ఆరోగ్య సూత్రాలు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు జుత్తుగ సూర్యావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండపేట

పేదలకు చీరలు పంపిణీ

మండపేట, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ పూర్వగవర్నర్ దాసరి తిరుమలరావు ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాసరి సుధారాణి, అనసూయ, రిమ్మలపూడి సీతారత్నం తదితరులు పాల్గొన్నారు. ఆదివారం తమ నివాసం వద్ద వానప్రస్థ వైభవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు దాసరి తిరుమలరావు తెలిపారు.

రుణ పరిష్కార పథకాన్ని వినియోగించుకోవాలి

అంగర: భారతీయ స్టేట్‌బ్యాంకుశాఖ అంగరలోని ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు బ్యాంకు అదాలత్ నిర్వహించనున్నట్లు శాఖ మేనేజర్ పి. రాజేష్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌బీఐలో ఉన్న మొండి బకాయిలను(ఎన్‌పీఏ) చెల్లించేందుకు ఈ పథకం ఏర్పాటు చేశారన్నారు. పూర్తి వివరాలకు బ్యాంకులో సంప్రదించాలని ఆయన కోరారు.

అవివాహితులకు సువర్ణావకాశం

ఆదివారం కమ్మ వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం



దానవాయిపేట: ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో కమ్మ కులంలో అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవటం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ/యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం 07వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

మండపేట: కమ్మ మహాజన సంఘం, కలువపువ్వు సెంటర్. ఫోన్: 8008551135. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చేప్పుడు వధువు/వరుడుల Biodata, ID Proof (Aadhar/Voter ID/Driving Licence/Passport) & Photo తప్పక వెంట తీసుకురాగలరు. లేదా మా WhatApp Number: 9100058122 కు పంపగలరు. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

చంద్ర కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నేతలు

వడ్లమూరు(అంగర), న్యూస్‌టుడే: వడ్లమూరులోని ఆలమూరు తాలూకా రైసుమిల్లర్స్ సంఘం అధ్యక్షుడు చంద్రసూర్య వెంకట సత్యనారాయణ మూర్తి, ఆయన సోదరుల కుటుంబ సభ్యులను శనివారం వైకాపా ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌తో పరామర్శించారు. మాతృ వియోగంతో బాధపడుతున్న సత్యనారాయణ మూర్తిని ఆయనతో పాటు కె.గంగవరం ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో జన్మభూమి- మాఊరు

నేడు

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం, తాతపూడి గ్రామాల్లో ఆదివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.అబ్రహాంలింకన్ తెలిపారు. రెండు గ్రామాల పంచాయతీల్లోనూ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.

ద్వారపూడి(మండపేట రూరల్): ద్వారపూడి, జడ్.మేడపాడు గ్రామాల్లో ఆదివారం జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మి తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగే గ్రామ సభలకు ఉదయం పాల్గొనాలని ఆమె కోరారు.

కపిలేశ్వరపురంలో 5కె రన్

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురంలో 5కె రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.అబ్రహాంలింకన్ తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటలకు నిర్వహించే కార్యక్రమంలో నేతలు, అధికారులతో గ్రామప్రజలు, యువతీ యువకులు, పాఠశాల విద్యార్థులు, అధికారులు పాల్గొంటారన్నారు. కపిలేశ్వరపురంలో ప్రారంభమయ్యే కార్యక్రమం అంగర గ్రామంలోని నిర్దేశిత లక్ష్యం వరకు సాగుతుందని తెలిపారు.



పట్టేశా... బాలికల కబడ్డీ పోటీ



ఇక చెటే..! బాలుర పోటీ

ఉత్కంఠగా క్రీడా పోటీలు

మండపేట, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా మండపేట మండల స్థాయి క్రీడల పోటీలు శనివారం మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వి.సాయికుమార్ ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించగా.. కబడ్డీ పోటీల్లో బాలికల విభాగంలో ఏడిద జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విజేతగా.. గౌతమి మున్సిపల్ పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. బాలుర విభాగంలో కేశవరం విజేతగా, ద్వారపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, వాలీబాల్ విభాగంలో బాలుర విభాగంలో తాపేశ్వరం విజేతగా, మండపేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. బాలికల విభాగంలో మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజేతగా, ఏడిద ద్వితీయ స్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో ఎంఈవో నాయుడు రామచంద్రరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధరం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుమాక పాలెంరాజు, పీడీ ఎం వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



అంగరలో జాతీయ నేతల వేషధారణతో చిన్నారులు

ఆకట్టుకున్న వేషధారణలు

అంగర: అంగరలోని జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు జాతీయ నేతల వేషధారణలు ధరించారు. భరతమాత, మహాత్మ గాంధీ, భగత్‌సింగ్, నెహ్రూ మొదలగు వేషధారణలు ధరించి వారు ప్రదర్శించిన హావభావాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తిలకించారు.



5 కె రన్ ప్రారంభిస్తున్న తహసీల్దారు సీత

ఉత్సాహంగా 5 కె రన్

రాయవరం: జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా రాయవరంలో శనివారం 5కే రన్ పోటీలు నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద పోటీలను తహసీల్దారు వడ్లమాని సీత ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల ఉద్యోగులు, విద్యార్థులు పరుగు పందెంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి గంగాధరరెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తును పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న రంగవల్లులు



రంగవల్లుల పోటీల్లో రాయవరం జడ్పీ పాఠశాల విద్యార్థులు

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం రాయవరం, వెదురుపాక, సోమేశ్వరం, మాచవరం, వెంటూరు, చెల్లూరు, పసలపూడి, కూర్మాపురం జడ్పీ పాఠశాలలతో పాటు ప్రాథమిక, యూపీ పాఠశాలల విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. పోటీల అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో భాగంగా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎంపీడీవో ఎ.వెంకటలక్ష్మి తెలిపారు. కార్యక్రమాల్లో ఎంఈవో పి.ముక్తేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

15న కాలేరులో కబడ్డీ పోటీలు

కాలేరు(అంగర), న్యూస్‌టుడే: కాలేరులోని ఎస్సీపేటలో ఈనెల 15న కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని స్థానిక అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నామని, కొత్తపేట, మండపేట, అనపర్తి నియోజకవర్గాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని, గెలుపొందిన వారికి నగదు బహుమతిగా ఇవ్వనున్నట్లు, 16న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు అంబేడ్కర్ యూత్ సంఘం సభ్యులను సంప్రదించాలని వారు కోరారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

అంగర, న్యూస్‌టుడే: రానున్న సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామాల్లో కోడి పందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అంగర ఎస్సై బి.రాజేష్ కుమార్ హెచ్చరించారు. శనివారం నిషేధిత కార్యక్రమాలు నిర్వహిస్తే తీసుకునే చర్యలను వివరిస్తూ ఆటోలో ప్రచారం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో కోడి పందేలపై సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.

సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి

తాపేశ్వరం(మండపేట రూరల్), న్యూస్‌టుడే: విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్‌జె శ్రీనివాస్ అన్నారు. తాపేశ్వరం పోలిశెట్టి సత్తిరాజు, భూషణం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్‌శాస్త్రంలో ఎన్నో కొత్త విషయాలు తెలుసుకొనే వీలుందన్నారు. నేర్చుకున్న కొద్దీ ఇంకా తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటుందన్నారు. పలు ప్రయోగాల గురించి వివరించారు. కార్యక్రమంలో సురుచిఫుడ్స్ సంస్థ అధినేత పోలిశెట్టి మల్లిబాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ కోరా శివశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినవిల్లి రామకృష్ణ, పీఈటీవో వర్మ, తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్



పాల్గొన్న విద్యార్థులు

బాలికలు ఉన్నత చదువులు చదవాలి

మండపేట: బాలికలు ఉన్నత చదువులు చదివి మరింత అభివృద్ధి సాధించాలని డాక్టర్ పాలడుగు శారద తెలిపారు. శనివారం స్థానిక పాలడుగు చంద్రమౌళి, సత్యవతి జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలికావిద్య ప్రోత్సాహం, సామర్థ్య వృద్ధి తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా బాలికలు తయారు చేసిన గణిత బోధనా ఉపకరణాలను పరిశీలించారు. డాక్టర్ పాలడుగు చంద్రమౌళి, డాక్టర్ సత్యవతి ప్రధానోపాధ్యాయురాలు సరోజిని పాల్గొన్నారు.

చలనచిత్రాలు ముమ్మిడివరం: **శ్రీ కృష్ణా:** అఖిజన్, **శ్రీ వెంకటేశ్వరా:** ఒక్క క్షణం, కా ప్రేనికోన: **పరమేశ్వర:** ఒక్క క్షణం, తాళ్లరేవు: **దేవిమహల్:** అఖిజన్, యానాం: **శ్రీ పద్మ పిక్చర్ ప్యాలస్** ఎంసీఏ, **వీరేశ్వరా:** ఒక్క క్షణం, అమలాపురం: **శ్రీ వెంకటరమణ(ఏసీ):** 2 కంట్రీస్, **వెంకటరామా(ఏసీ):** జవాంజి, **వెంకట పద్మావతి సినీ ప్లెక్స్ (ఐ.పి.సి): స్క్రీన్-1 :** ఎంసీఏ, **స్క్రీన్-2:** ఇన్విడియస్, **శేఖర్ (ఏసీ)స్క్రీన్-1 :** హలో, **స్క్రీన్-2:** అడ్వెంచర్, **రమా(ఏసీ):** ఒక్క క్షణం, **శ్రీ గణపతి:** మరణ శాసనం.

ముమ్మిడివరం

ఆలయ దర్శిని

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిత్యాభిషేకాలుంటాయి. ఆలయంలో వసతిగదులు అందుబాటులో లేవు. స్వామివారి నిత్యకల్యాణాలు 12 ఖాళీగా ఉన్నాయి. 70 మంది భక్తులు నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. ఆలయానికి రూ. 26,770 ఆదాయం సమకూరింది. నిత్యాన్నదాన పథకానికి రూ. 1,880 ఆదాయం లభించింది.



విశ్వాస్ ఒకేషనల్ కళాశాలలో ముగ్గుల పోటీలు

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని విశ్వాస్ ఒకేషనల్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు రంగవల్లులు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. భోగిమంటలు, గొబ్బెమ్మలు పెట్టి సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. తరువాత ఆటల పోటీలు జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నక్కా సత్యనారాయణ, డైరెక్టర్ ఎ.బుజ్జిదొర, మోర్త రాజీవ్, జె.హేమంత్, యు.ప్రశాంతి, మత్స సాయినాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు క్షమాపణ చెప్పాలి

కందికుప్ప(కాట్రేనికోన): విశాఖ జిల్లాలో శుక్రవారం సమస్యలను పరిష్కరించాలని తనను కలిసేందుకు వెళ్లిన మత్స్యకారులతో సీఎం దురుసుగా మాట్లాడటం దారుణమని వెంటనే సీఎం క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ అన్నారు. ఈ మేరకు శనివారం కందికుప్పలో సీఎం వ్యాఖ్యలు నిరసనగా పాలెపు ధర్మారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశి హనుమంతరావు, పేడిద సుబ్బు, మల్లాడి బాబ్జీ, శంకర్, బి.బుజ్జి, రాములు, కాటం శ్రీను, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: మత్స్యకారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని మండల మత్స్యకార నాయకులు, వైకాపా నేతలు డిమాండ్ చేశారు. మండల మత్స్యకార నాయకులు మాజీ సర్పంచి బర్రె లక్ష్మీ నరసింహరాజు, మల్లాడి భైరవమూర్తి, సంగాని దాసులు ఈ మేరకు మాట్లాడారు. వైకాపా మండల కార్యదర్శి రాయుడు గంగాధర్ మత్స్యకారులపై వ్యాఖ్యలను ఖండించారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఐ.పోలవరం: తెదేపా సీనియర్ నాయకుడు దాట్ల గోపిరాజు మృతికి ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సంతాపం తెలిపారు. గోపిరాజు కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించి సంతాపం తెలిపారు. గోపిరాజు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ముమ్మిడివరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, డీసీ సాగిరాజు సూరిబాబు తదితరులున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని దొమ్మేటివారిపాలెంలో శ్రీరామగణపతి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను దొమ్మేటి అప్పారావు, బొంతు సత్య శ్రీనివాస్, కౌన్సిలర్ కడలి వెంకటేశ్వరరావు, నాట్ల వీర్రాజు, జనిపల్లి బాలశ్రీనివాస్‌లు ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 16 జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్‌లో విజేతకు రూ.10 వేల విలువ చేసే ట్రోఫీని బహూకరిస్తామని నిర్వాహకులు తెలిపారు.

'జిప్‌మెర్' నిర్మాణానికి శంకుస్థాపన

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రభుత్వ ఆరోగ్యశాఖతో కలిసి యానాంతో పాటు జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందించడానికి యానాంలో జిప్‌మెర్ కన్సల్టింగ్ యూనిట్ నిర్మాణానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణ సామి శనివారం రాత్రి శంకుస్థాపన చేశారు. బాలయోగి స్టేడియంలో వేదిక వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యానాంలో దశల వారీగా రూ.300 కోట్ల విలువైన అధునాతన ఆసుపత్రిని జిప్‌మెర్ నిర్మిస్తుందన్నారు. అనంతరం రూ. రెండు కోట్లతో భీంనగర్, ఉదయకృష్ణవంశీనగర్ ప్రజల కోసం నిర్మించిన కల్యాణ మండపానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. జీఎన్ఎం నర్సింగ్ స్కూల్‌ను ప్రారంభించారు. రూ. 4.50 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు ప్రజాఉత్సవాల వేదిక వద్ద ఆహుతులు, ప్రజల సమక్షంలో శంకుస్థాపన చేశారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

పి.మల్లవరం(తాళ్లరేవు): గ్రామస్థాయిలో ఉన్న మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ముమ్మిడివరం నియోజకవర్గ జన్మభూమి పరిశీలకుడు తోట ప్రభాకర్ అన్నారు. సర్పంచులు కుడుపూడి శివన్నారాయణ, మొండి హరిచిన్నారావుల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. పోలేకుర్రులో ప్రభాకర్ మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. దరఖాస్తును అధికారులు ఆన్‌లైన్ చేసి పరిష్కరిస్తారని వివరించారు. సభలో మండల పరిషత్తు అధ్యక్షురాలు టేకుమూడి అనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు పొన్నమండ రామలక్ష్మిలు మాట్లాడారు. తెదేపా ప్రభుత్వమే మహిళలకు గుర్తింపునిచ్చిందన్నారు. తరువాత చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ధూళిపూడి నాగేంద్రరావు, పితాని సత్యవతి, ఏరికే దుర్గ, మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ వుంగరాల వెంకటేశ్వరరావు, ఉపసర్పంచి పలివెల సింహాచలం, ఏఎంసీ డైరెక్టర్ ప్రసాదబాబు, పోలేకుర్రు, నీలపల్లి, మల్లవరం నీటి సంఘాల అధ్యక్షులు వుంగరాల కృష్ణ, పి.రామకృష్ణంరాజు, కాలాడి జయన్నారాయణ పాల్గొన్నారు.

నడవపల్లి(కాట్రేనికోన): జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.కోటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం నడవపల్లి పంచాయతీ పరిధిలో సర్పంచి కర్రిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి ప్రసూన, ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు నాగిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. జడ్పీటీసీ సభ్యుడు నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. అనంతరం రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.రమేష్, బి.కల్యాణి, కె.వెంకటేశ్వరరావు, పాకలపాటి రవీన్, బీర అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు పేరాబత్తుల రాజశేఖర్ అన్నారు. జి.వేమవరంలో సర్పంచి చోడిశెట్టి నాగదేవి అధ్యక్షతన శనివారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన వివరిస్తూ అర్హులైన



పోలేకుర్రు జన్మభూమి సభలో మాట్లాడుతున్న ముమ్మిడివరం నియోజకవర్గ జన్మభూమి పరిశీలకుడు తోట ప్రభాకర్



జి.వేమవరంలో గర్భిణులకు పండ్లు, చీరలు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ తదితరులు

ప్రతి ఒక్కరికి పథకాలు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. జి.వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ముంగి కృష్ణ ఆధ్వర్యంలో గర్భిణులకు చీరలు, పండ్లు అందజేశారు. నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.

✦ జి.మూలపొలంలోని సర్పంచి పెమ్మాడి తులసీమహేశ్వరి అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామసభ జరిపారు. ఎంపీపీ ఇందుకూరి పద్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామంలో సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీ సాగిరాజు సూరిబాబు, ప్రత్యేకాధికారి షంషీ, ఎంపీడీవో కేసీహెచ్.అప్పారావు, తహసీల్దారు చింతా శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలను అందజేస్తున్న మత్స్యశాఖ జేడీ కోటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు నాగిడి

పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

ముమ్మిడివరం: గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. చినకొత్తలంకలో గ్రామ సర్పంచి పంతగడ సత్యనారాయణ, మర్రిపాలెం గ్రామాల్లో ఆ గ్రామ ఉప సర్పంచి కుంచే సుబ్రహ్మణ్యంల అధ్యక్షతన శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో బుచ్చిబాబు పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. చంద్రన్న బీమా పథకంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా, విద్యార్థులకు ఉపకారవేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీఓ యజ్ఞ నారాయణ, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏఎంసీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, పోతురాజు విజయభాస్కరవర్మ, గుత్తుల సాయి, అర్ధాని శ్రీనివాసరావు, నడిమింటి సూర్యప్రభాకరం, నరసింహారావు పాల్గొన్నారు.

✦ ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 8, 10వ వార్డుల్లో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి అధ్యక్షతన శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లోని సమస్యలను కౌన్సిలర్లు పితాని పద్మావతి, కుడిపూడి శ్రీనివాసరావులు గ్రామ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ, దొమ్మేటి రమణకుమార్, చెల్లి అశోక్, పితాని నరసింహమూర్తి పాల్గొన్నారు.



చినకొత్తలంకలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

ముఖ్యమంత్రి కాన్వాయ్ వద్ద భాజపా నిరసన

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజలకిచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ యానాం భాజపా అధ్యక్షుడు కనకాల రామదాస్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు ముఖ్యమంత్రి కాన్వాయ్ వద్ద నిరసన ప్రకటించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. పుదుచ్చేరి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుకు ఇస్తానన్న ఉచితబియ్యం పంపిణీ నిలిపివేసి ఆరు నెలలైనా తిరిగి బియ్యం పంపిణీ చేయకపోవడం, తదితర అంశాలను ప్రస్తావిస్తూ భాజపా నాయకులు ఆందోళన చేశారు. ముఖ్యమంత్రి వి.నారాయణసామి కాన్వాయ్ ప్రభుత్వ అతిథి గృహం వద్దకు వచ్చే సమయంలో భాజపా ఆందోళన చేయడంతో ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆందోళనకారులను దూరంగా వెళ్లాలని కోరారు. ఆ తర్వాత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిడ్ల సత్యనారాయణ, ఎస్సై తదితరులు ఆందోళనకారులతో మాట్లాడినా వారు ఖాతరు చేయలేదు. శాంతియుతంగా తాము నిరసన చేస్తామని స్పష్టం చేశారు. ఈ ఆందోళనలో భాజపా కార్యదర్శి కాదా పవన్‌ప్రసాద్, పెసల వీరవెంకటేష్, గుత్తుల రామారావు, ఎం.ఆర్.ఖాన్, బులుసు సుబ్రహ్మణ్యం, దవులూరి పతి తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న భాజపా

రాజకీయ పార్టీలతో ఓటర్ల జాబితా పరిశీలకుడి సమావేశం

యానాం: యానాంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు స్వీకరించడంతోపాటు, నమోదు తీరును పరిశీలించేందుకు వచ్చిన పుదుచ్చేరి పర్యాటక శాఖ కార్యదర్శి, యానాం ఓటర్ల జాబితా పరిశీలకుడు పి.పార్తీబన్ శనివారం స్థానిక రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యానాం తో పాటు సరిహద్దు ఆంధ్రప్రదేశ్ లోను ఓట్లు కలిగినవారి శాతం స్థానికంగా ఎక్కువగా ఉందని భాజపా అధ్యక్షుడు కనకాల రామదాస్ ఆరోపించారు. దీనిపై అనేక ఫిర్యాదుల చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫిర్యాదులను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తున్నామని పార్తీబన్ అన్నారు. సమావేశంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ పైజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎ.సిరాజుద్దీన్, డీఎంకే పార్టీ కన్వీనర్ ఎస్.ఎం.తాజుద్దీన్ భాషా, ఎన్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కాపగంటి రాంబాబు బృందం పాల్గొన్నారు. ఓటర్ల జాబితా ప్రకటన జనవరి 10న జరుగుతుందని పార్తీబన్ అన్నారు.

ముమ్మిడివరం

పేదలకు దుప్పట్ల పంపిణీ

జి.వేమవరం(తాళ్లరేవు): మండలంలోని జి.వేమవరంలో గండి అప్పారావు ఆర్థిక సహకారంతో సమకూర్చిన దుప్పట్లను శనివారం పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు ధూళి పూడి వెంకటరమణ సర్పంచి కలవల శ్రీను, ఉప సర్పంచి నీలపాల శ్రీనివాస రావుల చేతుల మీదుగా 80మంది వృద్ధులకు దుప్పట్లను అందజేశారు.

ఉపాధ్యాయులంతా పాల్గొనాలి

కాట్రేనికోన: నేడు రాజానగరంలో నిర్వహించే ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఉపాధ్యాయులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు విళ్ల సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కాట్రేనికోనలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాడు తున్న ఎస్టీయూ సమావేశానికి అంతా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవీఆర్ వర్మ, పి.నాగరాజు, యు.శ్రీని వాసు, చింతారావు, వెంకటేశ్వరరావు, సహ పలువురు ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

పులకించిన యానాం...



ఆకట్టుకుంటున్న పూల అందాలు

యానాం, న్యూస్‌టుడే: అందమైన రంగురంగుల పూలు కనువిందు చేశాయి... దేశీయ, విదేశీ పుష్పాలతో తీర్చిదిద్దిన అలంకరణలు వారెవ్వా అనిపించాయి... యానాంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో 19వ ఫల, పుష్ప ప్రదర్శ నను శనివారం పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామి ప్రారంభించారు. అంతకుముందు ముఖ్యమంత్రికి పరిపాల నాధికారి కార్యాలయం వద్ద వివిధశాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు విశాఖపట్నం విమానాశ్రయానికి వెళ్లి సీఎం నారాయణసామి, సంక్షేమశాఖ మంత్రి ఎం.కంద సామి, డిల్లీలో ప్రభుత్వ విప్ ఎ.జాన్‌కుమార్, ఇతర అధికా రులను సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వ అతిథిగృహం వద్ద పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గుజ్జు గౌరీసరోజ, ఎస్పీ నితిన్‌గౌహాల్, ప్రజాపనులశాఖ ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ ఈ రామదాస్ వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ.కె.జిలానీ,

ఆకట్టుకున్న వంటల పోటీలు...

బాలయోగి స్టేడియంలోని బ్యాడ్మింటన్ కోర్టులో వంటలు పోటీలు నిర్వహించారు. దాదాపు 70 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. వివిధ రకాలు తృణధాన్యాలు, పోషక విలువలు గల ఆహారాలతో తయారు చేసిన పలు రకాలు పిండివంట లను ఈ సందర్భంగా తయారుచేసి పోటీలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ డీడీ కె.శివశంకరమురు గన్, ఏవో జోగిరాజు, నక్కల సత్యనారాయణ బృందం నిర్వ హించారు. న్యాయనిర్ణేతలు ఆయుష్ విభాగం వైద్యులు స్టాన్లీ స్టీవెన్సన్, తదితరులు పాల్గొన్నారు.

బోట్ రెస్టారెంట్ ప్రారంభం...

పుదుచ్చేరి పర్యాటకశాఖ ఆధ్వర్యంలోని స్థానిక సీగల్స్ రెస్టా రెంట్ బోట్‌హౌస్‌ను పుదుచ్చేరి సీఎం నారాయణసామి ప్రారంభించారు. 40 మంది ప్రయాణికులు పుట్టినరోజు వేడు కలను నదిలో విహరిస్తూ జరుపుకునేలా దీన్ని తీర్చిదిద్దారు. తరువాత గోదావరి నదీ ప్రయాణాన్ని చక్కగా ఆస్వాదిస్తూ దీనిలో పర్యటించే అవకాశం ఉండడంతో ముఖ్యమంత్రి నారా యణసామి, మంత్రులు మల్లాడి కృష్ణారావు, ఎం.కందసామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్వినికుమార్, డెవలప్‌మెంట్ కమిషనర్ అన్‌బరుసు, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్తీబన్, డైరెక్టర్లు మునిసామి, కెవి రామన్, జిప్‌మెడ్ డైరెక్టర్ సుభా ష్‌చంద్ర పరీజా బృందం ఎంతో ఉల్లాసంగా గడిపారు. అనం తరం అయిదవ నంబరు దీవిలోని పర్యాటక ప్రదేశాన్ని సీఎం పరిశీలించారు. దీవిలో పర్యాటక పనులు పూర్తయితే యానాం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని మల్లాడి అతిథులకు వివరించారు. కార్యక్రమంలో సీగల్స్ ఇన్ ఛార్జి మురళీధర్, జేఈ హుస్సేన్ బృందం పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సుకుమార్

యానాం ప్రజాఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రముఖ చలనచిత్ర దర్శకుడు బి.సుకుమార్ పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామిని శనివారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ప్రజాఉత్సవాలలో సన్మానగ్రహీ తలలో ఒకరైన సుకుమార్ మధ్యాహ్నామే యానాం చేరుకు న్నారు. సీఎం బృందం రాజీవ్‌బీచ్‌లో ఉన్నట్లు తెలుసుకుని కలిసేందుకు వచ్చిన సుకుమార్ నారాయణసామికి పుష్ప గుచ్ఛం ఇచ్చారు. సుకుమార్ చిత్రాల విజయాలగురించి మంత్రి మల్లాడి సీఎంకు వివరించారు.



పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామిని స్థానిక రాజీవ్ బీచ్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ దర్శకుడు సుకుమార్



తృణధాన్యాలతో తయారు చేసిన పోషక విలువల గల వంటలను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



పర్యాటక బోట్‌ను ప్రారంభిస్తున్న సీఎం

రుణమాఫీపై వాగ్వాదం

పోలేకుర్రు(తాళ్లరేవు): ప్రభుత్వం చెబుతున్న మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లు రాజుబాబు ఆరోపించారు. మండలం లోని పోలేకుర్రులో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని అధికారులను అడిగినా ఇవ్వక పోవడంతో సభను కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లు రాజుబాబు అడ్డుకున్నారు. దీనిపై తెదేపా, కౌలురైతు సంఘం నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనం తరం రాజబాబు మాట్లాడుతూ కౌలు రైతులకు జేఎల్‌జీ గ్రూపులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. రైతులకు 3వ విడత రుణ మాఫీ పత్రాలు ఇచ్చారని, సొమ్ములు ఇప్పటికి రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. ఆయనతోపాటు మండల కౌలు రైతుల సంఘం అధ్యక్షుడు పలివెల శేషారావు, పాలెపు ఈశ్వ రరావు, దడాల బుచ్చిబాబు, వెంటపల్లి నూకరాజు, కాలిపల్లి బాలసుబ్రమణ్యం తదితరులున్నారు.

బావిలో పడిన పాఠశాల విద్యార్థిని

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని బావిలో పడిన సంఘటన కాట్రేనికోన పంచాయతీ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెల్పిన వివ రాల ప్రకారం గత నాలుగురోజులుగా వెంకమ్మచెరువులో తాగునీరు రావడం లేదు. వెంకమ్మచెరువు ప్రాథమిక పాఠశా లను ఆనుకుని మంచినీటి బావి ఉంది. పాఠశాలలో చదువు కుంటున్న ఒక చిన్నారి తాగునీరు తాగేందుకు బావిదగ్గరకు రాగా కాలుజారి అందులో పడిప యింది. అదృష్టా వశాత్తు పక్కనే ఉన్న స్థానిక ప్రజలు బావిలో దిగి బాలికను రక్షించారు.

ఏలికా.. అవస్థలు చూడాలిక!

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నగర పంచా యతీ.. 25 వేలకు పైగా జనాభా 20 వార్డులు, వీటిలో సుమారు 60కు పైగా ఆవాస ప్రాంతాలున్నాయి. చాలా కాల నీలు మౌలిక వసతుల కల్పనకు నోచుకోకపోవడంతో ప్రజలు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. ఏటా రూ.10 కోట్లకు పైగా బడ్జెట్ అంచనాలు సిద్ధం చేస్తున్నా.. చాలా ప్రాంతాల్లో తాగునీటి కొరత, అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య సమ స్యలతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముమ్మిడి వరం నగర పంచాయతీ విస్తీర్ణం పరంగా 31.11 కిలోమీటర్లు ఉంది. 20 వార్డుల్లో 6,339 కుటుంబాలున్నాయి. నగర పంచా యతీ పరిధిలో తొమ్మిది మురికివాడలుండగా వాటిలో 2,935 మంది ప్రజలు నివసిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో నేటికీ మౌలిక వసతులు కల్పన చేయని పరిస్థితులు నెలకొన్నాయి. రాబోయే బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసు కోవాల్సిన ఆవశ్యకత ఉంది.



ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మట్టాడిపాలెం వెళ్లే రహదారి పరిస్థితి ఇది

తాగునీటికి తీవ్ర ఇక్కట్లు..

ముమ్మిడివరం నగర పంచాయతీలో 20 వార్డుల్లోనూ 350 పబ్లిక్ కొళాయిలున్నాయి. దీంతో పాటు ఇళ్లకు వ్యక్తిగత కొళాయిలు కనెక్షన్లు 1420 ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో కొళాయిలు లేకపో వడంతో తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. ముమ్మిడివరం పట్ట ణానికి సమీపంలో ఉన్న చింతలమెరక, పైగోడిమెరక వంటి ప్రాంతాలకు సైతం తాగునీటి సదుపాయం లేదు. శివారు వార్డు ల్లోని ప్రజల అవస్థలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి.

మురుగుకు మోక్షమెప్పుడో?

ముమ్మిడివరం నగర పంచాయతీలోని ఆవాస ప్రాంతాలు, కాలనీలు, ప్రధాన రహదారుల చెంత సుమారు 10 కిలోమీర్ల మేర డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకూ కేవలం 2.15 కిలో మీటర్ల మేర డ్రైనేజీలను నిర్మించారు. చాలా ఆవాస ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు నిర్మిస్తున్నా డ్రైనేజీల నిర్మాణం మాత్రం కానరావడం లేదు. నగర పంచా యతీ ప్రజలను పారిశుద్ధ్య సమస్య కూడా తీవ్రంగా వేధిస్తోంది. చెత్తను సేకరించేందుకు పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. నగర పంచాయతీలోని 20 వార్డులకు 60 మంది వరకూ పారిశుద్ధ్య సిబ్బంది అవసరమౌతారు.

ముమ్మిడివరం నగర పంచాయతీలో మౌలిక వసతుల కొరత

కానీ కేవలం 20 మంది మాత్రమే సిబ్బంది పారిశుద్ధ్య కార్య క్రమాలు చేపడుతున్నారు.

రహదారుల నిర్మాణంపై...

నగర పంచాయతీ పరిధిలో వర్షాకాలంలో డ్రైనేజీలు లేక నీరు కిందకు దిగని పరిస్థితి. రోడ్లపై నీరు నిలిచిపోయి మడుగుల్లోంచి వెళ్లాల్సిన పరిస్థితులున్నాయి. 20 వార్డుల్లో ఇప్పటి వరకూ 10.66 కిలో మీటర్ల మేర సిమెంటు రోడ్లు నిర్మాణం చేశారు. 9.96 కిలోమీటర్లు బీటీ రోడ్లుండగా, 24.9 కిలోమీటర్లు మేర నల్లకంకర రోడ్లున్నాయి. మరో 5.6 కిలోమీటర్లు కచ్చా రోడ్లుగా దర్శ నమిస్తున్నాయి. వీటి నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవ సరం ఉంది.



నగర పంచాయతీ పరిధిలోని పైగోడిమెరకలో నిర్మించిన కొళాయి దిమ్మె అలంకారప్రాయంగా ఉన్న దృశ్యం

పెద్దాపురం

చలన చిత్రాలు పెద్దాపురం: **లలిత:** జుమాంజి 3డి, **శ్రీలలిత:** ఎంసీఏ, **వీరభద్ర:** ఒక్కక్షణం, **అరుణశ్రీపిక్చర్స్ (శోభ):** హలో, సామర్లకోట: **జయలక్ష్మి కాంప్లెక్స్:** డీవోజీఎస్, ఒక్క క్షణం, **సత్యకృష్ణ:** మళ్లీరావా, **విఘ్నేశ్వర :** ఎంసీఏ.

అంకితభావం అవసరం

సామర్లకోట గ్రామీణ: విద్యార్థులు అంకితభావంతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి ఎన్.కృష్ణదీపక్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అచ్చంపేటలో కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయసేవా పథకం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు భాగస్వాములు కావాలని కోరారు. విపత్తుల సమయంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు అనిర్వచనీయమని సర్పంచి పోతల నాగమహేశ్వరి కొనియాడారు. ఉప సర్పంచి ఈశ్వరరావు, కళాశాల సమన్వయకర్త వి.ఇ.వి.ఎల్.నాయుడు, ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు స్వర్గధామం

● ఏడీబీ రహదారి ప్రాంతంలో స్థలాలు కేటాయిస్తాం ● రాష్ట్ర మంత్రి లోకేశ్



అపర్ణ విటెరో టైల్స్ ప్లాంట్ ఆవరణంలో మొక్క నాటి నీరుపోస్తున్న మంత్రి నారా లోకేశ్

పెద్దాపురం, న్యూస్‌టుడే: పరిశ్రమల స్థాపనకు పెద్దాపురం- సామర్లకోట ఏడీబీ రహదారి ప్రాంతం స్వర్గధామమని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పెద్దాపురం-సామర్లకోట రహదారిలో సుమారు రూ.320 కోట్ల వ్యయంతో నిర్మించిన అపర్ణ విటిరో టైల్స్ ప్లాంట్‌ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకొస్తే ఏడీబీ రహదారి ప్రాంతంలో స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ.. నియోజకవర్గంలో భారీస్థాయి బియ్యం పరిశ్రమలున్నట్లు చెప్పారు. అపర్ణ విటిరో టైల్స్ పరిశ్రమను స్థాపనతో సుమారు 700 మంది ఉపాధి పొందుతున్నట్లు పేర్కొన్నారు. కాకినాడ ఎంపీ తోట నరసింహం మాట్లాడుతూ.. పెద్ద సంఖ్యలో పరిశ్రమలు స్థాపించడం ద్వారా యువతకు స్థానికంగా మంచి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చన్నారు. శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్, జిల్లా పాలనాధికారి కార్తికేయ మిశ్రా, అపర్ణ విటిరో టైల్స్ అధ్యక్షుడు ఎస్.ఎస్.రెడ్డి, ఎండీ అశ్విన్‌రెడ్డి, అపర్ణ, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వీరెడి, పెద్దాపురం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, డీఎస్పీ చిలక రామారావు, పురపాలక సంఘాధ్యక్షుడు రాజాసూరిబాబురాజు, జడ్పీ మాజీ అధ్యక్షుడు నామన రాంబాబు, పులివర్తి నారాయణమూర్తి, బొడ్డు బంగారుబాబు, ఉపాధ్యక్షుడు కొరిపూరి రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప

గృహ సముదాయాల పరిశీలన

స్థానిక వాలుతిమ్మాపురం రహదారి పక్కన నిర్మిస్తున్న పీఎంఏవై, ఎన్టీఆర్ పథకం గృహసముదాయాలను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. ఎన్ని ఇళ్లు నిర్మిస్తున్నారంటూ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, పాలనాధికారి కార్తికేయ మిశ్రాను అడిగి తెలుసుకున్నారు. మూడు విడతల్లో సుమారు 4,900 వరకు గృహాలు పూర్తిచేయనున్నట్లు వివరించారు. శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, కాకినాడ ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, ఏపీటిక్కో ఎస్ఈ శ్రీనివాసరావు, తదితరులున్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి



గొంచాల గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజశేఖర్

సామర్లకోట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ గొడత మార్త అన్నారు. మండలంలోని గొంచాల, పనసపాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రాజశేఖర్ కోరారు. ఉప ఎంపీపీ ఆకునూరి సత్తిబాబు, తహసీల్దారు శివకుమార్, ఎంపీడీవో నాగేశ్వరరావు, సర్పంచులు అమజాల రాణి, శెట్టిబత్తుల సత్యన్నారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం పాటు పడుతోందని సామర్లకోట పురపాలక సంఘాధ్యక్షురాలు మన్యం పద్మావతి అన్నారు. పట్టణంలోని 10, 11, 16, 17, 18 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. యార్లగడ్డ అక్కిరాజు పురపాలక ఉన్నత పాఠశాలల్లో జరిగిన గ్రామసభలో ప్రతిపక్ష నాయకుడు ఆవాల లక్ష్మినారాయణ మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, తెదేపా నేత మన్యం చంద్రరావు కౌన్సిలర్లు నాగం రవి, రెడ్నం సునీతా, కాళ్ళ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీ

గోరింట(పెద్దాపురం గ్రామీణం): మండలంలోని వడ్లమూరు, గోరింట గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కె.హిమమహేశ్వరి, సర్పంచి వంగలపూడి వీరయమ్మ, ఉపసర్పంచి కలగాడ పాపారావు తదితరులు పాల్గొన్నారు.



గోరింటలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

సామూహిక సీమంతాలు

సామర్లకోట గ్రామీణం: జన్మభూమిలో భాగంగా శనివారం కుటుంబ వికాసంపై కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఇందిరా ఆరోగ్య సూత్రాల గురించి అవగాహన కల్పించారు. గర్భిణులకు పండ్లు, పౌష్టికాహారం అందజేశారు.

పెద్దాపురం: పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పురపాలక సంఘాధ్యక్షుడు రాజాసూరిబాబురాజు తెలిపారు. పట్టణంలోని 17, 18, 23, 24 వార్డుల్లో శనివారం జన్మభూమి సభలు నిర్వహించారు. 23వ వార్డులో సభకు వచ్చిన వి.వీరభద్రరావు అనే వృద్ధుడు లోబీపీతో కిందపడిపోయాడు. ఆయన్ను పురపాలక కమిషనర్ శేషాద్రి తన కారులో సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. వార్డు కౌన్సిలర్లు తాళాబత్తుల లక్ష్మీ, ఉల్లి మంగా, ఉపాధ్యక్షుడు కొరిపూరి రాజు, మేనేజర్ ప్రసాద్, టీపీవో భాస్కరరావు, టీపీఎస్ రాణి సంయుక్త, ఏపీటిక్కో రత్నం, డీఈఈ రమేష్‌బాబు, ఏఈ సుధాకర్, లోవరాజు, వేణుగోపాలరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీద్‌రాజు, రంధి సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.

పకడ్బందీగా విస్తరణ పనులు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో విస్తరణ పనులను పకడ్బందీగా చేపట్టాలని పురపాలక సంఘాధ్యక్షుడు రాజాసూరిబాబురాజు సూచించారు. రూ.35 కోట్లతో చేపడుతున్న సామర్లకోట- పెద్దాపురం రోడ్డు విస్తరణ పనులపై శనివారం సాయంత్రం స్థానిక పురపాలక కార్యాలయంలో ర.భ.శాఖ, విద్యుత్తు, రెవెన్యూ, ప్రజారోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి తర్వాత అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేయాలని కోరారు. శివారు ప్రాంతాల్లోని దారులను తారురోడ్లుగా అభివృద్ధి చేయాలన్నారు. డ్రైనేజీ కాలువలకు ఇబ్బందుల్లేకుండా విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. ర.భ.శాఖ ఎస్ఈ మూర్తి, డీఈఈ ప్రకాష్‌రావు, ప్రజారోగ్యశాఖ ఈఈ శ్యామ్‌సన్‌రాజు, పురపాలక కమిషనర్ శేషాద్రి, డీఈఈ రమేష్‌బాబు, విద్యుత్తుశాఖ ఏడీఏ రఘురాజ్, ఏఈ సుధాకర్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం

నేడు ఉప ముఖ్యమంత్రికి సత్కారం

పెద్దాపురం, న్యూస్‌టుడే: స్థానిక రోటరీ క్లబ్‌లో ఆదివారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పను సన్మానించి విశిష్ట పురస్కారం అందజేయనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.వి.వి.శేషుకుమార్, రావులపర్తి విజయ తెలిపారు. కార్యక్రమానికి రోటరీ క్లబ్ గవర్నర్ జి.విశ్వనాథ్, ఎం.వీరభద్రారెడ్డి, పురపాలక సంఘాధ్యక్షులు రాజాసూరిబాబురాజు, మన్యం పద్మావతి పాల్గొంటారని చెప్పారు. గ్రంధి శ్రీరామమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సూర్య వెంకటేశ్వరరావు బహూకరించిన కైలాస రథాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు ప్రకటించారు.

పెద్దాపురంలో 5కే రన్


పట్టణంలో ఆదివారం ఉదయం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ శేషాద్రి తెలిపారు. ఆయన శనివారమిక్కడ మాట్లాడుతూ.. స్థానిక పురపాలక సెంటర్ నుంచి ప్రారంభమై మెయిన్‌రోడ్డు, శివాలయంవీధి మీదుగా తిరిగి పురపాలక సెంటర్‌కు చేరుకుంటుందని చెప్పారు. ఛైర్మన్ రాజాసూరిబాబురాజు ప్రారంభిస్తారని.. కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో పట్టణవాసులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్వచ్ఛత సాధిద్దాం

జి.రాగంపేట(పెద్దాపురం గ్రామీణ): ప్రజలందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా మారుద్దామని మండల కో-ఆప్షన్ సభ్యుడు బొడ్డు వెంకన్న అన్నారు. మండలంలోని జి.రాగంపేట పరిధి భాస్కర్‌కాలనీలో శనివారం పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ చేపట్టారు. వీఆర్వో వీర్రాజు, పంచాయతీ కార్యదర్శి సెలెట్ రాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే లక్ష్యంగా పాలన

● రూ.40 కోట్లతో పనులు ● పురపాలక సంఘాధ్యక్షుడు రాజాసూరిబాబురాజు


రాజాసూరిబాబురాజు

పెద్దాపురం: పట్టణాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నట్లు పురపాలక సంఘాధ్యక్షుడు రాజాసూరిబాబురాజు పేర్కొన్నారు. నాలుగేళ్ల పాలనలో సుమారు రూ.40 కోట్లతో ప్రగతి పనులు చేపట్టినట్లు చెప్పారు. పురపాలక నిధులు రూ.2.50 కోట్లతో పట్టణ శివారు జగ్గంపేట పాండవుల మెట్టపై ఐదెకరాల రెవెన్యూ భూమిలో చంద్రబాబు శతాబ్ది పార్కు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రూ.1.50 కోట్లతో అత్యాధునిక హంగులతో పురపాలక భవనం, కౌన్సిల్ హాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పురపాలక కార్యాలయం పక్కన రూ.30 లక్షలతో మహాత్మాగాంధీ ఉద్యాన వనాన్ని అభివృద్ధి చేశామన్నారు. 28 వార్డుల్లో 13, 14 ఆర్థిక సంఘం, పురపాలక సాధారణ నిధులు రూ.20 కోట్లతో మురుగు కాలువలు, రహదారులు నిర్మించినట్లు వివరించారు. మరిడమ్మగుడి వద్ద రూ.30 లక్షలతో పురపాలక అతిథి గృహసముదాయాన్ని నిర్మించామన్నారు. ఎంపీ నిధులు రూ.60 లక్షలు, ఉప ముఖ్యమంత్రి నిధులు రూ.కోటితో రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేశామన్నారు. వార్డుల్లో సామాజిక భవనాలు నిర్మించామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు రూ.3 కోట్లతో ఆయా వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామన్నారు. రామారావుపేటకు వెళ్లే రహదారి నిర్మించి 15 ఏళ్లయిందని, ఆ దారంతా దెబ్బతినడంతో.. రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. వారి విజ్ఞప్తి మేరకు రూ.కోటితో రహదారి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణవాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్థానిక చెరువులపై నడకదారులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా ఎక్కడైనా వార్డుల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్లు అవసరమో గుర్తిస్తామని, అభివృద్ధి పనులకు ఇంజినీరింగ్ శాఖాధికారులతో అంచనాలు రూపొందించి నిధులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీ తోట నరసింహం సహకారంతోనే పట్టణంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు.

మంత్రి వస్తారని.. అధికారుల హడావుడి

సామర్లకోట గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గ పర్యటన సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లతో జిల్లా అధికారులు హడావుడి చేశారు. కాకినాడ గ్రామీణ మండలం పండూరు నుంచి ఏడీబీ రోడ్డు మీదుగా మంత్రి పెద్దాపురం వెళ్తారన్న సమాచారంతో.. అచ్చంపేట ఏడీబీ రోడ్డు పక్కనున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా పాలనాధికారి కార్తికేయ మిశ్రా పరిశీలించారు. శనివారం ఉదయం డ్వామా పీడీ రాజకుమారి, పశుసంవర్ధక శాఖ జేడీ శివాజీ, ఇతర శాఖల అధికారులు అచ్చంపేట చేరుకుని హడావుడి చేశారు.

ఉపాధి కూలీ మృతి

ఉలిమేశ్వరం(పెద్దాపురం గ్రామీణ): ఉపాధి పనులు చేస్తూ కూలీ మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఉపాధిహామీ పథకం ఏపీవో రాయి ప్రభాకర్రావు కథనం మేరకు.. ఉలిమేశ్వరానికి చెందిన కంచుమర్తి వీర్రాజు(60) శనివారం ఉపాధి పనులకు హాజరయ్యారు. పని చేస్తూ హఠాత్తుగా కిందపడిపోయారు. ఆసుపత్రికి తరలించేలోపే ఘటనా స్థలిలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించామని పేర్కొన్నారు.

'ఎస్టీయూ పోరాట పటిమ అభినందనీయం'

కాకినాడ నగరం: ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) పోరాట పటిమతో కృషిచేస్తోందని ఎమ్మెల్సీలు కత్తి నరసింహారెడ్డి, రవికిరణ్‌వర్మలు ప్రశంసించారు. కాకినాడ రామారావుపేటలో గల ఎస్టీయూ భవన్‌లో నూతనంగా నిర్మించిన సమావేశపు హాలును శనివారం ఎమ్మెల్సీలు ప్రారంభించారు. ఎస్టీయూ చేపట్టిన ఉద్యమాల కారణంగానే పలు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఉద్యమాలతోపాటు ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు సంఘాలు నడుంకట్టాలని సూచించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుబ్బరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కేవీ శేఖర్ మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతోనే పలు పోరాటాలు చేసి విజయాలు సాధిస్తున్నామన్నారు.

పి.గన్నవరం

చలన చిత్రాలు
పి.గన్నవరం: **శ్రీబాలబాలాజి** - ఉన్నది ఒకటే జిందగీ
పుల్లేటికుర్రు: **కనకదుర్గ** - అదిరింది

అంబాజీపేట అరటి మార్కెట్

రకం	గరిష్ఠం	కనిష్ఠం
కర్పూర	190	50
చక్రకేళి	190	70
అమృతపాణి	130	40
పచ్చఅరటి	130	40
కూరఅరటి	130	50

వేడుకగా స్వామివారికి నిత్య కల్యాణోత్సవం

అప్పనపల్లి(మామిడికుదురు), న్యూస్‌టుడే: గ్రామంలోని బాలబాలాజీ స్వామి వారి ఆలయంలో శనివారం భక్తులతో సందడి నెల కొంది. వివిధ గ్రామాల నుంచి సుమారు 3 వేల మంది భక్తులు విచ్చేశారు. అనేకమంది పవిత్ర వైనతేయ నదిలో పుణ్య స్నానాలు చేసి తలనీలాలను సమర్పించుకున్నారు. స్వామి, అమ్మవార్లకు అర్చకస్వాములు వేదమంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం నవీన ఆలయ ప్రాంగణంలో స్వామివారి నిత్య కల్యాణోత్సవం వేడుకగా జరిగింది. లక్ష్మీనారాయణ హోమం, పూర్ణాహుతి కార్యక్రమాల్లో అనేకమంది భక్త దంపతులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సప్త శ్రీనివాసం పేరుతో వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా అనేకమంది భక్తులు స్వామివారి దర్శనానికి విచ్చేశారు. భక్తుల నుంచి టిక్కెట్ల రూపేణా రూ. 66 వేలు ఆదాయం వచ్చింది. 1500 మంది భక్తులకు అన్నదాన సత్రంలో భోజనాలు సమకూర్చామని ఆలయ ఈవో పొలమూరి బాబూరావు తెలిపారు.



విద్యార్థినులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ చంద్రరావు, అధ్యాపకులు

అలరించిన ముగ్గుల పోటీలు

పుల్లేటికుర్రు(అంబాజీపేట), న్యూస్‌టుడే: ఏవీఎస్ జూనియర్ కళాశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీటిని సర్పంచి కాండ్రేగుల గోపాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి.చంద్రరావు మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, వాటిపై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. విద్యార్థినులు తీర్చిదిద్దిన ముగ్గులను పరిశీలించి, బాగున్న వాటిని మూడు విభాగాలుగా విభజించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సలాది శ్రీరామచంద్రమూర్తి, కాంతరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న స్టాలిన్‌బాబు

క్రీడా దుస్తుల పంపిణీ

తొండవరం(అంబాజీపేట), న్యూస్‌టుడే: తొండవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని 48 మంది విద్యార్థులకు శనివారం క్రీడా దుస్తులు అందజేశారు. వాకలగరువుకు చెందిన పాలెపు నేతికొండ అనే పాఠశాల పూర్వవిద్యార్థి జ్ఞాపకార్థం ఆయన తండ్రి వెంకటేశ్వరరావు ఆర్థిక సాయంతో వీటిని సమకూర్చారు. ప్రధానోపాధ్యాయుడు మోకా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక పర్యవేక్షక కమిటీ సభ్యుడు నేలపూడి స్టాలిన్‌బాబు చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు అందించారు. అనంతరం స్టాలిన్‌బాబును గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మేడేపల్లి రామలక్ష్మి, గోసంగి వెంకటలక్ష్మి, ఉప సర్పంచి చింతా రత్నంరాజు, ఎస్ఎంసీ ఛైర్మన్ కేతా వెంకటకృష్ణంరాజు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రతిపాదనల్లోనే విస్తరణ

- ✪ అభివృద్ధికి దూరంగా అవుట్‌ఫాల్ స్లూయిస్
- ✪ అధిక వర్షాల సమయంలో అన్నదాతకు ముంపు బెడద

ముంపు నీరు వేగంగా దిగువకు వెళ్లిపోవాలి. అలా జరగాలంటే సంబంధిత కట్టడం నీటి ప్రవాహానికి అనువుగా ఉండాలి. అలా కాకుండా ప్రవాహ వేగం ఎక్కువగా ఉండి.. ఆ కట్టడం కానాలు తక్కువగా ఉంటే ముంపునీరు దిగువకు వెళ్లేందుకు అధిక సమయం తీసుకుంటుంది. ఇలా ముంపునీరు ఎక్కువ సమయం నిల్వ ఉంటే అన్నదాతకు అపారమైన నష్టం తప్పదు. కె.ముంజవరం వద్ద కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ఇక్కడున్న ప్రధానమైన ఒక అవుట్‌ఫాల్ స్లూయిస్ విస్తరణ విషయంలో సంవత్సరాల తరబడి చోటుచేసుకుంటున్న నిర్లక్ష్యం కారణంగా అన్నదాత నిండా మునిగిపోతున్నాడు.

న్యూస్‌టుడే, పి.గన్నవరం

పి.గన్నవరం మండలం కె.ముంజవరం వద్ద వైనతేయ ఎడమ ఏటిగట్టుకు అనుసంధానంగా అవుట్‌ఫాల్ స్లూయిస్ ఉంది. దీనిని సుమారు 70 ఏళ్ల కిందట ఆరు కానా(వెంట్ వే)లతో నిర్మించారు. కోనసీమలో నున్న ప్రధాన మురుగు కాలువల్లో అత్యంత పెద్దది గోరింకల ప్రధాన మురుగు కాలువ. ఇది ఆత్రేయపురం మండలం సమీపంలో అమలాపురం ప్రధాన పంట కాలువ కుడి గట్టుకు అనుసంధానంగా ఉన్న ర్యాలి సర్ప్లస్ వియర్ నుంచి ఏర్పడింది. ఈ మురుగు కాలువ పొడవు 23.415 కిలోమీటర్లు. ఈ మురుగు కాలువ నుంచి ముంపునీరు పి.గన్నవరం మండలం కె.ముంజవరం వద్ద గల అవుట్‌ఫాల్ స్లూయిస్ ద్వారా వైనతేయ గోదావరిలో కలుస్తుంది. సుమారు 188 చదరపు కిలోమీటర్ల పరీవాహక ప్రాంతంలో ఈ మురుగు కాలువ విస్తరించి ఉంది. ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, పి.గన్నవరం, అంబాజీపేట మండలాల పరిధిలోని 47 వేల ఎకరాల వరి ఆయకట్టులోని ముంపునీటితోపాటు పరీవాహకంలోని ముంపునీరు ఈ కాలువ ద్వారా ప్రవహించి కె.ముంజవరం వద్దగల అవుట్‌ఫాల్ స్లూయిస్ నుంచి గోదావరిలోకి చేరుతుంది. ఖరీఫ్ సమయంలో రుతు పవనాలు, తుపానుల ప్రభావంతో అధిక వర్షాలు కురిసినపుడు ముంపునీరు ఎక్కువగా వచ్చి ఈ మురుగు కాలువలోకి చేరి పోటెత్తి ప్రవహిస్తుంటుంది. అలాంటి సమయంలో మురుగు కాలువ నుంచి ముంపునీరు అవుట్‌ఫాల్ స్లూయిస్ ద్వారా గోదావరిలోకి వేగంగా చేరాలంటే కట్టడం అందుకు అనువుగా ఉండాలి.



అధిక వర్షాల సమయంలో కె.ముంజవరం అవుట్‌ఫాల్ స్లూయిస్ నుంచి గోదావరిలోకి ముంపునీరు (దాచిన చిత్రం)

ఇదీ స్లూయిస్ దుస్థితి..

కె.ముంజవరం వద్దగల అవుట్ ఫాల్ స్లూయిస్ ముంపునీరు వేగంగా దిగువ గోదావరిలోకి దిగేందుకు ఎంతమాత్రం అనువుగా లేదు. దీనికి ఆరు కానాలున్నాయి. వరి ఆయకట్టుతోపాటు పరివాహక ప్రాంతం కూడా అధికమే. 70 ఏళ్ల కిందట అప్పటి ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా దీనిని నిర్మించారు. కాల క్రమేణా నీటి వనరుల లభ్యతతోపాటు ఆయకట్టు పెరిగింది. దీంతో ముంపునీరు ఎక్కువగా గోరింకల ప్రధాన మురుగు కాలువలోకి చేరుతుంది. ఇటీవల మురుగు కాలువను అభివృద్ధి చేశారు. కాని అవుట్‌ఫాల్ స్లూయిస్ సామర్థ్యం మాత్రం చాలడం లేదు. ఈ విషయాన్ని రైతులు గతంలో అప్పటి లోక్‌సభ స్పీకర్ బాలయోగి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి కట్టడాన్ని పరిశీలించి, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. వాటికి ఇంత వరకు మోక్షం లేదు. అధిక వర్షాల సమయంలో ముంపునీరు ఈ కట్టడం నుంచి వేగంగా దిగకపోవడంతో గోరింకల ప్రధాన మురుగు కాలువతోపాటు దానికి అనుసంధానంగా ఉన్న వివిధ మురుగు కాలువల్లో ముంపు నీరు తన్నెట్టి పంట పొలాలు ముంపుబారిన పడుతున్నాయి 1996 నవంబరు 6 నాటి పెను తుపాను, నీలం, జల్, హుదుహుద్ వంటి తుపానులు, రుతు పవనాల సమయంలో కురిసిన అధిక వర్షాలకు రైతులు అపారంగా నష్టపోయిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా కె.ముంజవరం అవుట్‌ఫాల్ స్లూయిస్ విస్తరణ పనులు చేపట్టాలని రైతులు, వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



అధిక వర్షాల సమయంలో పోటెత్తిన గోరింకల ప్రధాన మురుగు కాలువ (దాచిన చిత్రం)

మళ్లీ ప్రతిపాదనలు పంపుతాం

కె.ముంజవరం వద్ద అవుట్ ఫాల్ స్లూయిస్‌ను విస్తరించాల్సిన అవసరం ఉంది. ఇందుకు మళ్లీ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపుతాం. ఇలాంటి ముఖ్యమైన పనులను ఎంపిక చేస్తున్నాం. దీనికి ప్రాధాన్యం కల్పిస్తాం.

– ఎన్.కృష్ణారావు, ఎస్ఈ, జలవనరులశాఖ, ధవళేశ్వరం



నీలం తుపాను సమయంలో ముంపునీరు వేగంగా దిగక ముంపునకు గురైన ఖరీఫ్ వరిచేలు (దాచిన చిత్రం)

'కాపులకు రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయం'

ముక్కామల(అంబాజీపేట), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోనసీమ పర్యటన నేపథ్యంలో 10న బ్లాక్ డేగా పాటించాలని బీసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ కుడిపూడి సూర్యనారాయణరావు పిలుపునిచ్చారు. కాపులను బీసీల జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీల వర్గాలను అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ముక్కామలలో బీసీ నాయకుడు ముషిణి గోవిందరాజు ఇంటి వద్ద గుబ్బల సత్యనారాయణ అధ్యక్షతన ప్రాంతీయ శెట్టిబలిజ సంక్షేమ సంఘం సమావేశం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యనారాయణరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన రోజును బీసీ విద్రోహ దినంగా పాటించి నిరసన తెలుపుతామన్నారు. తొలుత బీసీలకు బ్లాక్ డే అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాండ్రేగుల గోపాలకృష్ణ, వాసంశెట్టి తాతాజీ, యనమదల రాజబాబు, పెచ్చెట్టి శ్రీను, గుత్తుల పేరిశెట్టి, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, గుత్తుల శ్రీను, శీలం వెంకటేశ్వరరావు, కడలి శ్రీను పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం ప్రతినిధులు

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

పి.గన్నవరం: కోడి పందేలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని తహసీల్దార్ డి.సునీల్‌బాబు, ఎస్.ఐ. ఎస్.రాము హెచ్చరించారు. సంక్రాంతి పండుగను కుటుంబసభ్యుల మధ్య చక్కటి వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. జూదాలు వంటి వాటిలో పాల్గొంటే అనారోగ్యమైన వాతావరణం నెలకొంటుందన్నారు. కోడి పందేలు నిర్వహించ కూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని, వీటి విషయంలో ఎవరైనా అతిక్రమిస్తే కేసులు తప్పవన్నారు. ఈ అంశంపై వారు శనివారం రాజులపాలెం వాసులకు అవగాహన కల్పించారు.

'క్రైస్తవులకిచ్చిన హామీలు అమలు చేయాలి'

అంబాజీపేట: క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు 9న విజయవాడలోని బసవ పున్నయ్య స్టేడియంలో లక్షమందితో మహాసమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు ఆల్‌ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఏపీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిషప్ జార్జిపాపప్ చెప్పారు. స్థానిక సీపీహెచ్ ప్రార్థన మందిరం వద్ద శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో క్రైస్తవులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులకు సంక్షేమ పథకాలు నామమాత్రంగానే అందుతున్నాయని సమావేశంలో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో జరిగే మహాసమ్మేళనానికి అధికంగా క్రైస్తవులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్రైస్తవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జాన్‌మోజెస్, ఎస్.ఇమ్మానియేలు, బి.ధర్మరాజు, బిషప్ ఏసుపాదం, జెల్లి జార్జివిక్టర్‌కుమార్ పాల్గొన్నారు.

పి.గన్నవరం

ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల బీఎస్సీ రెండో సంవత్సరం విద్యార్థులు శనివారం స్థానిక ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం అధిపతి డాక్టరు జి.రామానందం కొబ్బరి సాగుకు సంబంధించిన పలు అంశాలు, పంటకు సోకే తెగుళ్లు, పురుగుల నివారణ, ఈ కేంద్రంలో జరుగుతున్న పరిశోధనలు తదితరాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ప్రొఫెసర్ డాక్టరు ఎస్.దయాకర్ పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జనపై ఫిర్యాదు

అంబాజీపేట: అంబాజీపేట శివారు కొత్తపాలెం, పరిసర ప్రాంతాలల్లో బహిరంగ మలవిసర్జన కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శనివారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వాసంశెట్టి శ్రీనివాసరావు అనే స్థానికుడు తెలిపారు. ఫిర్యాదు కాపీలను రిజిస్టరు పోస్టు ద్వారా సీఎంకు పంపించినట్లు ఆయన వెల్లడించారు.



విజయవాడకు చెందిన కళాకారుల గాత్ర సంగీత సభ

వైభవంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

ముంగండ(పి.గన్నవరం), న్యూస్‌టుడే: మండలంలోని ముంగండలో శ్రీత్యాగరాజ ఆరాధన సమితి ఆధ్వర్యంలో 42వ ఆరాధనోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం సంగీత వాయిద్యాల మధ్య గాయనీమణుల ఉత్సవ సంప్రదాయ కీర్తనల ఆలాపనతో త్యాగరాజ స్వామి, రామచంద్రమూర్తిల గ్రామోత్సవం కనులపండువగా జరిపారు. అనంతరం చింతామణి గణపతి మందిరంలో కలశ స్థాపన చేశారు. పిన్నింటి అన్నపూర్ణ శిష్యబృందం త్యాగరాజ పంచకీర్తన సేవ నిర్వహించారు. విద్యార్థులతో సంగీత నివేదన చేశారు. చింతామణి గణపతి మందిరంలో రాత్రి విజయవాడకు చెందిన శ్రీహంసిని, హెచ్.చంద్రకాంత్, కె.శ్రీనివాస్ బృందం నిర్వహించిన గాత్ర సంగీత సభ అలరించింది. ఆరాధన సమితి అధ్యక్షురాలు జి.ప్రేమలత, నడిమింటి నాగరాజారావు, డి.వి.ఆర్.సుందరరావు, జి.బి.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చెప్పిన దానికంటే రెండింతల అభివృద్ధి : పులపర్తి

రాజులపాలెం(పి.గన్నవరం), న్యూస్‌టుడే: సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రజలకు చెప్పిన దానికంటే రెండింతల అభివృద్ధి చేసి చూపించారని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. నియోజకవర్గంలోనూ అదే తరహా అభివృద్ధి జరిగిందని వివరించారు. ప్రతిపక్షనేత వై.యస్.జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాజులపాలెం, కె.ముంజవరంలలో శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలకు సర్పంచులు గుత్తుల నాగమణి, అడబాల సత్యకుమారి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే నారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురికి రేషన్ కార్డులు, సామాజిక పింఛన్ల మంజూరు పత్రాలు అందించారు. చంద్రన్న సంక్రాంతి కానుక సరకులను పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, మండల ప్రత్యేకాధికారి బి.నాగకుమార్, తహసీల్దార్ డి.సునీల్‌బాబు, ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు నక్కా వీరవెంకటసత్యనారాయణ, కుంపట్ల నాగలక్ష్మి, సాగునీటి సంఘ అధ్యక్షుడు కొల్నాడ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి(అంబాజీపేట): అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. మండలంలోని అయినవిల్లిలంకలో సర్పంచి మాణిక్యాంబ అధ్యక్షతన శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వీరవల్లిపాలెంలో సర్పంచి పచ్చిమాల బేబికుమారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి భీష్మానంద్, ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు గంగుమళ్ల కాశీఅన్నపూర్ణ, మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు చిట్టూరి శ్రీను, నేదునూరి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

మామిడికుదురు: గ్రామాల్లో ఏళ్ల కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని మొగలికుదురు, గెద్దాడలలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో స్థానికులు విన్నపాలు చేశారు. మొగలికుదురులో ప్రధాన రహదారి వెంబడి గట్టు జారిపోతున్న పంట కాలువ పక్కన పందుల గుడిసెలతో అధ్వాన పరిస్థితి నెలకొందని, వీటిని దూరంగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. దీనిపై వెంటనే చర్యలు చేపడతామని తహసీల్దారు జి.చిన్నిబాబు సూచించారు. వచ్చే వేసవిలో అక్కడ కాలువ వెంబడి రక్షణ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు జలవనరుల శాఖ ఏఈ వై.కిషోర్‌బాబు తెలిపారు. గ్రామంలో 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి ఉపాధి హామీ పథకం నుంచి కేటాయించాల్సిన నిధుల మంజూరులో తీవ్ర జాప్యంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టరు, సంబంధిత పీడీ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. మొగలికుదురు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అక్కడ వైజ్ఞానిక ప్రదర్శనతోపాటు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. గెద్దాడలో నివేశన స్థలాలకు సంబంధించి పట్టాలను పంపిణీ చేయాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు. అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వాలని విన్నపాలు చేశారు. వీటిపై పరిశీలన చేస్తామని ఎంపీడీవో జి.రామశివాజీ తెలిపారు. సర్పంచులు లక్ష్మిశెట్టి శుభలక్ష్మి, నేదూరి సీత అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో ఎంపీపీ మద్దాల సావిత్రి, జడ్పీటీసీ సభ్యుడు విత్తనాల మాణిక్యాలరావు, జన్మభూమి ప్రత్యేకాధికారి భీష్మానంద్, విజయకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గంగలకుర్రులో జన్మభూమి గ్రామసభ సందర్భంగా నిర్వహించిన వైద్యశిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు

గ్రామసభలు నిర్వహించలేదంటూ ఆగ్రహం..

గంగలకుర్రుఅగ్రహారం(అంబాజీపేట): పంచాయతీ పరిధిలోని సమస్యలపై చర్చించేందుకు వేదికైన గ్రామసభలను గంగలకుర్రు అగ్రహారంలో ఎందుకు నిర్వహించడం లేదంటూ సొసైటీ అధ్యక్షుడు సత్తిబాబు, మాజీ సర్పంచి పులిదిండి ఏడుకొండలు అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. స్థానికంగా జరిగిన జన్మభూమి గ్రామసభకు సర్పంచి మట్టపర్తి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఎంపీపీ దాసరి వీరవెంకటసత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు, సొసైటీ అధ్యక్షుడు వీరరాఘవులు, మండల తెదేపా అధ్యక్షుడు గణపతి బాబులు మాట్లాడుతూ తెదేపా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో మందులు పంపిణీ చేశారు. గంగలకుర్రులో సర్పంచి తనికెళ్ల మణిబాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మండల ప్రత్యేకాధికారి దుర్గాప్రసాద్, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాథ్, తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు మంద వెంకటలక్ష్మి, బూడిద వరలక్ష్మి పాల్గొన్నారు.

జన్మభూమి విజయవంతానికి ర్యాలీ

గోగన్నమఠం(మామిడికుదురు): జన్మభూమి కార్యక్రమాన్ని అంతా సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరుతూ గోగన్నమఠంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉంచాలని, పచ్చదనానికి మొక్కలు నాటి పెంచాలని, తాగునీటి వనరులను సంరక్షించాలని, అంతా మరుగుదొడ్లు నిర్మించుకుని ఉపయోగించుకోవాలంటూ నినాదాలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు రంగవల్లిక పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచి లంకె శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని ఆర్.ఎస్.ఆర్.చెల్లమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గోగన్నమఠంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

'అధికారమే లక్ష్యంగా శ్రేణులు శ్రమించాలి'

మాచవరం(అంబాజీపేట), న్యూస్‌టుడే: పాలక ప్రభుత్వ విధానాలతో విసిగిపోయిన ప్రజలు వైకాపాకు అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా మరింత శ్రమించాలని పార్టీ పీఏసీ సభ్యుడు కుడుపూడి చిట్టబ్బాయి, నియోజకవర్గ సమన్వయకర్త కొండేటి చిట్టిబాబు అన్నారు. పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. పార్టీ మండలశాఖ కార్యదర్శి నాగవరపు నాగరాజు అధ్యక్షతన మాచవరం మెట్లకాలనీలో శనివారం జరిగిన రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. తొలుత చిట్టబ్బాయి, చిట్టిబాబు, పి.కె.రావులను స్థానికులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎం.ఎం.శెట్టి, దొమ్మేటి సాయికృష్ణ, నీతిపూడి విలసిత మంగతాయారు, పేరి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు ఉందుర్తి ఆనందబాబు, కొమలి అనంతలక్ష్మి, పల్లి రమేష్, కుసుమ విజయ్ పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై పోరు

పి.గన్నవరం: ప్రత్యేక హోదా సాధనకు వైకాపా పోరాటం సాగిస్తోందని కొండేటి చిట్టిబాబు అన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని ఆయన విమర్శించారు. ప్రత్యేక హోదా ద్వారానే మనకు మేలు కలుగుతుందన్నారు. స్థానిక గ్రేస్ డిగ్రీ కళాశాలలో శనివారం వైకాపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక హోదాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రత్యేక హోదా, తద్వారా కలిగే ప్రయోజనాలను చిట్టిబాబు వివరించారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్.ఆర్.జె.ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ వై.వేణుగోపాలరావు, వైకాపా నాయకులు డి.వెంకటశివరామన్, డిజదుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలో పూడికతీత

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురు నుంచి బుల్లోడు వంతెన వరకు పొక్లెయిన్‌తో పంట కాలువలో పలు చోట్ల శనివారం పూడికతీత పనులు చేపట్టారు. సాగునీటి పారుదలకు ఎక్కడా అవరోధం లేకుండా చక్కదిద్దారు. ఇక్కడి కాలువలో నీటి పారుదలకు అవరోధాలు లేకుండా పూర్తి స్థాయిలో పనులు చేపట్టకపోవడంపై 'అడ్డంకులు.. తొలగితేనే మేలు' శీర్షికన 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన కథనానికి సంబంధిత జల వనరుల శాఖ ఏఈ వై.కిషోర్‌బాబు, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఆరుమిల్లి లాల్‌బాబు స్పందించారు. పొక్లెయిన్ ఏర్పాటు చేయించి మామిడికుదురు కాలువలో నీటి పారుదలకు ప్రతిబంధకాలు లేకుండా పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. కాలువ వెంబడి పలు చోట్ల జారిపోయిన గట్టును సరి చేశారు. మధ్యలో పలు చోట్ల స్తంభించిపోయిన పాలిథిన్, ఇతర వ్యర్థాలను తొలగించారు. సాగునీటి పారుదలకు ఎక్కడా అడ్డంకులు లేకుండా పూర్తిగా చక్కదిద్దడంతో రైతులకు ఉపశమనం కలిగింది.

ఈనాడు స్పందన



మామిడికుదురులో పంట కాలువలో పూడికతీత పనులు

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు కృషి

మామిడికుదురు: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు చేపట్టిన ప్రత్యేక సర్వే కార్యక్రమం పూర్తయినందున ఇక నుంచి విద్యార్థుల్లో నైపుణ్యాలు మరింత పెరిగేలా సీఆర్పీలు, తాత్కాలిక బోధకులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని ఎస్ఎస్ఏ జిల్లా ఏఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాయామ విద్య, సృజనాత్మక కృత్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు వారిని చక్కగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే దిశగా కార్యాచరణ చేయాలన్నారు. అనంతరం సీఆర్పీలు, తాత్కాలిక బోధకుల పనితీరును సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. ఇన్‌ఛార్జి డీవైఈవో ఎం.రవీంద్రనాథ్, ఎంఈవో వీవీ సత్యనారాయణ సమావేశంలో పాల్గొన్నారు.

అయినవిల్లి ఆలయ దర్శిని

అయినవిల్లి: సిద్ధివినాయకుడి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున మేలుకొలుపు, సుప్రభాత సేవలుంటాయి. ఉదయం ఆరు గంటల నుంచి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. ★ నిత్యలక్ష్మి గణపతి హోమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. దీనిలో భాగంగా ఆలయ అర్చకుడు అయినవిల్లి సురేష్ మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. ★ స్వామి వారికి శనివారం 35 ప్రత్యేకాభిషేకాలు జరిగాయి.

పిఠాపురం

విష్ణాలయంలో పంచరత్న సేవ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు పట్టణంలోని సీతారామస్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం త్యాగరాజ ఆరాధనోత్సవాల సందర్భంగా పంచరత్న సేవ జరుగుతుందని ఆలయ కమిటీ ఛైర్మన్ దంగేటి శ్రీరామకృష్ణ తెలిపారు. పిఠాపురం పట్టణానికి చెందిన పరకాయల సుబ్బరాయశర్మ, శిష్య బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. పంచరత్న సేవలో భక్తులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

చలనచిత్రాలు **పిఠాపురం: శ్రీసత్య (ఎ.సి.):** హలో, **శివదుర్గ:** 2కంట్రీస్, **వెంకటేశ్వర:** ఒక్క క్షణం, **అన్నపూర్ణ:** ఎంసీఏ. **కాకినాడ: తిరుమల** - జుమాంజీ, **వీర్‌కమల్-** జవాన్, **ఆనంద్-** 2 కంట్రీస్, **అంజని -** చిలుకూరి బాలాజీ, **సంగీత్-** ఒక్కక్షణం, **గీత్-** అమెజాన్ అడ్వెంచర్, **దేవీస్క్రీన్ 1-** ఒక్కక్షణం, **దేవీస్క్రీన్ 2-** ఇన్సిడియస్, **దేవీస్క్రీన్ 3-** 2 కంట్రీస్, **శ్రీప్రియ-** ఎంసీఏ, **పద్మప్రియ -** హలో, **సిఅండ్‌సి 1-** మరణశాసనం, **సిఅండ్‌సి 2-** ఖాకీ, **లక్ష్మి -** ఇన్సిడియస్, **సత్యగౌరి -** ఇంద్రసేన.

సాధికార మిత్రలు.. సమన్వయకర్తలు

✦ నియోజకవర్గంలో 2,912 మంది ఎంపిక ✦ 35 కుటుంబాలకు ఒకరికి చొప్పున బాధ్యతలు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ఏటా కోట్లాది రూపాయాలు వెచ్చిస్తున్నాయి. ఇదంతా బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో పథకాల ఫలాలు అర్హులకు అందడంలేదు. పథకం అమలులో నాయకుల ప్రమేయం, అధికారుల అలసత్వం వెరసి అనర్హులు లబ్ధి పొందుతున్నారు. ఫలితంగా ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పరిశీలన, కార్యాచరణ కోసం గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల నుంచి సాధికార మిత్రలను ఎంపిక చేసి శిక్షణ ఇస్తోంది. శిక్షణ పొందిన సాధికార మిత్రలను ప్రస్తుతం జరిగే జన్మభూమి కార్యక్రమంలో పరిచయం చేస్తున్నారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య సాధికార మిత్రలు వారధిగా నిలిచి పనితీరు చూపాల్సి ఉంది. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో కొత్తపల్లి, పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో కలిపి 2,912 మందిని సాధికార మిత్రలుగా ఎంపిక చేసి నిర్వహించే విధులపై మండల కేంద్రాల్లోని స్త్రీశక్తి కార్యాలయాల్లో శిక్షణ ఇస్తున్నారు. సాధికార మిత్రలు ఏ విధంగా పనిచేయాలి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలని తదితర అంశాలపై శిక్షణ ఇచ్చిన అనంతరం ఒక్కొక్క సాధికార మిత్రకు గ్రామాల్లో 35 కుటుంబాలను విభజించి బాధ్యతలను అప్పజెప్పుతున్నారు వారేం చేస్తారంటే...

గతంలో నిర్వహించిన ప్రజాసాధికార సర్వే ద్వారా ఎంపిక చేసిన ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రలను నియమించారు. వీరు తమకు అప్పగించిన కుటుంబాలకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరిస్తారు. అర్హులకు పక్కాగృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, రాయితీ రుణాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్నబీమా తదితరాలు అందేలా చూస్తారు. పథకాలు ఇప్పటివరకు ఎన్ని కుటుంబాలకు అందాయి, అర్హత కలిగి ఉన్నా లబ్ధి పొందని వారి వివరాలు నమోదు చేస్తారు. స్వయం ఉపాధిపై శిక్షణ పొందిన విద్యావంతులు ఉంటే వారి గురించి ఆరా తీస్తారు. క్షేత్రస్థాయిలో సేకరించిన అన్ని వివరాలను ప్రభుత్వం ప్రత్యక్షంగా రూపొందించిన అంతర్జాలంలో నమోదు చేస్తారు. గ్రామాల్లో కొత్త ఇబ్బందులు రాకుండా ఉండేందుకు స్థానిక ప్రతినిధులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాల్సి ఉంటుంది. నియోజకవర్గంలో ఎంపిక చేసిన మిత్రలు సాధికార యాప్‌ను నిక్షిప్తం చేసుకుని సభ్యులకు సంబంధించిన పథకాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.

మండలాల వారీగా వివరాలు..

మండలం	కుటుంబాలు	డ్వాక్రా సంఘాలు	సభ్యుల సంఖ్య	నియమించిన మిత్రలు
కొత్తపల్లి	29,470	2030	20,316	842
గొల్లప్రోలు	27,282	1127	11,254	780
పిఠాపురం	44,150	1871	18,710	1290



శిక్షణ పొందుతున్న సాధికార మిత్రలు

కీలక పాత్ర పోషిస్తాం..



పేదప్రజలకు ప్రభుత్వం వర్తింపజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించేలా చూడటంలో మా పాత్ర కీలకంగా మారనుంది. పక్కా గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఉపకార వేతనాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు లేని వారిని గుర్తిస్తాం. ఇలాంటి వారి వివరాలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి వారు లబ్ధి పొందేలా చూస్తాం.

-నాగలక్ష్మి, సాధికారమిత్ర, కొత్తపల్లి

సమగ్ర సమాచారం సేకరణ



గతంలో చేపట్టిన ప్రజాసాధికార సర్వే వివరాలను అప్పగించారు. ఒక్కొక్క సాధికార మిత్రకు 35 కుటుంబాలను అప్పగించారు. ఈ కుటుంబాలకు సంబంధించిన సమగ్ర సమాచారంలో భాగంగా కుటుంబ ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకుంటాం.

-నాగమణి, సాధికారమిత్ర, కొత్తపల్లి

గొల్లప్రోలులో 5కే రన్

గొల్లప్రోలు: పట్టణంలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 5కే రన్ ప్రారంభమవుతుందని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, కాకినాడ ఆర్డీవో రఘుబాబు తెలిపారు. గొల్లప్రోలు మండల పరిషత్తు కార్యాలయం దగ్గర నుంచి రాయవరం రోడ్డులో ఉన్న మార్కెట్‌యార్డ్ వరకూ పరుగు నిర్వహించనున్నట్లు చెప్పారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా 5కె రన్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

పిఠాపురం పట్టణంలో..

పిఠాపురం పట్టణం: పిఠాపురం పట్టణంలో ఆదివారం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ రామ్మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు రాజీవ్‌గాంధీ పాఠశాల నుంచి పరుగు మొదలవుతుందని, దీనిని ఎమ్మెల్యే వర్మ ప్రారంభిస్తారన్నారు. ఉప్పాడ బస్టాండ్, వన్‌వే రోడ్డు నుంచి పశువుల సంతమీదుగా సాయిబాబా గుడి రహదారి, కోటగుమ్మం సెంటర్ తిరిగి రాజీవ్‌గాంధీ పాఠశాల వద్ద పరుగు ముగుస్తుందని చెప్పారు. ఉత్సాహకులు క్రీడాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

4 వార్డుల్లో జన్మభూమి సభలు

గొల్లప్రోలు: పట్టణంలోని 4 వార్డుల్లో ఆదివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరుగుతాయని కమిషనర్ ఎం.రామ్మోహనరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 13, 14 వార్డుల జన్మభూమి సభ స్థానిక శెట్టిబలిజపేట రామాలయం దగ్గర జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 15, 16 వార్డులకు కొత్తపేట రామాలయం దగ్గర సభ జరుగుతుందన్నారు.



కొత్తపల్లిలో నగదు లేక ఖాళీగా ఉన్న ఏటీఎం కేంద్రం

డబ్బు లేక... ఇబ్బంది తీరక

కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలోని ఏటీఎంలలో నగదు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సంక్రాంతి పండుగ మరో వారం రోజులు ఉండగానే ఏటీఎం కేంద్రాల్లో నగదు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. కొత్తపల్లి ప్రధాన కూడలిలో ఏటీఎంకు అనేక మంది వచ్చి నగదు లేకపోవడంతో వెనుదిరిగారు. బయట ప్రాంతాల నుంచి కొత్తపల్లి, వాకతిప్ప, ఉప్పాడ గ్రామాలకు చీరలు కొనుగోలు చేయడానికి వచ్చిన వారు అక్కడ ఏటీఎంలు పనిచేయకపోవడంతో పిఠాపురానికి వెళ్లి నగదు తీసుకున్నారు. అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

తెదేపా నుంచి ముగ్గురి సస్పెన్షన్

పిఠాపురం: పిఠాపురం పట్టణానికి చెందిన ముగ్గురిని తెదేపా నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. శనివారం పిఠాపురంలోని తెదేపా కార్యాలయంలో నియోజకవర్గస్థాయి తెదేపా సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభ్యర్థనలు, భక్తుల అభీష్టం మేరకు స్థానిక శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ తమ అధీనంలోకి తీసుకుందన్నారు. ఈ విషయంలో ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తుండగా సంస్థానం గత పాలకవర్గం నందలి రెడ్డెం శేషారావు, రావుల మాధవరావు, రెడ్డెం జనార్ధన్‌లు ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ పార్టీ ప్రతిష్ఠ భంగపర్చే విధంగా వ్యవహరించడంతో వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు. సమావేశంలో కరణం చిన్నారావు, రెడ్డెం భాస్కరరావు, పిల్లి చిన్న, రవికుమార్, కొరుప్రోలు శ్రీనివాసు, దేవరపల్లి రామారావు, కొండేపూడి సూర్యప్రకాష్, వేణం సురేష్, నామా దొరబాబు, చిక్కిరెడ్డి రమణ, సోము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎ.విజయనగరంలో అసంపూర్తిగా సామాజిక భవనం

పూర్తయ్యేదెప్పటికో?

ఎ.విజయనగరం(గొల్లప్రోలు): ఎ.విజయనగరం గ్రామంలోని ఎస్సీపేటలో సామాజిక భవనం నిర్మాణ పనులు చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తికాలేదు. పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలివేశారు. సామాజిక భవనం అందుబాటులోకి లేకపోవడంతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సామాజిక భవనం నిర్మించాలని స్థానికులు దీర్ఘకాలంగా కోరగా రూ.4 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. వీటితో పనులు ప్రారంభించారు. స్లాబు వరకూ పనులు చేపట్టి నిధులు చాలకపోవడంతో మధ్యలో పనులు నిలిపివేశారు. ప్లాస్టింగ్‌లు, గచ్చులుతోపాటు తలుపులు, గుమ్మాలు, కిటికీలు వంటివి ఏర్పాటు చేసి పనులు పూర్తిచేస్తే సామాజిక భవనం వినియోగంలోకి వస్తుందని స్థానికులు అంటున్నారు. భవన నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు మరో రూ.2 లక్షల వరకూ నిధులు అవసరమవుతాయని ఇంజినీరింగ్ అధికారులు అంటున్నారు. ఇకనైనా నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న సామాజిక భవన నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయుడికి అభినందనలు

గొల్లప్రోలు: రాష్ట్రస్థాయిలో జరిగిన సైన్స్, గణితం, పర్యావరణ ప్రదర్శనలో గొల్లప్రోలు మండలం చినజగ్గంపేట ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు ప్రథమ బహుమతి పొందడంతోపాటు దక్షిణ భారతదేశ పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం నుంచి 12 వరకూ హైదరాబాద్‌లో జరిగే ప్రదర్శనలో ఆయన పాల్గొంటారు. రాష్ట్రస్థాయిలో నెల్లూరులోని సెయింట్‌జాన్స్ హైస్కూలులో జరిగిన పోటీల్లో గోవిందరాజులు ప్రదర్శించిన రీసోర్సు మేనేజ్‌మెంట్, ఫుడ్ సెక్యూరిటీ అంశానికి ప్రథమ బహుమతి లభించింది. ఈ పోటీల ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడికి రాష్ట్ర మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విద్యాశాఖాధికారులు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు గోవిందరాజులును ఎమ్మెల్యే వర్మ, ఎంపీడీవో విజయథామస్, ఎంఈవో సుధాకర్, హెచ్ఎం బీవీ.రమణ, పీఆర్‌టీయూ నాయకులు పడాల ఏడుకొండలు, తదితరులు శనివారం అభినందించారు.

ఆరుబయటే మధ్యాహ్న భోజనం

భోజనశాల లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్నా ఇంకా అనేక పాఠశాలల్లో విద్యార్థులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించి చాలా పాఠశాలల్లో వంటషెడ్లు లేవు. విద్యార్థులు భోజనం చేయడానికి కనీసం నీడ కూడా ఉండటం లేదు. వంటషెడ్లు లేక మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆరు బయట వంటలు చేస్తున్నారు. భోజనశాలలు లేక విద్యార్థులు ఆరుబయటే ఎండలో, వానలో భోజనాలు చేయాల్సిన పరిస్థితి. దీంతో కొంతమంది విద్యార్థులు ప్రభుత్వం అందించే భోజనం తినకుండా ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అమినాబాద్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 100 మంది పైబడి విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలో నీడలేక ఆరుబయట ఎండలో కుర్చొని భోజనాలు చేస్తున్నారు. ఉ.కొత్తపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. సుమారు 1500 మంది విద్యార్థులు ఉంటున్న ఈ పాఠశాలకు వంటషెడ్లు, భోజనశాల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ సుమారు 600 పైబడి విద్యార్థులు ఇక్కడ మధ్యాహ్న భోజనం చేస్తారు. కనీస నీడ లేకపోవడంతో క్రీడా మైదానంలో వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ భోజనాలు చేయాల్సిన పరిస్థితి. మరికొంతమంది విద్యార్థులైతే పాఠశాల పరిధి దాటి బయట వీధిరోడ్లపై కూర్చుని, మరి కొంతమంది ప్రమాదకరంగా ఉన్న గోడలపై, శిథిల భవనాల వద్ద కూర్చుని భోజనాలు చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి భోజనాలు చేయడానికి నీడ కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఎండలో కూర్చొని భోజనం చేస్తున్న విద్యార్థులు

పిఠాపురం

విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

పిఠాపురం: విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్.వర్మ అన్నారు. పిఠాపురం పట్టణంలోని శ్రీరాజీవ్‌గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం పట్టణస్థాయి వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వర్మ మాట్లాడుతూ రూ.2 కోట్లతో పిఠాపురంలో స్టేడియం నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో క్రీడాప్రాంగణాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ కరణం చిన్నారావు, వైస్‌ఛైర్మన్ పిల్లి చిన్న, రెడ్డెం భాస్కరరావు, కొండేపూడి సూర్యప్రకాష్, దేవరపల్లి రామారావు, పిల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ వర్ధినీడి సుజాత, కొరుప్రోలు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిఠాపురం పట్టణంలో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. వేణుగోపాలస్వామి ఆలయంలో త్యాగరాజస్వామికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం పల్లపువీధి రామాలయం నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకూ నగర సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు విజయజనార్దనాచార్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. భారత్ పబ్లిక్ పాఠశాల కరస్పాండెంట్ గట్టి శ్రీకృష్ణదేవరాయ త్యాగరాజ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మంతం రాధేష్, అకొండి మధుసూధన్, ఆలయ ఈవో రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'విద్యా విధానంపై ప్రభుత్వ ధోరణి సరికాదు'

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యా విధానంపై ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణి సరైంది కాదని ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి అన్నారు. పిఠాపురం పట్టణంలో శనివారం ఎస్‌టీయూ ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల వ్యవస్థ విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తోందన్నారు. ఉపాధ్యాయులు పోరాటాల ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పి.సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శులు కేవీ.శేఖర్, పి.నరసింహాచార్యులు, కె.రామరాఘవ, పి.వెంకటేశ్వరరావు, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ ప్రాంతంలో రోడ్లు నరకానికి నకళ్లుగా మారాయా... మురుగునీరు సక్రమంగా పారడం లేదా... అపరిశుభ్రత ఎక్కువగా ఉందా... తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారా... ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారా... సమస్యలపై మీరూ స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్య ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

వాట్సాప్ నంబరు: 80085 65544

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

పిఠాపురం పట్టణం: పట్టణంలోని బైపాస్‌రోడ్డులో శనివారం రోడ్డు ప్రమాదం జరిగి నలుగురికి గాయాలయ్యాయి. మంగితుర్తి నుంచి పిఠాపురం వస్తున్న ఆటోను కత్తిపూడి నుంచి కాకినాడ వైపు వెళ్తున్న కారు ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు గాయాలవడంతో పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే

పిఠాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వర్మ అన్నారు. పిఠాపురం పట్టణంలోని 16వ వార్డులో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పరంగా సహకారం అందుతుందన్నారు. ప్రజలందించిన వ్యక్తిగత, సామాజిక సమస్యలపై దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీమంతాల కార్యక్రమంలో, చిత్రాడ గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు. చంద్రన్న రైతు రథం పథకం కింద రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేశారు. ఛైర్మన్ కరణం చిన్నారావు, వైస్‌ఛైర్మన్ పిల్లి చిన్న, గుడా డైరెక్టర్ పిల్లి రవికుమార్, రెడ్డెం భాస్కరరావు, దేవరపల్లి రామారావు, వర్ధినీడి సుజాత, దుర్గాడ విజయలక్ష్మి, వేణుం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ముందుకు..

పిఠాపురం రూరల్: నియోజకవర్గం మొత్తం అభివృద్ధి పదంలో ముందుకు దూసుకెళ్తుందని, ప్రజల సహకారంతో ఇదంత సాధ్యమైందని పిఠాపురం నియోజకవకవర్గ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం చిత్రాడ గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే 2,500 కోట్లు ఇచ్చిన ఘనత ఒక్క చంద్రబాబుకే చెందుతున్నారు. మల్లాం జన్మభూమి కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ ఎలుబండి రాజారావు, వైస్‌ఎంపీపీ మల్లిరెడ్డి వెంకటరమణ తదితరుల ఆధ్వర్యలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీజీ బర్ల అప్పారావు, ఎంపీపీ విజయలత, వైఎస్‌ఎంపీపీ మల్లిరెడ్డి వెంకటరమణ, తహసీల్దారు బత్తిన సుగుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

జన్మభూమిలో భాగంగా ప్రతి గ్రామంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్సు ప్రయోగాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మల్లాం, చిత్రాడ గ్రామాలతోపాటుగా జన్మభూమి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన అన్ని గ్రామాల్లోనూ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.



ప్రత్యేక వేషధారణలతో ఉన్న విద్యార్థులతో ఎమ్మెల్యే

అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి

గొల్లప్రోలు: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చర్యలు చేపడుతున్నట్లు గొల్లప్రోలు నగర పంచాయతీ ఛైర్మన్ శీరం మాణిక్యం అన్నారు. గొల్లప్రోలులోని 9, 10 వార్డులకు మార్కండేయపురంలో శనివారం ఉదయం, 11, 12 వార్డులకు స్థానిక కరణంగారితోట రామాలయం దగ్గర సాయంత్రం జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఛైర్మన్ మాట్లాడారు. గొల్లప్రోలు పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, డ్రెయిన్లు వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. గొల్లప్రోలులోని శివారు ఈబీసీకాలనీ, శివాలయకాలనీ ప్రాంతాల్లో సీసీరోడ్ల నిర్మాణ పనులకు రూ.5 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు అయ్యాయని, ఈ నిధులతో త్వరలో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. చంద్రన్న బీమా పథకంలో విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు ఉత్తర్వులు, చంద్రన్న సంక్రాంతి కానుక నిత్యావసర సరకులు, మహిళా సంఘాల వడ్డీ రాయితీ సొమ్ము మంజూరు పత్రాలు ఛైర్మన్ మాణిక్యం, వైస్‌ఛైర్మన్ పడాల రాంబాబు, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ మాదేపల్లి వినీల్‌వర్మ అందజేశారు. కార్యక్రమంలో ఏఈ ప్రభాకర్, తెదేపా పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, నీటిసంఘం అధ్యక్షుడు కడారి బాబ్జి, పీహెచ్‌సీ అభివృద్ధికమిటీ ఛైర్మన్ బస్వా సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పిఠాపురం గ్రామీణం: చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

చెందుర్తి(గొల్లప్రోలు): రాష్ట్ర విభజన అనంతరం నిధుల కొరత ఉన్నా పేద ప్రజల సంక్షేమానికి, గ్రామాల్లో అభివృద్ధి పనుల నిర్వహణకు తెదేపా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జడ్పీటీసీ సభ్యుడు మడికి సన్యాసిరావు అన్నారు. మండలంలోని చెందుర్తి గ్రామంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. మహిళలు, రైతులు, విద్యార్థులకు అన్నిరకాలుగా సంక్షేమ పథకాలు, రాయితీలు వర్తింపచేస్తూ ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెదేపా మండల అధ్యక్షుడు బవిరిశెట్టి రాంబాబు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యఅనంతలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి కెవివి సత్యనారాయణ, సర్పంచి సాగిరాజు ఉదయకుమారి, ఉపసర్పంచి ఎన్.సత్యనారాయణ, మండల తెదేపా అధ్యక్షుడు బి.రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు గోపాలకృష్ణ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పినకా వెంకట్రావు, ఎంపీడీవో విజయథామస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అధికసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

యండపల్లి (కొత్తపల్లి): తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని ఎమ్మెల్యే వర్మ అన్నారు. కొత్తపల్లి మండలంలోని యండపల్లి, అమినాబాద్ గ్రామాల్లో శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యండపల్లి గ్రామంలో రూ.21.67 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. వివాహాలు చేసుకోవడానికి రూ. 3 కోట్లతో కల్యాణ మండపం నిర్మిస్తున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అమినాబాద్‌లో మాట్లాడుతూ వివాదంలో ఉన్న సామాజిక స్థలం ప్రభుత్వానికి చెందినదేనని, ఆ స్థలాన్ని మత్స్యకారులు వలలు, బోట్లు మరమ్మతులకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కృపారావు అనే యువకుడు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు లంచం తీసుకోకుండా ఏపని చేయడం లేదని, జనన ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకుంటే గతంలో ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శి రూ. 2,200 లంచం తీసుకున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బత్తుల చైతన్యరాజేష్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు సత్యానందరెడ్డి, సర్పంచులు స్వామిరెడ్డి అప్పలరాజు, బండి రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు గుండ్రా జగ్గారావు, ప్రత్యేకాధికారి రామ్మోహన్, ఎంపీడీవో నారాయణమూర్తి, తహసీల్దార్ కె.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



మార్కండేయపురంలో విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఛైర్మన్ మాణిక్యం, వినీల్‌వర్మ తదితరులు

చెత్త తొలగింపు పనులు ప్రారంభం

గొల్లప్రోలు: గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల కూడలి, జాతీయ రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను తిరిగి శనివారం చేపట్టారు. గతంలో పొక్లెయిన్‌తో చెత్త తొలగింపు పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేశారు. మండల పరిషత్తు కార్యాలయం, మండల విద్యాశాఖ కార్యాలయం పీహెచ్‌సీ పక్కన, పోలీసు స్టేషన్ ఎదురుగా చెత్త వేయడంతో ఈ ప్రాంతం డంపింగ్ యార్డులా మారిపోయింది. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, పీహెచ్‌సీకి వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం చెత్తను తొలగించి చదును చేస్తున్న ప్రాంతంలో మంజూరైన నిధులతో శ్మశానవాటిక షెడ్డు, ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఛైర్మన్ శీరం మాణిక్యం తెలిపారు.



గొల్లప్రోలు మండల పరిషత్తు కార్యాలయం పక్కన చెత్తను పొక్లెయిన్‌తో తొలగిస్తున్న చిత్రం

ఎస్సీ వర్గీకరణకు సుదీర్ఘ పోరాటం

గొల్లప్రోలు: ఎ, బి, సి, డి కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ తెలుగు రాష్ట్రాల్లో మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ గత 24 ఏళ్లుగా పోరాటం సాగిస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొమ్ము చినబాబు అన్నారు. గొల్లప్రోలు పట్టణ ఎస్సీపేట సామాజిక భవనంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తాతపూడి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. సమావేశానికి చినబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో చంద్రబాబునాయుడు ఎస్సీలను ఎ, బి, సి, డిలుగా వర్గీకరిస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణపై కాలయాపన చేస్తుందన్నారు. శాంతి యుతంగా ఉద్యమం చేస్తున్న మంద కృష్ణమాదిగను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం అన్యాయమన్నారు. తెదేపా, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంభించడంపై చినబాబు ధ్వజమెత్తారు. 59 ఉపకులాలకు వర్గీకరణ జరిగేవరకూ రెండు రాష్ట్రాల్లో ఉదయమం కొనసాగుతుందన్నారు. ఆదివారం కాకినాడలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. రాజకీయ పార్టీలన్నీ మాదిగ దండోరా ఉద్యమానికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గుడివాడ గున్నయ్య, ద్రాక్షారపు చంద్రరావు, సవరం సుబ్బారావు, యు.నల్లబాబు, శ్రీమంతుల నాగబాబు, వీర్రాజు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రత్తిపాడు

చిన్నారులకు అన్నదానం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరానికి చెందిన ఎంఎన్ఎస్ ట్రస్ట్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. పట్టణంలో ఉన్న ఎయిమ్ ఫర్ సేవా బాలుర ఛాత్రాలయంలో చదువుకుంటున్న చిన్నారులకు శనివారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసింది. ట్రస్ట్ ఛైర్మన్ మూది నారాయణస్వామి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నేడు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: జన్మభూమి సభల్లో భాగంగా ఆదివారం ఉదయం ఏడు గంటలకు ఏలేశ్వరం బాలాజీ చౌక్ కూడలి నుంచి 5కే పరుగు ప్రారంభమవుతుందని నగర పంచాయతీ కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. ఏలేశ్వరం మండలంలోని లింగంపర్తిలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ధనుర్మాస పూజలు, మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు భోగి పళ్లు పోసే కార్యక్రమం నిర్వహిస్తారు.

పాఠశాలలకు సెలవు లేదు

రౌతులపూడి: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఆదివారం పనిచేయాలని ఎంఈవో ఎస్వీనాయుడు సూచించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈమార్పును ప్రధానోపాధ్యాయులంతా గమనించాలన్నారు. జన్మభూమిలో భాగంగా నిర్వహించాల్సిన రోజువారీ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలని సూచించారు.

'మొక్కుబడిగా జన్మభూమి సభలు'

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు గ్రామ సభలు మొక్కుబడిగా సాగుతున్నాయని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త పర్వత ప్రసాద్ అన్నారు. ఏలేశ్వరం వచ్చిన ఆయన శనివారం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అలమండ చలమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. కేవలం రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు ఇచ్చి సభలను ముగించేస్తున్నారన్నారు. నాడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో శిడగం వెంకటేశ్వరరావు, సామంతుల సూర్యకుమార్, కొప్పుల బాబ్జీ, ఇజనగిరి ప్రసాద్, వాగు బలరామ్, గాంధీ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రౌతులపూడి, న్యూస్‌టుడే: శంఖవరంలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో 2018-19 విద్యాసంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 16న జరిగే పోటీపరీక్షలో ప్రతిభ ఆధారంగా రిజర్వేషను ప్రకారం సీట్లు కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.50, మిగిలిన వారు రూ.100 పరీక్ష ఫీజుగా చెల్లించాల్సి ఉందన్నారు. మిగిలిన వివరాలకు పనిదినాల్లో పాఠశాలలో సంప్రదించాలన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణే ప్రధానం



సీసీ రహదారి నిర్మించరూ..

సమస్య : రౌతులపూడి సత్యదేవా కాలనీలో పూర్తి స్థాయిలో సీసీ రహదారుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. సిమెంటు రోడ్డు లేకపోవడంతో వర్షాలు పడిన సమయంలో ఇబ్బంది పడుతున్నాం. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలి.

– నాగరాజు, స్థానికుడు

సమాధానం: ఇప్పటికే పంచాయతీ ద్వారా సత్యదేవాకాలనీలో రహదారుల నిర్మాణం పూర్తిచేశాం. ఇంకా మిగిలిన పనులకు ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది.

– చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి



కాలువలు లేక ఇబ్బంది

సమస్య : మండలంలోని ఎ.మల్లవరంలో ప్రధాన రహదారి వెంట మురుగు కాలువలు లేక ఇబ్బంది పడుతున్నాం. గ్రామంలోని వాడకపునీరు ప్రధానరహదారిపైకి చేరడంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పంచాయతీ కార్యాలయ సమీపంలో నిత్యం ఇదే సమస్య ఎదురవుతోంది. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

– రమేష్, స్థానికుడు

సమాధానం: ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు నీరు పోయేందుకు కాలువల ఏర్పాటు కోసం అధికారులతో మాట్లాడాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం.

– అప్పలనాయుడు, సర్పంచి



చెత్త తొలగించాలి.

సమస్య : ఏలేశ్వరంలోని విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో ఉన్న రహదారి అంచున ఉన్న చెత్తను తొలగించడం లేదు. క్రమేణా రోడ్డుపైకి చేరుతోంది. నగర పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని చెత్త తొలగించడానికి సిబ్బందికి ఆదేశాలివ్వాలి.

– రాజేష్, ఏలేశ్వరం

సమాధానం: కాలువ నుంచి తీసిన చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకి తరలించేలా సిబ్బందికి ఆదేశాలిస్తా. విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ఉన్న వీధిలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారిని శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.

– ఎం.ఏసుబాబు, కమిషనర్, నగర పంచాయతీ, ఏలేశ్వరం



– న్యూస్‌టుడే, రౌతులపూడి, ఏలేశ్వరం

వ్యర్థాలతో వెతలు

సమస్య: ఏలేశ్వరం ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పంట కాలువలు రూపురేఖలు కోల్పోతున్నాయి. కాలువ నిండా వ్యర్థాలే. నీటి ప్రవాహానికి అవరోధంగా ఉన్న వ్యర్థాలతో రైతులకు వెతలు తప్పడం లేదు. జలవనరుల శాఖ, నగర పంచాయతీ అధికారులు సమన్వయంతో వ్యవహరించి పంట కాలువలను శుభ్రం చేయించే పనులు వెంటనే ప్రారంభించాలి.

– అప్పారావు, రైతు, ఏలేశ్వరం.

సమాధానం : ప్రజలు చైతన్యవంతంగా వ్యవహరించాలి. వాడేసిన వస్తువులు, ప్లాస్టిక్ సామగ్రిని కాలువల్లో వేసే విధానానికి స్వస్తి పలకాలి. ఇప్పటికే పంట కాలువల్లో ఉన్న వ్యర్థాలను తొలగించి, పొలాలకు సక్రమంగా నీరు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయిస్తాం.

– శంకర్‌నాయక్, ఏఈ, జలవనరుల శాఖ, ఏలేశ్వరం

సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబరు: 80085 65588



పల్లె కబుర్లు

కత్తిపూడి: శంఖవరం మండలం కత్తిపూడి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రామ కృష్ణకుమారి ఆధ్వర్యంలో పల్లెసిరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లెల సంస్కృతిని తెలియజేసేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

ఎస్.అగ్రహారం: అన్నవరం సత్యదేవా జూనియరు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని అన్నవరం దేవస్థానం ఈవో జితేంద్ర, కళాశాల ప్రిన్సిపల్ గిరి ప్రారంభించారు. విద్యార్థి దశ నుంచే సేవా కార్యాక్రమాల్లో ముందుండి నాయకత్వ లక్షణాలు పొందాలని సూచించారు. వారం రోజుల పాటు శిబిరాన్ని నిర్వహిస్తామని పథక సమన్వయకర్త మాణిక్యాంబ తెలిపారు.

శంఖవరం: ఏపీ ఆదర్శ పాఠశాల, కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు.

– న్యూస్‌టుడే, రౌతులపూడి.

ముగిసిన స్కౌట్ విద్యార్థుల శిక్షణ

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని హంసవరం ఆదర్శ పాఠశాలలో అయిదు రోజులుగా జిల్లా స్థాయి స్కౌట్ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కౌట్ శిక్షణాధికారి నారాయణ మాట్లాడుతూ క్రమ శిక్షణ, ప్రణాళిక ఉన్నప్పుడే విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని తాము ఎంచుకున్న రంగాల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాణా ప్రతాప్‌సింగ్, ఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.



సత్యదేవుని జన్మనక్షత్రం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లకు ప్రాకారసేవ నిర్వహిస్తున్న చిత్రం -న్యూస్‌టుడే, అన్నవరం

పల్లె వినతులు

కత్తిపూడి : గ్రామంలో శ్మశానవాటిక వద్ద షెడ్డును ఏర్పాటుచేయాల్సి ఉంది. శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వేళంగి : పంచాయతీ పరిధిలోని డి.మల్లాపురం, పోలవరం గ్రామాలకు రహదారి సౌకర్యం అంతంతమాత్రంగా ఉంది. రహదారిని అభివృద్ధి పరచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జి.కొత్తపల్లి: రూ.2 కే 20 లీటర్ల శుద్ధజలాన్ని అందించే సుజల స్రవంతి పథకాన్ని గ్రామంలో ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రౌతులపూడి (శంఖవరం)

ఉత్తమ యువజన సేవా పురస్కారం స్వీకరణ



వెంకట్

అన్నవరం, న్యూస్‌టుడే: సత్యదేవా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గంటశాల వెంకట్‌కు ఉత్తమ యువజన సేవా పురస్కారం దక్కింది. యువజన మహోత్సవాల సందర్భంగా జిల్లా యువజన సంక్షేమశాఖ (సెట్రాజ్) అందించిన ఈ పురస్కారం నన్నయ్య విశ్వవిద్యాలయం నుంచి ఎన్ఎస్ఎస్ విభాగంలో వచ్చింది. ఇటీవల కాకినాడలో జరిగిన కార్యక్రమంలో సెట్రాజ్ ఏడీ పి.వి.రావు చేతులమీదుగా అందుకున్నారు. ఆయన్ను కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది అభినందించారు.

★ పిఠాపురంలో జరుగుతున్న ఎన్.ఎస్.ఎస్ యువజనోత్సవాల్లో భాగంగా సత్యదేవా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు ప్రదర్శించిన నృత్యానికి ప్రథమస్థానం దక్కిందని ప్రోగ్రాం అధికారులు వెంకటరమణ, త్రిమూర్తులు తెలిపారు.

ప్రత్తిపాడు

ఉపాధ్యాయ ఒలింపిక్స్‌లో పాల్గొనండి

రౌతులపూడి, న్యూస్‌టుడే: ఈనెల 12, 13 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగే యూటీఎఫ్ ఉపాధ్యాయ ఒలింపిక్స్‌లో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఆర్.మూర్తి కోరారు. వాలీబాల్, క్రికెట్, షటిల్ తదితర పోటీలు నిర్వహిస్తామని పాల్గొనే ఉపాధ్యాయులు 8వ తేదీ లోపు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

నేడు 5కే రన్

రౌతులపూడి, న్యూస్‌టుడే: అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ఆదివారం ఉదయం 6.30 గంటలకు ప్రారంభమయ్యే 5కే రన్‌ను విజయవంతం చేయాలని పంచాయతీ విస్తరణాధికారి కిశోర్ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు నిర్వహిస్తున్న ఈ పరుగులో యువత, మండలవాసులు అంతా పాల్గొనాలని కోరారు.



చిన్నారులతో కలెక్టరు కార్తికేయమిశ్రా

ఏం చదువుతున్నారు..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: జన్మభూమి సభ నిర్వహణపై అనుక్షణం అనుశీలన చేస్తూ వేదికపై అధికారులను, ప్రజాప్రతినిధులను సమన్వయపరుస్తూ గడిపిన కలెక్టరు కార్తికేయమిశ్రా సభ అనంతరం ప్రాంగణంలో పిల్లలతో సందడి చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు శ్రేణులతో గడుపుతూ, అభ్యర్థనలు స్వీకరిస్తూ గడుపుతుంటే కలెక్టరు అధికారులకు సూచనలిస్తూ, పలువురిని పలకరిస్తూ గడిపారు. థింసా కళాకారులతో మాట్లాడారు. కోలాటం ఆడిన ఒమ్మంగి శ్రీభారతి చిన్నారులను ఎలా ఉన్నారు? ఎలా చదువుతున్నారంటూ ఆరా వేశారు. వారితో ఫోటోలు దిగారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ఎ.మల్లవరం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కె.వి.రమణ, బి.తాతబాబు, ఎల్లయ్య, చిట్టిబాబు, సూకరాజు తదితరులు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. మహిళలకు విద్యావకాశాల కోసం పూలే చేసిన సేవలను కొనియాడారు.

లోవ సమాచారం

లోవ దేవస్థానానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. దీంతో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

★ దర్శనం వేళలు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు. ★ మహానివేదన సమయం మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు నిర్వహిస్తారు. ఈ సమయంలో భక్తులను దర్శనానికి అనుమతించరు.

★ లడ్డు, పులిహోర ప్రసాదాన్ని ప్రత్యేక కౌంటర్లలో విక్రయిస్తారు.

★ ప్రత్యేక దర్శనం టికెట్టు ధర రూ.100.



లోవ తలుపులమ్మ అమ్మవారు

సమాచారం కోసం కొన్ని ఫోను నంబర్లు

వసతి గదుల సమాచారం కోసం	- 83338 11202, 83338 11200
ప్రత్యేక పూజల వివరాల కోసం	- 83338 11206, 83338 11205,
ఫిర్యాదు చేసేందుకు	- 83338 11207,
విరాళాలు సమర్పించేందుకు	- 94910 00714

–న్యూస్‌టుడే, తుని గ్రామీణం

నియోజకవర్గ అభివృద్ధికి రూ.156 కోట్లు ఇచ్చాం

జన్మభూమి సభలో మంత్రి లోకేష్

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం ప్రత్తిపాడులో నిర్వహించిన జన్మభూమి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఆప్కాబ్ వైస్ ఛైర్మన్ రాజా ఆధ్వర్యంలో భారీ జన సమీకరణ చేశారు. ఇందుకు అనుగుణంగానే మంత్రి లోకేష్ సభ ఆద్యంతం ఉల్లాసంగా గడిపారు. సభ ముగిశాక ప్రాంగణంలో అరగంట పాటు గడిపారు. వివిధ వర్గాల ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తూ.. కరచాలనం చేస్తూ చలాకీగా తిరిగారు. మంత్రి వస్తూనే వాలీబాల్ కోర్టులో యువతను పలకరించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. సామూహిక సీమంతంలో కానుకలు అందజేశారు. డ్వాక్రా మహిళలతో మాట్లాడారు. థింసా నృత్యాన్ని తిలకించారు. తలకు కొమ్ములతో పాగా పెట్టుకొని అలరించారు. కోలాటం ఆడిన విద్యార్థుల బృందంతో ఫొటో దిగారు. తనశాఖ ద్వారా ఇప్పటికి రూ.156 కోట్లు నియోజకవర్గానికి ఇచ్చానని పేర్కొన్నారు. గురువుగారంటూ పలుమార్లు ఎమ్మెల్యే వరుపులను సంబోధించారు. అసెంబ్లీకి వచ్చినప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం తన కార్యాలయానికి వస్తుంటారని తెలిపారు. రోడ్లు, తాగునీటి సమస్యకు రూ.70 కోట్లు కావాలని తాజాగా అడిగారన్నారు. సమీక్షించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తాను చెప్పిన పనులన్నీ చేశాకే 2019 ఎన్నికల ప్రచారానికి నియోజకవర్గానికి వస్తానన్నారు. ఎంపీ తోట నరసింహం రాష్ట్రానికి తీసుకురావాల్సిన నిధులపైనే దృష్టి పెడతారని కితాబిచ్చారు. జిల్లా అధికారుల సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంటూ నామన రాంబాబును ఎమ్మెల్యే ప్రస్తావించడంతో నవ్వుల విరిశాయి. ఇంతలోనే సర్దుకొని తెదేపా అధ్యక్షుడు అంటూ మళ్లీ పిలిచారు. అనంతరం వరుపుల రాజా ఇంట అల్పాహార విందుకు మంత్రి హాజరయ్యారు.

తెలుగు యువత ద్విచక్రవాహన ర్యాలీ

ఏలేశ్వరం: ఏలేశ్వరంలో శనివారం తెలుగుదేశం యువజన విభాగం సభ్యులు సందడి చేశారు. మంత్రి లోకేష్ పర్యటన జయప్రదం కావాలని కోరుతూ పట్టణంలోని పలు వీధుల్లో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పైల సుభాష్‌చంద్రబోస్ నేతృత్వంలో వందలాది వాహనాలపై యువకులు ప్రత్తిపాడు తరలివెళ్లారు. ర్యాలీని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లోనూ తెదేపా విజయం ఖాయమన్నారు. పార్టీ నాయకులు శిడగం కన్నారావు, సతివాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: ప్రత్తిపాడులో శనివారం జరిగిన లోకేష్ సభకు శంఖవరం, రౌతులపూడి మండలాల నుంచి భారీ స్థాయిలో నాయకులు తరలివెళ్లారు. చంద్రబాబు, లోకేష్‌ల నాయకత్వం వర్ధిల్లాలంటూ నినదిస్తూ ప్రదర్శనగా వాహనాలు కదిలాయి. పర్వత రాజుబాబు, బద్దిరామారావు, వెన్నాశివ, పర్వత సురేష్, గౌతు నాగు తదితరుల ఆధ్వర్యంలో శంఖవరం మండలం నుంచి వాహనాలు బయలుదేరాయి.

ఉత్సాహంగా పోటీలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి ఉన్నత పాఠశాలలో శనివారం మండలస్థాయి కబడ్డీ పోటీలను ప్రధానోపాధ్యాయుడు గాడికొండబాబు ప్రారంభించారు. ఈపోటీల్లో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా పాఠశాలల్లో మౌళికవసతులు అనే అంశమై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఎస్.అగ్రహారం, ములగపూడి పాఠశాలల్లో రంగోలి పోటీలను నిర్వహించారు. స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణను విద్యార్థులు శుభ్రపరిచారు.



గర్భిణిలకు కానుకలందిస్తున్న లోకేష్



ఏలేశ్వరంలో ద్విచక్రవాహనాలపై బయలుదేరిన తెలుగు యువత



కత్తిపూడి నుంచి వెళుతున్న నాయకులు



ప్రత్తిపాడు సభకు తరలివచ్చిన జనం

మొక్కే కదాని వదిలేస్తే..

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మొక్కే కదాని నాడు వదిలేశారు. నేడు పెరిగిపోయి వేర్లు చొచ్చుకొచ్చి నిర్మాణాలకు చేటు తెస్తున్నాయి. మండల కేంద్రం ఏలేశ్వరంలో కనిపించిన ఈ చిత్రాలు ప్రతి ఒక్కరికి మేలుకొలుపు కావాలి. ఆదిలోనే చిన్న మొక్కగా ఉండగానే తొలగిస్తే ఏ సమస్య ఉండదు. ఇప్పుడు పెరిగి పెద్దవై ఇబ్బందులు సృష్టిస్తున్నాయి.

తాగు నీటి పథకానికి ముప్పు

ఏలేశ్వరం పోలీసు స్టేషన్ సమీపంలో ఉన్న 20 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న మంచి నీటి పథకం నిర్వహణకు దూరమైంది. ట్యాంకు పైభాగంలో రావి మొక్కలు

బీటలు వారుతున్న భవనాలు


మొలిచాయి. పథకం పైభాగం పెచ్చులూడిపోతోంది. అధికారులు ఇకనైనా స్పందించి ఈ మొక్కలను తొలగించాలి. పైభాగానికి మరమ్మతులు చేపట్టాలి. అప్పుడే ఇది కొద్దిరోజుల పాటు మన్నికలో ఉంటుంది. ఈ దిశగా నగర పంచాయతీ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యుత్తు ఉపకేంద్రంలో..

ఏలేశ్వరంలోని విద్యుత్తు ఉపకేంద్ర భవనం పూర్తిగా బీటలు వారింది. భవనం చుట్టూ వివిధ చోట్ల మొక్కలు పెరిగిపోయాయి. వేర్లు గోడలను చీల్చుకుంటూ కార్యాలయం గదుల్లోకి చొరబడ్డాయి. నిత్యం ఇక్కడకు పెద్ద సంఖ్యలో విద్యుత్తు వినియోగదారులు వస్తారు. వారితోపాటు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఆందోళన తప్పడం లేదు. వర్షాకాలమైతే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉండాల్సిందే. ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయ పునఃనిర్మాణానికి నిధులు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.




మొక్కలతో బీటలు వారిన ఏలేశ్వరం విద్యుత్తు ఉపకేంద్ర కార్యాలయం



(అంతరచిత్రం) గది లోపలికి వచ్చిన వేర్లు



శంఖవరంలోని ప్రభుత్వ పశువైద్యశాల



(అంతరచిత్రం) బీటలు వారిన గోడ

చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ భవనాలపై ఉన్న మొక్కలను తొలగిస్తాం. మళ్లీ పెరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటాం. ప్రమాదం జరగకుండా పనులు ప్రారంభిస్తాం.

– ఎం.ఏసుబాబు, కమిషనర్, నగర పంచాయతీ,

రౌతులపూడి: గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత పాడికే అధిక ప్రాధాన్యం ఉంది. పాడి పశువులు, మూగజీవాలకు వైద్యం అందించే వైద్యశాల శిథిల స్థితిలో దర్శనమిస్తోంది. మండల కేంద్రమైన శంఖవరంలో ఏళ్ల క్రితం నిర్మించిన భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. శంఖవరం చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఇదే ఆధారం. మెరుగైన సేవలందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్క క్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** అమెజాన్‌అడ్వేంచర్, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** ఇన్సిడియస్, **నాగదేవి:** మరణశాసనం, **సూర్యాప్యాలెస్:** ఒక్క క్షణం, **సూర్యమినీ:** జుమాంజీ, **రాజా:** గృహం, కడియం: **విజయ:** 2 కంట్రీస్, **వెంకట సూర్య:** ఎంసీఏ, ధవళేశ్వరం: **మురళీకృష్ణ:** ఒక్క క్షణం.



రచ్చబండలో మాట్లాడుతున్న గిరజాల బాబు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

బొమ్మూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ మండలం బొమ్మూరు గ్రామం పాతపేటలో వైకాపా ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ సమన్వయకర్త గిరజాల బాబు బత్తిన సుబ్బారావు కమ్యూనిటీహాల్లో ఉన్న బత్తిన సుబ్బారావు, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం స్థానికులతో ప్రజా సమస్యలపై చర్చించారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలన్నారు. పేదవారికి అందాల్సిన సంక్షేమ పథకాలు వారికి చేరాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి చిక్కాల ఉమామహేశ్వరరావు, యువజన ప్రధాన కార్యదర్శి నక్కా రాజేంద్ర, లక్ష్మి,నాయుడు, నాని తదితరులు పాల్గొన్నారు.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ డివిజన్ వారైనా, ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

ధవళేశ్వరం: 79950 67051
బొమ్మూరు: 79950 67054



జన్మభూమి మాఊరు లో భాగంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలలో కబడ్డీ లో తలపడుతున్న బాలుర జట్టు విద్యార్థులు

ఫైనల్‌కు చేరిన ఆటల పోటీలు

మోరంపూడి, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలో ఎంఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆటల పోటీల్లో కబడ్డీ విభాగంలో శనివారం ఫైనల్స్ నిర్వహించారు. హుకుంపేట కేశవరెడ్డి పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పోటీల్లో బాలుర విభాగం, బాలికల విభాగంలో కబడ్డీ పోటీలు జరిగాయి. కాంప్లెక్స్ పరిధిలో విజయం సాధించి ఫైనల్‌కు చేరిన బొమ్మూరు, కోలమూరు బాలికల కబడ్డీలో బొమ్మూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. శాటిలైట్ సిటీ, బొమ్మూరు మధ్య జరిగిన బాలుర కబడ్డీ పోటీలో మ్యాచ్ డ్రాగా ముగియడంతో ఇరు జట్లను విజేతలుగా ప్రకటించారు. కార్యక్రమంలో బొమ్మూరు, హుకుంపేట ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు, ప్రసాద్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాధ్యమిక విద్య.. ఒత్తిడి లేదిక!

- తొలిసారి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో గ్రేడింగ్ విధానం
- ఫిబ్రవరి 28 నుంచి పరీక్షలు ప్రారంభం



తరగతి గదిలో విద్యార్థులు

న్యూస్‌టుడే, ధవళేశ్వరం(రాజమహేంద్రవరం నగరం) కళాశాలల మధ్య ఉన్న అనారోగ్యకర పోటీని నివారించేందుకు ఈ ఏడాది నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ విధానం వల్ల విద్యార్థులలో మానసిక ఒత్తిడి తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. యాంత్రికంగా కాకుండా పాఠ్యాంశాలను అర్థం చేసుకునేందుకు విద్యార్థులు ప్రయత్నిస్తారని వారంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో కంటే ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో ఒకటి, రెండు మార్కుల కోసం విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడి పెంచుతున్నారు. ఒకానొక సమయంలో విద్యార్థులు మానసికంగా కుంగిపోయి బలన్మరణాలకు దారితీస్తున్న ఘటనలూ ఉంటున్నాయి. అటువంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్రేడింగ్ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందంటున్నారు పలువురు అధ్యాపకులు.

★ రాజమహేంద్రవరం గ్రామీణ మండలం నియోజకవర్గంలో ఏకైక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉంది. ఈ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న 244 మంది విద్యార్థులు తొలిసారిగా గ్రేడింగ్ విధానంలో పరీక్ష రాయనున్నారు. ఈ విధానంపై వారి అభిప్రాయాలు ఇవీ.

మానసిక ఒత్తిడి ఉండదు



ఇప్పటికే పదో తరగతిలో గ్రేడింగ్ పాయింట్లు అమలు చేయటం వల్ల మేలు జరుగుతోంది. ఇంటర్‌లో ఈ విధానాన్ని అమలు చేయటం వల్ల ఇకపై మాకు మానసిక ఒత్తిడి ఉండదు. పరీక్ష సమయంలో మేం చేసే చిన్నచిన్న పొరపాట్లతో ఒకటి రెండు మార్కులు తగ్గితే ఫలితాలు తారుమారు అవుతాయి. దాంతో మానసికంగా కుంగిపోతున్నారు. కొత్త విధానం వల్ల ఇటువంటి పరిస్థితులు రావు.

– ఎస్.ఎస్.ఎల్.దేవి, ఎంపీసీ ప్రథమ సంవత్సరం

అందరం ఆనందంగా ఉంటాం



గ్రేడింగ్ విధానం వల్ల మార్కులు తెలియదు. దాని వల్ల ఎక్కువ తక్కువ అనే సమస్య ఉండదు. కొద్దిపాటు మార్కులు తగ్గినా అందరూ ఒకే గ్రేడింగ్‌లో ఉంటాం. బట్టీ విధానం మేం పాటించకుండా పాఠ్యపుస్తకాలను చదువుతున్నాం. ఇది ఎంతో ఊరట కలిగించే విధానంగా భావిస్తున్నాం.

– కె.నిషాంత్, బైపీసీ ప్రథమ సంవత్సరం

భవిష్యత్తుకు మంచి విధానం



మార్కుల విధానంలో పోటీతత్వం విపరీతంగా ఉండటంతో పాఠ్యాంశాలకు కాక కేవలం ముఖ్య ప్రశ్నలకు మాత్రమే విద్యార్థులు ప్రాధాన్యమిస్తున్నారు. గ్రేడింగ్ విధానం వల్ల పాఠ్యాంశాలను లోతుగా అధ్యయనం చేసేందుకు అవకాశం వచ్చినట్లే. దాంతో భవిష్యత్తులో వీరు ఎదుర్కొనే పలు పోటీ పరీక్షలకు లాభసాటిగా ఉంటుంది. ప్రథమ సంవత్సర విద్యార్థులకు గ్రేడింగ్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మార్కుల రూపంలో ఫలితాలు వస్తాయి.


– టి.ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధానాచార్యులు

గ్రామాల అభివృద్ధే మా లక్ష్యం

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

ధవళేశ్వరం (రాజమహేంద్రవరం నగరం), న్యూస్‌టుడే : గ్రామ పరిధిలోని పలు సమస్యల పరిష్కారాల వేదికలుగా జన్మభూమి-మాఊరు గ్రామసభలు దోహదపడుతున్నాయని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ధవళేశ్వరం గ్రామంలో జన్మభూమి-మాఊరు గ్రామసభను శనివారం జన్మభూమి ప్రత్యేక అధికారి రామసాయి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ధవళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా 287 ఫించన్లు, 582 రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహపథకం 700మందికి అందించనున్నట్లు ప్రకటించారు. అర్బన్ గృహ పథకంలో భాగంగా రూ. 5.60లక్షలు విలువ చేసే రెండు పడక గదుల ఇళ్లను 968 మందికి ఇస్తామన్నారు. సొంత స్థలం కలవారు ఇంటి నిర్మాణానికి ముందుకొస్తే వారికి రూ. 2.5లక్షలను అందించనున్నామన్నారు. మురుగు నీటిని నేరుగా గోదావరి నదిలో కలవనీయకుండా సుమారు రూ.10కోట్లతో మురుగునీటి శుద్ధి ప్లాంటును ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. ఊరకాలువ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

★ గ్రామంలో మంచినీటి కొరతను అధికమించేందుకు సామిల్లు సమీపంలో మంచినీటి శుద్ధి రిజర్వాయరు ఏర్పాటుతోపాటు కంచరలైను, ఎర్రకొండలపై నీటి ట్యాంకుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని కల్యాణ మండపాన్ని ఆధునికీకస్తామన్నారు. గ్రామ పరిధిలో మినీస్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. గ్రామంలోనే ఉన్నప్పటికీ కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామ అభివృద్ధికి సహకరించని హార్లిక్స్ ఫ్యాక్టరీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం చంద్రన్న బీమా చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగిమంటలు, గంగిరెద్దుల ప్రదర్శనలు తిలకించారు. అంగన్‌వాడీ సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యప్రదర్శనలు అలరించాయి. గ్రామసభలో వివిధ పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దారు పోశయ్య, ఎంపీడీవో సుబ్బారావు, హౌసింగ్ ఏఈ శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్, దక్షిణ మండల డీఎస్పీ నారాయణరావు, ఎంఈవో నరసింహారెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎ.వి.వి.రమణ ఇతర అధికారులతోపాటు మండల తెదేపా అధ్యక్షులు మార్ని వాసుదేవరావు, పట్టణ తెదేపా అధ్యక్షులు పుక్కెళ్ల సత్తిబాబు, ఎ.ఎమ్.సి వైస్‌చైర్మన్ శీలంశెట్టి శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు తలారి మూర్తి, ఆళ్ల ఆనందరావు, వర్రేరాజేష్, సత్యనారాయణ, బూరమ్మ, నూకరత్నం, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అంబటి శ్రీనివాసరావు, టి.ఎన్.టి.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి యర్ర మోతు ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు పండ్లు అందిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

కడియం : జన్మభూమి-మాఊరు కార్యక్రమం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతోందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం కడియం మండలం వేమగిరి లో సర్పంచి గుత్తుల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే, జన్మభూమి ప్రత్యేక అధికారి అనంత శేఖర్, డీఎస్పీ నారాయణరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలందరి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రజలందరూ గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. వేమగిరి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి గురించి చెప్పి మిగిలిన సమస్యలను త్వరలో తీరుస్తామన్నారు. ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ లబ్ధిని గ్రామంలోని అర్హులైనవారు ఉపయోగించుకోవాలన్నారు మండల తేదేపా అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి ఉద్దేశమన్నారు. వివిధ ప్రభుత్వశాఖల అధికారులు తాము చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామసభకు తెలియజేశారు. అనంతరం రేషన్ కార్డులు, బీమా చెక్కులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. మండలంలోని అధికారులను గ్రామ సర్పంచి గుత్తుల హరిప్రసాద్ ఆద్వర్యంలో సత్కరించారు. ఎంపీపీ మార్గాని లక్ష్మి, ఉప ఎంపీపీ నాని, ఎంపీడీవో కె.రత్నకుమారి, తహసీల్దారు కె. రాజ్యలక్ష్మి, మండల ప్రత్యేకఅధికారి కాశీ విశ్వనాథ్ చౌదరి, ఎంఈవో వి.లజపతిరాయ్, మండల వ్యవసాయ అధికారి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

వీరవరంలో.. : కడియం మండలం వీరవరంలో సర్పంచి పడమతి భాగ్యవతి అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రత్యేక అధికారి కాశీవిశ్వనాథ్ చౌదరి మాట్లాడుతూ ఓడీఎఫ్ పథకం ద్వారా ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం రేషన్ కార్డులు, బీమా చెక్కులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తోట పాప, మాజీ జడ్పీటీసీ వీరభద్రరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కడియం, న్యూస్‌టుడే : కడియం మండలంలో పండుగలను పురస్కరించుకొని కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి హెచ్చరించారు. హైకోర్టు ఉత్తరులు అనుసరించి జిల్లా కలెక్టరు 144 సెక్షన్ జారీ చేశారని, ఉత్తర్వులు 7వ తేదీనుంచి 24 వరకు అమలులో ఉంటాయని, పందేలు నిర్వహిస్తే తహసీల్దారు, ఎస్సైలకు తెలపాలని కోరారు.

8 న లక్షతులసి పూజ

ధవళేశ్వరం(రాజమహేంద్రవరం నగరం), న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా ధవళేశ్వరంలోని శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 8న లక్షతులసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొప్పిశెట్టి చినకోటేశ్వరరావు, కార్యనిర్వాహణాధికారి సుబ్బారావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆ సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి విశేషపూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు పాల్గొనాలని కోరారు.



జయహో గీతానికి విద్యార్థుల నృత్యం



ఆకట్టుకొన్న ప్రదర్శన

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

హుకుంపేట(మోరంపూడి), న్యూస్‌టుడే :స్థానిక బొప్పన సావిత్రమ్మ జడ్పీ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం స్వామి వివేకనంద జయంతి సందర్భంగా స్వామి వివేకనంద సేవా భారతి (పిడింగొయ్యి) ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా విద్యార్థులకు స్వామి వివేకనంద బోధనలను వివరించారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సందర్భంగా జయహో దేశభక్తి గీతానికి విద్యార్థుల నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకొంది. పాఠశాలలో కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కరాటే ప్రదర్శన ఇచ్చారు. అనంతరం స్వామి వివేకనంద సేవభారతి సభ్యులు 100 మంది నిరుపేదలకు దుప్పట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వివేకనంద సేవాభారతి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈరంకి సత్యానంద మూర్తి, అధ్యక్షుడు బొప్పన బ్రహ్మాజీరావు, ఒంటిపల్లి వెంకట్రావు, ఏఎంసీ డైరెక్టర్ కరుటూరి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని సన్నిధిలో ధనుర్మాస వ్రతాలు

హుకుంపేట,(బొమ్మూరు) : స్థానిక హుకుంపేట మూడు గుళ్లలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులతో పండితులు శాస్త్రి వేంకటేశ్వరస్వామి వ్రతాలు జరిపించారు. ముందుగా ఆలయంలో మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతంలో భాగంగా ధనుర్మాసం స్వామివారికి ఎంతో ప్రీతికరమైనదని, భక్తిశ్రద్ధలతో వ్రతాలు ఆచరిస్తే శుభం జరుగుతుందని పండితులు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



వ్రతాల్లో పాల్గొన్న మహిళలు



రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ట్రాఫిక్ ఇక్కట్లు

– ఈనాడు, రాజమహేంద్రవరం

శీను మావతో కమిషనర్

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగర పరిశుభ్రతపై కమిషనర్ విజయ్‌రామరాజు వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించనున్నారు. దానిలో భాగంగా సోమవారం ఎఫ్‌ఎం రేడియోలో కమిషనర్ ప్రజలకు తన సందేశాన్ని అందించనున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించే ప్రయత్నంలో భాగంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. సోమవారం మార్నింగ్ నెంబర్-1 కార్యక్రమంలో శీను మావ కార్యక్రమంలో కమిషనర్ ప్రత్యేక ఇంటర్వ్యూ ప్రసారమవుతుంది. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్య ఈ ప్రసారం ఉంటుంది.

రాజమహేంద్రవరం నగరం

చలనచిత్రాలు **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్క క్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** అమెజాన్ అడ్వెంచర్, **గీతా అప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** ఇన్సిడియస్, **నాగదేవి:** మరణశాసనం, **సూర్యాప్యాలెస్:** ఒక్క క్షణం, **సూర్యమినీ:** జుమాంజి, **రాజా:** గృహం. **వియస్‌మహల్:** ఎంసీఏ.

నిన్నటి రైతుబజారు ధరలు

దానవాయిపేట: టమాట: 10, తెల్లవంకాయలు: 10, నల్లవంకాయలు: 10, గులాబీవంకాయలు: 10, దొమ్మేరు వంకాయలు: 12, బెండకాయలు: 26, పచ్చిమిర్చి: 24, కాకరకాయలు 24, బీరకాయలు: 36, క్యాబేజి 14, క్యారెట్: 38, దొండకాయలు: 24, బంగాళాదుంపలు: 10, ఉల్లిపాయలు: 36 నుంచి 41, గోరుచిక్కుళ్లు 22, చిక్కుళ్లు: 22, బీట్‌రూట్ 20 నుంచి 24, అల్లం: 34.

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే... మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ డివిజన్ వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:
80086 22144
79950 67051

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా..



అర్హులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీ మురళీమోహన్

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి అధికార తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మాగంటి మురళీమోహన్ పేర్కొన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలో 42, 43, 44, 45, 46, 47, 48, 49 డివిజన్లలో సభలు నిర్వహించారు. ఎంపీ, మేయర్ పంతం రజనీశేషసాయి, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, అర్బన్ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కమిషనర్ విజయ్‌రామరాజు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని అసాంకేతికంగా విడదీశారని, తద్వారా కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా ఎన్నో కష్టాలు ఎదుర్కొంటోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచన విధానంలో అమరావతి పరిసర ప్రాంతాల్లో రాజధాని నిర్మాణం కోసం భూములు సేకరించారన్నారు. రాజధాని అమరావతి రాష్ట్రానికి మధ్యలో ఉన్నదని, అన్ని జిల్లాల ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు, పర్యాటక అభివృద్ధి వేగవంతమైందన్నారు. ఈ నెలలోనే రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి 4 కొత్త విమాన సర్వీసులు మొదలవుతాయన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇది పేదల ప్రభుత్వమని, సంక్షేమ పథకాలను దృఢ సంకల్పంతో చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. స్వచ్ఛ రాజమహేంద్రవరం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సమస్యలపై ప్రజలు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ఎం నాగలక్ష్మి, కంటిపూడి పద్మావతి, పాలవలస వీరభద్రం, తాడి మరియ, పద్మావతి, రేలంగి శ్రీదేవి, గరగ పార్వతి, బర్రే అనుహెలేనియాల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● ఇదిలా ఉండగా జన్మభూమి వేదికలపై పలు చోట్ల నిరసనలు వ్యక్తమయ్యాయి. 42వ డివిజన్‌లో గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ మున్సిపల్ అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మార్కెట్‌యార్డులో రైతు బజార్, మున్సిపల్ కాలనీ గ్రౌండ్‌కు ప్రహరీ గోడ నిర్మించి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి కౌన్సిల్‌లో తీర్మానించి, టెండర్లు పిలిచి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదంటూ నిరసన వ్యక్తం చేస్తూ వేదికపైకి రావడానికి నిరాకరించారు. దాంతో అర్బన్ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. 49వ డివిజన్‌లో వైకాపా పార్టీ నాయకులు మాసా రాంజోగ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సింహాచల్‌నగర్‌లో అర్హులకు పట్టాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం నేతలకు వినతిపత్రాలు ఇచ్చారు. 44వ డివిజన్‌లో తనకు పింఛన్‌కోసం దరఖాస్తు చేసినప్పటికీ మంజూరు చేయలేదని ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును కలుసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. అధికారులు పరిశీలించి ఆమెకు పింఛన్ మంజూరైందని, ఫిబ్రవరిలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా సత్యనగర్ పుంత వాసులు తమ సమస్యపై ప్రజాప్రతినిదులకు వినతిపత్రం అందజేశారు. కౌన్సిల్ తీర్మానం మేరకు రోడ్డు విస్తరణ జరగాలని, జి-ప్లస్ 2 విధానంలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు.



సంక్రాంతి కానుకలు అందచేస్తున్న మేయర్ రజనీ శేషసాయి

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాజమహేంద్రవరం సాంస్కృతికం: యువజన సేవాసంస్థ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కాకినాడ ఐడియల్ కళాశాలలో జరిగిన యువ మహోత్సవం జిల్లా స్థాయి పోటీల్లో రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. జానపద గీతంలో డిగ్రీ విద్యార్థి బి.వెంకటేష్, మోడ్రన్ డ్యాన్స్‌లో సురేష్ బృందం ఎంపికయ్యారని, త్వరలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీలు..

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు నాగాబత్తుల శ్రీనివాసరావు శనివారం రాజమహేంద్రవరంలోని రేషన్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వం సంక్రాంతి పండుగ నేపథ్యంలో పంపిణీ చేస్తున్న కానుకల నాణ్యతపై ఆయన పరిశీలన చేశారు. నగరంలో సారంగధరమెట్ట ప్రాంతంలో రేషన్‌షాపు 64, ఆనంద్‌నగర్‌లోని 93 షాపును పరిశీలించారు. బియ్యం నాణ్యత చూశారు. ఇతర సరకుల సరఫరా, పంపిణీ విధానంపై ఆరా తీశారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు



దానవాయిపేట: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాదుకు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్‌వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ టికెట్ బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	7వ తేదీ	8వ తేదీ	9వ తేదీ	10వ తేదీ
బెంగళూరు ఏసీ	36	59	84	99
హైదరాబాద్ ఏసీ	125	197	272	248
హైదరాబాద్‌నాన్‌ఏసీ	668	885	904	947

'శీను మావ'తో కమిషనర్ విజయ్‌రామరాజు

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగర పరిశుభ్రతపై కమిషనర్ విజయ్‌రామరాజు వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించనున్నారు. దానిలో భాగంగా సోమవారం ఎఫ్ఎం రేడియోలో కమిషనర్ ప్రజలకు తన సందేశాన్ని అందించనున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించే ప్రయత్నంలో భాగంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. సోమవారం మార్నింగ్ నెంబర్-1 కార్యక్రమంలో శీను మావ కార్యక్రమంలో కమిషనర్ ప్రత్యేక ఇంటర్వ్యూ ప్రసారమవుతుంది. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్య ఈ ప్రసారం ఉంటుంది.

9న సీపీసీ రద్దు కోరుతూ ధర్నా

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే : నూతన పింఛను విధానాన్ని(సీపీసీ) రద్దు చేసి పాత విధానాన్నే అమలు చేయాలని కోరుతూ ఈనెల 9న ఉదయం 10 గంటల నుంచి రాజమహేంద్రవరం సబ్ కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు నగర ఎన్జీవో సంఘ అధ్యక్షులు బి.పి. హెచ్. జాన్సన్ తెలిపారు. రాజమహేంద్రవరం నగర ఎన్జీవో సంఘ కార్యవర్గ సమావేశాన్ని శనివారం ఎన్జీవో హోంలో నిర్వహించారు. జాన్సన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు ఈ పథకం ద్వారా తీవ్రంగా నష్టపోతారన్నారు. జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఆశీర్వాదం ఆధ్వర్యంలో జిల్లా తాలూకా కేంద్రాలన్నింటిలోనూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నగర కార్యదర్శి వై.వి.నారాయణ, కోశాధికారి నాగేశ్వరరావు, సహ అధ్యక్షులు డి.వేణుమాధవరావు, రవికుమార్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రా సేవాసంస్థ 20వ వార్షికోత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: నిరాదరణకు గురైన వృద్ధులు, అనాథలకు ఆశ్రయం కల్పిస్తూ రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న స్వర్ణాంధ్రా సేవా సంస్థ సేవలు అభినందనీయమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అన్నారు. శనివారం ఉదయం లాలాచెరువులోని స్వర్ణాంధ్రా వృద్ధుల కేంద్రంలో సంస్థ 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో సంస్థ సేవలను విస్తరించి మరింత మందికి ఆశ్రయం కల్పించాలని ఆకాంక్షించారు. మరో అతిథి ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, వైకాపా నాయకుడు సూర్యప్రకాశరావు తదితరులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సందర్భంగా 20 ఏళ్లుగా స్వర్ణాంధ్రా అందిస్తున్న సేవలను గుబ్బల రాంబాబు వివరించారు. కార్యక్రమంలో ఓఎన్జీసీ డీజీఎం ప్రసాదరావు, కేశవభట్ల శ్రీనివాస్, విశ్రాంత డీఎస్పీ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మెయిన్‌లైన్‌కు మరమ్మతులతో నేడు నీటి సరఫరాకు అంతరాయం

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ నుంచి జడ్జి బంగళా రిజర్వాయరు, ఎల్‌బీ స్టేడియం రిజర్వాయరుకు వెళ్లే పంపింగ్ మెయిన్‌లైన్ పాడైన నేపథ్యంలో ఆదివారం ఆయా డివిజన్లలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. దాంతో 1, 2, 3, 4, 8, 9, 37, 38, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50 డివిజన్లలో నీటి సరఫరా నిలిచిపోతుంది. తిరిగి సోమవారం యథావిధిగా తాగునీటిని సరఫరా చేయనున్నట్లు కమిషనర్ విజయ్‌రామరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

రమణారావు మృతికి సంతాపం

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, ఎలక్ట్రికల్ విభాగంలో డిప్యూటీ ఇంజినీరింగ్ విధులను నిర్వహిస్తున్న వి.వి.రమణారావు గుండె పోటుతో ఆకస్మికంగా మృతి నేపథ్యంలో పాలకమండలి, అధికారులు శనివారం ప్రకటనలో సంతాపం తెలిపారు. హైదరాబాద్ ఈఎన్‌సీ కార్యాలయంలో గతంలో అసిస్టెంట్ ఇంజినీరుగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2011లో డిప్యూటీ ఇంజినీరుగా పదోన్నతి పొంది కాకినాడ, ఏలూరులో పనిచేశారు. 2016లో రాజమహేంద్రవరం నగరపాలకసంస్థకు బదిలీపై వచ్చారు. రమణారావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా మేయర్ పంతం రజనీశేషసాయి, కమిషనర్ విజయ్‌రామరాజు, ఇంజినీరింగ్ సిబ్బంది తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

రాజమహేంద్రవరం నగరం

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు శిక్షణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఈనెల 7నుంచి 12వ తేదీ వరకు రాజమహేంద్రవరంలోని పలు డివిజన్లలో ఆదిత్య ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవా శిబిరాలు జరుగుతాయని, ఆ సందర్భంగా వలంటీర్లకు శిక్షణ అందించామని ఆదిత్య డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

యూత్ ఫెస్టివల్‌కు ఆదిత్య విద్యార్థులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: జనవరి 12నుంచి 16 వరకు అయిదు రోజులపాటు దేశ రాజధాని దిల్లీలోని నోయిడాలో జరిగే 22వ జాతీయ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల యూత్ ఫెస్టివల్‌కు రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీకళాశాల విద్యార్థులు నలుగురు ఎంపికయ్యారని ఆదిత్య డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 10న దిల్లీకి చేరుకుంటారని, అక్కడ జరిగే ఫెస్ట్‌లో డిబేట్, బృంద చర్చ, జానపద నృత్యం, వాయిద్య సంగీతం విభాగాల్లో పాల్గొని ఈనెల 18కి తిరిగి నగరానికి చేరుకుంటారన్నారు. బీబీఏ విద్యార్థినులు కె.ఎస్.ఎన్.వరేణ్య, పి.నేహ, బీకాం విద్యార్థులు బి.నాగేంద్ర బాబు, ఉదయ్‌సింగ్ ఎంపికయ్యారని తెలిపారు.

క్రైమ్ కార్నర్

రైలు ప్రయాణంలో వ్యక్తి అదృశ్యం



అదృశ్యమైన చెన్నై వాసి గణేష్

ఆనంద్‌నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం వచ్చిన చెన్నై వాసి రైలు ప్రయాణంలో అదృశ్యమైన ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మేరకు ఎస్సై సోమేశ్వరరావు వివరాలు తెలిపారు. చెన్నైకి చెందిన ఎన్.వి.గణేష్ గుడ్ విల్ కం ట్రేడర్స్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టరుగా ఉన్నాడు. జిల్లాలోని సంస్థ బ్రాంచిలు తనిఖీ చేసేందుకు తరచూ రాజమహేంద్రవరం వచ్చేవాడు. ఈనెల రెండో తేదీన రాజమహేంద్రవరం వచ్చి తిరిగి 3న చెన్నై వెళ్లేందుకు సిద్ధం కాగా సంస్థ ఉద్యోగి అతడిని కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కించాడు. గణేష్ చెన్నై చేరకపోవడం, చరవాణి పనిచేయకపోవడంతో అతని భార్య రాజమహేంద్రవరం ఫోన్ చేసి ఇక్కడి ఉద్యోగులకు విషయం తెలిపింది. గణేష్ అదృశ్యంపై రాజమహేంద్రవరం బ్రాంచి మేనేజరు ఎస్.ఎం.నవాజ్ ప్రభుత్వ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కేసు నమోదు చేశారు.

ఇనుపరాడ్డుతో దాడి చేశారంటూ ఫిర్యాదు

రాజమహేంద్రవరం నేరవార్తలు: తనపై ఇనుపరాడ్లతో దాడి చేశారంటూ ఆదెమ్మదిబ్బ ప్రాంతానికి చెందిన దుర్గాప్రసాద్ మూడవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను శుక్రవారం రాత్రి 11గంటల సమయంలో కంబాలచెరువు నుంచి నడుచుకుని ఇంటికి వెళుతుండగా పాత తగాదాల నేపథ్యంలో దినేష్, నల్లపవన్, వీరబాబు అనే యువకులు తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆసుపత్రి సమాచారం మేరకు మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

రైతు బజారులో దుకాణానికి నిప్పు

వీఎల్‌పురం రైతుబజారులో కాయగూరల దుకాణానికి గుర్తుతెలియని దుండగులు నిప్పుపెట్టడంతో రూ. 2లక్షల విలువగల సొత్తు కాలిపోయింది. ఆ మేరకు పోలీసుల వివరాలు తెలిపారు. వీఎల్‌పురం రైతు బజారులో కూరగాయల దుకాణం నిర్వహిస్తున్న సుందర నారాయణ శుక్రవారం రాత్రి యథావిధిగా దుకాణం మూసి వెళ్లిపోయారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు దుకాణానికి నిప్పుపెట్టడంతో కూరగాయలు, కొంత నగదు కాలిపోయాయి. ఘటనలో రూ. 2లక్షల ఆస్తి నష్టం సంభవించిందని ప్రకాష్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు శనివారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

14న రచయితల సమితి సమావేశం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రతి నెలా రెండో ఆదివారం జరిగే రచయితల సమితి సమావేశం ఈనెల 14న ఉదయం 10గంటలకు దానవాయిపేట గాంధీ పార్కు గ్రంథాలయంలో జరుగుతుందని నిర్వాహకులు బి.వి.ఎస్.మూర్తి తెలిపారు. సంక్రాంతి, సభలతో భాషాభివృద్ధి సాధ్యమా.. అనే అంశాలపై కవులు తమ కవితలను వినిపించాలని సూచించారు.

ట్రాఫిక్‌ను ఛేదించాలి..
సౌకర్యం సాధించాలి!



రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ట్రాఫిక్ ఇక్కట్లు



రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సాయంత్రం తరగతులు వదలగానే ఆ ప్రాంతం విద్యార్థులతో కోలాహలంగా మారుతుంది. ఒక్కసారిగా రోడ్డుపైకొచ్చే విద్యార్థులతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఇక్కడ ఎటువంటి రక్షణ, హెచ్చరిక సూచికలు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రమాదాల బారినపడుతున్నారు. అక్కడే బస్సులు, ఆటోలు ఎక్కడం వల్ల ప్రమాదాలు జరుగుతన్నాయి. ఇటువంటి చోట తగిన రక్షణ చర్యలు చేపట్టాలని నగరవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

–ఈనాడు, రాజమహేంద్రవరం.

సాయంత్రం వేళ కళాశాల వదలగానే రహదారిపై ఇక్కట్లు



కదులుతున్న వాహనాన్ని ప్రమాదకరంగా ఎక్కుతూ..

గోదావరి జలాలతో శ్రీవారికి అభిషేకం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఆర్యాపురం సత్యనారాయణ స్వామివారి ఆలయంలోని అలివేలుమంగ, పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారికి ధనుర్మాస పర్వదినాలను పురస్కరించుకుని శనివారం ఉదయం గోదావరి జలాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.వి.చందన ఆధ్వర్యంలో మేళతాళాలతో మహిళలు పుష్కరఘాట్ నుంచి పవిత్ర గోదావరి జలాలను తీసుకొచ్చి ఆలయ మండపంలో శ్రీవారి పారాయణం చేశారు. ముందుగా స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించిన అనంతరం ఒక్కో కలశంలోని నీటితో అభిషేకం చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



108 కలశాలతో గోదావరి జలాలను తీసుకొచ్చి పారాయణం చేస్తున్న మహిళలు

నగరంలో నేడు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: నరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే ఆనంద ఆదివారం కార్యక్రమం పుష్కర ఘాట్ వేదిక వద్ద ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు జరుగుతుందని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

గోదావరిగట్టున..: శ్రీసద్గురు సన్నిధి నెలవారీ శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమం ఆదివారం సాయంత్రం గోదావరి గట్టునున్న శ్రీత్యాగరాజ నారాయణదాస సేవాసమితి ప్రాంగణంలో జరుగుతుందని నిర్వాహకుడు శిష్టు మధుసూదనరావు తెలిపారు.

ఉత్తమ సేవాసంస్థగా జియోన్ పాఠశాల

రాజమహేంద్రవరం సాంస్కృతికం: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని జియోన్ అంధుల పాఠశాల 2017 సంవత్సరానికిగాను ఉత్తమ సేవాసంస్థగా ఎంపికై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రశంసాపత్రం లభించిందని ఆ సంస్థ నిర్వాహకుడు ఎం.రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల విజయవాడలో లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జియోన్ కమిటీ సభ్యుడు ఎ.డి.ఎస్.ఎస్.ప్రసాద్‌కు మంత్రి పరిటాల సునీత చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందించారని తెలిపారు.

ట్రిపుల్ తలాక్ బిల్లు ఆడ్డుకోవడం..
ముస్లిం మహిళల హక్కులను అణగదొక్కడమే

ఆనంద్‌నగర్, న్యూస్‌టుడే: ముస్లిం మహిళలకు మేలు చేసేలా భాజపా ప్రవేశపెట్టిన ట్రిపుల్ తలాక్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందకుండా కాంగ్రెస్ తదితర ప్రతిపక్ష పార్టీలు అడ్డుకోవడం చూస్తే మహిళల హక్కులపై వారికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో స్పష్టమవుతోందని, మహిళలకు రక్షణ కల్పించాల్సిన రాజకీయ పక్షాలు ఇలాంటి బిల్లులను అడ్డుకోవడం దారుణమని భాజపా నగర మహిళా మోర్చా విమర్శించింది. ఆ మేరకు స్థానిక గోకవరం బస్టాండు వద్దనున్న భాజపా కార్యాలయంలో మహిళా మోర్చా ఏర్పాటు చేసిన సమావేశంలో నగర అధ్యక్షురాలు తంగెళ్ల పద్మావతి మాట్లాడుతూ మతాలకు అతీతంగా మహిళల హక్కులు పరిరక్షించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్‌డీఏ ప్రభుత్వం ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేస్తూ బిల్లు రూపొందించిందన్నారు. రాజ్యసభలో ఆ బిల్లును కాంగ్రెస్, ఇతర పార్టీలు అడ్డుకోవడం దిగజారుడుతనమని విమర్శించారు. ఓ మహిళ ఎక్కువకాలం అధ్యక్షురాలిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మహిళా హక్కులతో కూడిన ట్రిపుల్ తలాక్ బిల్లును అడ్డుకోవడం హీనమైన చర్య అన్నారు. ఇప్పటికైనా బిల్లును ఆమోదింపచేసి ముస్లిం మహిళలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ విజ్ఞత ప్రదర్శించాలన్నారు. సమావేశంలో మహిళా మోర్చా కార్యదర్శి రెడ్డి కృష్ణవేణి, కొండపల్లి సత్య, పిల్లి మణెమ్మ, కొండేటి వెంకటలక్ష్మి, బి.కృష్ణవేణి, డి.లోవకుమారి, గొల్లపల్లి వరలక్ష్మి, దక్షి కవిత, కరగాని మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం

నేడు రాజానగరంలో 5కే రన్

రాజానగరం గ్రామీణం, న్యూస్‌టుడే: అయిదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 5.30 గంటలకు రాజానగరం మండల పరిషత్తు కార్యాలయం నుంచి 5కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్, జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం, తెదేపా నేత బచ్చు ప్రసాద్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొంటారన్నారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు హజరవుతారన్నారు.


పరిసరాలను శుభ్రం చేస్తున్న గైట్ విద్యార్థులు

గైట్‌లో స్వచ్ఛభారత్

రాజానగరం, న్యూస్‌టుడే: గైట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలోని చెత్తాచెదారాలను విద్యార్థులు తొలగించి, శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రవి మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌తో అనారోగ్యాలకు దూరంగా, అభివృద్ధికి దగ్గరగా ఉండొచ్చన్నారు. సామాజిక సేవా కార్యక్రమమైన స్వచ్ఛభారత్, ఓడీఎఫ్ వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. మురుగువాడలను, ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామీణ ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గైట్ కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డా.ఎస్.గౌరీరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జి.సత్యనారాయణ, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి


బూరమ్మ

రాజానగరం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పుగోనగూడెనికి చెందిన వృద్ధురాలు అబ్బిరెడ్డి బూరమ్మ(110) శనివారం మృతిచెందింది. బూరమ్మకు ఆరుగురు సంతానం. మనవలు, మునిమనవలు కలిపి 108 మంది ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

కోరుకొండ, న్యూస్‌టుడే: పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక భాజపా కార్యాలయం ముందు ధర్నా చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం భాజపా మండల శాఖ అధ్యక్షుడు వసుపులేటి బాపిరాజుకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఎమ్మార్పీఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దారా డేవిడ్‌రాజు మాట్లాడుతూ 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన భాజపా విస్మరించిందన్నారు. డివిజన్ కార్యదర్శి మద్దాల చంటిబాబు, మండల శాఖ అధ్యక్షుడు ఖండవిల్లి సత్యనారాయణ, కుమ్మకూరి వీరబాబు, ఖండవిల్లి గాంధీ, ఖండవిల్లి పంతులు, శ్రీను, ప్రకాశం పాల్గొన్నారు.

ఆర్టీసీ రిజర్వేషన్ వివరాలు




దానవాయిపేట: జిల్లా మీదుగా బెంగళూరు, హైదరాబాదుకు వెళ్లే బస్సుల్లో రిజర్వేషన్ చేసుకోవడానికి సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆర్టీసీ జిల్లా చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్‌వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రయాణికులు ఆన్‌లైన్, అడ్వాన్స్ టికెట్ బుకింగ్, సంబంధిత రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు తీసుకోవచ్చని సూచించారు.

రూటు	7వ తేదీ	8వ తేదీ	9వ తేదీ	10వ తేదీ
బెంగళూరు ఏసీ	36	59	84	99
హైదరాబాద్ ఏసీ	125	197	272	248
హైదరాబాద్‌నాన్‌ఏసీ	668	885	904	947

చలన చిత్రాలు రాజానగరం : **రాయుడు సినీమాక్స్:** ఎంసీఏ, కోరుకొండ: **శ్రీరామకృష్ణ:** అదిరింది, రాజమహేంద్రవరం: **కుమారి:** ఎంసీఏ, **అనుశ్రీ సినిమాస్:** ఒక్క క్షణం, **రంభ:** 2 కంట్రీస్, **ఊర్వశి:** మళ్లీరావా, **మేనక:** జుమాంజి, **స్వామి:** హలో, **అశోక:** అమెజాన్ అడ్వేంచర్, **గీతాఅప్సర:** ఎంసీఏ, **శివజ్యోతి:** ఇన్సీడియస్, **నాగదేవి:** మరణశాసనం, **సూర్యాప్యాలెస్:** ఒక్క క్షణం, **సూర్యమినీ:** జుమాంజి, **రాజా:** గృహం

స్పందిచారు... పరిష్కారం చూపారు

సవ్యంగా తాగునీటి సరఫరా



సీతానగరం: ముగ్గళ్ల గోదావరి మాత విగ్రహం వద్ద పంచాయతీ కొళాయికి మూత(ట్యాప్)ను ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ పంచాయతీ రక్షిత మంచినీటి పథకం నుంచి వదిలే తాగునీరు ఇక్కడ ఏర్పాటు చేసిన కొళాయికి మూత లేకపోవడంతో వృథాగా పోతోంది. ఈ పరిస్థితిపై ఈ నెల 2వ తేదీన 'తాగునీటి వృథా' శీర్షికన 'ఈనాడు' తీసుకొచ్చిన చిత్రంపై పంచాయతీ కార్యదర్శి గంగాధర్ స్పందించి శనివారం కొళాయికి మూత ఏర్పాటు చేశారు.

స్పందనకు వందనం

రక్షిత ప్రదేశంలో ఫ్యూజ్ బాక్స్



రాజానగరం గ్రామీణం: మండలంలోని దివాన్‌చెరువు గ్రామంలో బస్టాప్ వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ఫ్యూజలు చిన్నారుల చేతికందేలా కిందికి ఉండి, ఎటువంటి రక్షణ లేకుండా ఉండడంలో శనివారం 'ఈనాడు' వాట్సాప్ ద్వారా 'ప్రమాదకరంగా ఫ్యూజులు' అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు మండల విద్యుత్తు శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం స్పందించారు. ఫ్యూజు బాక్సును ఎత్తులో ఏర్పాటు చేసి, రక్షణగా బాక్సు ఏర్పాటు చేశారు.



రహదారిపై గొయ్యి పూడ్చాలి

సమస్య: సీతారామపురం నుంచి గాదరాడ వెళ్లే ప్రధాన రహదారిపై రైతుల పంట పొలాలకు వెళ్లే పైపులైను లీకవడంతో ప్రమాదకరంగా పెద్ద గొయ్యిలా మారింది. దాంతో రాత్రి సమయాల్లో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

-తేలు దుర్గారావు, ప్రయాణికుడు

సమాధానం: గతంలో రెండు సార్లు ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాం. సాగునీటి పైపులైను ఉండడంతో తరచూ అది లీకై ఈ రహదారిపై గొయ్యి ఏర్పడుతోంది. ఆ పైపులైను ఉన్న రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. ర.భ.అధికారులకు సమస్యను వివరించి ఈ గొయ్యిని పూడ్చేలా చర్యలు తీసుకుంటాం.

-సత్యనారాయణ, సర్పంచి, సీతారామపురం

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే...
మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సాప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపే సమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబరు:
రాజానగరం - 91775 06086
కోరుకొండ - 80085 74213
సీతానగరం - 80085 74215

-న్యూస్‌టుడే, రాజానగరం గ్రామీణం

బోరుబావి పూడ్చాలి

సమస్య: దివాన్‌చెరువు సాదూపేటలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద పాతబోరుబావిని అధికారులు పూడ్చకుండా వదిలేశారు. అక్కడ నిత్యం చిన్న పిల్లలు ఆడుకుంటుంటారు. ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున దీనిని పూడ్చివేయాలని, అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదు. ముందు జాగ్రత్త చర్యగా దానిని పూడ్చివేయాలి.

-కేవీవీ సత్యనారాయణ, స్థానికుడు



సమాధానం: నూతన బోర్‌ను ఏర్పాటు చేసిన తరువాత ఆ ప్రాంతంలో పాత బోరు బావిని మూసివేయాల్సి ఉంది. ఇప్పటి వరకు సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే సంబంధిత ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న పాత బోరుబావిని తొలగించి సమస్యను పరిష్కరిస్తాం.

-జాన్‌మిల్టన్, ఈవోపీఆర్డీ, రాజానగరం

ఏటిపట్టంతా ఇసుక రేవులే..

సీతానగరం, న్యూస్‌టుడే: ఏటిపట్టు ప్రాంతమైన సీతానగరం మండలంలో ఇసుకరేవులకు కొదవలేదు. కాటవరం, మునికూడలి, వంగలపూడి, వెదుళ్లపల్లి, ముగ్గళ్ల రేవులకు ప్రభుత్వ అనుమతి ఉంది. కాటవరంలోనే మరోచోట ఎత్తిపోతల పథకం పేరుతో ఇసుకను తీస్తున్నారు. ములకల్లంక, వంగలపూడి రైతు పట్టా భూముల్లో ఇసుకను తీసుకునేందుకు అనుమతులు వచ్చాయి. సింగవరం, రఘుదేవపురం రైతుపట్టా భూముల నుంచి ఇసుకను తవ్వేందుకు అవసరమైన దస్త్రాలు సిద్ధమవుతున్నాయంటూ కొంతమంది రేవుల నిర్వహణ పనులు చేసుకుంటున్నారు. మండలంలో గోదావరి తీరం వెంబడి 10 గ్రామపంచాయతీలు ఉంటే దాదాపు అన్ని చోట్లా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. రోజురోజుకు ఇసుకరేవులు పెరుగుతున్నాయే తప్ప రహదారి విస్తరణ పనులు మాత్రం చేపట్టకుండా కొంతమంది మోకాలడ్డుతున్నారు. పెరుగుతున్న ఇసుక రేవులు లారీలకు అనుగుణంగా రాజమహేంద్రవరం, సీతానగరం రహదారిని విస్తరించాల్సి ఉంది. రేవుల నుంచి ఇసుకను తీసుకుపోయేందుకు పోటీపడుతున్నారే తప్ప స్థానికుల అవస్థలను పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇసుక లోడింగుతో వెళ్తున్న లారీలపై కనీసం బరకాలు కూడా కప్పకుండా వెళ్లడంతో కళ్లలో ఇసుక రేణువులు పడి కళ్ల మంటలు తప్పడం లేదంటున్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకున్న నాథుడు లేడు.

విధానం మార్చిన తరువాత..

ఇసుకరేవుల్లో దళారులు పెరిగిపోయి ఇసుకదందాను నడిపించే సమయంలో అధికారులు తీసుకున్న నిర్ణయంతో దళారుల పెత్తనానికి కళ్లెం పడింది. వంగలపూడి ఇసుకరేవులో ప్రతిరోజు పాతికమందికి తక్కువకాకుండా దళారులు ఉండి ఇసుకను అధిక ధరలకు త్వరితగతిన పోసేలా సొమ్ములు గుంజేవారు. దీనికి అక్కడ ఉండే వీఆర్వో కూడా సహకరించడంతో అతనిపై చర్య తీసుకుని వేరేచోటకు బదిలీ చేయడం, పంచాయతీ కార్యదర్శులను, వీఆర్వోలను భాగస్వాముల్ని చేశారు. దాంతో రోజుకొకరు రేవు నిర్వహణ చేస్తున్నారు. దీంతోపాటు రెండు యూనిట్ల ఇసుకను మాత్రమే లోడింగు చేయడంతో నగరాల నుంచి వచ్చే లారీలు తగ్గుముఖం పట్టాయి. అవసరమున్నవారే ఇసుకను తీసుకుపోతున్నారు. మూడు యూనిట్లు లోడింగు చేస్తే జట్టు కూలీలను సస్పెండ్ చేయడంతోపాటు రేవు విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో దబ్బాడ శ్రీనివాసరావు, తహసీల్దారు కనకం చంద్రశేఖరరావు తెలిపారు.


వంగలపూడి ఇసుకరేవు వద్ద డంపింగ్

గడ్డి ట్రాక్టర్ దగ్ధం

రాజానగరం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సీతారామపురం గ్రామంలో శనివారం రహదారిపై వెళ్తున్న గడ్డి ట్రాక్టర్‌కు విద్యుత్తు తీగలు తగలడంతో గడ్డి పూర్తిగా దగ్ధమైంది. ట్రాక్టర్ ట్రాలీ పాక్షికంగా ధ్వంసమైంది. కోరుకొండ మండలం నరసాపురం నుంచి పాడి రైతులు ఈ గడ్డి లోడును వేసుకుని వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మరో మైలు దూరం వెళ్తే గమ్యస్థానానికి చేరేవారమని రైతులు వాపోయారు. విద్యుత్తు తీగలు ట్రాక్టర్‌పై ఉన్న గడ్డికి తగలగానే పెద్ద మంటలు చెలరేగాయి. దాంతో గ్రామస్థులు రాజమహేంద్రవరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అగ్నిమాపక శకటం చేరుకున్నప్పటికీ మంటలను అదుపు చేయలేకపోయింది. మరో ట్రాక్టర్ సహాయంతో కాలుతున్న ఆ ట్రాక్టర్‌ను చెరువు వద్దకు తరలించి నీటిలో బోల్తా కొట్టించారు. రహదారిపై గడ్డి ట్రాక్టర్ కాలుతున్న సమయంలో పక్కనే పూరి గుడిసెలు ఉండడంతో ఆ ప్రాంతవాసులు భయభ్రాంతులకు గురయ్యారు.

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

స్థానిక పంచాయతీ కార్యాలయానికి వెళ్లే ఈ రహదారిని గతేడాది ర.భ. ఆధ్వర్యంలో నిర్మించారు. ఆ సమయంలో రోడ్డు ఎత్తు చేయడంతో అటుగా వెళ్లే భారీ వాహనాలకు పైన ఉన్న విద్యుత్తు తీగలు తగులుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు విద్యుత్తు తీగలను పైకి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

12 నుంచి సంక్రాంతి సంబరాలు

పురుషోత్తపట్నం(సీతానగరం), న్యూస్‌టుడే: మండలంలోని పురుషోత్తప ట్నంలో కల్హారి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే సంక్రాంతి పండు గను ఈ ఏడాది 12వ తేదీ నుంచి ప్రారంభిస్తామని కల్హారి ఫౌండేషన్ నిర్వాహ కులు కల్హారి రామకృష్ణపరమహంస, గీత దంపతులు తెలిపారు. సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నంలో నిర్వహించే కార్యక్రమాల గురించి శనివారం వారు స్థానిక విలేకర్లకు తెలిపారు. అదే రోజు కల్హారి రామచంద్రరావు పేరుతో సుమారు రూ.30 లక్షల నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, పార్లమెంటు సభ్యుడు తోట నర సింహం, శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభించి, గ్రామస్థులకు అంకితం చేస్తామన్నారు. వృద్ధులకు పించన్లు, వస్త్రాలు, మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ఉంటుందన్నారు. మూడురోజులపాటు కోలాహలంగా సంప్రదాయ రీతిలో పండుగ సంబరాలు చేసి పండితులను సత్కరిస్తామన్నారు.



కలవచర్లలో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

బోధనోపకరణాల మేళా

రాజానగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యా వికాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కలవచర్ల మండల పరిషత్తు పాఠశాలలో శనివారం బోధనోప కరణాల మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు, ఇంగ్లీష్ తదితర సబ్జెక్టులపై విద్యార్థులు నమూనాలు, వస్తు రూపంలో తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక పాల్గొని ప్రదర్శనలను తిలకించారు.

రైల్వే లైను నిర్మాణంలో సవాళ్లపై సెమినార్

రాజానగరం, న్యూస్‌టుడే: మణిపూర్ రైల్వే లైను జాతీయ అఖండతను పెంపొందిస్తుందని ఈశాన్య సరిహద్దు రైల్వే నిర్మాణ విభాగం ప్రధాన ఇంజినీర్ అంకాల సాయిబాబా అన్నారు. గైట్ ఇంజినీరింగ్ కళాశాలలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం సెమినార్ నిర్వహించారు. గైట్ అటానమస్ కళాశాల సివిల్ విభాగాధిపతి డా.డి.వెంకటే శ్వర్లు అధ్యక్షతన మణిపూర్‌లో నిర్మాణం అవుతున్న ప్రపం చంలో ఎత్తైన రైలు వంతెన రూపకల్పన, సవాళ్లు అనే అంశంపై శనివారం జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లా డారు. రూ.12 వేల 336 కోట్ల వ్యయంతో 111 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ రైల్వే లైనులో అతిపొడవైన సొరంగం, అతి ఎత్తైన రైలు వంతెన ఉన్నాయన్నారు. 53 సొరంగాలతో పాటు, 125 బ్రిడ్జిలు ఉన్న ఈ రైల్వే లైను నిర్మాణ పనులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధతో స్వీయపర్యవేక్ష ణతో చేస్తున్నారన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన ఇది అని, ఒక సొరంగ మార్గంలో 12 కిలోమీటర్ల దూరం రైలు ప్రయాణిస్తుందన్నారు. దీని నిర్మాణంలో అంత ర్జాతీయస్థాయి ప్రమాణాలను పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం 70 శాతం నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని 2020 సంవ త్సరం నాటికి దీనిని పూర్తి చేస్తామన్నారు. ఈ రైల్వేలైను వల్ల భద్రతతోపాటు పర్యాటకాభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. భూకంపాలు, వర్షపాతం వంటి వివిధ్న పరిస్థితులను తట్టు కునే విధంగా దీనిని డిజైన్ చేశామన్నారు. ఈ రైల్వే లైను వల్ల పర్యాటకాభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు వ్యక్తపరచిన సందేహాలకు సాయిబాబు సమాధానాలు ఇచ్చారు. ఉత్తమ ప్రశ్నలు అడిగిన ఇద్దరు విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కళాశాల తరపున అధ్యాపకులు, విద్యార్థులు సాయిబాబాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గైట్ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి. రామ్మూర్తి, డీఎంఎస్ డైరెక్టర్ డా.పి.ఆర్.కె.రాజు, జనరల్ మేనేజర్ డా.పి.సుబ్బారాజు తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం

నేడు పాఠశాలలు తెరవాలి

కోరుకొండ: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఆదివారం తప్పనిస రిగా తెరవాలని మండల విద్యాశాఖాధికారి టి.కళలవదొర తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎప్పటిలాగే పాఠశాలలు పని చేయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని సూచించారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో పాఠశాలలు తెరిచే ఉంచాలని తెలిపారు.

పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి

నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎండీ ఇలియాజ్

సీతానగరం, న్యూస్‌టుడే: రాజకీయాలు, కులమతా లకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని, ఎన్నికల వరకే పార్టీల కోసం పని చేయాలే తప్ప అభి వృద్ధి విషయంలో కాదని తెదేపా నాయకుడు పెందుర్తి దేవదాసు అన్నారు. సీతానగరం మండలంలోని మునికూ డలి పంచాయతీలో శనివారం సర్పంచి కవల సుజాత అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. మూడున్నరేళ్ల నుంచి అన్ని రంగాల్లోనూ నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ పథ కాలను అర్హులైన వారికి చేరవేసేలా అన్నిశాఖలు సమ న్వయంతో పనిచేస్తున్నాయని ఎంపీడీవో దబ్బాడ శ్రీనివా సరావు అన్నారు. ప్రజావాణి-మీకోసం కార్యక్రమాల్లో తీసుకున్న అర్జీలను ప్రాధాన్య క్రమంలో ఆన్‌లైన్‌లో ఉంచడం వల్ల ప్రస్తుతం అర్హులంతా సంక్షేమ పథకాలను అందుకునేందుకు ఇబ్బందులు లేవన్నారు. తెలుపు కార్డు దారులందరికీ చంద్రన్న కానుకలు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని తహసీల్దారు కనకం చంద్రశేఖరరావు పేర్కొన్నారు. ఆరు రకాల సరకులను కార్డుదారులంతా ఉచితంగా తీసుకెళ్లాలన్నారు. అనంతరం కాటవరం, ఇను గంటివారిపేట పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిం చారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ డీవీ కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కరుటూరి విశ్వనాథం, సొసైటీ అధ్య క్షుడు రాచూరి బాపూజీరావు, చిట్టూరి రంగారావు, తెదేపా నాయకులు గెడ్డం తిమ్మారావు, కాండ్రు శ్రీనివాసరావు, ఓబులనేని కృష్ణచైతన్య, వల్లవు సీతాదేవి తదితరులు పాల్గొన్నారు. కాటవరం గ్రామసభలో ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులను ఎంపీపీ చిట్టూరి శారద చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు.

ప్రత్యేకాధికారి ముందు వృద్ధురాలి ఆవేదన

అన్ని అర్హతలు ఉండి గత నాలుగు జన్మభూములు నుంచి పింఛను కోసం తిరుగుతున్నా అధికారులు కనికరిం చడం లేదంటూ ముగ్గళ్ల పంచాయతీకి చెందిన సంధ్యాల లక్ష్మీ(73) శనివారం జరిగిన గ్రామసభకు విచ్చేసి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా నాకు ఊపిరి మిగిలి ఉండడం వల్ల 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి వచ్చానంటూ ఆమె కన్నీరు పెట్టింది. ఆ వృద్ధురాలు పింఛనుకు నూరుశాతం అర్హురాలని, ఆధార్ సంఖ్య అంతర్జాలం తీసుకోక పోవడంతో పింఛను మంజూరు కావడం లేదని పంచాయతీ కార్యదర్శి గంగాధర్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. దాంతో వేదికపై ఉన్న జన్మ భూమి ప్రత్యేకాధికారి, ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ ఎండీ ఇలియాస్‌రియాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 73 సంవత్సరాల వయసులో ఉన్న ఆ వృద్ధురాలు నాలుగు జన్మభూముల నుంచి తిరు గుతుంటే ఆధార్ ఎందుకు సరిచేయలేకపోయా రంటూ మండిపడ్డారు. మీకు సంబంధించిన జీతాలు, ఇతరత్రా నిలిచిపోతే అలాగే ఊరుకుం టారా అంటూ పంచాయతీ కార్యదర్శిని నిలదీ శారు. ఈ నెల 11వ తేదీలోపు ఆధార్ సరిచేసి ఆమెకు పింఛను మంజూరు చేయకపోతే కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

జి.యర్రంపాలెం(రాజానగరం), న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి ప్రజలకు మేలు చేకూర్చేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం అన్నారు. మండలంలోని జి.యర్రంపాలెం, సంప తనగరం, కొండగుంటూరు, పాతతుంగపాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. సంప తనగరం, జి.యర్రంపాలెం గ్రామాల్లో జరిగిన సభలో జడ్పీటీసీ సభ్యుడు పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృ ద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయడమే జన్మభూమి ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఈ రెండు గ్రామాల్లో 40 మందికి బాలికా శిశుసంరక్షణ పథకం బాండ్లను పంపిణీ చేశారు. గర్భిణు లకు సీమంతాలు చేశారు. మండల తెదేపా నేత బచ్చు ప్రసాద్, కొండగుంటూరు, పాతతుంగపాడు గ్రామాల్లో జరిగిన సభల్లో మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక సదుపా యాల కల్పనకు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వ్యయ పరుస్తోందన్నారు. కొండగుంటూరులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నా రులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. పాతతుం గపాడులో మహిళలు, విద్యార్థులకు వంటల పోటీలు, రంగోళి, క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అభివృద్ధి అధికారి శ్రీరామచంద్రమూర్తి, గృహని ర్మాణశాఖ ఈఈ సోములు, సర్పంచులు పొన్నాడ గౌరీశంకర్, పల్లేటి వెంకటలక్ష్మి, ఎ.శ్రీవాణి, కడారి అయ్యన్న ఎంపీటీసీ సభ్యులు పెమ్మనబోయిన వెంక టేష్, సప్పా రామలక్ష్మి, అమ్మిరాజు, డిప్యూటీ డీఎం హెచ్‌వో డా.కోమలి, తహసీల్దారు జి.ఎ.ఎల్.ఎస్. దేవి, ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు, సీడీపీవో వై.సుశీ లకుమారి, ఎంఈవో జె.ఝాన్సీరాణి, ఉపాధి ఇంజి నీరు బాలరాజు, పంచాయతీ కార్యదర్శులు సత్యనారా యణ రాజు, పద్మజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వర లక్ష్మి, ఎం.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ముగ్గళ్ల గ్రామసభలో కార్యదర్శిని ప్రశ్నిస్తున్న ప్రత్యేకాధికారి



జి.యర్రంపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

శ్రీరంగపట్నం(కోరుకొండ): ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తనకాల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని శ్రీరంగపట్నంలో శనివారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల కోసం చంద్రబాబు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నార న్నారు. అర్హులైనవారందరికీ రేషను కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృ ద్ధికి స్థానిక శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ విశేష కృషి చేస్తున్నారన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు మల్ల వెంకట రత్నం, మల్ల అప్పలనరసారావు, బుద్ధా వెంకటరమణ మూర్తి, పెనకటి శివాజీ, సూరిశెట్టి భద్రం, ఈవోపీఆర్డీ పీఆర్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు. బూరుగుపూ డిలో జరిగిన గ్రామసభలో తెదేపా నాయకుడు, సహకార సంఘ అధ్యక్షుడు కంటే కేశవరావు గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారుల ముందు ఏకరవు పెట్టారు. విమా నాశ్రయానికి భూములిచ్చి, మిగిలిన భూములకు వెళ్లేం దుకు దారి లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, రెగ్యు లర్ కార్యదర్శిని నియమించాలని, ఉపాధి హామీ పథకం కింద వేతనాలు రావడం లేదని తదితర సమస్యలను అధి కారుల దృష్టికి తీసుకొచ్చారు. గాడాల, కోటి గ్రామాల్లోనూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దారు రియాజ్ హుస్సేన్, బుద్ధా బాపూజీ, మింగి లక్ష్మీనారాయణ, మైరెడ్డి రాంబాబు, బొర్రా సుబ్బారావు, మాగాపు పోతురాజు, పండు, సత్యనా రాయణ, బీవీవీ సత్యనారాయణ, మంగాదేవి, అడపా కుమార్, అడపా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు జన్మభూమి- మాఊరు గ్రామసభలు

కోరుకొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ నెల 8వ తేదీన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జర గనుందని మండల అభివృద్ధి అధికారి ఇ.మహేశ్వరరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు కోరుకొండ, పశ్చిమ గోనగూడెం గ్రామాల్లో, మధ్యాహ్నం 2 గంటలకు మధు రపూడి, రాఘవాపురం గ్రామాల్లో గ్రామసభలు జరగను న్నాయని తెలిపారు.

ఎరువుల డీలర్ల నిరసన

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండలో ఎరువులు, పురుగు మందుల డీలర్ల నిరసన కార్యక్రమం కొనసాగుతోంది. మండల వ్యవసాయాధికారి వైఖరికి నిరసనగా చేపట్టిన డీలర్ల నిరసన శనివారం కూడా సాగింది. మూడు రోజులుగా కోరుకొండలో పురుగు మందులు, ఎరువులు, విత్తనాల డీలర్లు నిరవధిక బంద్ పాటిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ పలు ఆందోళనలు చేపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డీలర్లు కోరుతున్నారు.



ఆందోళన చేస్తున్న ఎరువుల దుకాణాల డీలర్లు

తుని

చలనచిత్రాలు తుని: **వీర్రాజు** - ఒక్క క్షణం, **శ్రీనివాసా** - ఎంసీఏ, పాయకరావుపేట: **గౌతమ్** - 2 కంట్రీస్, **సాయిమహల్** - హలో, **సూర్యమహల్** - ఒక్క క్షణం, **ఎస్వీసీ శ్రీలక్ష్మి** - ఎంసీఏ, కాకరాపల్లి: **శ్రీలక్ష్మి** - హలో.

నేడు పాఠశాలలు తెరవాలి

కోటనందూరు, న్యూస్‌టుడే: డీఈవో ఆదేశాల మేరకు ఆదివారం ప్రభుత్వ పాఠశాలలన్నీ తెరవాలని ఎంఈవో ఏవీఎస్‌శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నభోజన పథకం అమల్లో ఉండే విధంగా ఆదేశాలు జారీచేయడంతో పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలన్నీ ఉపాధ్యాయులు విధిగా నిర్వహించాలని సూచించారు.

ప్రజల వద్దకే అధికారులు

పురపాలక ఛైర్మన్ సత్యనారాయణ

తుని, న్యూస్‌టుడే: అన్నివర్గాల వారి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో విజయవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పురపాలక ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 19, 20, 22 వార్డులకు పాతబజారు వీధిలో, మధ్యాహ్నం నూకాలమ్మ గుడివద్ద 21, 23 వార్డులకు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది అర్హులకు సరైన అవగాహన లేకపోవడం, దరఖాస్తు విధానం తెలియకపోవడం, ఆధార్, రేషన్‌కార్డుల్లో వివరాలు తప్పులుగా ఉండడం తదితర కారణాలతో ఆయా పథకాల లబ్ధిని అందుకోలేకపోతున్నారన్నారు. ఇలాంటి సమస్యలు దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులను ప్రజల వద్దకే తీసుకువచ్చే విధంగా వార్డు సభలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఆయా వార్డుల్లో ఉండే జన్మభూమి కమిటీల సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, డ్వాక్రా సంఘాల వారు అవగాహన లేనివారికి సహాయం అందించాలని సూచించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక, బీమా, కొత్తరేషన్ కార్డులు, ఐసీడీఎస్ ద్వారా లబ్ధిని అందించారు. ఈ కార్యక్రమాల్లో ఇన్‌ఛార్జి ప్రత్యేకాధికారి శాస్త్రి, కమిషనర్ ఎ. వెంకట్రావు, కౌన్సిలర్లు చల్లకొండ బుల్లిలక్ష్మీకాంతారావు, మరిడి మహాలక్ష్మి, పామర్తి మంగ, గంధం అర్జమ్మ, సిద్ధాంతపు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పురపాలక ఛైర్మన్ యినుగంటి

క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి

తుని గ్రామీణం: విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని సర్పంచి చిటికల పద్మావతి సూచించారు. మండలంలోని కేవో మల్లవరం జడ్పీ పాఠశాలలో శనివారం జన్మభూమి-మాఊరులో భాగంగా 'పల్లె సిరులు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను సర్పంచి ప్రారంభించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ తదితర ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు మరుగైన శిక్షణ ఇస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు అవకాశం ఉంటుదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి సి. హెచ్. శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు బోడయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ పి. శ్రీనివాసరావు తదతరులు పాల్గొన్నారు.



కేవో మల్లవరంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచి పద్మావతి

పల్లెసీమల సంప్రదాయాలు కాపాడండి

కోటనందూరు: దేశానికి పట్టుగొమ్మల లాంటి పల్లెసీమల సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ, సర్వశిక్షాభియాన్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'పల్లె సిరులు' కార్యక్రమం జరిగింది. ఆధునికత మోజులో పడి, పల్లె ప్రజల ఆచార వ్యవహారాలను మరువరాదన్నారు. సంప్రదాయాలను కాపాడేందుకు విద్యార్థులు ముందుండాలని కోరారు. సంగవాక, ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటకోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పల్లెసిరులపై అవగాహన కలిగించారు. పాఠశాల సముదాయ ఛైర్మన్లు రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, రూపాదేవి సీఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏవీనగరంలో జాబ్‌కార్డుల పంపిణీ

తొండంగి: మండలంలోని ఏవీనగరంలో తుని మార్కెట్టు యార్డు ఛైర్మన్ యనమల కృష్ణుడు శనివారం ఉపాధి కూలీలకు 1300 జాబ్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతిఒక్కరికి పనులు కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యనమల నాగేశ్వరరావు, రామారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



జాబ్‌కార్డులు పంపిణీ చేస్తున్న యనమల కృష్ణుడు

నేటి నుంచి తపోవనంలో కాశీఖండం ప్రవచనాలు

తునిగ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరిలోవ తపోవనం సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆశ్రమంలో ఆదివారం నుంచి స్కందపురాణంలోని కాశీక్షేత్ర వైభవానికి సంబంధించి కాశీఖండం ప్రవచనాలు చెబుతున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 5.30 వరకు పురాణం మహేశ్వరశర్మ ప్రవచనాలు చెబుతారని తెలిపారు. చివరి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.

14 నుంచి వాలీబాల్ పోటీలు

తొండంగి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండలంలోని ఏవీనగరంలో యనమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు యనమల శివరామకృష్ణన్ తెలిపారు. ఈ పోటీలు 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. ఇందులో పాల్గొన్న క్రీడాకారులకు భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విజేతలకు మెమొంటోలతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. 15 వేలు, 10 వేలు, 5 వేలు అందిస్తామని తెలిపారు. తుని నియోజక వర్గ పరిధిలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు.

రాళ్లబాట.. వెళ్లేదెట్టా?

కోటనందూరు, న్యూస్‌టుడే: కోటనందూరు నుంచి కేఏమల్లవరం మీదుగా పాతకొట్టాం వెళ్లే రహదారిపై రాళ్లుతేలి ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధిలో భాగంగా సుమారు రెండు కిలోమీటర్ల గల ఈ రహదారిని తారురోడ్డుగా మార్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా రహదారి పై పొర తవ్వడంతో రాళ్లు లేచి, వాహన చోదకులు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారి గుండా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రజల ఇబ్బందిని తొలగించేందుకు అధికారులు త్వరితగతిన పనులు పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు.



రాళ్లతో ప్రయాణానికి ఇబ్బందిగా మారిన కోటనందూరు-కేఏమల్లవరం ప్రధానరహదారి

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: కోర్టు ఆదేశాల మేరకు కోడిపందేల నిర్వహిణ నిషిద్ధమని సంక్రాంతి వేడుకల్లో కోడి పందేలకు పాల్పడిన వారిపై, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్సై భూషణం తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రత్యేకంగా ఆటో ఏర్పాటు చేసి మైక్ ద్వారా ప్రచారం చేపట్టారు. మండల పరిధిలో ఉన్న 19 గ్రామ పంచాయతీల్లో ప్రచారం చేయడంతో పాటు సంబంధిత ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కోడి పందేలను నిర్వహించకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ముందస్తుగా కోడిపందేలు ఆడుతున్నవారిని, కోళ్లకు కత్తులు కట్టేవారిపైన బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న స్కౌట్ శిక్షణాధికారి నారాయణ

ముగిసిన స్కౌట్ విద్యార్థుల శిక్షణ

తుని గ్రామీణం: మండలంలోని హంసవరం ఆదర్శ పాఠశాలలో అయిదు రోజులుగా జిల్లా స్థాయి స్కౌట్ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కౌట్ శిక్షణాధికారి నారాయణ మాట్లాడుతూ క్రమ శిక్షణ, ప్రణాళిక ఉన్నప్పుడే విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని తాము ఎంచుకున్న రంగాల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాణా ప్రతాప్‌సింగ్, ఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

481 రేషన్‌కార్డులు మంజూరు

తుని, న్యూస్‌టుడే: ప్రభుత్వం కొత్తగా తుని మండలం, పట్టణ ప్రాంతానికి 481 రేషన్‌కార్డులు మంజూరు చేసిందని డిప్యూటీ తహసీల్దారు షరీఫ్ తెలిపారు. వీటిలో 281 పట్టణవాసులకు, 200 కార్డులు గ్రామీణులకు జన్మభూమి-మా ఊరు సభల్లో పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో సుమారు 1,100 మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా వీరిలో అనేక మంది తమ తల్లిదండ్రుల కార్డుల్లో సభ్యులుగా ఉండటం, ఇతర కారణాలతో కార్డుల జారీకి నిరాకరించామన్నారు. వీరు ఈనెల 26 తర్వాత మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్త కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకను ప్రస్తుతం ఇస్తుండగా, ఫిబ్రవరి నెల నుంచి సరకులు అందించడానికి చర్యలు తీసుకున్నామన్నారు.

అవగాహనతో బడులు బలోపేతం

కోటనందూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం సర్వశిక్షాభియాన్ ద్వారా అమలు చేసే విద్యా పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవచ్చునని ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం మండలంలోని పాతకొట్టాం, ఎల్లీపేటలోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. తరగతులకు వెళ్లి, విద్యార్థుల విద్యా ప్రమాణాలను తెలుసుకుని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును పరిశీలించి భోజనం తయారీకి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను చూశారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సర్వశిక్షాభియాన్ ద్వారా ప్రభుత్వం అమలు చేసే విద్యాకార్యక్రమాలపై కరపత్రాలను ప్రచురించిందని, వీటిని జన్మభూమి-మాఊరు సభల్లో ప్రజలకు అందించి పథకాలపై అవగాహన కల్గించాలని సూచించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రౌతులపూడి, న్యూస్‌టుడే: శంఖవరంలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో 2018-19 విద్యాసంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 16న జరిగే పోటీపరీక్షలో ప్రతిభ ఆధారంగా రిజర్వేషను ప్రకారం సీట్లు కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ. 50, మిగిలిన వారు రూ. 100 పరీక్ష ఫీజుగా చెల్లించాల్సి ఉందన్నారు. మిగిలిన వివరాలకు పనిదినాల్లో పాఠశాలలో సంప్రదించాలన్నారు.

తుని

భక్తిశ్రద్ధలతో హోమం

తుని, న్యూస్‌టుడే: ధనుర్మాస పూజల్లో భాగంగా పట్టణంలోని కొట్టాం సెంటర్ సమీపంలో తాండవ నది ఒడ్డున ఉన్న శ్రీ కృష్ణాలయంలో శనివారం హోమాన్ని వేదపండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు.

నేడు 5కే రన్

తుని, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ కార్యాలయం నుంచి ఆదివారం ఉదయం 7 గంటలకు 5కే రన్ (పరుగు) నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎ.వెంకట్రావు తెలిపారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇతర పలు వర్గాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

లోవ సమాచారం



లోవ తలుపులమ్మ అమ్మవారు

లోవ దేవస్థానానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. దీంతో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

✦ దర్శనం వేళలు- ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు.

✦ మహానివేదన సమయం- మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు నిర్వహిస్తారు. ఈ సమయంలో భక్తులను దర్శనానికి అనుమతించరు.

✦ లడ్డు, పులిహోర ప్రసాదాన్ని ప్రత్యేక కౌంటర్లలో విక్రయిస్తారు.

✦ ప్రత్యేక దర్శనం టికెట్టు ధర- రూ.100.

వివరాలకు ఫోను నంబర్లు

వసతి గదుల సమాచారం కోసం - 83338 11202, 83338 11200
ప్రత్యేక పూజల వివరాల కోసం - 83338 11206, 83338 11205,
ఫిర్యాదు చేసేందుకు - 83338 11207,
విరాళాలు సమర్పించేందుకు - 94910 00714

-న్యూస్‌టుడే, తుని గ్రామీణం

వైభవంగా కల్యాణ మహోత్సవం

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతబజారులో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో గోదాదేవి శ్రీనివాసుల కల్యాణ మహోత్సవ కార్యక్రమం వైభవంగా శనివారం జరిగింది. షిరిడీ, కాశీలలో ఉన్న హేమసాయిరామ్ అన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సైకిల్ స్వామి సమక్షంలో వేదపండితులు సామూహిక అభిషేకాలు, కల్యాణ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుక్కడపు బాలాజీ, సభ్యులు, అనేక మంది భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేసి ప్రసాదం స్వీకరించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

తొండంగి: మండలంలోని ఏవీనగరంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడువారాల నుంచి జరుగుతున్న ప్రత్యేక పూజలు శనివారంతో ముగిశాయి. భక్తులు ఆఖరి వారం పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. తుని మార్కెట్టుయార్డు ఛైర్మన్ యనమల కృష్ణుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ప్రసాదం అందించారు.



తునిలోని ఆలయంలో పూజలు చేస్తున్న వేదపండితులు

స్పందించాలి... పరిష్కరించాలి



చేతిపంపునకు మరమ్మతులు చేపట్టాలి

సమస్య: గ్రామంలో ఎస్సీకాలనీలో రహదారి చెంతనున్న చేతిపంపు పనిచేయకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. తాగునీటి కష్టాలు తొలగించేందుకు మరమ్మతులు చేపట్టి, వాడుకలోకి తీసుకురావాలి.

-రాజులమ్మ, గృహిణి, కేవోఅగ్రహారం

సమాధానం: చేతిపంపునకు మరమ్మతులు చేపడతాం. వినియోగంలోకి తీసుకొస్తాం.

-విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి

సమస్యను సచిత్రంగా పంపండి

మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే...
మీ ప్రాంతాన్ని సతాయించే సమస్యను చిత్రంగా బంధించి ఈ దిగువ ఇచ్చిన వాట్సప్ నెంబరుకు పంపండి. అధికారుల దృష్టికి 'ఈనాడు' ఈ సమస్యను తీసుకెళ్తుంది. మీరు పంపేసమస్య వ్యక్తిగతం కాకూడదు. ఫొటో దిగువన సమస్యకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా ప్రస్తావించాలి. నియోజకవర్గంలోని ఏ గ్రామం వారైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చు.

వాట్సాప్ నంబర్లు:
80085 74231
91000 20946
80085 74209
న్యూస్‌టుడే, కోటనందూరు, తుని గ్రామీణం

పగలూ వెలుగుతున్న వీధి దీపాలు

సమస్య: గ్రామంలో ప్రధాన రహదారి చెంతనున్న వీధి దీపాలు పగలు వెలుగుతూ ఉంటున్నాయి. దాంతో విద్యుత్తు వృథాతోపాటు పంచాయతీలకు అదనపు భారం కానుంది. పగలు వీధిదీపాలు వెలగకుండా చూడాలి.

-అప్పారావు, స్థానికుడు, పాతకొట్టాం

సమాధానం: పగటిపూట వీధిదీపాలు వెలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం

-లోకేశ్వరరావు, ఏఈ, కోటనందూరు



రహదారి పక్కన గోతులు పూడ్చాలి

సమస్య: గతంలో వర్షాల కారణంగా దొండవాక నుంచి కేవో మల్లవరం వెళ్లే రహదారి పక్కన మట్టి కొట్టుకుపోవడంతో పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనదారులు తరుచూ ఈ ప్రాంతంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

-రాయుడు, కేవో మల్లవరం, తుని మండలం

సమాధానం: పరిస్థితిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. ఈ రహదారి వెంబడి ఉన్న గోతులను పూడ్చేందుకు తక్షణం చర్యలు తీసుకుంటాం.

-ఐ.కుమార్ జేఈ, ర.భశాఖ తుని సబ్‌డివిజన్



చెత్త తొలగించాలి



సమస్య: ఊరు మధ్యలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. దీంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం.

-సత్యనారాయణ, చేపూరు

సమాధానం: ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామంలో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపతున్నాం. అయితే ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి పెరిగిపోయిన చెత్త కుప్పలను తొలగించేందుకు చర్యలు చేపతాం.

-వీరలక్ష్మి, పంచాయతీ కార్యదరి, చేపూరు

పందేనికి కాలు దువ్వుతున్న అశ్వాలు

✦ ప్రత్యేక తర్ఫీదు, ఆహారం ఇస్తున్న యజమానులు

✦ నేడు తిమ్మాపురంలో గుర్రపుపందేలు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

అశ్వం రాజసానికి చిహ్నం. వాటి పరుగు పందేలు, అందాల పోటీలకు వేదికగా తుని మండలంలోని తిమ్మాపురం నిలవనుంది. గుర్రాలను మన రాష్ట్రంతోపాటు తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి ఇప్పటికే ఈ గ్రామానికి తీసుకొచ్చారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో వైఆర్కే స్పోర్ట్స్, కల్చరల్ అసోషియేషన్ అధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. క్రీడాకారులు పోటీలకు ఎలా సిద్ధపడతారో అశ్వాలకు కూడా అలాగే తర్ఫీదు ఇస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే పోటీలకు ఇప్పటికే సై అంటూ అశ్వాలు కాలుదువ్వుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ జాతులు, రకాలకు చెందిన రేసు గుర్రాల శిక్షణ, సంరక్షణపై 'న్యూస్‌టుడే' కథనం.



తిమ్మాపురం గ్రామానికి వచ్చిన రేసు గుర్రాలు

రేసు గుర్రం సెప 'రేటు'

పరుగు పందెంలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్న గుర్రాలు మన జిల్లాలో సుమారు 80 వరకు ఉన్నాయి. ప్రత్యేకంగా సామర్లకోట, పెద్దాపురం, తాటిపర్తి, తదితర ప్రాంతాల్లో వీటిని పెంచుతున్నారు. అందాల పోటీల్లో పాల్గొనే గుర్రం ధర సుమారు రూ.70 వేల నుంచి లక్ష వరకు ఉండగా, పరుగు పోటీల్లో పాల్గొనే వాటి ధర ఒక్కొక్కటి సుమారు రూ.5 నుంచి 10 లక్షల వరకు పలుకుతోందని యజమానులు చెబుతున్నారు. మూడు సంవత్సరాల వయసు నుంచి గుర్రాలకు రోజుకు రెండు, మూడు కిలో మీటర్ల పరుగులో శిక్షణ ఇచ్చి అనంతరం వాటిని పోటీల్లో దింపుతారు.



గుర్రాల కాళ్లు పటిష్ఠంగా ఉండేందుకు ఆయిల్‌పెట్టి మర్దన చేస్తున్న యజమాని

మరిగించిన నీళ్లతో స్నానం

జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే గుర్రాలకు ప్రత్యేక ఆహారంతోపాటు సంరక్షణపై శ్రద్ధ తీసుకుంటారు. మహారాష్ట్ర, హైదారాబాద్ నుంచి కొనుగోలు చేసిన బుజ అనే ప్రత్యేక ఆహారం అందిస్తారు. దీంతోపాటు రోజుకు 3 కిలోల ఉలవలు, 6 కిలోల గోధుమ పొట్టు, కిలో క్యారెట్, మూడు బకెట్లు తాగునీటిని అందిస్తారు. అదనంగా రోజూ మూడు యూకలిప్టస్, వావిలాకు, వెదురు ఆకులను నీళ్లలో మరగబెట్టి ఆ నీళ్లతో స్నానం చేయిస్తారు. గానుగ, యూకలిప్టస్ నూనెతో రోజూ మర్దన చేస్తారు. దీంతో గుర్రం ఆరోగ్యంగా ఉండడంతోపాటు పరుగులో తన సత్తా చాటుతుంది. అందాల పోటీలకు వెళ్లే వాటిలో గుర్రం ఎత్తు, శరీరాకారం పరిశీలించడంతోపాటు వాటి అలంకరణను పరిగణలోకి తీసుకుంటారు.